ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

బుధవారము, ఆగస్టు 30, 2006

12 వ శా. స. VII స. వాల్యూం -- VII నంబరు --4

శక సంవత్సరము - 1928, భాద్రపదం - 8

## WEDNESDAY, THE 30th AUGUST, 2006

**12 L.A. VII S. VOL-- VII No. - 4**

**8 - Bhadra, 1928 - S.E.**

#

శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ యు . పురుషోత్తమ రెడ్డి<br>శ్రీ బి. వేదవ్యాస్<br>డా. (శ్రీమతి) జి. కుతూహలమ్మ<br>శ్రీ నాదెండ్ల మనోహర్<br>శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఎస్. రాజ సదారామ్<br>శ్రీ యు. జగదీశ్వర్ |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎన్. అంజయ్య<br>శ్రీ డి.శివరావు<br>శ్రీ ఎం. పాండురంగాచార్య |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఎం.వి.వి.సత్యానందం<br>శ్రీ పి. సీతారాములు<br>శ్రీ కె.ఎ.నర్సింహరాజు<br>శ్రీ డి. నర్సింహులు<br>శ్రీ పి. సత్యనారాయణ<br>శ్రీ కె. సుభాష్ చంద్రబోసు<br>శ్రీ కె. తులసీరాం<br>శ్రీ డి. సత్యనారాయణ<br>శ్రీ ఎ. రామిరెడ్డి<br>శ్రీమతి వి. గిరిజా సుందరి<br>శ్రీ ఎస్. జయరాం |
| చీఫ్ రిపోర్టర్ | : | మహ్మద్ జహీరుద్దీన్ |

--------

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

( పన్నెండవ శాసనసభ)

( ఏడవ సమావేశము : పదవ రోజు )

**బుధవారము, ఆగస్టు 30, 2006**

సభ ఉ. గం. **8.30** లకు ప్రారంభమైనది

( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )

----------

# విషయ సూచిక


1. సభా కార్యక్రమము

   వాయిదా తీర్మానముల గురించి

2. ప్రకటన

   తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ సభ్యుల సస్పెన్షన్ గురించి

3. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
4. నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు (అనుబంధము –1)
5. స్వల్ప వ్యవధి ప్రశ్నలు
6. జీరో అవర్
7. సంతాప ప్రతిపాదనలు
   1. ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ కొరటాల సత్యనారాయణగారి మృతి పట్ల
   2. ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ జి.ఎం.ఎస్.వి. ప్రసాదరావు గారి మృతి పట్ల
   3. ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ పర్వత సుబ్బారావు గారి మృతి పట్ల
   4. ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ డా. సజ్జా చంద్రమౌళి గారి మృతి పట్ల
   5. ఉమ్మడి మద్రాసు రాష్ట్ర శాసనసభ మాజీ సభ్యులు శ్రీ భూపతిరాజు సత్యనారాయణ రాజు గారి మృతి పట్ల
8. లఘుచర్చ

   జంటనగరాలు, పరిసర ప్రాంతాలలో భూసేకరణ మరియు కాందిశీకుల భూముల గురించి

9. ప్రభుత్వ బిల్లు
   1. 2006, ఆంధ్రప్రదేశ్ గృహనిర్మాణ మండలి (సవరణ) బిల్లు
      (2006/ఎల్.ఎ.బిల్లు నెం.27 ) (ఆమోదించబడినది)
10. చట్టబద్ధ తీర్మానము
    1. 2006, ఆంధ్రప్రదేశ్ ఆబ్కారీ (సవరణ) ఆర్డినెన్సు
       (2006/ఆర్డినెన్సు నెం.5 ) (నిరాకరించబడినది)
11. ప్రభుత్వ బిల్లులు

    2. 2006, ఆంధ్రప్రదేశ్ ఆబ్కారీ (సవరణ) బిల్లు
       (2006/ఎల్.ఎ.బిల్లు నెం.14 )
    3. 2006, ఆంధ్రప్రదేశ్ వృత్తులు, వ్యాపారములు, ఆజీవికలు మరియు ఉద్యోగములపై పన్ను, ఆంధ్రప్రదేశ్ స్థానిక ప్రాంతముల లోనికి మోటారు వాహనముల ప్రవేశముపై పన్ను, ఆంధ్రప్రదేశ్ గ్రామీణాభివృద్ధి, ఆంధ్రప్రదేశ్ స్థానిక ప్రాంతముల లోనికి సరుకుల ప్రవేశముపై పన్ను విధింపు చట్టములను సవరించు (సవరణ) బిల్లు
       (2006/ఎల్.ఎ.బిల్లు నెం.16 )
    4. 2006, ఆంధ్రప్రదేశ్ గ్రామీణాభివృద్ధి (సవరణ) బిల్లు
       (2006/ఎల్.ఎ.బిల్లు నెం.17)
    5. 2006, ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారిత పన్ను (రెండవ సవరణ) బిల్లు
       (2006/ఎల్.ఎ.బిల్లు నెం.18)

6. 2006, ఆంధ్రప్రదేశ్ న్యాయవాదులు, గుమాస్తాల సంక్షేమనిధి (సవరణ) బిల్లు

(2006/ఎల్.ఎ.బిల్లు నెం.13 )

7. 2006, క్రిమినల్ ప్రక్రియాస్మృతి (ఆంధ్రప్రదేశ్ సవరణ) బిల్లు

(2006/ఎల్.ఎ.బిల్లు నెం.25 )

8. 2006, ఆంధ్రప్రదేశ్ న్యాయస్థానాల ఫీజు, దావాలమదింపు (సవరణ) బిల్లు

(2006/ఎల్.ఎ.బిల్లు నెం.26 )

(ఆమోదించబడినవి)

----------

## సభా కార్యక్రమము

## వాయిదా తీర్మానముల గురించి

MR. SPEAKER: Adjournment Motions have been received today. The Adjournment Motion given notice of by Dr. G. Vijaya Rama Rao garu and others regarding the need to adopt a Resolution for separate Telangana State in view of the discrimination is disallowed.

The other Adjournment Motion given notice of by Sri Nomula Narasimhaiah garu and others regarding establishment of Girijana Battalion in the name of law and order creating differences among girijans is disallowed.

The other Adjournment Motion given notice of by Sri Chada Venkat Reddy garu and others regarding establishment of Girijana Battalion in extremist affected areas is disallowed.

The other Adjournment Motion given notice of by Sri G. Kishan Reddy garu regarding the measures to be taken to bail out the Handloom industry from the present crisis is disallowed.

The last Adjournment Motion given notice of by Sri Komireddi Ramulu garu regarding delimitation of Assembly and Lok Sabha Constituencies is disallowed.

Now, let us go to Question Hour.

శ్రీ నోముల నర్సింహయ్య (నకిరేకల్): సార్, గిరిజన బెటాలియన్ ఏర్పాటు చేస్తామంటున్నది సార్ ప్రభుత్వం.....

(At this juncture the Members belonging to TRS rushed to the Podium raising slogans viz., Jai Telangana)

శ్రీ చాడా వెంకట రెడ్డి (ఇందుర్తి): సార్, తీవ్రవాద ప్రాబల్యమున్న ప్రాంతాలలో గిరిజన బెటాలియన్ ఏర్పాటు చేయడం వలన ఏమి ఉపయోగం వుంటుంది?....

మిస్టర్ స్పీకర్: మీరు గిరిజన బెటాలియన్ గురించి మాట్లాడుతున్నారు. ఇప్పుడు నా ముందే ఈ బెటాలియన్ వుంది.

DR. G. VIJAYARAMA RAO (Station Ghanpur): How long we have to continue like this?

మిస్టర్ స్పీకర్: ఈ విధంగా రోజూ ఇదే కార్యక్రమం అంటే బాగుండదు. మీరు దయచేసి అర్థం చేసుకోవాలి. Everyday the same issue is not proper. ఒకరోజు, రెండు రోజులు, మూడు

రోజులు, నాలుగు రోజులు మీరు చెప్పారు. మీ నిరసన మీరు తెలిపారు. చర్చకు అలా చేస్తానని చెప్పాను. అంత కంటే ఎక్కువ ఈ సభలో ఏమీ జరగదు.

డా. జి.విజయ రామారావు: మరి ఈ రోజు చర్చ తీసుకుంటారా సార్?

మిస్టర్ స్పీకర్: నేను చెప్పాను విజయరామారావు గారూ, తెలంగాణా అభివృద్ధి ఇష్యూను ఏ పద్ధతిలో టేకప్ చేయవచ్చో ఆ పద్ధతిలో చర్చకు తీసుకువస్తాని మీకు నాలుగుసార్లు చెప్పాను. కాని మీరు ఆ రోజు నుంచి నిరసనచేస్తూనే వున్నారు. I am repeatedly requesting. Every day it cannot be like this. మీరు ఆ చర్చలో పాల్గొనవచ్చునని చెబుతూనే వున్నాను. I am requesting you to participate. కాని ప్రతి రోజూ ఇదే పద్ధతి అంటే బాగుండదు. ఏ పద్ధతిలో చర్చ కావాలనేదిYou can't impose. అందరితో మాట్లాడిన తరువాత I will allow. Last five days నుంచి మీరు నిరసన తెలుపుతునే వున్నారు. What is this? It cannot be.

డా.జి.విజయరామా రావు: ఇప్పటికే ఐదు రోజులు గడిచిపోయింది సార్..... ఎప్పుడు అలా చేస్తారు?

MR. SPEAKER: Vijayarama Rao garu, please see. చర్చకు వస్తుంది. కాని ఈ విధంగా వుంటే ఏమి చర్చిస్తారు? గత ఐదారు రోజుల నుండి ఒ కే ఇష్యూ వుంది. నేను మీకు చెబుతూనేవస్తున్నాను. You come and meet me. I will call others and find solution. ఒక నిర్ణయం చేసిన తరువాత మీరు కూడా పార్టిసిపేట్ చేయవచ్చు.Vijayarama Rao garu - every day you can't go on like this. What is this?

(తెరాస సభ్యులుజై తెలుగాణా జై జై తెలంగాణ అంటు నినాదాలు చేశారు.)

దయచేసి అందరూ మీ సీట్లలోకి వెళ్లి కూర్చోండి........In spite of my repeated pleas, you don't heed. What is this? This is not good. విజయరామారావు గారూ, చర్చిద్దామని చెప్పాను కదా! మళ్లీ ఇదేమిటి? మీ వాళ్లను వెళ్లి కూర్చోమని చెప్పండి.....If you are interested, you come and meet me. అనేకమైన ఇష్యూస్ రెయిజ్ చేశారు.All these issues have been accommodated. ప్రతి ఒక అంశాన్ని చర్చించేవిధంగా అకామడేట్ చేస్తూ వస్తున్నాను.I am allowing you. బట్ ఈ పద్ధతిలో ఏమీ జరగదు.It cannot go on like this. I am appealing to all of you once again. దయచేసి మీ వాళ్లను వెళ్లి కూర్చోమనండి విజయరామారావు గారూ, You meet me. I will call other Floor Leaders to my Chambers and fix up the issues. ఇక్కడికి వచ్చి ప్రజా సమస్యలపైన చర్చించాలి.I am appealing to you once again. What is this?

( తెరాస సభ్యులు తెలంగాణా పై ప్రభుత్వం తీర్మానం చేయాలి అంటూ నినాదాలు చేశారు)

I am making it repeatedly very clear. If you are not interested, I can't do anything.

( తెరాస సభ్యులు జై తెలంగాణా...... జై జై తెలంగాణా అంటూ నినాదాలు చేశారు)

It cannot be allowed. You can't demand like that. మీరు దయచేసి మీ మీ సీట్లలోకి వెళ్లి కూర్చోండి..........

(తెలంగాణా అమరవీరులకు జోహార్ జోహార్....... జై తెలంగాణా...... జై జై తెలంగాణా...... తెలంగాణాపై తీర్మానం చేయాలి..... అంటూ తెరాస సభ్యులు మళ్లీ నినాదాలు చేశారు. )

If you continue like this, I have no other option but to name Members. I can't allow the valuable time to be wasted like this. Public issues are not being debated. Public money cannot be wasted like this. It is very unfortunate.

## ప్రకటన

## తెలంగాణా రాష్ట్ర సమితి పార్టీ సభ్యుల సస్పెన్షన్ గురించి

శ్రీ కె.రోశయ్యః సర్, ఈ రోజు మూడవ రోజు కూడా మరల మిత్రులందరినీ సభ నుండి సస్పెండ్ చేయవలసిన పరిస్థితి రావటం కొంచెం బాధాకరం. సరిదిద్దుకుంటారని అనుకున్నాం. కాని అలా లేదు. So, Speaker sir, I beg to move:

"That under Sub Rule 2 of Rule 300 of Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, the following Members to be named by the Hon'ble Speaker be suspended from the service of the House for today ":

Sri A. Chandrasekhar, Sri A. Govind Naik, Sri Ch. Laxma Reddy, Sri K. Laxma Reddy, Sri V. Lakshmikanth Rao, Sri K. Nagesh, Sri N. Narasimha Reddy, Smt. M. Padma Devender Reddy, Sri T. Padma Rao, Sri K. Pratap Reddy, Sri E. Rajender, Sri S. Ramlinga Reddy, Sri M. Satyanarayana Reddy, Dr. G. Vijayarama Rao and Sri T. Harish Rao.

MR. SPEAKER: Motion moved. The question is:

"That under Sub Rule 2 of Rule 300 of Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, the following Members to be named by the Hon'ble Speaker be suspended from the service of the House for today ":

Sri A. Chandrasekhar, Sri A. Govind Naik, Sri Ch. Laxma Reddy, Sri K. Laxma Reddy, Sri V. Lakshmikanth Rao, Sri K. Nagesh, Sri N. Narasimha Reddy, Smt. M. Padma Devender Reddy, Sri T. Padma Rao, Sri K. Pratap Reddy, Sri E. Rajender, Sri S. Ramlinga Reddy, Sri M. Satyanarayana Reddy, Dr. G. Vijayarama Rao and Sri T. Harish Rao.

(PAUSE)

The motion was carried and the Members were suspended from the service of the House for one day.

MR. SPEAKER: I request the Members who are suspended from the service of the House to kindly leave the House.

(At this stage, with the permission of the Hon'ble Speaker, Marshals entered the House and started removing the suspended Members from the House)
ఉ.8.40

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## కళింగ పట్నం, భావనపాడు వద్ద టిటోనియం స్పాంజ్ పరిశ్రమ ఏర్పాటు

ప్రశ్న నెం.81(5723)

సర్వశ్రీ నరేష్ కుమార్ అగర్వాల్ (ఇచ్ఛాపురం), కె. మురళీ మోహన్ (ఎచ్చర్ల), టి.గురుమూర్తి రెడ్డి (పెందుర్తి), ఆర్. సూర్యప్రకాశరావు (రాజమండ్రి) – గౌరవనీయులైన గనులు, భూగర్భ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) శ్రీకాకుళం జిల్లా, కళింగపట్నం దగ్గర భావనపాడు గ్రామంలో రష్యా, స్విట్జర్లాండ్ సహకారంతో టైటానియం స్పాంజి పరిశ్రమను నెలకొల్పాలని ప్రభుత్వం యోచిస్తున్న విషయం వాస్తవమేనా?
ఆ) అయితే, ఆ విధి విధానాలేమిటి? సదరు ప్రాజెక్టును ఎప్పటికి పూర్తి చేస్తారు?

**గనులు, భూగర్భ శాఖ మంత్రి(శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి):**

అ) లేదండీ . అయితే, శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్టణం మూడు జిల్లాలలోని ఏదో ఒక జిల్లాలో భూమి లభ్యతనుబట్టి ఈ పరిశ్రమను నెలకొల్పడమవుతుంది.
ఆ) ఆంధ్రప్రదేశ్ ఖనిజాభివృద్ధి సంస్థ లిమిటెడ్‌తో ఉమ్మడి రంగం క్రింద ఒకటో దశలో హెవీ మినరల్ శాండ్స్ మైనింగ్ ప్రయోజనంకోసం, రెండో దశలో ఇల్మెనైట్ ఆధార వ్యాల్యూ యాడెడ్ ప్రాడక్ట్ కోసం పారిశ్రామిక కాంప్లెక్సును నెలకొల్పడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 18.4.2006 వ తేదీన మెసర్స్ బోత్లి ట్రేడ్ ఎజి, స్విట్జర్లాండుతో ఒక ఎంఓయు కుదుర్చుకున్నది. ఒకటో ప్రాజెక్టు క్రింద రూ. 70 – 90 కోట్ల పెట్టుబడితో హెవీ మినరల్స్ మైనింగును, మినరల్ సెపరేషన్ ప్లాంటును నెలకొల్పడమవుతుంది. రెండో ప్రాజెక్టు క్రింద సుమారు రూ. 4500 కోట్ల పెట్టుబడి వ్యయంతో మినరల్ సెపరేషన్‌ను, ఇల్మెనైట్, గార్నెట్, సిల్మినేట్, రుటైల్, జిర్కాన్ ఇతర మినరల్ కాన్‌సెంట్రేట్లు, ఇల్మినేట్ ఆధార వ్యాల్యూ యాడెడ్ ప్రాడక్ట్‌ల ఉత్పత్తిని చేపట్టడమవుతుంది. ఎంఓయు ను పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ ఖనిజాభివృద్ధి సంస్థ లిమిటెడ్ 24.8.2006 తేదీన ఒక ఒప్పందాన్ని కూడా కుదుర్చుకున్నది. ఒప్పందం ప్రకారం మైనింగు లీజును ఉమ్మడి రంగ కంపెనీకి సబ్ లీజుకు ఇచ్చిన తేదీ నుండి మూడు సంవత్సరాల లోపల ఈ ప్రాజెక్టును నెలకొల్పడమవుతుంది.

శ్రీ కె. మురళీ మోహన్ : అధ్యక్షా, మా శ్రీకాకుళం జిల్లాలో సుమారు 190 కిలోమీటర్ల సముద్ర తీరం వుంది. ఈ సముద్ర తీరంలోని ఇసుకలో ఇల్మెనేట్ అనే ఖనిజం ఉంది. ఇది చాలా అరుదుగా దొరికే ఖనిజం . అదృష్టంకొద్దీ మాజిల్లాలో లభ్యంకావడం జరుగుతోంది. ఈ ఇల్మెనేట్ ఖనిజం టైటానియం స్పాంజి తయారుచేయడానికి ఉపయోగపడుతుంది . ఇది చాలా అరుదైన ఖనిజం, దీన్ని విమానాల్లో, ఎయిర్ స్పేస్‌లో ఉపయోగించడానికి పనికి వస్తుంది. దీన్ని ఇప్పటి వరకు రష్యా నుంచి మన దేశం దిగుమతి చేసుకుంటోంది. టైటానియం స్పాంజిని తయారుచేయడానికి ఉపయోగపడే ఈ ఖనిజం మన దగ్గర వున్నా ఇంతవరకు ఉపయోగించుకోలేదు. దయచేసి ప్రభుత్వం వెంటనే దీని విషయంలో చర్యలు తీసుకుని దానికి సంబంధించిన

పరిశ్రమను నెలకొల్పాలని కోరుతున్నాను. ఈ పరిశ్రమ స్థాపించడం వల్ల కనీసం పది వేల మంది శ్రీకాకుళం జిల్లా వాసులకు ఉద్యోగాలు లభించడానికి ఆస్కారం వుంది కాబట్టి ప్రభుత్వం ఆ దిశలో వెంటనే చర్యలు తీసుకోవాలి. ఈ టైటానియం స్పాంజి కార్మాగారాన్ని స్థాపించడానికి ఏఏ దేశాలతో మనం ఒప్పందం కుదుర్చుకున్నాం, వారెంత డబ్బు ఖర్చు పెడుతున్నారు, మన రాష్ట్ర ప్రభుత్వ వాటా ఎంత, పనులు ఎప్పుడు ప్రారంభమవుతాయి, స్థానికులకు ఎన్ని ఉద్యోగాలు లభిస్తాయి, ఇంతకు అనుమతులు లభించాయా లేదా తదితర విషయాలు తెలియజేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ టి. గురుమూర్తి రెడ్డి : అధ్యక్షా, మా మూడు జిల్లాలో ఒక మంచి ప్రాజెక్టు రావడానికి కృషి చేసిన గౌరవ ముఖ్యమంత్రివర్యులు డా. వై.యస్. రాజశేఖర్ రెడ్డి గారికి నా హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను. విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం ఈ మూడు జిల్లాలు కూడా వెనకబడిన జిల్లాలే . ఇలాంటి జిల్లాలకు ఎంతో ప్రాధాన్యతను ఇచ్చిన మన ముఖ్యమంత్రిగారికి మూడు జిల్లాల తరపున అభినందనలు తెలియజేస్తున్నాను. ఈ ప్రాజెక్టు దాదాపు రూ. 4500 కోట్లతో పూర్తవుతుంది. ఈ పరిశ్రమకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ వాటా ఎంత, ఎంతమందికి ఉపాధి అవకాశాలు ఏర్పడుతాయో తెలియజేయాలని కోరుతున్నాను. ఇలాంటి ప్రాజెక్టుల విషయంలో మూడు జిల్లాలకు మాగ్జిమమ్ ప్రయారిటీ ఇవ్వండని ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో మంచి బీచ్‌లున్నాయి. వాటికి సంబంధించి కూడా ప్రాజెక్టులు తీసుకరావలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి : అధ్యక్షా, భారతప్రభుత్వ శాఖ అయినటువంటి ఆటోమిక్ మినరల్ డివిజను యొక్క ప్రాథమిక సర్వే నివేదిక ప్రకారం భారతదేశంలో 375 మిలియన్ టన్నుల ఇల్మెనైట్ నిల్వలుండగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే 116 మిలియన్ టన్నులున్నాయని వెల్లడైంది. ఆంధ్రప్రదేశ్‌లో లభ్యమగు ఇల్మెనైట్‌ను ఉపయోగించి లోహం తయారుచేసే పరిశ్రమను నెలకొల్పాలనే ఉద్దేశ్యంతో ఆంధ్రప్రదేశ్ ఖనిజాభివృద్ధి సంస్థ ద్వారా భాగస్వామ్య పద్ధతిన ఈ పరిశ్రమను నెలకొల్పుటకు ఆసక్తి చూసే వారికోసం ఏప్రిల్ మాసం, 2005లో ప్రకటన ఇవ్వగా, 39 మంది ఆసక్తి కనబరిచారు. రష్యా దేశ సంస్థ అయిన స్టార్ హ్యాండిల్ జెస్ట్ వారు పరిశ్రమను నెలకొల్పడానికి ఆసక్తిని చూపారు. వీరు సుమారు రూ. 500 కోట్ల ప్రారంభ పెట్టుబడి నుంచి రూ. 4500 కోట్ల వరకు పరిశ్రమను స్థాపించడానికి ఆసక్తి కనబరిచారు. ఈ స్టార్ హ్యాండిల్ జెస్ట్ అన్నది రష్యా సంస్థ . బోత్లి ట్రేడ్ ఎజి,స్విట్జర్లాండు కంపెనీ భాగస్వామ్య పద్ధతిన ఆంధ్రప్రదేశ్ తీర ప్రాంతంలో వుండే ఇసుక నుంచి ఇల్మెనైట్‌ను వేరు చేసే పరిశ్రమను, అటు పిమ్మట ఇల్మెనైట్ నుంచి టైటానియం లోహం తయారుచేసే పరిశ్రమను నెలకొల్పడానికి ఆసక్తి చూపగా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 18.4.2006 నాడు వారితో ఒక అవగాహనా ఒప్పందం కుదుర్చుకున్నది. ఆంధ్రప్రదేశ్ ఖనిజాభివృద్ధి సంస్థ విశాఖపట్నం మరియు విజయనగరం జిల్లాల్లోని తీరప్రాంతంలో గల ఇసుక నిల్వలకు మైనింగ్ లీజు పొంది వీరికి ఇవ్వడానికి, జాయింట్ వెంచర్‌తో చేయడానికి ఒక ఒప్పందం కుదుర్చుకుంది. వీరు మొదటి దశలో రూ. 70 నుంచి రూ. 90 కోట్ల వరకు, రెండవ దశలో రూ. 4500 కోట్లతో టైటానియం స్పాంజిని ఉత్పత్తి చేయు పరిశ్రమలను నెలకొల్పడానికి ఒప్పందం కుదుర్చుకోవడం జరిగింది. ఈ పరిశ్రమ కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సుమారు నాలుగు వందల ఎకరాల స్థలాన్ని శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాలలో చూపించడానికి ఒప్పందం కుదుర్చుకుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఇది జాయింట్ వెంచర్, ఎపిఎండిసి మరియు ఆ కంపెనీ కలిసి జాయింట్ వెంచర్ క్రింద చేయడం జరుగుతోంది. వీరు 2.50 లక్షల టన్నుల ఉత్పత్తిని నిర్దేశంగా పెట్టుకున్నారు. దీని వల్ల మన ఖనిజాభివృద్ధి సంస్థకు సాలీనా రూ. 10కోట్ల ఆదాయం వస్తుందని గౌరవ

సభ్యులకు తెలియజేస్తున్నాను. ఇది గాకుండా ఖనిజాభివృద్ధి సంస్థకు 26 శాతం ఈక్విటీ కూడా ఉంటుంది. అంటే నికం లాభంలో కూడా 26 శాతం ఆదాయం ఎపిఎండిసి కి సమకూరుతుంది. ఈ పరిశ్రమ ఏర్పాటు చేయడం వల్ల స్థానికులకు ప్రత్యక్షంగానో, పరోక్షంగానో పది వేల మందికి ఉపాధి కలుగుతుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. రూ. 4500 కోట్లతో మూడు సంవత్సరాలలోపు దీన్ని ఏర్పాటు చేయడానికి ఒప్పందం కుదిరందని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.
ఉ.8.50

శ్రీ జి.ఎస్.ఎస్. శివాజి (సోంపేట) : అధ్యక్షా, దీనిలో ప్రధానంగా సముద్రపు ఇసుకను ముడిసరుకుగా వాడుతారు. మంత్రిగారు ఎ–కు సమాధానంగా భూమి లభ్యతను బట్టి ఏదో ఒక జిల్లాలోనే నెలకొల్పడం అవుతుందని అన్నారు. సప్లమెంటరీలో బహుశా శ్రీకాకుళంలో ఉన్నట్టుగా చెప్పారు. సముద్రపు ఇసుకతో చేస్తే ఎన్విరాన్‌మెంటల్ ప్రాబ్లమ్స్ చాలా సీరియస్‌గా ఉంటాయి. సముద్ర తీరం మన రాష్ట్రంలోనే కాదు, ఇతర రాష్ట్రాలలో కూడా ఉంది. కొన్ని టన్నుల సముద్రపు ఇసుకను తీస్తే కొంత ఖనిజం వస్తుంది. దీని గురించి సుదీర్ఘంగా అధ్యయనం జరిగిందా? పర్యావరణ పరిస్థితుల గురించి ఆలోచించారా? స్థలాన్ని ఐడెంటిఫై చేయడం జరిగిందా? శ్రీకాకుళం, విజయ నగరం, విశాఖపట్టణంలలో స్లలం ఐడెంటిఫై చేయడం జరిగిందా? ఎన్విరాన్‌మెంటల్ ప్రాబ్లమ్స్ పరిశీలించారా?

శ్రీ టి . గురుమూర్తి రెడ్డి: టైటానియం కర్మాగారం వస్తే పదివేల మందికి ఎంప్లాయ్‌మెంట్ వస్తుందని మంత్రిగారు ఇప్పుడే చెప్పారు. వారికి నా ధన్యవాదాలు. ఈ కర్మాగారం వైజాక్‌లో ఎన్‌టిపిసికి స్టీల్‌ప్లాంట్ కి మధ్యలో వారు నాలుగు వేల ఎకరాలు బీచ్‌కు కావలసిన సైట్ ఉంది. వైజాక్‌లో ఏర్పాటు చేస్తే బాగుంటుందని మా అభిప్రాయం . దయచేసి అది మా పర్వ్యూలో తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి: గౌరవసభ్యులు అడిగినట్లు ఇది ఇప్పటి వరకు భారతదేశంలోనే ఇటువంటి పరిశ్రమ లేదు. మురళీ మోహన్‌గారు చెప్పినట్లు టైటానియం లోహాన్ని మిధాని లాంటి రక్షణ సంస్థల వాళ్లు రష్యా నుండి దిగుమతి చేసుకుంటున్నారు. టైటానియం లోహాన్ని ఉత్పత్తి చేసి మన దేశానికి ఎగుమతి చేస్తున్నారు. దీని వల్ల విదేశీ మారక ద్రవ్యం ఎక్కువ ఖర్చు అవుతుంది. అటువంటి పరిశ్రమను ఇక్కడే నెలకొల్పితే టైటానియం అవసరాలు తీర్చడమేకాక ఎగుమతి కూడా చేయవచ్చు. ఇటువంటి పరిశ్రమలు ప్రపంచంలోనే మూడు ఉన్నాయి. ఇది నాలుగవ పరిశ్రమ అవుతుంది . భారతదేశంలో ఇది మొదటిది. గౌరవ సభ్యులు చెప్పినట్లు తీర ప్రాంతంలో ఉన్న ఇసుకను తీసుకోవడానికి తీరప్రాంతంలోనే పర్మిషన్ ఇస్తాము. ప్రశ్నలో పరిశ్రమ ఏర్పాటు అన్నారు. ఈ మూడు జిల్లాల్లో ఎక్కడ ల్యాండ్ దొరుకుతుందో అక్కడ ఏర్పాటు చేయడం జరుగుతుంది. తీసుకున్న ఇసుక 20 నుండి 30 శాతం వరకు మాత్రమే ఉపయోగపడుతుంది. తక్కిన ఇసుకను మరల అక్కడే వేయడానికి అవకాశం ఉంటుంది. మైనింగ్ చేయడానికి పరిశ్రమల స్థాపనకు కేంద్ర పర్యావరణ అనుమతులకు లోబడి మాత్రమే చేయడం జరుగుతుంది. మనం లీజు ఇచ్చిన తరువాత కేంద్రానికి పర్మిషన్ కోసం దీనిని పంపించడం జరుగుతుంది. ఇబ్బందులున్నాయా అని స్టడీ చేయడం జరిగింది. బీచ్ అండ్ మైనింగ్ వల్ల తాబేళ్ల సంతతికి ఇబ్బంది అవుతుందని పర్యావరణ పరిశీలకులు అభిప్రాయం వ్యక్తం చేశారు. తాబేళ్ల పిల్లలను వీది కుక్కలు తినడం వల్ల వాటి సంతతిని కాపాడలేకపోతున్నాము. లీజుకు ఇచ్చి వాటిని కాపాడే బాధ్యతను వారికి అప్పచెప్పడానికి చూస్తున్నాము. మొత్తం చేయడానికి అవకాశం ఉండదు. కొంత కొంత ప్రదేశం మాత్రమే చేస్తారు కాబట్టి వాటిని కాపాడే

బాధ్యతను వారికి అప్పచెప్పాలని నిర్ణయించడం జరిగింది. పర్మిషన్ కొరకు సెంట్రల్ గవర్నమెంట్‌కు పంపించడం జరిగింది. వారు పర్మిషన్ ఇస్తేనే మనం లీజు, సబ్ లీజు ఇవ్వడం జరుగుతుంది.

## పారిశ్రామిక అభివృద్ధి కోసం ఎ.పి.ఐ.ఐ.సి. భూసేకరణ

ప్రశ్న నెం. 82(6087)

సర్వశ్రీ ఇ. దయాకర్‌రావు (వర్ధన్నపేట), నాగం జనార్ధన రెడ్డి (నాగర్‌కర్నూలు), సిహెచ్. అయ్యన్నపాత్రుడు (నర్సీపట్నం), టి. దేవేందర్ గౌడ్ (మేడ్చల్), కె. హరీశ్వర్ రెడ్డి (పరిగి), దేవినేని ఉమామహేశ్వర రావు (నందిగామ) – గౌరవనీయులైన పర్యాటక, చక్కెర, భారీ పరిశ్రమలు, వాణిజ్య ఎగుమతుల అభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ. పారిశ్రామిక అభివృద్ధికి మౌళిక సదుపాయాలను సమకూర్చే నిమిత్తం భూమిని సేకరించవలసిందిగా ప్రైవేటు వ్యక్తులకు ఎపిఐఐసి నోటీసులను జారీ చేసిన విషయం వాస్తవమేనా,?

ఆ. అయితే, అందుకు సంబంధించిన వివరాలు ఏమిటి?

ఇ. కొన్ని ప్రాంతాలలో భూమిని సేకరించడానికి ప్రైవేటు వ్యక్తులకు జారీ చేసిన నోటీసులను ఉపసంహరించిన విషయం కూడా వాస్తవమేనా?

ఈ. అయితే, అందుకు సంబంధించిన వివరాలు ఏమిటి?

**పర్యాటక, చక్కెర, భారీ పరిశ్రమలు, వాణిజ్య ఎగుమతుల అభివృద్ధి శాఖ మంత్రి (డా.జె. గీతారెడ్డి)**

అ. అవునండీ. హైదరాబాదులోని ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ లిమిటేడ్ చేసిన అభ్యర్థన ఆధారంగా, సంబంధిత భూసేకరణ అధికారులు నోటీసులను జారీ చెయ్యడం జరిగింది.

ఆ. రాష్ట్రంలోని వివిధ జిల్లాలలో భూసేకరణ 22070.20 ఎకరాల విస్తీర్ణం మేర పట్టా భూమిని ప్రకటించడమయింది. వివరాలను సభాసమక్షంలో ఉంచడమయినది.

ఇ. అవునండీ.

ఈ. భూసేకరణ చట్టం క్రింద 1840.00 ఎకరాల విస్తీర్ణం మేర పట్టా భూమిని సేకరణ నుండి ఉపసంహరించడమయింది / రద్దు చేయడమయింది. వివరాలను సభాసమక్షంలో ఉంచడమయినది.
I will read out the extent. The land under acquisition by APIIC. I will give district-wise figures.

MR. SPEAKER: You have already given a statement. It is already on the Table of the House.

(Interruptions)

Anyway, Short Discussion is coming up and you can take it up then.

(Interruptions)

Immediately after Question-Hour. మీరు తలుచుకుంటే అయిపోతుంది.

శ్రీ కె.రోశయ్యః తమకు ఒక మనవి. మన టైమ్ సేవ్ చేయడానికి మిగిలిన సబ్జక్ట్సు తీసుకోవచ్చు. ఈ క్వశ్చన్‌లోనే డిస్కషన్ చేయడానికి మాకు అభ్యంతరం ఏమి లేదు. మిగిలిన క్వశ్చన్స్ ఆన్సర్ లేకుండా పోతాయి. ఈ క్వశ్చన్ డిస్కషన్‌తోపాటు క్లబ్ చేస్తే సభా సమయం కలిసి వస్తుంది.

(ప్రతిపక్ష సభ్యులు రెండూ కలిపి డిస్కస్ చేయడానికి ఒప్పుకున్నారు.)

MR. SPEAKER: Now, this Question will be clubbed with Short Discussion.

## పురపాలక సంఘాలలో వీధి నీటి కుళాయిల వ్యవస్థను రద్దు చేయుట

ప్రశ్న నెం. 83(5668)

శ్రీ చల్లా రామకృష్ణారెడ్డి (కోయిలకుంట్ల) – గౌరవనీయులైన మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా,ః

అ. ప్రతి ఇంటికి వాటర్ ట్యాప్‌ను ఏర్పాటు చెయ్యాలన్న ఉద్దేశ్యంతో, మున్సిపాలిటీలలో స్ట్రీట్ వాటర్ ట్యాప్ విధానాన్ని నిలిపి వేయాలన్న ప్రతిపాదన ఉన్న విషయం వాస్తవమేనా,

ఆ. అయితే, ఈ విషయంలో రెగ్యులేషన్లను రూపొందించారా, వాటి వివరాలేమిటి,

ఇ. ఈ విషయంలో లోయర్ మిడిల్ క్లాసు, మిడిల్ క్లాసు, బిపిఎల్ కేటగిరీల వారి నైవాసిక ప్రాంతంలో తీసుకోబోయే ప్రత్యామ్నాయ చర్యలేమిటి,

**మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ కోనేరు రంగారావు)**

అ. అతి త్వరలో ప్రతి కుటుంబానికి వాటర్ ట్యాప్‌ను ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన ఉంది. ప్రతి కుటుంబానికి పైపు నీటి సరఫరా కనెక్షన్ ఇచ్చేంతవరకు స్ట్రీట్ వాటర్ ట్యాప్‌ను నిలిపివేయడం జరగదు.

ఆ. ప్రతిపాదన పరిశీలనలో ఉంది.

ఇ. రు.1200 లను 12 వాయిదాలలో చెల్లించే విధంగా బిపిఎల్ కుటుంబాలకు వ్యక్తిగత ట్యాప్ కనెక్షన్స్‌ను ఏర్పాటు చేసే ఒక విధానం ఉంది.

శ్రీ చల్లా రామకృష్ణా రెడ్డిః అధ్యక్షా నెలకు ఒక రోజు పున్నమి వచ్చినట్టుగా ఉంది. గతంలో ప్రతి ఆల్టర్నేటివ్ డేకు ఒక క్వశ్చన్ వచ్చేది. ఇప్పుడు కొంతమంది మహానుభావుల పుణ్యమా అని సెషన్‌కు ఒక క్వశ్చన్ మాత్రమే వస్తుంది. వాళ్లు దేశోద్ధారకులన్నట్లు, మేము ఏమి కానట్టు.

ఉ. 9.00

సార్, అప్పుడు బ్రహ్మాండమైన ముఖ్యమంత్రి ఉండేవారు. ఆయన పేరు నాకు సరిగ్గా గుర్తులేదు. అవిశ్రాంతంగా, నిర్విఘ్నంగా, దిగ్విజయంగా భట్టి విక్రమార్కునిగా లాగ ఎనిమిది సంవత్సరాల ఎనిమిది నెలల పదమూడు రోజులు పరిపాలన చేశారు.

(తెలుగుదేశం పార్టీకి చెందిన శ్రీ ఇ. దయాకర్ రావుచే అంతరాయం)

This leads to my main question. అధ్యక్షా, ఆయన కాలంలో బ్రహ్మాండమైన పథకాలు పెట్టారు. అందులో ఒకటి ఏమిటంటే, ఆడపిల్ల పుడుతూనే అయిదు వేలు ఇచ్చారు. ఈ కొలువులో అక్కడ నేను

నాల్గవ సీటులో ఉండేవాడిని. తమరు మా ముందు సీట్‌లో ఉండేవారు. ఆడపిల్ల తల్లి గర్భం నుండి పడుతూనే విలేజ్ సెక్రటరీ .....

మిస్టర్ స్పీకర్: రామకృష్ణా రెడ్డి గారు క్వశ్చన్‌కి సంబంధించి స్పెసిఫిక్‌గా అడగండి.

శ్రీ చల్లా రామకృష్ణారెడ్డి: అధ్యక్షా, నేను క్వశ్చన్స్ బాగా అడుగుతాను. ఆడపిల్ల క్రింద పడుతూనే మూడు వేల నూట పదహార్లు, ఉయ్యాలలో వేసినప్పుడు మూడు వందల పదహార్లు తరువాత మిగతా డబ్బు విలేజ్ సెక్రటరీ ఇచ్చేవారు. అట్లాంటిదేనా ఈ ప్రతి ఇంటికి నీటి పథకం అని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను. ఇది నా మొదటి ప్రశ్న. మంత్రి గారు నా తండ్రి లాంటి వారు. What is the G.O. number, When it was issued? అది కంప్లీట్‌గా అమలు అవుతుందా? ఇది నా రెండవ ప్రశ్న. బిలో పావర్టీ లైన్‌లో ఉన్నవాళ్లు పన్నెండు వందల రూపాయలు, నెలకు వంద రూపాయలు లాగ పన్నెండు నెలలో చెల్లిస్తే ట్యాప్ కనెక్షన్ ఇస్తామని చెబుతున్నారు, అఫ్‌కోర్స్ వాటర్ ఛార్జెస్ కూడా కలెక్ట్ చేస్తారేమో తెలియదు. ఈ స్కీమ్ క్రింద రాష్ట్ర వ్యాప్తంగా ఎన్ని అప్లికేషన్స్ రిసీవ్ చేసుకున్నారు? ఎన్నింటిని ఫుల్‌ఫిల్ చేశారు? ఎన్నింటికి కనెక్షన్స్ ఇచ్చారో తెలియజేయాలని మంత్రి గారిని అడుగుతున్నాను. నగర పాలక సంస్థలలో గాని మున్సిపాలిటీ టౌన్స్‌లో గాని ఇంటికి ఒక కుళాయి ఇవ్వడానికి అవకాశం ఉందా? ఒక వేళ అలా ఉంటే మనం యాక్సెప్టబుల్ స్టాండర్డ్స్‌లో క్వాలిటీ వాటర్ ఇవ్వగలుగుతామా, మనకు అలా ఇవ్వడం సాధ్యమవుతుందా? ఈ స్కీం సమర్థవంతంగా అమలుపరచడానికి తగినంత ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మన డిపార్ట్‌మెంట్‌కి ఉందా? 24/7 అనే నిబంధన అమలులో ఉందా అని అడుగుతున్నాను. డా.వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారి నాయకత్వంలో నేను ప్రభావితం అయ్యాను. అందుకే ఇన్ని క్వశ్చన్స్ అడిగాను. జలయజ్ఞం లాంటి మంచి పథకాలు ప్రతి డిపార్ట్‌మెంట్‌లో ప్రవేశపెట్టారు. దీనిని సమర్థవంతంగా, బాధ్యతాయుతంగా, ధర్మంగా, చిత్తశుద్ధిగా అమలుపరిచే మంత్రులు, బ్యూరోక్రసీ యూనిట్ ఉందా లేదా అని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ కోనేరు రంగారావు: అధ్యక్షా, ఆడపిల్ల పుట్టగానే అయిదు వేల రూపాయలు ఇచ్చారు అనే దాని గురించి మాట్లాడారు. అలాంటిది కాదు ఇది. బిలో పావర్టీ లైన్‌కి సంబంధించిన కుటుంబాలకు ట్యాప్ కనెక్షన్ ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నాము. అది అమలులో ఉంది. జి.ఒ.యం.ఎస్, 203, 302, తేదీ 13 ద్వారా కొన్ని మార్గదర్శక సూత్రాలను జారీచెయ్యడం జరిగింది. ట్యాప్ కనెక్షన్స్ ప్రతి వైట్ కార్డ్ ఉన్నటువంటి వాడికి ఇవ్వాలని మార్గదర్శక సూత్రాలలో ఉంది. స్లమ్ ఏరియాస్‌లో ఉన్న వారికి అందరికీ ఇవ్వాలని మార్గదర్శక సూత్రాలలో ఉందని మనవిచేస్తున్నాను. అదే విధంగా తప్పకుండా ఇవి అమలుజరుపుతున్నాము. ఎన్ని అప్లికేషన్స్ వచ్చాయి, ఎన్ని కన్సిడరేషన్‌లో ఉన్నాయి అని వారు అడిగారు. ఇప్పటికే 90 వేల 455 అప్లికేషన్స్‌ని మేము రిసీవ్ చేసుకున్నాము. 60 వేల 117 కన్సిడరేషన్‌లో ఉన్నాయి. 52 వేల 57 కనెక్షన్స్ ఇప్పటికే ఇచ్చాము. ఇంకా మిగతా వాటికి వారు వందరూపాయలు కట్టాలి. బయట కట్టిన వాటికి ఛార్జెస్ కూడా మేమే భారిస్తాము. లోపల మాత్రం వాళ్లే ట్యాప్ కనెక్షన్ పెట్టుకోవాలి. ఆ ఏర్పాట్లు జరుగుతున్నాయి. పేద వాళ్లందరికీ మంచినీళ్లు, ట్యాప్ కనెక్షన్స్ ఇవ్వాలనే ఉద్దేశ్యంతో సి.యం గారు ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది. దానిని తప్పకుండా, కట్టుదిట్టంగా అమలుజరుపుతామని గౌరవసభ్యులకు తమ ద్వారా మనవిచేస్తున్నాను.

శ్రీ ఎం.ఎ. గఫూర్ (కర్నూలు): అధ్యక్షా, వైట్ కార్డ్ ఉన్నటువంటి వారికి పన్నెండు వందల రూపాయలు కడితే కనెక్షన్ ఇస్తామని అంటున్నారు. సమాధానం లో అన్ని ఇళ్లకు ఇచ్చినతరువాత పబ్లిక్ ట్యాప్ నిలిపివేస్తామని

మంత్రి గారు చెబుతున్నారు. ఇది ప్రభుత్వం నిర్ణయించినటువంటి పథకమా, లేక ప్రభుత్వం ఇతర ఆర్థిక సంస్థల సహకారంతో అప్పుతీసుకుంటే వారు ఏదైనా నిబంధన పెట్టారా, ఆ నిబంధన మేరకు ఇటువంటి ప్రణాళికను రూపొందించారా? మున్సిపాలిటీస్‌లో, కార్పొరేషన్‌లో ప్రతి ఇంటికి ట్యాప్ కావాలనే డిమాండ్ కంటే, ఉండే ట్యాప్స్‌కు నీళ్ల ఇవ్వమని అడుగుతున్నారు. బిందెలు పట్టుకొని వందలాది మంది ప్రదర్శనలు చేసే పరిస్థితి రాష్ట్రంలో ఉంది. ఉన్నటువంటి ట్యాప్స్ నుండి నీళ్ల రావడం లేదు మహానుభావా, అర్థగంటో, గంటో నీళ్ల ఇవ్వండి అనే దుస్థితిని పెట్టుకొని కొత్త ప్రణాళికను ఎందుకు పెట్టారు? బలవంతంగా పెట్టారా? ఈ అగ్రిమెంట్ ఉంటే, ఎవరితో జరిగింది, ఎప్పుడు జరిగింది, గత ప్రభుత్వంలో జరిగిందా, ఈ ప్రభుత్వంలో జరిగిందా అనే విషయాలను నేను తెలుసుకోవాలనుకుంటున్నాను. మంత్రి గారు మాట్లాడుతూ 90 వేల అప్లికేషన్స్ వచ్చాయి, అరవై వేల అప్లికేషన్స్‌ను కన్సిడర్ చేశామని చెబుతున్నారు. ఫీల్డ్ లెవల్‌లో మేము ఫేజ్ చేస్తున్నాము. పన్నెండు వందల రూపాయలకు కనెక్షన్స్ ఇవ్వడానికి పైప్‌లైన్స్ మున్సిపాలిటీల దగ్గర లేవు. ఏవైనా నిధులు ఇస్తున్నారా? పేదవాడికి కనెక్షన్ ఇవ్వడానికి పైప్‌లైన్స్ ఇవ్వాలి. నిధులు ఇస్తున్నారా, ఇస్తారా అనే విషయాలు తెలపాలని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

ఉ.9-10

శ్రీ జి.కిషన్ రెడ్డి (హిమాయత్‌నగర్) : అధ్యక్షా, దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నవారికి, తెల్ల రేషన్ కార్డు ఉన్నవారికి ఈ కనెక్షన్లు ఇస్తున్నారు. ముందు వంద రూపాయలు కట్టండి, కనెక్షన్ తీసుకోండని చెప్పి, కనెక్షన్ తీసుకొన్న తరువాత నెలవారీ బిల్లులు జారీచేసే ఆలోచన ఉందా? ఎందుకంటే వారు పేదవారు, కార్మికులు కాబట్టి వారు మున్సిపాలిటీ వారిచ్చే బిల్లులు కట్టలేక కనెక్షన్‌లు రెండు, మూడు నెలలకే డిస్‌కనెక్ట్ అవుతాయి కాబట్టి. ఎందుకంటే హైదరాబాదు నగరంలో ఇటువంటి పరిస్థితి ఉంది కాబట్టి. ఈ విషయంలో ప్రభుత్వం తక్కువ రేటుకు మంచినీరు అందించేందుకు తీసుకోవలసిన అవసరముందని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. కానీ ప్రభుత్వం కనెక్షన్ ఇవ్వడం వరకే మన బాధ్యత అనుకుంటే తీరిపోదు. నగరంలో ఉన్న చిన్న చిన్న కార్మికులు, పేదవారు, కూలీ నాలీ చేసుకునేవారు ఎక్కువ ఉన్నారు కాబట్టి పబ్లిక్ నల్లాలు తొలగించే ప్లాన్ చేస్తున్నారు. ఆ విధంగా పబ్లిక్ నల్లాలను తొలగించి రూ.1200/-లతో అనగా నెలకు వంద రూపాయలు చొప్పున చెల్లించి కనెక్షన్ ఇస్తున్నాము. అలా కనెక్షన్ ఇస్తే వారికొచ్చే ఆదాయంతో ఎంత కరెంటు బిల్లు కట్టగలుగుతాడు, ఎంత నీటి బిల్లు కట్టకలుగుతాడు. కాబట్టి ప్రభుత్వం ఆ విధంగా ఆలోచించి తగు చర్యలు తీసుకోవలసిందిగా మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కోనేరు రంగారావు: అధ్యక్షా, పేదవారికి కూడా నల్లా పెట్టుకునేందుకు అవకాశం కల్పించాలనే ఒక సద్భావంతో, పెద్దవారికి మాత్రమే కాదు, పేదవారికి కూడా మంచినీటి కనెక్షన్ ఉండాలనే ఎంతో ఉన్నతమైన ఆశయంతో ముఖ్యమంత్రిగారు ఈ నిర్ణయం తీసుకొంటే ఎవరిదైనా వత్తిడి ఉందా, ఒడంబడిక ఏమైనా చేసుకున్నారా, లేకపోతే ప్రపంచ బ్యాంకు వారేమైనా మేమిచ్చిన డబ్బులను ఇలా చేయాలని అదేశించారా అని ప్రశ్నలు వేయడం, కమ్యూనిస్టు పార్టీ నాయకులైన గఫూర్‌గారు అలా అనడం చాలా అన్యాయం . పేదవారికి కూడా సమాజంలో వారి ఇండ్లలో కుళాయి త్రిప్పుకొని మంచినీరు పొందే హోదాను కలిగించాలనే ఒక ఉన్నతమైన భావంతో ముఖ్యమంత్రిగారు ఈ నిర్ణయం తీసుకున్నారు. అంతేగాని, ఎవరి వత్తిడులకు గాని, ఎవరి ఒడంబడికలకు గానీ ఈ కార్యక్రమం చేయలేదు. అందుచేత ఇటువంటి కనెక్షన్ తీసుకున్నవారికి ఎటువంటి పన్నులు వేయడంగానీ, ఇంకొకటి గానీ లేదు. మేము ఇవ్వాలనుకొన్నాము కాబట్టి నగరంలోనే కాదు, రాష్ట్రమంతటా తప్పకుండా అమలుపరచే ప్రయత్నం చేస్తాము. అయినా కిషన్‌రెడ్డిగారు అడిగారు కావున

చెబుతున్నాను ఈ సదుపాయం దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నవారికి తెల్లకార్డు ఉన్న వారికి మాత్రమే ఈ విధంగా రూ.1200/-లకు ఇస్తున్నాము. వారినుంచి ఏవిధమైన పన్నులు వసూలు చేసే ఆలోచన లేదు, బిల్లులు ఇచ్చే ఆలోచన అంతకంటే లేదు. వారికి తప్పకుండా ఇవ్వాలనే ఉద్దేశంతో చేశాం . అందుచేత వారికి ఏవిధమైన ఇబ్బందులు ఉండవు. రాష్ట్రంలో ఉన్న అటువంటి అర్హత కలవారందరికీ ఈవిధమైన కనెక్షన్‌లు ఇస్తామని, వారికి ఏ విధమైన ఇబ్బందులు ఉండవని మనవి చేస్తున్నాను.

శ్రీ పి.శశిధరరెడ్డి (మెదక్) ః అధ్యక్షా, కనెక్షన్ ఇస్తున్నందుకు చాలా సంతోషం. మరి నీరు ఎక్కడి నుంచి తీసుకొస్తారో వారు స్పెసిఫిక్‌గా చెప్పాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ చల్లా రామకృష్ణారెడ్డిః అధ్యక్షా, నాకు తెలిసినంతవరకు మంత్రిగారు జీవో నంబరు పొరపాటుగా చెప్పారని అనుకుంటున్నాను. గౌరవ మంత్రిగారు జీవో నంబరు 213 అన్నట్లున్నారు. నాకు తెలిసినంతవరకు 313 అనుకుంటున్నాను. అలాగే తేదీ 13 కాకుండా తేదీ.3.8.2004 అన్నట్లుగా జీవో వచ్చింది మా ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డిగారి నాయకత్వ కాలంలోనే ఇది అమలు చేశారు. ఇప్పుడు ఒక ప్రశ్న వేస్తున్నాను. క్వాలిటీ వాటర్ అంటే ఫ్లోరైడ్ లేకుండా మనము సప్లై చేస్తున్నామా . ఫ్లోరైడ్ శాతం 1.5 మి.గ్రాశాతం వరకు ఒక లీటరుకు ఉంటుంది. అంతకంటే ఎక్కువ ఉంటే మాత్రం చాలా కష్టం . నల్గొండ జిల్లాలోని 21 మండలాలలోని 572 గ్రామాలలో దరిదాపుగా ఒక లీటర్ నీటిలో 4,5,6,7,8 మి.గ్రా. వరకు ఫ్లోరైడ్ ఉంది. వారంతా క్రిపుల్డ్ సర్. ఈ ఫోటోలో చూడండి. నిన్ననే ఈనాడు పేపర్లో వచ్చింది. నేను కూడా ఈ ప్రభుత్వంలో సభ్యుడిని కాబట్టి క్వాలిటీ వాటర్ మనం ప్రజలకు ఇవ్వడానికి వీలున్నదాన్ని బట్టి ఇస్తాము. That is flouride water....

MR. SPEAKER : You want quality water. That is enough now. We cannot go on like this. No more on this. On water sources and water quality, మీరు అన్ని ఇష్యూస్ అడిగారు. మంత్రిగారు సమాధాదనం చెప్పాలి కదా. రామకృష్ణారెడ్డిగారు చాలా ప్రశ్నలు అడిగారు కదా. మంత్రిగారు సమాధానం చెబుతారు. వారికి కూడా అవకాశం ఇద్దాం .

శ్రీ కోనేరు రంగారావుః అధ్యక్షా, వాటర్ సోర్స్ ఉన్నంతవరకు ఈవిధంగా త్రాగునీరివ్వడానికి మేము ఆలోచన చేస్తున్నాము. లేని ఎడల వాటర్ సోర్స్‌ను క్రియేట్ చేయడానికి కూడా ఆలోచన చేస్తున్నాము. ఒకవేళ ట్యాప్ కనెక్షన్‌కు నీరు చాలకపోయినట్లయితే ట్రాన్స్‌పోర్టుద్వారా నీరిచ్చే ఏర్పాట్లు మేము చేస్తున్నాం . ఒకళ అలాంటి పరిస్థితులు ఉన్నట్లయితే మూడు రకాలుగా ఇస్తాము. ఒకటి ట్యాప్ ద్వారా ఇస్తాము. రెండవది ట్రాన్స్‌పోర్టుద్వారా చేస్తాము, లేకపోతే బోర్లువేసి భూగర్భ జలాలు కూడా తోడి వారికి సరఫరా చేస్తాం . నీటిని ఆరోగ్యవంతంగా మాత్రమే ఇవ్వడానికి ప్రభుత్వం ఆలోచన చేస్తున్నది. ఎక్కడైనా అనారోగ్యకరమైన పరిస్థితులు ఉంటే వాటిని నివారించడానికి కూడా ఆలోచన చేస్తున్నాం . అందుచేత మేం అధికారంలోకి వచ్చిన తరువాత ఏ మునిసిపాలిటిలో కూడా కుండల ప్రదర్శన జరగలేదు. ముఖ్యమంత్రిగారు చాలా పర్టిక్యులర్‌గా రెవ్యూలపైన రెవ్యూలు చేసి మంచినీటిని సరఫరా చేసే విషయంలో ఏవిధమైన రాజీ పడటానికి వీలులేదని అధికారులకుగానీ, మాకు గానీ ఆదేశాలు జారీచేశారు. మీకు తెలుసు ఈ పట్టణాలలో గానీ, నగరాలలో గానీ రెండు సంవత్సరాల పూర్వం ఖాళీ కుండల ప్రదర్శనలు జరిగాయి. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ రెండున్నర సంవత్సరాల కాలంలో అలాంటి ప్రదర్శనలు లేకుండా అన్ని మునిసిపాలిటిలలోని ప్రజలందరికీ మంచినీటిని

సరఫరా చేయడానికి అత్యంత బాధ్యతాయతంగా మా శాఖ పనిచేస్తుందని నేను మీద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

(INTERRUPTIONS FROM SRI M.A.GAFFOOR)

MR. SPEAKER : What is this Gaffoor Sahab ? Please be calm my dear friend. Kindly be calm. Yes, have been given an opportunity.

SRI M.A. GAFFOOR : He has taken my name. It is my responsibility to answer.

MR. SPEAKER : Let me take stock of it. I will give you an opportunity. No, this is not the way. Yes, you have made your point. I will give you opportunity once again. Now, please take your seat.

శ్రీ చల్లా రామకృష్ణారెడ్డిః థాంక్యూ సర్. నాది ఒకే ఒక ప్రశ్న. భారతీయ జనతా పార్టీ సభ్యులు, కమ్యూనిస్టు సభ్యులు ఎందుకు మాట్లాడతారు. నా పాయింట్ నేను అడిగాను. మరలా స్పెసిఫిక్‌గా అడుగుతున్నాను. ఫ్లోరైడ్, బ్రాకిష్ వాటర్ చేదుగా, ఉప్పగా ఉంటుంది. అటువంటి నీటిని కాకుండా పరిశుభ్రమైన నీటిని ఇస్తున్నామా? అలా ఇచ్చేదానికి మనకు సరైన మౌలిక సదుపాయాలు ఉన్నాయా? అలాంటి క్వాలిటి వాటర్ సప్లై చేయగలుగుతున్నామా? నేను ఇంకొక ప్రశ్న అడిగాను 24/7. What is meant by 24/7 ? అది ఉందా? ఏమిటది? ఉంటే అమలవుతుందా? అని అడుగుతున్నాను.

MR. SPEAKER : It is the property of the House.

శ్రీ ఎం .ఏ. గఫూర్ః అధ్యక్షా, ఒక ప్రశ్న సభలో వస్తే అది ప్రాపర్టీ ఆఫ్ ద హౌస్. అది వారి సొంత ప్రాపర్టీ కాదు.

మిస్టర్ స్పీకర్ః నిజమే. Is there any dispute on that ? Now, ask your supplementaries. నేను క్లారిఫై చేశాను కదా.

శ్రీ ఎం .ఏ. గఫూర్ః రెండవది, గౌరవ మంత్రిగారు ఏమన్నారంటే మాకు అలాంటి ఒప్పందాలు ఏమీ లేవని అన్నారు.

ఉ. 9.20

మా ప్రభుత్వంలో స్వంతగా మా బుర్రలో ఆలోచన వచ్చింది అన్నందుకు సంతోషం . మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ తరపున ' నగరదీపిక' అనే మాసపత్రిక రిలీజ్ అవుతోంది. పోయిన మాసపత్రిక చదవండి గౌరవ మంత్రిగారూ. రు. 1200 డబ్బు కట్టిన పేదవారికి మీరు 90 శాతం కనెక్షన్స్ యిస్తే తప్ప గ్రాంట్ యివ్వము అని మునిసిపల్ కార్పొరేషన్స్‌కు, మునిసిపాలిటీలకు మీరు వ్రాశారా, లేదా అనేది స్పెసిఫిక్‌గా ఆన్సర్ యివ్వండి. బిపియల్ ఫ్యామిలీస్‌కు సహాయం చేస్తున్నామని అన్నారు. వారికి యిచ్చే వాటర్ కనెక్షన్‌కు సంబంధించి మంత్లీ ఛార్జెస్ నుండి మినహాయింపు యిస్తారా, లేదా?

శ్రీ కోనేరు రంగారావు: అధ్యక్షా, ఈయొక్క బిపియల్ ఫ్యామిలీస్‌కు యిచ్చే వాటర్ విషయంలో ఏవిధమైన ట్యాక్స్ లేదు. వారికి ఉచితంగానే నీటిని సరఫరా చేస్తున్నాము. గౌరవసభ్యులు రామకృష్ణారెడ్డి గారు ఒక ప్రశ్న వేశారు. నాణ్యమైన వాటర్ యివ్వడానికి ఆలోచిస్తున్నాము. ఫిల్టర్డ్ వాటర్ యిస్తున్నాము. వారు చెప్పినటువంటి సంఘటనలు జరిగివుంటే, మా దృష్టికి వస్తే తప్పకుండా యిన్‌స్పెక్షన్ చేసి వాటిపైన చర్య తీసుకుంటాము. వాటిని రెక్టిఫై చేస్తామని మనవి చేస్తున్నాను. నాణ్యమైన, ఆరోగ్యకరమైన మంచినీటిని ప్రజలకు సరఫరా చేయాలనేది ప్రభుత్వ ధ్యేయం, ఆలోచన అని తమ ద్వారా మనవి చేస్తున్నాను. 24/7 అంటే వారంలోని ఏడు రోజుల్లో రోజూ 24 గంటలూ మంచినీటి సరఫరా చేయాలనేది. ఈ ఆలోచన, ధ్యేయం మా ముఖ్యమంత్రికి వుంది. దానికి కావలసిన ఆలోచన చేస్తున్నాము. భవిష్యత్తులో నీటి వనరులను సమకూర్చుకున్న తరువాత గ్రాడ్యుయల్‌గా అమలుచేయాలనేది ప్రభుత్వ ధ్యేయం . అధ్యక్షా 90 శాతం కనెక్షన్స్ అన్నారు. అప్లికేషన్స్ పెట్టుకున్న ప్రతి బిపియల్ ఫ్యామిలీకి సర్వే ప్రకారం తప్పకుండా యివ్వడం జరుగుతుంది. తెల్లకార్డు వున్న ప్రతి ఒక్కరికి నూటికి నూరు శాతం యివ్వడానికి ప్రయత్నం చేస్తున్నాము. అప్లికేషన్ పెట్టుకొని, 100 రూపాయలు కూడబెట్టుకున్న తరువాత, ఇంటిలోపల ట్యాప్‌కు కావలసిన పరికరాలను అమర్చుకున్న వెంటనే మేము కనెక్షన్ యిస్తాము అధ్యక్షా. నీరు వున్నంతవరకు యిస్తాము. నీరు లేకపోతే ట్రాన్స్‌పోర్టేషన్ ద్వారా యిస్తాము. లేకపోతే ఆ ఏరియాలో బోర్‌వెల్స్ కూడా వేస్తాము.

MR. SPEAKER : Question No.6066, Minister for Major and Medium Irrigation.

(INTERRUPTIONS FROM SRI G. KISHAN REDDY AND SRI M.A. GAFFOOR)

MR. SPEAKER: There is no bill for white card holders.

శ్రీ జి. కిషన్ రెడ్డి: అధ్యక్షా, పేదవారికి బిల్స్ వస్తున్నాయా, లేదా?

శ్రీ కోనేరు రంగారావు: రు. 1200 కట్టిన వారికి యిచ్చే ట్యాప్ కనెక్షన్స్‌కు సంబంధించి ఒక్క రూపాయి కూడా వసూలు చేయము.

## నెల్లూరు జిల్లాలో సోమశిల-కండలేరు వరద ప్రవాహ కాలువ లైనింగు పనులు

ప్రశ్న నెం.84 (6066)

Sri Nagam Janardhan Reddy, Sri S. Maruthi (Choppadandi), Sri N. Amaranatha Reddy (Punganur), Sri K. Balarama krishna Murthy (Addanki), Sri P.Keshav (Uravakonda)and Sri D. Narendra Kumar (Ponnuru) -Will the Minister for Major Irrigation and Medium Irrigation be pleased to state:

a) Whether it is a fact that the lining work pertaining to Somasila-Kandaleru Flood Flow Canal in Nellore District has been taken up along with other works as a part of Telugu Ganga with an amount of Rs.175 crores;

b) Whether it is also a fact that for the lining work taken up for the said Flood Flow Canal with Rs.90 crores it has been specified in the tender agreement that the thickness of the lining should be 150 mm.

c) Whether it is a fact that the contractor is carrying out the lining work with 100 mm to 125 mm thickness;

d) Whether it is a fact that it has been found in the inspections carried out recently by the Vigilance and Enforcement officials that the thickness of the lining has been reduced and quality of works is not upto the standards; and

e) If so, the action being taken by the Government in the matter?

**MINISTER FOR MAJOR AND MEDIUM IRRIGATION (SRI PONNALA LAXMAIAH) :**

a) Yes Sir.
b) Yes Sir.
c) The lining was proposed in Cement Concrete M 10 grade with thickness of 150 mm. in the agreement. Subsequently, after examining the designs furnished by the Agency, Higher Mix of M 15 grade was approved by the CE/CDO, Hyderabad with 125 mm thickness. Hence, the lining work is being done with 125 mm thickness.
d) The Vigilance and Enforcement officials have inspected the lining work recently. However, no report has been sent by them so far to the department.
e) After receipt of report from Vigilance and Enforcement Department, necessary action in the matter will be taken.

డాక్టర్ యన్. జనార్దనరెడ్డి: అధ్యక్షా, ఈ ప్రభుత్వం ఎంతో పెద్ద ఎత్తున రాష్ట్రంలో ఈ ప్రాజెక్టు పనులు చేస్తున్నారు. ఆ పేరుతో వందల వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారు. మీరు యింటర్‌నల్ బెంచ్ మార్క్ 150 యంయంగా పెట్టారు. అందువల్ల 150 యంయం వుండే విధంగానే టెండర్స్ వేస్తారు. ఎంత యంయం థిక్‌నెస్‌తో వర్క్ చేయాలని కాంట్రాక్టర్‌తో ఒప్పందం చేసుకున్నారు? 150 యంయం నుండి 125 యంయంకు సి.ఇ.సి.డి.వో . తగ్గించడానికి కారణాలు ఏమిటి? 150 యంయం మందం వుంటే ఎక్కువ కాలం మన్నుతుంది కాబట్టి 125 యంయం చేసి , 100 యంయం మందంతో వర్క్స్ చేస్తే త్వరగా చెడిపోవడం వల్ల తిరిగి కాంట్రాక్ట్స్ చేయాలనే వుద్దేశం ప్రభుత్వానికి వుందా? 150 యంయం నుండి 125 యంయం చేయడం వల్ల ప్రభుత్వానికి ఏమయినా డబ్బు ఆదా అయిందా? కాంట్రాక్టర్‌కు ఎంత ఆదా అవుతోంది? ఈ విషయాలన్నీ చెప్పవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను. సిమెంట్, కంకర, ఇసుక నిష్పత్తి మిక్స్ డిజైన్ అంచనా యం 10 గా ప్రతిపాదించారు. ఈ నిష్పత్తిని యం 15 గా మార్చారు. దీన్ని ఎందుకు మార్చవలసి వచ్చింది? దీనివల్ల కాంట్రాక్ట్ నాణ్యత పెరుగుతుందా? లేదా కాంట్రాక్టర్‌కు లాభమా? ప్రభుత్వానికి డబ్బు సేవ్ అవుతుందా? ఈ విషయాలన్నీ తెలియజేయవలసిందిగా కోరుతున్నాను. సెల్లార్ ఫిల్లింగ్‌కు సంబంధించి కాంక్రీట్ ఫిల్లింగ్ చేయవలసి వుండగా , కాంక్రీట్‌తో కాకుండా కేవలం గ్రావెల్‌తో నింపి రు. 8 కోట్లు సేవ్ చేశారు. ఈ విషయం ఒక్కసారి ఇంజనీర్స్‌తో వివరాలు తెప్పించుకొని చెప్పండి. విజిలెన్స్ వారు దర్యాప్తు చేశారు కదా. ఈ దర్యాప్తులో నాసిరకంగా పనులు కనిపించాయి. దానికి సంబంధించిన నివేదిక యింకా అందలేదని అన్నారు. విజిలెన్స్ వారు ఎప్పుడు విజిట్ చేశారు? ఎప్పుడు దర్యాప్తు చేశారు? ఎందుకు యింకా నివేదిక రాలేదు? నివేదిక తెప్పించుకునే ప్రయత్నం ఎందుకు చేయలేదని అడుగుతున్నాను. ఈ విషయం అన్ని పేపర్లలో ప్రముఖంగా వచ్చింది. ' కండ తగ్గిన కాల్వ' అని వార్త పేపర్‌లో వచ్చింది. మీరేమో కొన్ని పేపర్లు టచ్ చేయవద్దు అన్నారు. ' మందం తగ్గింది, నాణ్యత లేదు' అని 'ఈనాడు' వార్తాపత్రికలో వచ్చింది. ఇది సాంకేతిక దోపిడీ. సిఇసిడివోకు, అగ్రిమెంట్‌కు భిన్నంగా ఈ రోజు ప్రజాధనం దోపిడీ చేసే అధికారం వీరికి వుందా? రాష్ట్రంలోని అన్ని ప్రాజెక్టుల విషయంలో సిఇసిడివోను అడ్డం పెట్టుకొని గంట గంటకు ప్రమాణాలను మార్చుతున్నారు, డిజైన్స్ మార్చుతున్నారు. కల్వకుర్తికి సంబంధించి ఎన్ని మారాయి? సమాధానం చెప్పవలసిందిగా కోరుతున్నాను.

MR. SPEAKER : You please answer relating to the main question. I do not want to convert this into a Debate.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: అధ్యక్షా, వారు అడిగిన ప్రశ్నలకు చాలా స్పష్టంగా జవాబులు చెప్పాను. వారు అడిగిన ప్రతి ప్రశ్నకు సమాధానాలు చెబుతూవస్తున్నాను.
ఉ.9.30

మిస్టర్ స్పీకర్ : మంత్రిగారూ, మేయిన్ క్వశ్చన్‌కు సంబంధించింది మాత్రమే మీరు సమాధానం చెప్పండి. Please be specific and straight.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : సార్, అగ్రిమెంట్‌లో ఐఎస్ 3873 మెన్షన్ చేశారు. 1978లో ఉన్న ఐఎస్ కోడ్ 3873ను ఆ తరువాత 1993లో మార్చారు. subsequently IS 3873 is amended in 1993. దీని ప్రకారం ఎం .15 ఎంటిఎల్ విత్ 150 ఎం.ఎం. అని ఒరిజినల్‌గా ఉంది. కాబట్టి for Higher mix for better quality and less permeability M.15 is chosen by CECDO. ఎం .10 లో 1:3:6 నిష్పత్తి అంటే 1 భాగం సిమెంట్, 3 భాగాలు ఇసుక, 6 భాగాలు మెటల్ అంటే పది భాగాలుంటే అందులో ఒక భాగం మాత్రమే సిమెంట్ వాడకం అని అగ్రిమెంటులో ఉంది. కాని బెటర్ మిక్సర్‌లో 1:2:4 అంటే 7 భాగాలుంటే అందులో 1 భాగం సిమెంట్, 2 భాగాలు ఇసుక, 4 భాగాల్లో కాంక్రీట్ వాడాలి. This is a rich mixture. ఈ థిక్‌నెస్‌కు కూడా ఈ కోడ్‌లో చాలా వివరాలిచ్చారు about the capacity of the canal as well as the depth of the water in the canal. ఇవన్నీ 1993 కోడ్‌లో భాగంగా ఇచ్చారు. 0 నుండి 5 ఉంటే 50 –60 ఎం.ఎం. థిక్‌నెస్ అని, 5 నుండి 50 క్యూసెక్స్ కెపాసిటీ ఉంటే 60 నుండి 75 ఎం.ఎం. థిక్‌నెస్ అని, 50 నుండి 200 క్యూసెక్స్ ఉంటే 75 నుండి 100 ఎం.ఎం .థిక్‌నెస్ అని 200 నుండి 300 ఉంటే 90 నుండి 100 ఎం.ఎం. థిక్‌నెస్ అని, 300 నుండి 700 క్యూసెక్స్ ఉంటే 120 నుండి 150 ఎం.ఎం. థిక్‌నెస్ ఉండాలని ఇచ్చారు. ఇప్పుడు ఈ కెనాల్‌లో 339.8 అంటే దాదాపు 340 క్యూసెక్స్ నీటి ప్రవాహం ఉండటంతో 340 నుండి 700 క్యూసెక్స్‌కు 120 నుండి 150 ఎం.ఎం. థిక్‌నెస్ ఉండాలి కాబట్టి, దానిని ప్రోరేటా చేసి, సిఇ, సిడిఓ 123 గా గుర్తించి, 125 ఎం.ఎం.కు అనుమతించారు. This is a very rich mixture. This is much better quality we maintained క్వాలిటీ విషయంలో ఏ మాత్రం భేదం లేకుండా మెరుగైన నాణ్యత వచ్చే విధంగా దీనిని రూపొందించడమయింది. 1978 కోడ్ కంటే 1993లోని కోడ్ ఇచ్చిన వివరాలతోపాటుగా నీటి ప్రవాహాన్ని, నీటి లోతును దృష్టిలో ఉంచుకుని చేసిన అంశమే తప్ప, మరొకటి కాదు. మీకు తెలుసు సిఇ, సిడిఓ ఆంధ్రప్రదేశ్‌లో ఉంది. It is one of the best organizations in the country. The best available designing people are available in this. They are working as advisors. ఎక్స్‌పర్ట్స్‌గా కూడా మేము ప్రత్యేకంగా వారిని ఈ పనులకు నియమించామని ఈ సందర్భంగా చెపుతున్నాను. అదే విధంగా విజిలెన్స్ రిపోర్టు గురించి అడిగారు. వారు వచ్చి వెళ్లారు. The report is awaited by the Government. The moment it comes , if they find anything other than what we found so far, action will be taken and necessary corrective measures also will be taken. అదే విధంగా సిఇ, సిడిఓకు అధికారం ఉందా అనే మాట అడిగారు. According to the agreement, the designs approved by the CECDO are final. అనేది అగ్రిమెంట్ కండిషన్‌లో ఉంది. మెరుగైన నాణ్యతా ప్రమాణాల్ని పాటించడంతోపాటుగా ఈ కార్యక్రమాల్ని రూపొందించడానికి . CECDO is the final authority.

Mr.Speaker : One minute. Any one of you.

డా.ఎన్. జనార్ధన రెడ్డి : అధ్యక్షా, ఇప్పటికే పగుళ్లు వచ్చాయి. (కొన్ని పేపర్లు చూపిస్తూ )

మిస్టర్ స్పీకర్ : మీరు వాటిని పంపించండి.

డా.ఎన్. జనార్ధన రెడ్డి : సార్, ఇప్పటికే పగుళ్లు వచ్చాయి. ఇంకా ఇప్పటికీ కాలువ లైనింగు పనులు పూర్తి కాకముందే షజీ ళ్లు వచ్చాయంటే నాణ్యత ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవాలి. ఐబిఎం పెట్టినపుడు, అగ్రిమెంట్ చేసుకున్నప్పుడు గాని ఆ ఇంజనీర్లు వీటన్నింటి గురించి ఆలోచించుకోలేదా? కోడ్స్ ఏమిటి, కాలువ లోతు ఏమిటి, నీటి ప్రవాహం ఎంత ఉంటుంది, ఏ మిక్స్ అయితే బాగుంటుంది అనే విషయాలు గురించి ఆలోచించకుండానే వారు అగ్రిమెంట్ చేసుకున్నారా?

మిస్టర్ స్పీకర్ : మీరు స్పెసిఫిక్‌గా అడగండి. Now please continue and You be specific. Do not get into argument.

డా.ఎన్. జనార్ధన రెడ్డి : I am not deviating.. నేను చాలా స్పెసిఫిక్‌గా అడుగుతున్నాను. మంత్రిగారు చెప్పిన దాని కంటే నేను భిన్నంగా మాట్లాడటం లేదు. వారు చెప్పిన దానికే కట్టుబడి కరెక్టుగా అడుగుతున్నాను. మీరు కొద్దిగా టైమ్ ఇవ్వాలి. మా వైపు కూడా వినాలి. మేము మాట్లాడితే ఏదో మాట్లాడుతామని అనుకుంటే ఎట్లా? నేను ఒక్క ముక్క అయినా తప్పు మాట్లాడానా?

Mr. Speaker : The only thing I am trying to advise you is మీరు హౌజ్‌లో ఉన్నప్పుడు ఎప్పుడూ మాట్లాడుతుంటారు కదా ! మైక్ ఉన్నా లేకపోయినా . కాబట్టి, now you have mike keep the mike in view అని చెపుతున్నాను.

డా.ఎన్. జనార్ధన రెడ్డి : లేక లేక మైక్ ఇచ్చారు. ఈవేళ మీరు మా మీద చూపిస్తున్నది పక్షపాతమా, ప్రేమనా? మైక్ ఇవ్వడం లేదు. ఇంతకు ముందు అడిగితే తరువాత మాట్లాడమన్నారు.

1978 కోడ్ కంటే 1993 కోడ్ బెటర్ అయితే, 78 కోడ్ ప్రకారం అధికారులు ఎందుకు అగ్రిమెంట్ చేసుకున్నారు. వారి మీద ఏమి చర్యలు తీసుకుంటారు? ఇదొక్కటే కాదు అధ్యక్షా రాష్ట్రంలో, ఇటువంటి చాలా ఉన్నాయి. ఒకరోజు డిబేట్ పెట్టండి. నేను ఈ ప్రభుత్వాన్ని విడిచిపెట్టను. ఈ ప్రభుత్వం చాలా పెద్ద పెద్ద తప్పులు చేస్తోంది. ఏ తప్పును నేను విడిచి పెట్టను.

నేను ఈ రోజు అడుగుతున్నాను. 125 ఎం.ఎం. థిక్‌నెస్ ఉండాలని చెపుతున్నారు. అది ప్రజలకేమి తెలుస్తుంది? మొట్టమొదట 150 థిక్‌నెస్ అని, ఆ తరువాత 100 ఎం.ఎం. థిక్‌నెస్ వేస్తున్నారు. దానివల్ల పగుళ్లు వచ్చాయి. మీ ద్వారా పేపర్లను మంత్రిగారికి పంపించాను. విజిలెన్స్ రిపోర్టును ఎప్పటిలోగా తెప్పించుకుంటారు? కృష్ణా బేసిన్‌కు సంబంధించి హరీష్ కుమార్‌గారు కమీషనర్‌గా ఉన్నప్పుడు, లైనింగు పనుల విషయమై సి.ఇ. కు ఒక లేఖ వ్రాశారు. దానిని సభ ముందు ఉంచుతారా? ఈ రాష్ట్రంలో ఎమ్.ఎల్.ఏ.ల బంధువులే ఈనాడు కంట్రాక్టర్లుగా పనిచేస్తున్నారు. వారంతా కాంగ్రెస్‌కు చెందిన వాళ్లే. అటువంటప్పుడు నాణ్యత ఏ విధంగా ఉంటుంది? నాణ్యత ఉండటం లేదు. దయచేసి నాణ్యత కోసం ఏమి చర్యలు తీసుకుంటారని అడుగుతున్నాను.

Mr. Speaker : Yes, he will reply. Come to the question. Let him reply.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, మీ ద్వారా కొన్ని అచ్చు కాగితాల జిరాక్స్ కాపీలు పంపించారు. వాటి మీద ఖచ్చితంగా ఎంక్వయిరీ జరిపించి, రిపోర్టు తెప్పించుకుంటాము. క్వాలిటీ విషయంలో థర్డ్ పార్టీ క్వాలిటీ కంట్రోలు శ్యాంపుల్స్ టెస్టు చేస్తుంటారు. జూన్ నెలలో 25 శ్యాంపుల్స్ టెస్ట్ చేసి, 25 కు 25 అంటే 100 శాతం పాస్ చేశారు. జూలైలో 40 శాంపుల్స్ టెస్టు చేస్తే, 40 కు 40 పాస్ చేశారు. మెటీరియల్స్‌కు సంబంధించి 146 టెస్టులు చేస్తే, 145 టెస్టులు అంటే 99.3 శాతం పాస్ అయ్యాయి. తరువాత ఆగస్టులో 25 శాంపుల్స్‌కు 25 అంటే 100 శాతం పాస్ చేశారు. అదే విధంగా మెటీరియల్స్‌లో 87 శాంపుల్స్‌కు గాను 80 శాంపుల్స్ అంటే 91.95 శాతం అప్రూవ్ చేసి, నాన్ అప్రూవ్డ్ మెటీరియల్‌ను రిటర్న్ చేసే విధానం అవలంభించారు. ఈ విధంగా క్వాలిటీ విషయంలో అప్రమత్తంగా ఉంటూ నిర్మాణ కార్యక్రమాల్లో థర్డ్ పార్టీ క్వాలిటీ కంట్రోలు పనిచేస్తోంది. మీ దృష్టికి గాని, ఇంకా ఎవరి దృష్టికి గాని ఏమైనా లోపాలు కనపడినట్లయితే, ఆ ఆరోపణల మీదే మేము ఎంక్వయిరీ చేయించి చర్య తీసుకోవడమే కాకుండా, మీరు చెప్పిన సూచనలను కూడా పరిగణనలోకి తీసుకుంటాము.

శ్రీ డి. నరేంద్ర కుమార్ : సార్, ఇప్పుడు మంత్రిగారు మాట్లాడుతూ ఒక మాట చెప్పారు. ఐబిఎం నిర్దేశించిన దానిని ఎందుకు మార్చారంటే 1978 సం.లో పెట్టిన స్పెసిఫిక్ స్టాండర్డ్స్‌ను 1993 లో రివైజ్ చేశారు, కాబట్టి దాని ప్రకారం సిఇ, సిడిఓ ఇచ్చారని చెపుతున్నారు.
ఉ.9.40

మంత్రి గారిని అడిగేది, ఈ టెండరు ప్యాకేజిలో అసలు ఎప్పుడు టెండర్సును పిలిచారు? టెండర్సును పిలిచేనాటికి 1993 స్టాండర్డ్సు రివైజ్ అయి ఉన్నాయా లేవా? రివైజ్ అయి ఉన్నపుడు ఆ తర్వాత టెండర్సును పిలిచినపుడు 1993 రివైజ్డ్ స్టాండర్డ్సును ఎస్టిమేట్‌లో ఎందుకు ఇన్‌క్లూడ్ చేయలేదు? చేయకపోవడానికి గల కారణాలు ఏమిటి? ఈవేళ టెండర్సును పిలిచి ఐబిఎం బెంచ్ మార్కు చేసి, కాంట్రాక్టర్సుతో అగ్రిమెంటు చేసుకున్నాక టోటల్ ఎమౌంటులో సిఇ సిడివో డిజైన్సు మార్చి అప్రూవల్ ఇచ్చినందువల్ల ఎన్ని కోట్ల రూపాయలు తగ్గుతుంది? మొదటి నుంచి అడిగేది, ఎవరైతే కాంట్రాక్టర్సు ఈ ప్యాకేజిలో అగ్రిమెంటు చేశారు? అగ్రిమెంటుకి అనుకూలంగా వాళ్లు చేయడం లేదు. తమ పలుకుబడిని, ధనాన్ని, అధికారాన్ని వినియోగించుకుని సిఇ సిడివో దగ్గర డిజైన్సులో మార్పులు చేసుకుని ప్రభుత్వ ఆదాయాన్ని దోచుకుంటున్నారనడానికి ఇది ఉదాహరణ. అందుకని మంత్రి గారిని స్పెసిఫిక్‌గా అడిగేది, 1993లో స్టాండర్డ్సు రివైజ్ చేసినపుడు ఎస్టిమేట్ చేసినపుడు ఆ స్టాండర్డ్సును పెట్టకపోవడానికి కారణాలు ఏమిటి? ఇంటర్నల్ బెంచ్ మార్కు లో మార్పులు చేసినందు వల్ల ఆ ఎస్టిమేట్ కాస్టు ఎంత తగ్గుతుంది? ఆ ఆదాయం ప్రభుత్వ ఖాతాలో జమ అవుతుందా లేదా?

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, నేను మొదటే చెప్పాను. Our CE CDO organization is the best in the country with the revised guidelines or the present standards. 1993 ఐఎస్ 3873 కాపీలను తమకు పంపుతున్నాను. 1993లో ఎమెండు చేసింది, 2004లో గాని 2005లో గాని టెండర్సు పిలిస్తే ఉండదా? అగ్రిమెంటులో 1978 అని ఉందని చెప్పాను agreement is there

అగ్రిమెంటులో ఆ రకంగా మెన్షన్ చేశారు. దానికి అనుగుణంగా రివైజ్డ్ గైడ్‌లైన్సు ప్రకారం పంపించాను. Please circulate . However, the Government has already instructed the department to go ahead with any supplementary amendment or agreement in the executed technical specification and to take action for consequent changes. We are already on record with the Department.

## క్రింది స్థాయిలలో తెలుగు చదవకుండానే ఉన్నత విద్యను చదువుకునే అవకాశం

ప్రశ్న నెం. 85(5518)

శ్రీ ఎస్. శైలజానాధ్ (శింగనమల): గౌరవనీయులైన ఉన్నత విద్యా శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ. విద్యార్థులు తమ విద్య నభ్యసించు దిగువ స్థాయిలో ఎక్కడా కూడ తెలుగును చదవకుండా ఉన్నత విద్య (డిగ్రీ) ని పూర్తి చేసేందుకు వారికి ఒక అవకాశాన్ని ప్రభుత్వం కల్పించిన విషయం వాస్తవమేనా;

ఆ. అయితే, ఈ విధానం వల్ల మన తెలుగు మాతృభాష అంతరించిపోనున్న విషయం, ఈ విధానాల వల్ల తెలుగు భాషాభివృద్ధికి హాని జరుగుతున్న విషయం ప్రభుత్వానికి తెలుసా;

ఇ. అయితే, మన అధికారిక భాష అయిన తెలుగును తప్పనిసరి సబ్జెక్టుగా చేయాలని ప్రభుత్వం యోచిస్తున్నదా?

**ఉన్నత విద్యాశాఖ మంత్రి (శ్రీ పిన్నమనేని వెంకటేశ్వర రావు) :**

అ తెలుగు మీడియంలో కాకుండా ఇతర మీడియం అంటే ఇంగ్లీషు, ఉర్దూ మీడియంలలో విద్య నభ్యసిస్తున్న విద్యార్థులు తెలుగును అభ్యసించకుండా తమ డిగ్రీ కోర్సును పూర్తి చేసేందుకు ఆప్షన్‌ను కలిగి ఉన్నారు.

ఆ. అట్టి భయాందోళన ఏదీ లేదని ప్రభుత్వం అభిప్రాయపడుతున్నది.

ఇ. లేదండీ.

డా. ఎస్. శైలజానాధ్ : అధ్యక్షా, మంత్రి గారి సమాధానం చక్కగా ఉంది. తెలుగుభాషకు పడుతున్న దుర్గతికి అనుకూలంగా ఈ సమాధానం వచ్చిందని భావిస్తున్నాను. ఎటువంటి భయాందోళనలు లేవని మంత్రి గారు సెలవిచ్చారు. యునెస్కో వారు తెలుగుభాష మృతభాషగా మారబోతున్నదని ప్రకటించింది. బహుశా ఈ సభలో అనేక సార్లు గమనించినట్లు ఆఫీసర్లు వారిని మిస్‌లీడ్ చేశారేమో. అసలు సమాధానం ఎంత అన్యాయంగా ఉంది? తెలుగు అధికార భాషగా కలిగిన ఈ రాష్ట్రంలో, దేశంలో 15 కోట్ల మంది మాట్లాడుతూ, 6-7 కోట్లమంది రాయగలిగినది తెలుగు భాష. దానిని చదవకుండానే డి గ్రీలు, పోస్టుగ్రాడ్యుయేషన్సు పూర్తి చేసుకునే అవకాశం ఉందని చెప్పడం నాకు అన్యాయంగా కనిపిస్తోంది.

ఉ.9.50

ఒకసారి మనసు పెట్టి ఆలోచించాలి. చాలాసార్లు అనేక వేదికల మీద, చివరకు శాసనసభలో కూడా తెలుగుభాష ప్రాభవాన్ని ఎట్లా పైకి తీసుకురావాలని చర్చించాము. తెలుగుభాషని వివిధ స్థాయిలలో క్షేత్ర స్థాయిలో ఏ విధంగా అమలు చేయాలో చాలాసార్లు మాట్లాడుకున్నాము. అధ్యక్షా, ఈ రోజున తెలుగు భాష

అనేది వదిలించుకునే భాషగా, లేకపోతే బలవంతంగా పక్కకు నెట్టవేయబడే భాషగా మారిందని మనమందరం నమ్ముతున్న విషయం. అసలు చదవకుండానే, రాయడం అనే ప్రక్రియ కూడా లేకపోతే ఆ భాష ఖచ్చితంగా మరణిస్తుంది, లేకపోతే అవశేష భాషగా ప్రజలలో మిగులుతుందని ప్రభుత్వం గమనించాలని కోరుతున్నాను.

పక్కరాష్ట్రాల విషయం చూస్తే, కన్నడ భాష గాని, తమిళ భాష గాని వాటి ప్రాభవాన్ని, ఆ భాషలను కాపాడుకోవడానికి వారు అనుసరిస్తున్న మార్గాలు గాని గమనించాలి. ఎటువంటి పరిస్థితులలో అయినా సరే, తెలుగు భాష పాఠ్యాంశంగా లేకుండా విద్యార్థులు బయటకు వెళ్లడాన్ని ఆమోదించరాదని మనవి చేస్తున్నాను.

ఒక దారుణమైన విషయం గమనించాలి. కార్పొరేట్ విద్య పెరిగిన ఈ రోజులలో అసలు తెలుగు జోలికి పోకుండా మార్కుల కోసం సంస్కృతాన్ని పెట్టుకుంటున్నారు. ఇంటర్మీడియెట్ స్థాయిలో అందులో ఏక వచనం, బహువచనం, అతనిని ఏమంటారు, ఇతనిని ఏమంటారు అంటూ చిన్న ప్రశ్నలుంటాయి. వాటికి 95-96 శాతం మార్కులు వేస్తూ పర్సంటేజిల కోసం అది అమలు చేయబడుతోంది. చాలాసార్లు బాధ పడుతున్నాము.

మమ్మీ, డాడీ అనకపోతే, క్లాసులో ఇంగ్లీషు మాట్లాడకపోతే దెబ్బలు తినే పరిస్థితి, ఫైను కట్టే పరిస్థితి ఉన్న రాష్ట్రం మనది.

దయవుంచి సమస్యలు అడుగుతున్నాను. ఉన్నత విద్యాశాఖ మంత్రి గారు, ప్రభుత్వమూ ఆలోచించాలి . ఈ రాష్ట్రంలో అధికార భాషగా తెలుగు ఉంది. ఆ భాషను చదవకుండా, తెలుగును నేర్చుకోకుండా పట్టభద్రులు కావడం, పి.జి.లు కావడానికి మనకై మనం అవకాశం కల్పించరాదు. తెలంగాణా ప్రాంతంలో కొందరికి ఉర్దూ మాతృభాష కావచ్చును. ఏ భాష మాతృభాషగా కలిగిన వారైనా సరే తెలుగును కంపల్సరీగా నేర్చుకోవలసినదిగా చర్యలు చేపట్టాలి. ప్రథమ భాషగా ఉర్దూను నేర్చుకున్నా సరే. కనుక దయవుంచి మంత్రి గారు రెండు మూడు ప్రశ్నలకు సమాధానం చెప్పాలి. ఏఏ కారణాల రీత్యా వీటికి ప్రాధాన్యత కల్పిస్తున్నారు?

శ్రీ పిన్నమనేని వెంకటేశ్వర రావు : అధ్యక్షా, ప్రభుత్వంలో 178 డిగ్రీ కళాశాలల్లో 177 కళాశాలలు తెలుగు మీడియం కలిగి ఉన్నాయి. ఒక డిగ్రీ కళాశాల హుసేనిఆలం, హైదరాబాదులో తప్పిస్తే మిగతా అన్ని ప్రభుత్వ డిగ్రీ కాలేజీలలో తెలుగు మీడియం ఉందని మనవి చేస్తున్నాను. సెకండ్ లాంగ్వేజి డిగ్రీ లెవెల్లో 1 లక్షా 77 వేల 155 మంది విద్యార్థులు ఎన్‌రోల్ అయి వుంటే, 1 లక్షా 63 వేల 521 మంది తెలుగును సెకండ్ లాంగ్వేజిగా తీసుకున్నారు. అంటే దాదాపు 92 శాతం ఉంది. అలాగే తెలుగు మీడియంలో చదువుకునే విద్యార్థులు డిగ్రీ లెవెల్లో చూస్తే 1 లక్షా 78 వేల 155 మంది ఎన్‌రోల్ అయితే 1 లక్షా 38 వేల 722 మంది తెలుగు మీడియంలో చదువుతున్నారు. అంటే 78 శాతం మంది తెలుగు మీడియంలో చదువుతున్నారు. కాబట్టి తెలుగును ఎక్కడా కించపరచడం లేదని, ఇంపార్టెన్సు లేదని భావించడం గాని లేదు. అనేక ప్రాంతాల నుంచి ఉద్యోగులు, ఇతర ప్రాంతాల నుంచి వ్యాపారస్థులు వచ్చినపుడు వారికి కూడా విద్య దొరకాలని, వేరే మీడియంలను ప్రవేశపెడుతున్నాము గాని, వేరే ఆలోచన కాదు. తప్పకుండా తెలుగు చదువుతున్న విద్యార్థులు ఈ రాష్ట్రంలో ఎక్కువ మంది ఉన్నారని ఈ గణాంకాల ద్వారా తెలుస్తోంది.

రెండవది, జూనియర్ కళాశాలల్లో సంస్కృతం గురించి చెప్పారు. దానికి సంబంధించి సిలబస్ రివైజ్ చేద్దామని ప్రభుత్వానికి ఆలోచన ఉంది. ఇంటర్మీడియెట్ బోర్డులో ఒక నిర్ణయం తీసుకున్నాక సంస్కృతం మీద కూడా ఆలోచన చేయడం జరుగుతుంది. గౌరవ సభ్యులు చెప్పినట్లు , కార్పొరేట్ కళాశాలల్లో దాదాపు 90 శాతం మంది సంస్కృతం సెకండ్ లాంగ్వేజిగా తీసుకుని, చదువుతున్న విషయం వాస్తవం. దాని మీద ప్రభుత్వం కూడా దృష్టి పెట్టి తప్పకుండా తగు చర్యలు తీసుకుంటుందని మనవి చేస్తున్నాను.

(అంతరాయం)

MR. SPEAKER : Question No. 5749 stands suspended.

డా. ఎస్. శైలజానాథ్ : అధ్యక్షా, ఎంత అన్యాయంగా సమాధానం చెబుతున్నారు? కార్పొరేట్ కాలేజీల లో 90 శాతం మంది సంస్కృతం నేర్చుకుంటున్నారట. సిలబస్ మారుస్తామని అంటున్నారు. 90 శాతం మంది విద్యార్థులు తెలుగు నేర్చుకోకుండా భవిష్యత్తులో కూడా ప్రణాళికలు ఈ రాష్ట్రంలో తయారు కాబోతున్నాయి. వేరే వాళ్ల కోసం ప్రవేశపెడుతున్నామని చెబుతున్నారు.

అధ్యక్షా, మాతృభాష, రాష్ట్ర అధికార భాష అయిన తెలుగును విద్యాసంస్థలలో నేర్చుకోకుండా, ఆ భాషలో ఉత్తీర్ణులు కాకుండా బయటకు తీసుకువెడుతూ, ప్రైవేటు కాలేజీల లెక్కలు చెప్పి, గవర్నమెంటు స్కూల్సు లెక్కలు చెబుతున్నారు. రేపు ప్రైవేటు విశ్వవిద్యాలయాలు రాబోతున్నాయి. రేపు డిగ్రీ, పి.జి, కార్పొరేట్ కాలేజీలు, స్కూల్సు రాబోతున్నాయి. వాటి పరిస్థితి ఏమిటి? ఒక ప్రణాళిక లేకుండా ఒక భాషను ఎట్లా కాపాడతారు? ఉదాహరణకు చాలాసార్లు అధికార భాష ను అమలు చేయాలనుకుంటున్నాము. చాలా మండల ఆఫీసులు, జిల్లా కార్యాలయాలకు వెళ్లినపుడు వాళ్లు చెప్పిన సమాధానం ఒకటే. హైదరాబాదులో శాసనసభలో ఉత్తర ప్రత్యుత్తరాలు, అధికారిక పత్రాలు తెలుగులో రాకుండా ఎటువంటి పరిస్థితులలో కూడా క్షేత్ర స్థాయిలో మేము చేయడం చేత కాదని అంటున్నారు.

ఇవన్నీ ముందు పెట్టుకుని, 90 శాతం విద్యార్థులు సంస్కృతం నేర్చుకుంటున్నారని చెప్పడంతోనే తెలుగుభాష పరిస్థితి ఏమవుతుందో అర్థం అవుతోంది. సిలబస్ పెంచినంత మాత్రాన తెలుగు రాదు. తెలుగును పెట్టి తీరాలని కోరుతున్నాను.

శ్రీ పిన్నమనేని వెంకటేశ్వర రావు : అధ్యక్షా, బిల్లుల విషయం మీరు చూసుకోవాలి. మాకు సంబంధించిన విషయం కాదది. నేను ఇంతకు ముందు చెప్పాను, ఇంటర్మీడియెట్ లెవెల్లో కార్పొరేట్ కళాశాలల్లో కొంత వరకూ సాగుతోంది. 10వ తరగతి వరకూ తెలుగు మీడియం ఉంది. తెలుగు కంపల్సరీ సబ్జెక్టుగా చాలా ఎక్కువ స్కూల్సులో జరుగుతోంది. ఇంటర్మీడియెట్ స్థాయిలో ఎక్కడైనా ప్రొఫెషనల్ కోర్సులకు వెళ్లవలసిన వారు వేరే లాంగ్వేజ్‌కు ఆప్ట్ చేసుకుంటే ఇవ్వవలసిన పరిస్థితి ఉంది. హయ్యర్ స్టడీస్ కొరకు యూరోపియన్ కంట్రీస్‌కు వెడితే ఫ్రెంచ్ ఉండాలి. అమెరికాకు వెళ్లాలంటే ఇంగ్లీషు ఉండాలి. భారతదేశంలో అయితే హిందీ ఉండాలి. కొన్ని కొన్ని భాషలు నేర్చుకోడానికి అవకాశం ఉండాలని, సెకండ్ లాంగ్వేజిగా ఇంటర్మీడియెట్‌లో ఆప్షన్ పెట్టడం జరిగింది. అయినప్పటికీ ఏవరేజ్‌గా జూనియర్ కాలేజీలలో దాదాపు 63 శాతం తెలుగు సెకండ్ లాంగ్వేజిగా తీసుకుని చదువుతున్నారు. రానున్న కాలంలో ఇంకా ఎక్కువ పర్సంటేజి తెలుగుకు వచ్చే విధంగా ఇంటర్మీడియెట్ బోర్డు ఆలోచిస్తు న్నది.

MR. SPEAKER : Question No. 87 (5686), Minister for Home.

( ఈ దశలో తెలుగుదేశం పక్షానికి చెందిన గౌరవ సభ్యులు లేచి, ప్రశ్న నెం. 5749 (86) ను తీసుకోవలసిందిగా డిమాండ్ చేశారు.)

మిస్టర్ స్పీకర్ : మీరు కూర్చోండి. కొన్ని సంప్రదాయాలను అర్థం చేసుకోవాలి. పద్ధతి ఏమిటంటే, ఆ ప్రశ్న టి.ఆర్.ఎస్. పార్టీ కోటా కిందకు వచ్చింది. ఆ పార్టీ సభ్యులు సస్పెండ్ అయినారు. గతంలో కూడా సంప్రదాయం ఉంది. ఉన్న సంప్రదాయమే. ఈ ప్రశ్న వారి కోటా క్రిందకు వచ్చింది కనుక దానిని అనుమతిస్తే మళ్లీ వారికి అడగడానికి అవకాశం ఉండదనే ఉద్దేశ్యంతో, వారు సస్పెండు అయినారు కనుక ఈ క్వశ్చన్‌ను తీసుకోవడం లేదు. అందువల్ల వారికి అడగటానికి అవకాశం ఉంటుంది. నేను చెప్పాను కదా. ఈ సభలో కొనసాగుతున్న సంప్రదాయం ఇది. ఈ సంప్రదాయాన్ని కొనసాగించే ప్రయత్నంలో ఉన్నాను నేను.

( తెలుగు దేశం పక్షానికి చెందిన గౌరవ సభ్యులు తమ అభ్యంతరాలను కొనసాగిస్తూ, లేచి నిలుచున్నారు.)

తెలుసుకోవాలి సంప్రదాయాలు. ప్రతిసారీ అల్లరి చేద్దామంటే కుదరదు. దయచేసి వినండి. నేను చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. ఇది ఒక రూలింగ్ కాదు. కొనసాగుతున్న సంప్రదాయం. ఎందుకు కొనసాగుతున్నదో చక్కగా చెప్పాను. దీనిలో మీ పేర్లు కూడా ఉన్నాయి. మిగతా సభ్యుల పేర్లు కూడా ఉన్నాయి. 9.30 గంటల తర్వాత సింగిల్ సప్లిమెంటరీస్. ఇది ఒక పార్టీ కోటాకు సంబంధించి వచ్చింది. ఆ పార్టీ వారు సస్పెండ్ అయి ఉన్నారు. సస్పెన్షన్‌లో ఉంటే, మళ్లీ వారికి మాట్లాడే అవకాశం వస్తుంది.

నేను తప్పేమన్నా అన్నానా? సంప్రదాయం గురించి చెప్పాను. ఈ ప్రశ్న సస్పెండ్ అయి ఉంది.

## పోలీసు స్టేషన్‌లో సివిల్ కేసుల పరిష్కారం

ప్రశ్న నెం.87(5686)

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి (మలక్‌పేట) - గౌరవనీయులైన హోం శాఖ మంత్రి గారు దయచేసి, ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

అ. హైదరాబాదు, సికిందరాబాదు జంట నగరాలలో రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలలో కూడా పెద్ద సంఖ్యలో సివిల్ కేసులు వివిధ పోలీసు స్టేషన్లలోనే పరిష్కార మవుతున్న విషయం వాస్తవమేనా;

ఆ. వారి కేసులను పరిష్కరించడానికి ఇరు పార్టీల నుండి పోలీసు అధికారులు అధిక మొత్తాలను వసూలు చేస్తు న్న విషయం కూడా వాస్తవమేనా;

ఇ. అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

**హోం శాఖ మంత్రి ( శ్రీ కె. జానారెడ్డి ) :**

అ, ఆ) పెద్ద సంఖ్యలో కాదండి. కొన్ని కొన్ని కేసులలో సిబ్బంది ఇంటర్‌ఫియర్ అవుతున్నట్లు తెలిసింది.

ఇ. నిర్దిష్టమైన ఫిర్యాదులు అందితే ప్రభుత్వం ఖచ్చితమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఆల్‌రెడీ మా నోటీసుకు వచ్చిన ఒక ఇన్స్‌పెక్టర్ మీద, ఒక కానిస్టేబుల్ మీద చర్యలు తీసుకుని, సస్పెండ్ చేయడం కూడా జరిగింది.

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి : అధ్యక్షా, హోం మినిస్టరు గారు చర్యలు తీసుకోవడం లేదని నేను అనడం లేదు. కాని ఈ రోజు రాష్ట్ర వ్యాప్తంగా ఈ పోలీసు స్టేషన్సులో సివిల్ కేసులన్నీ పరిష్కారం కావడానికి కారణాలు చాలా ఉన్నాయి. మీకు ఇంటిలిజెన్సు, విజిలెన్సు వంటి ఫోర్సులు చాలా ఉన్నాయి సమాచారం తెప్పించుకోడానికి. నేను అనేది, ఈ సంప్రదాయం ఇప్పుడే కొత్తగా రాలేదు. ఈ హోం మినిస్టరు గారు వచ్చేక ఈ సంప్రదాయం వచ్చింది అని నేను అనడం లేదు. మీకు కూడా తెలుసు అధ్యక్షా. ఈ రాష్ట్రంలో ఉన్న ఏ పోలీసు స్టేషనుకు పోయినా ముందు అక్కడ ఎవనిది నడిస్తే అక్కడ పోలీసులు వారికి సహకరించే పరిస్థితి . ఇప్పుడైనా, అప్పుడైనా ఎప్పుడైనా అదే. కాని న్యాయం జరగవలసిన కేసులు ఈ రాష్ట్రంలో ప్రత్యేకంగా హైదరాబాదులో గాని మా సరౌండింగ్ మునిసిపాలిటీలలో గాని, రంగారెడ్డి పరిసర ప్రాంతాలలో గాని ఆంధ్రప్రదేశ్ లో ఉన్న అర్బన్ ప్రాంతాలలో అన్నీ ఈ పోలీసుల యొక్క జోక్యం వల్ల పేద వాళ్లకు న్యాయం జరగడం లేదని మా భావన. పోలీసు శాఖకు చాలా ఫోర్సు ఉంది. ఎవడు ఏం చేస్తున్నాడో చూడవచ్చును. ఇది చాలా ఇంపార్టెంటు. ఈ పోలీసు స్టేషన్సులో సివిల్ కేసులు సామాన్య ప్రజానీకానికి సంబంధించి ఎవరిని అడిగినా ఈ సివిల్ కేసులు అక్కడికక్కడే పరిష్కారం అయిపోతాయని అంటారు. ఇటువంటి కేసులు ఒక్కొక్క పోలీసు స్టేషనులో అర్బన్ ఏరియాలలో వందల మీద ఉన్నాయి. అసలు వీటి మీద ఇప్పటి వరకూ సమాచారం తెప్పించుకున్నారా? తెప్పించుకుంటే, ఇంటర్నల్‌గా ఉండే దాని మీద ఏమి యాక్షను తీసుకున్నారు? తీసుకోకపోతే ఏమి యాక్షను తీసుకోబోతున్నారు?

శ్రీ కె. జానారెడ్డి : అధ్యక్షా, పోలీసు స్టేషన్సులో కేసులు వచ్చినపుడు అవి సివిల్ నేచర్‌కి సంబంధించి ఉంటే సివిల్ కోర్టులకు పొమ్మని చెబుతాము. సివిల్ కేసులలో పోలీసు అధికారులు ఇంటర్‌ఫియర్ అయితే యూనిట్ ఆఫీసర్సు వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సర్క్యులర్ జారీ చేశాము. ఎవరైనా పర్టిక్యులర్ కేసులలో ఇన్‌వాల్వు అయితే ప్రభుత్వ దృష్టికి వస్తే వెంటనే యాక్షను తీసుకుంటున్నాము. ఇప్పుడు కూడా గౌరవ సభ్యులు ఎవరైనా అంటువంటి కేసులలో ఇన్‌వాల్వు అయితే చట్ట విరుద్ధంగా ఏ పోలీసు అధికారి అయినా చర్య తీసుకోడానికి వెంటనే ప్రభుత్వం నిర్ణయిస్తుందని తెలియజేస్తున్నాను.

ఉ. 10 .00

## యావజ్జీవ కారాగార శిక్షను అనుభవిస్తున్న ఖైదీల విడుదల

ప్రశ్న నెం .88( 6107)

సర్వశ్రీ చాడ వెంకట రెడ్డి (ఇందుర్తి), జి . దేముడు (చింతపల్లి), పి . వెంకట రెడ్డి (మునుగోడు), షేక్ నాజర్ వలీ (విజయవాడ – పశ్చిమ), ఆర్ రవీంద్ర కుమార్ (దేవరకొండ), పి . వెంకటేశ్వర్లు (బూర్గంపహాడ్)– గౌరవనీయులైన హోంశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింద సమాచారం తెలియజేస్తారా ః

అ. రాష్ట్ర స్వర్ణోత్సవాల దృష్ట్యా, క్షమాబిక్షను ఇస్తూ, 1.11.2006 తేదీ నాటికి రెమిషన్ కాలంతో కలుపుకుని, 5 సంవత్సరాలు జైలు శిక్షను పూర్తిచేసిన యావజ్జీవ ఖైదీలను విడుదల చేయవలసిందిగా అనేక రాజకీయ పార్టీలు, యావజ్జీవ జైలు శిక్ష అనుభవిస్తున్న ఖైదీలు కోరుతున్న విషయం వాస్తవమేనా ?

ఆ. అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకోదలచిన చర్యలు ఏమిటి ?

**హోం శాఖ మంత్రి (శ్రీ కె . జానా రెడ్డి):**

అ. అవునండీ .

ఆ. విషయం పరిశీలనలో ఉంది .

శ్రీ చాడ వెంకట రెడ్డి ః అధ్యక్షా, మంత్రిగారి సమాధానం చాలా సింపుల్‌గా ఉసంది . వందలాది మంది జీవిత ఖైదీలకు సంబంధించి జీవన్మరణ సమస్య ఇది . గత ప్రభుత్వం ఖైదీల పట్ల చాలా కఠినంగా వ్యవహరించింది . ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత క్షమాభిక్ష ప్రసాదిస్తున్న విషయం నేను ప్రత్యేకంగా చెప్పదలచుకున్నాను . క్షమాభిక్ష ప్రసాదించిన తరువాత అనేక కుంటుంబాల వారు జన జీవన స్రవంతిలో కలిసి జీవితం గడుపుకుంటున్నారు . ఎలాంటి నేరాలు చేయకుండా ఉంటున్నారు . నేను కొన్ని ప్రశ్నలు ప్రభుత్వం ముందుంచదలచుకున్నాను . రాష్ట్రంలో 5 సంవత్సరాల జైలుశిక్ష పూర్తిచేసిన జీవితఖైదీలు ఎంతమంది ఉన్నారు ? ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత క్షమాబిక్ష పెట్టి పంపిన తరువాత వారు ఎలాంటి నేరాలు చేయకుండా ఉన్నది నిజం కాదా అని తమరిద్వారా అడుగుతున్నాను . మూడవ ప్రశ్న, మానసికంగా శిక్షను అనుభవించి మాఫ్ చేసుకున్న ఖైదీలను ప్రభుత్వం దృష్టిలో ఉంచుకుందా లేదా అని అడుగుతున్నాను . అలాగే వచ్చే నవంబరు 1వ తేదీకి స్వర్ణోత్సవాలు ముగియనున్నాయి, రెమిషన్ కాలంలో కలుపుకుని 5 సంవత్సరాల జైలుశిక్ష పూర్తిచేసిన ఖైదీలను మానవతా దృక్పథంతో క్షమాభిక్ష పెట్టి వదిలివేయాలని నవంబరు 1 లోగా పరిశీలనలో ఉందని కాకుండా దీనిపై ప్రభుత్వం స్పష్టమైన హామీతో రావాలని తమద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను .

శ్రీ కె . జానా రెడ్డి ః అధ్యక్షా, వివిధ విజ్ఞప్తులు అందాయా లేదా అన్నారు, అందినది నిజం . కాని 5 సంవత్సరాలు నిండిన వారిన వదిలిపెట్టడానికి ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటుంది, స్వర్ణోత్సవాల సందర్భంగా ఏమన్నా ఆలోచన ఉందా అనేదానికి విజ్ఞాపనలు అందుతున్నాయి, ప్రభుత్వ పరిశీలనలో

ఉంది, ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు అనేది సమాధానం. గతంలో 11 వందల మందిని వదిలివేసిన విషయం మిత్రులు ఒకసారి గుర్తుచేశారు. అది జరిగి 1, 2 సంవత్సరాలు అయింది. 1, 2 కేసులలో తిరిగి నేరాలకు పాల్పడిన సంఘటన దృష్టికి వచ్చింది. ఒకరిని అరెస్ట్ చేసి తిరిగి జైలులో ఉంచడం జరిగింది. ఎక్కువ కేసులు నా దృష్టికి రాలేదు. 1, 2 కేసులు ఆ విధంగా ఉన్నప్పటికీ, దానిని ప్రాతిపదికగా తీసుకుని మెర్సీ ఆపము. ఈ సంవత్సరం ఇంకా ఆలోచించలేదు. ఇప్పటికి ఉన్న నియమ నిబంధనల ప్రకారం అయితే వదిలిపెట్టడానికి వీలులేదు. నియమ నిబంధనలను సడలింపు చేయాల్సిన అవసరం ఉంది. గౌరవసభ్యులు, ఇతరులు ఇచ్చిన విజ్ఞప్తులను దృష్టిలో ఉంచుకుని గవర్నమెంట్ ఆలోచిస్తుంది.

శ్రీ చాడా వెంకట రెడ్డి : అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు దయార్ద్రహృదయులు, దయామయులు, ఇప్పుడు నవంబరు 1 తో శాసనసభ ఏర్పడి 50 సంవత్సరాలు నిండుతున్నాయి, స్వర్ణోత్సవాలు ముగియనున్న సందర్భంలో జీవితఖైదీల నందరినీ విడుదల చేస్తే ప్రభుత్వానికి కూడా గౌరవం ఉంటుంది. గతంలో 11 వందల మందికి క్షమాబిక్ష పెట్టిన పరిస్థితి ఉంది, ఇప్పుడు అడిగిన ప్రశ్నకు మంత్రిగారు ఎంతమంది 5 సంవత్సరాలు శిక్ష పూర్తిచేసిన వారు ఉన్నారు అంటే ఆ సంఖ్య చెప్పలేదు. ముఖ్యమంత్రిగారు తప్పకుండా కలుగజేసుకోవాలని మేము వారిని అన్ని పార్టీల నుండి రిక్వెస్ట్ చేస్తున్నాము, వారిని కోరుతున్నాను. సింగిల్ సప్లిమెంటరీ కాబట్టి ఈ ప్రశ్న అడిగినవారంతా మాట్లాడే అవకాశం లేదు. మీకు తెలుసు. మానవతా దృక్పథంతో గౌరవ ముఖ్యమంత్రిగారు తప్పకుండా కలుగజేలకుంటారని తమద్వారా నేను ప్రత్యేకంగా కోరుతున్నాను.

( ప్రశ్న అడిగిన గౌరవసభ్యులు, అధికారపార్టీ సభ్యులు కొందరు తమస్థానాల నుండి లేచి నిలబడి రిక్వెస్ట్ చేయసాగారు )

మిస్టర్ స్పీకర్ : మీ అందరి తరఫున వారు అడిగారు. సభ్యుల మూడ్ వారికి అర్థం అయింది. మినిస్టరుగారు చెబుతారు.

శ్రీ కె. జానా రెడ్డి : అధ్యక్షా, గౌరవసభ్యులు అడిగిన దానికి సమాధానం చెబుతాను. రత్నాకర రావుగారు 15 సంవత్సరాలు పూర్తి అయినవారిని ఏమన్నా వదిలి పెడతారా అంటున్నారు, వారు చెబుతున్న వారి శిక్షాకాలం రెండు నెలలయితే ఐపోతుంది, ఇప్పుడయినా వదిలిపెడతారా అంటున్నారు, ఆ విషయంలో సుప్రీంకోర్టు ఆంక్షలు, ఇతర నియమాల ప్రకారంగా ఆమ్స్ యాక్ట్ క్రింద శిక్ష పొందుతునారు. కొన్ని తరహా శిక్షలకు వదిలిపెట్టడానికి, మెర్సీ చేయడానికి వీలులేదు. గౌరవసభ్యులు రత్నాకర రావుగారు చెప్పిన విషయం, నిబంధనలు సడలించడానికి మన చేతులలో లేదు. అడిగినప్పుడల్లా పెరోల్ ఇస్తున్నాను, మొన్న కూడా పెరోల్ ఇచ్చాను. ఇక కొద్దిరోజులలో విడుదల అవుతారు. గౌరవసభ్యులు వెంకట రెడ్డిగారు అడిగిన విషయం, 5 సంవత్సరాలు పూర్తయిన వాళ్లు ఎంతమంది ఉన్నారనే విషయం నా దగ్గర సమాచారం లేదు. గౌరవసభ్యులకు తరువాత తెలియజేస్తాను. ముఖ్యమంత్రిగారిని ఆలోచింపజేయమని అడిగినారు, వారు విన్నారు. నేను కూడా ఆలోచింపజేస్తాను. ముఖ్యమంత్రిగారు కూడా విన్నారు, ప్రభుత్వం పరిశీలనలోకి తీసుకుంటుంది.

మిస్టర్ స్పీకర్ ః మీరు తెలిపిన అభిప్రాయాలను మంత్రిగారు తప్పనిసరిగా ముఖ్యమంత్రిగారి తెలుపుతారు . దానిపై తప్పకుండా ఒక నిర్ణయం తీసుకుంటారు . ఆల్ పార్టీ వారు విన్నారు . మినిస్టరుగారు విన్నారు . ముఖ్యమంత్రిగారికి కన్వే చేస్తారు . సరైన సమయంలో తగు నిర్ణయం తీసుకుంటారు .

## శ్రీ పింగళి వెంకయ్య గారి కుటుంబమునకు సహాయము అందించుట

ప్రశ్న నెం . 89(5916)

శ్రీ ఎస్. ఉదయభాను (జగ్గయ్యపేట) – గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ. జాతీయ పతాకానిన రూపొందించిన శ్రీ పింగళి వెంకయ్యగారి కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని సమకూర్చేందుకు ప్రభుత్వం వద్ద ఏదేని ప్రతిపాదన ఉందా?

ఆ. అయితే ఆ విషయంలో తీసుకుంటున్న చర్యలు ఏమిటి?

ఇ. ప్రస్తుతం శ్రీ పింగళి వెంకయ్యగారి కుటుంబ సభ్యులు ఏ ఏ ప్రదేశాలలో నివశిస్తున్నారనే సమాచారం ప్రభుత్వానికి తెలుసా?

ఈ. శ్రీ పింగళి వెంకయ్య కుటుంబసభ్యులు సమాజంలో గౌరవప్రదమైన జీవితాన్ని గడిపేందుకు వీలుగా ప్రభుత్వం చర్యలను తీసుకుంటున్న దా?

**రెవిన్యూ శాఖ మంత్రి (ముఖ్యమంత్రి గారి తరఫున)(శ్రీ ధర్మాన ప్రసాదరావు):**

అ. లేదండీ, అయితే జాతీయ పతాకం రూపకర్త అయిన కీ.శే.శ్రీ పింగళి వెంకయ్యగారి కోడలు శ్రీమతి పింగళి దమయంతిగారికి క్రింద ఆర్థిక ప్రయోజనాలను/సహాయాన్ని అందించడమయింది.

| వరుస సంఖ్య | ప్రయోజనం స్వరూపం | మంజూరు ఉత్తరువు నెం. | ఈ క్రింది తేదీ నుండి | మొత్తం |
|---|---|---|---|---|
| 1. | వితంతు పింఛను కీ.శే. శ్రీమతి పింగళి దమయంతిగారి కోడలు శ్రీమతి పింగళి రమాదేవి | 28-7-88 తేదీగల ఒంగోలులోని ఆర్‌డిఓ. ఆర్.సి. నెం.6318/88 | 1-7-88 తేదీ నుండి 1-4-2006 తేదీ నుండి | నెలకు రూ.50/-ల చొప్పున నెలకు రూ.200/-ల చొప్పున |
| 2. | వ్యవసాయ భూమి | డి.కె. నెం.14/ 1405, తేదీ 11-3-1996 | ఎఫ్ 1405 | మోటుపల్లి గ్రామం లోని సర్వేనెం. 14/9 లో 3 ఎకరాల భూమి |
| 3. | ఐ.ఎ.వై. గృహనిర్మాణం మతి పింగళి దమయంతి (కోడలు) శ్రీమతి పింగళి అన్నపూర్ణమ్మ (మనవరాలు) | ప్రకాశం జిల్లాలోని జిల్లా కలెక్టరు/ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టరు 28-1-1996 తేదీగల ఆర్.సి.నెం.259/95/ ఎ.ఎం.ఇ. | 28-1-1996 | ఒక్కొక్క దానికి రూ.14000/- ల చ్పొన రెండు గృహాలకు రూ. 28,000/- లు |
| 4. | స్వాతంత్ర్య సమర యోధుల కుటుంబ ఫించను | 28-10-96 తేదీగల రెవిన్యూ (ఎఫ్ ఎఫ్ 2) శాఖ ఎంఎస్.నెం.878 జి.ఓ. | 28-10-1996 | |
| 5. | ఎక్స్‌గ్రేషియా | 28-10-96 తేదీ గల రెవిన్యూ (ఎఫ్ ఎఫ్ 2) శాఖ ఎం.ఎస్.నెం.879 జి.ఓ. | 28-10-1996 | రూ.50,000/- లు |
| 6. | గృహ మరమ్మతులు | కలెక్టరు ఆర్.సి. నెం. 222/96 ఇ1 (గృహ నిర్మాణం) | 24-12-1996 | రూ.10,000/- లు |

ఆ) లేదండీ.

ఇ) అవునండీ. కీ.శే. శ్రీ పింగళి వెంకయ్య గారి కుమార్తె మతి ఘంటశాల సీతామహాలక్ష్మి గారు ప్రస్తుతం ఆమె కుమారుడయిన ఘంటశాల వెంకట లక్ష్మీ నరసింహారావు గారితో కలిసి గుంటూరు జిల్లాలోని మాచర్లలో నివసిస్తున్నారు. కీ.శే. శ్రీమతి పింగళి దమయంతి గారి కోడలు శ్రీమతి పింగళి రమాదేవిగారు, ఆమె కొడుకు, కూతురుతో కలిసి ప్రకాశం జిల్లా, చీరాల మండలంలోని దేవంగపురి (జాండ్రపేట) లో నివసిస్తున్నారు.

ఈ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఉ.10.10

శ్రీ ఎస్. ఉదయభాను : అధ్యక్షా, శ్రీ పింగళి వెంకయ్య గారు మన జాతీయ పతాకం యొక్క రూపకల్పన చేసారు. ఆయన 2-8-1878న కృష్ణా జిల్లాలోని బట్ల పెనుమర్రు గ్రామంలో జన్మించారు. మొట్టమొదట నుంచీ వారు భారత స్వాతంత్ర్య సంగ్రామంలో చురుగ్గా పాల్గొన్నారు. శ్రీ పింగళి వెంకయ్య గారు కేవలం మన జాతీయ పతాకం రూపకర్త మాత్రమే కాకుండా అనేక రకాలుగా ఈ భారత దేశానికీ, మన రాష్ట్రానికీ సేవలను అందించారు. ముఖ్యంగా అనేక రకాలుగా మన భారత దేశ శాంతి సౌభాగ్యాలకు, సంస్కృతీ సాంప్రదాయాలకు చిహ్నంగా మువ్వన్నెల జాతీయ పతాకాన్ని అందంగా రూపొందించిన ఆయనను ఎప్పుడూ కూడా మనం జ్ఞాపకం వుంచుకోవాలి.

శ్రీ పింగళి వెంకయ్య గారు పుట్టి పెరిగిన బట్ల పెనుమర్రు గ్రామంలో ఆయన స్వగృహం పూర్తిగా పాడైపోయి, శిధిలావస్థలో వుండి, కేవలం ఒక పశువుల శాలగా మాత్రమే మిగిలింది. ఆయన మనుమలు పూర్తిగా పేదరికంలో వున్నారు. ప్రభుత్వం నుంచి వారికి సహాయం చేయాలి. ఆయన గొప్ప మేధావి. శ్రీ పింగళి వెంకయ్య గారు అనేక రకాలైన రచనలు చేసారు. వ్యవసాయ శాస్త్రం అనే పుస్తకం కూడా రచించారు. అందుకు రాయల్ అగ్రికల్చర్ సొసైటీవారు ఆయనకు శాశ్వత సభ్యత్వం ఇచ్చి వారిని సత్కరించారు. ఆయన చేసిన సేవలను అందరం గుర్తుంచుకునే విధంగా, ఆంధ్ర ప్రదేశ్ శాసన సభలో వారి చిత్రపటాన్ని కూడా ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

కృష్ణా జిల్లా వారి స్వస్థలం కాబట్టి, విజయవాడలో శ్రీ పింగళి వెంకయ్య గారి కాంశ్య విగ్రహాన్ని నెలకొల్పి, భవిష్యత్ తరాల వారు కూడా వారిని గుర్తుంచుకునేలా వారిని గౌరవించవలసిన బాధ్యత మనపైన వుందని ఈ సందర్భంగా మంత్రి గారి దృష్టికి తమ ద్వారా తీసుకురాదలచుకున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : అధ్యక్షా, శ్రీ పింగళి వెంకయ్య గారు ఈ దేశ ప్రజలందరూ జ్ఞాపకం వుంచుకోవలసిన మహా దేశభక్తుడు. వారు రూపొందించిన జాతీయ పతాకం మన కళ్లలో నిరంతరం మెదులుతుంది. వారిని గౌరవించేలా ఎలాంటి కార్యక్రమం చేయడానికైనా ప్రభుత్వానికి ఎటువంటి అభ్యంతరం లేదు. రెండు విషయాలను ఉదయభాను గారు చెప్పారు. శ్రీ పింగళి వెంకయ్య గారి కుటుంబం మొత్తం ఆర్థిక ఇబ్బందులలో వుందని అన్నారు. మా దగ్గర వున్న సమాచారం మేరకు వారి మనుమడైన పి.దశరథరామ్ గారు చనిపోతే, ఆయన భార్య ఫోర్త్ క్లాస్ ఎంప్లాయ్‌మెంట్ చేస్తున్నారు. ఆమెకు ఇద్దరు పిల్లలు వున్నారు, వారిని చదివించడానికి ఇబ్బందిగా వుందని అన్నారు. జిల్లా కలెక్టర్ గారికి చెప్పి, వారిని హాస్టల్‌లో చదివించడానికి ఆలోచించమని కోరతాము.

విజయవాడలో వారి కాంశ్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కోరారు, తప్పకుండా ఈ విషయాన్ని పరిశీలించమని జిల్లా కలెక్టర్‌ను కోరతాము. స్థానికంగా వున్న అన్ని పార్టీల ప్రజా ప్రతినిధులతో, మంత్రులతో మాట్లాడి, ఒక సెంటర్‌ను ఐడెంటిఫై చేసి ఆ విగ్రహాన్ని పెట్టడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది. భాను గారు చేసిన ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తుంది. ఇతరత్రా విషయాలకు వస్తే, ఇప్పటికే కొన్ని సందర్భాలలో వారిని ఆదుకోవడం జరిగింది. వారి మునిమనుమలను ఉదారంగా ఆదుకోవడానికి నిబంధనలు అంగీకరించవు కాబట్టి ఆ విషయం గురించి ఆలోచిస్తాము.

మిస్టర్ స్పీకర్ : అసెంబ్లీలో శ్రీ పింగళి వెంకయ్య గారి చిత్రపటాన్ని ఏర్పాటు చేసే విషయాన్ని గురించి నేను పరిశీలిస్తాను.

శ్రీ ఎస్.ఉదయభాను : సర్, కృష్ణా జిల్లా బట్లపెనుమర్రు గ్రామంలో వారి స్వగృహం వుంది. అది శిథిలమైపోతే పశువుల శాలగా గ్రామస్తులు వాడుకుంటున్నారు. దానిని ప్రభుత్వం హాండోవర్ చేసుకుంటే బాగుంటుంది. వారు భారత స్వాతంత్ర్య సంగ్రామం గురించి చేసిన రచనలు చాలా వున్నాయి. వారి గృహాన్ని రిపేర్ చేయించి, వారి గ్రంధాలను అందులో ఏర్పాటు చేసి ఒక మ్యూజియం లాగ ఏర్పాటు చేస్తే బాగుంటుందని మంత్రి గారికి తమరి ద్వారా మనవి చేస్తున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : అధ్యక్షా, గౌరవ సభ్యులు లేవనెత్తిన అంశాలను గురించి శ్రీ వెంకయ్య గారి కుటుంబ సభ్యులతో మాట్లాడడం జరుగుతుంది. అక్కడ వున్న పుస్తకాలను ప్రభుత్వానికి హాండోవర్ చేస్తే, జిల్లా శాఖా గ్రంధాలయంలో కాని, కేంద్రీయ గ్రంధాలయంలో కాని భద్రపరిచే ఏర్పాట్లను ప్రభుత్వం చేస్తుంది. చిత్రపటాన్ని ఏర్పాటు చేసే విషయం తమ పరిధిలోకి వస్తుంది కాబట్టి ఆ అంశాన్ని తమరే పరిశీలించాలి.

## జంట నగరాలలో నిరంతరంగా నీటి సరఫరా

ప్రశ్న నెం. 90(5822 )

సర్వశ్రీ అక్బరుద్దీన్ ఒవైసీ (చాంద్రాయణగుట్ట ), ముంతాజ్ అహ్మద్ ఖాన్ (యాకత్‌పురా), మహ్మద్ ముక్తాదా ఖాన్ (కార్వాన్), సయ్యద్ అహ్మద్ పాషా ఖాద్రి (చార్మినార్), మహ్మద్ మొజామ్ ఖాన్ (ఆసిఫ్‌నగర్) – గౌరవనీయులైన మునిసిపల్ మరియు పట్టణాభివృద్ధి శాఖా మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారాన్ని తెలియజేస్తారా ?

అ) రాష్ట్రంలోని మునిసిపల్ ప్రాంతాలన్నింటికీ నీటిని 24 గంటలు సరఫరా చేస్తామని ప్రభుత్వం ప్రకటించిన విషయం వాస్తవమేనా ?

ఆ) అయితే, రాష్ట్రంలో సాధారంణంగా వివిధ మునిసిపాలిటీలకు, ముఖ్యంగా హైదరాబాదదు, సికింద్రాబాదు జంట నగరాలకు ఎంత మొత్తం పరిమాణంలో నీరు అవసరమవుతుంది.

ఇ) రాష్ట్రంలోని వివిధ ంత్రతాగు నీటి వనంరుల ప్రస్తుత పరిస్థితి ఏమిటి ?

ఈ ) వాటి వివరాలేమిటి

**మునిసిపల్ పరిపాలన, మరియు పట్టణాభివృద్ధి శాఖా మంత్రి (శ్రీ కె. రంగారావు ):**

అ) పౌరులకు అందించే సేవలను మెరుగుపరచి, ఆరోగ్య సమస్యలను తగ్గించేందుకు గాను 24 గంటలూ త్రాగునీరు సమకూర్చాలన్నది ప్రభుత్వ అంతిమ లక్ష్యంగా వుంది. సి.పి.హెచ్.ఇ.ఇ.ఒ. నిబంధనల ప్రకారం, అంటే మునిసిపల్ కార్పొరేషన్లలో 135 ఎల్‌పిసిడి, ఇతర మునిసిపాలిటీలలో 70 ఎల్‌పిసిడి, నీటి సరఫరాను సమకూర్చి, ఆ తరువాత, పట్టణ ప్రాంతాలన్నింటిలోనూ, ప్రతి రోజూ సరఫరా చేయాలన్నది తక్షణ లక్ష్యంగా వుంది.

అయితే పట్టణ, స్థానిక సంస్థలలోని కొన్ని ప్రాంతాలలో 24 గంటలూ త్రాగునీరు సరఫరా చేసేందుకు ప్రభుత్వం మార్గదర్శక అధ్యయనాలను ప్రారంభించింది.

ఆ) హైదరాబాదు, దాని చుట్టూ వున్న 12 మునిసిపాలిటీలు, విశాఖపట్నం, విజయవాడలు మినహా వివిధ మునరిసిపాలిటీలకు ప్రస్తుతం 203 ఎమ్‌జిడిల నీటి పరిమాణం లభ్యంగా వుండగా సుమారు 280 ఎమ్‌జిడిల నీరు అవసరమవుతుంది.

హైదరాబాదు, సికింద్రాబాదు జంట నగరాలకు నీటి పరిమాణం, ప్రస్తుతం 140 ఎమ్‌జిడిలు లభ్యంగా వుండగా సుమారు 230 ఎమ్‌జిడిల నీరు అవసరమవుతుంది.

ఇ) రాష్ట్రంలోని వివిధ త్రాగు నీటి వనంంరుల ప్రస్తుత పరిస్థితి సంతృప్తికరంగా వుంది.

ఈ ) 86 పట్టణ స్థానిక సంస్థలకు ఉపరితల మరియు ఉపరితలం అడుగున వున్న నీటి వనరులను అందజేయడమవుతున్నది. మిగిలిన పట్టణ స్థానిక సంస్థలకు భూగర్భ జలాలను అందజేయడమవుతున్నది.

జంట నగరాలకు ఉస్మాన్ సాగర్, హిమయత్ సాగర్‌ల, సింగూర్, మంజీరా, అక్కంపల్లి (కృష్ణా నీరు ) నీటి వనరులుగా వున్నాయి. వాటి వివరాలు ఈ క్రింది విధంగా వున్నాయి.

| వనరు పేరు | గరిష్ట స్థాయి రిజర్వాయరు (నీటి మట్టం అడుగులు/ (మీటర్లలో) | 9-8-2006 తేదీ నాటికి రిజర్వాయరు నీటి మట్టం | నిల్వ సామర్ధ్యం ఎఫ్ టి ఎల్ (టిఎంసి లలో) | 9-8-2006 తేదీ నాటికి సామర్ధ్యం (టిఎంసి లలో) |
|---|---|---|---|---|
| ఉస్మాన్‌సాగర్ | 1790.00 | 1779.00 | 3.900 | 1.826 |
| హిమయత్‌సాగర్ | 1763.50 | 1745.00 | 2.967 | 0.650 |
| సింగూర్ | 1717.850 | 1708.740 | 30.000 | 17.56 |

| | | | | |
|---|---|---|---|---|
| | 523.600 ఎంఎ | 520.08 | | |
| మంజీరా | 1651.75 | 1651.700 | 1.500 | 1.462 |
| అక్కంపల్లి (కృష్ణా జిల్లా) | 144.200 ఎం | 241.05 | 1.449 | 0.760 |
| మొత్తం : | | | 39.816 | 22.258 |

ఉ.10.20

MR.SPEAKER: Minister Garu, reply is given. Since reply is already there, I will ask the member to raise any supplementaries.

SRI AKBARUDDIN OWAISI: Sir, I have a few questions to be asked to Hon'ble Minister. The first question which I want to ask is that in the reply for B, it has been given here that the quantum of water required for twin cities of Hyderabad and Secunderabad is approximately 230 MGD against the present availability of 140 MGD. Through you I would like to once again ask whether this answer is right or wrong because this needs to be corrected.

MR.SPEAKER: If you feel it is wrong, you must be having the right answer. If you have any information, you can pass it on.

SRI AKBARUDDIN OWAISI: If the Government says it is right, then I will give the information, Sir.

The second question which I would like to ask through you is this. Does the Government have any specific date or a decision has been taken that water supply for 24 hours would be made for Hyderabad and Secunderabad? I would also like to know as to what is the budget of Hyderabad Metro Water Supply and Sewerage Board? What is the income and expenditure and what is the deficiency of the Board? I would also like to know if 24 hours supply has been decided or would be decided, what would be the total requirement of water for the twin cities? I would also like to know as of now how much water is being drawn and how much storage capacity do we have for the twin cities? I would also like to know what are the requirements for 24 hours supply? The next question is whether there is any proposal with the Government to supply free water to the poor with the consumption of less than 5000 kiloliters. The next question is how many connections are there in Hyderabad? Out of that number how many are legal and how many are illegal? How much percentage of water is given to Hyderabad as per records and also per capita per day in Hyderabad? What is the percentage of water that is going waste and what is the percentage of water that is going unaccounted for? Lastly I would like to know as to whether there is any proposal given to Central Government in JNUR for infrastructure or any other requirement for Hyderabad Metro Water Supply and Sewerage Board?

మిస్టర్ స్పీకర్: చాలా ప్రశ్నలు వారు అడిగారు. దీనిలో ముఖ్యమైన వాటితోబాటు basically he was questioning about the information given by you as to whether it is right or wrong.

Earlier similar question was answered and lot of issues relating to water being given free to people below the poverty line and the same was already announced in the House by the Hon'ble Minister.

SRI AKBARUDDIN OWAISI: For the City it was not decided Sir.

శ్రీ కోనేరు రంగారావు: 24 గంటలూ నీరు ఇవ్వాలనేది ప్రభుత్వ లక్ష్యం. అందుకుగాను హైదరాబాదులో అడికమెట్ అనే ప్రదేశాన్ని యాక్సిడెంటల్‌గా తీసుకొని దాదాపు రు.3 కోట్లు ఖర్చు పెట్టి 24 గంటలూ నీరు ఇవ్వడానికిగాను కావలసిన పరిశోధన జరుగుతోంది. అదే విధంగా 24 గంటలూ మనం మంచి నీరు ఇవ్వాలంటే దాదాపు రు.2,500 కోట్లు జంటనగరాలకు అవసరం అవుతుంది. ఈ సోర్స్‌నిబట్టి నీటి వనరులనుబట్టి 24 గంటల పథకాన్ని అమలుచేయాలన్నదే ప్రభుత్వ ధ్యేయం. రెండవది ఈ హైదరాబాద్‌కి నీటి సరఫరా చేసే విషయంలో ఉస్మాన్‌సాగర్, హిమాయత్ సాగర్, సింగూరు, మంజీర, అక్కంపల్లి, కృష్ణా జలాలను ఈ సోర్సెస్ నుండి జంట నగరాలకు నీటి సరఫరా చేసే అవకాశం ఉంది. దీని ద్వారా మేము ఈ కార్యక్రమాన్ని అమలుజరుపుతున్నాము. మేము ఈ రోజు పట్టణానికి వీటి ద్వారా కాకుండా ట్రాన్స్‌పోర్టేషన్ పెట్టి ఏ విధమైన ఇబ్బంది లేకుండా పట్టణంలో మంచి నీరు సరఫరా చేయడమనేది జరుగుతుంది. ఎంత కాలం పడుతుందనేది ఇప్పుడే చెప్పలేము. కానీ దాదాపు 10 సంవత్సరాలలో ఈ మంచినీటి సరఫరా 24 గంటలూ చేయడానికి మేము ఆలోచిస్తున్నాము. అదే విధంగా బోర్డ్ ఆదాయం రు.329 కోట్లు. ఖర్చు రు.379 కోట్లు, లోటు రు.50 కోట్లు. ఈ వాటర్, డ్రైనేజ్ ప్రాజెక్ట్‌కి సంబంధించిన బడ్జట్‌ని జె.ఎన్.ఎన్.యు.ఆర్.ఎన్.,కి పంపించాము. ఈ బడ్జట్ వస్తుందనే విశ్వాసం ఉంది. కేంద్ర మంత్రిగారు కూడా ఇందుకు అంగీకరించారు. అతి త్వరలోనే జె.ఎన్.ఎన్.యు.ఆర్.ఎమ్., నుండి నిధులు సేకరించి 24 గంటలూ నీటి సరఫరాను అమలుచేయడానికి ప్రయత్నం చేస్తామని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

SRI AKBARUDDIN OWAISI: Speaker Sir, I would like the Hon'ble Minister to correct the figures that are given. Total water required for the twin cities is 260 mgd. Present supply made is 215 mgd. From Krishna river we get 60 mgd, from Singoor and Manjeera 128 mgd, from Himayath Sagar 11 mgd and from Osman Sagar 16 mgd. Total shortfall is 45 mgd. The basic thing which needs to be attended is that in the first phase of Krishna water supply scheme it was proposed to get 90 mgd of water, but only 60 mgd water is being drawn and 30 mgd water is not received because the Hyderabad Metro Water Works Department do not have infrastructure or the storage capacity. Now in the second phase that is going to be completed we get 90 mgd. With this the total would be 120 mgd (30 mgd+ 90 mgd). So, we do not have storage capacity for 120 mgd of water. What is the Government doing for the storage capacity? Recently Hon'ble Chief Minister had sanctioned Rs.67 crores for building up of 13 overhead tanks and reservoirs in Hyderabad City. That work has not yet started. I want to know whether these overhead tanks would be sufficient to store 120 mgd of water.

In Hyderabad and Secunderabad cities the total unserved areas are 320. Out of them 100 areas are in Old City. So, to make it possible to supply the water in unserved areas what is the additional allocation of funds required? Sir, the Hon'ble Minister stated that the requirement is Rs.2500 crores. What is the assistance provided? Most important thing which is not addressed is that when we talk about supplying water for 24 hours a day, do we have the system for free flow of water after it is used? Is the sewerage system strong enough to take that much of water in the system?

ఉ.10.30

Sir, it is so sad and unfortunate that we do not have such a system, which could have an easy flow of waste water. I want to know whether is there any specific plan with the Government to meet the situation?

MR. SPEAKER: The Minister has already said that there is a long-term plan to improve the situation.

SRI AKBARUDDIN OWAISI: Sir, the Hyderabad Metro Water Works is totally in losses because 30-40% of water is wasted and unaccounted for. If I am wrong, I may be corrected. What is the Government doing for this unaccounted water?

MR. SPEAKER: Owaisi saheb, you kindly understand the limitations because the Minister has already said about it.

SRI AKBARUDDIN OWAISI: Sir, it is very important question and I will finish it within couple of minutes.

The Metro Water Works' budget for 2005-2006 is Rs.49.30 crores, the income is Rs.29.50 crores, whereas the expenditure incurred is Rs.378.80 crores. When the Metro Water Works Board is in a loss, instead of giving subsidy to the Board for drawing water from the Krishna River the Government is charging Rs.3.20 per litre of water. Further, the Government has issued an order to give 15% subsidy to the Fabcity, I.B.M. School and to some other multi national companies. Why do they need subsidies, sir? If the Government wants the Metro Water Works management to extend subsidies to some corporate bodies, then the Government should also give subsidy to the Metro Water Works for drawing water from the Krishna River. Sir, what is the per capita water consumption of the people of Hyderabad City? It is only 160 litres per day. Further, in Old City, the water pipe lines, which were laid during the period of Nizam have not yet been changed, due to which polluted water is being supplied to the residents of Old City. This is causing Gastroenterities and Jaundice diseases to the people of old city and they are forming long queues to the Niloufer Hospital for treatment. Due to non-availability of funds, the Metro Water Works is unable to take up new pipe lines in the Old City and let the Government give subsidy to it.

MR. SPEAKER: He has put forward lot of demands.

శ్రీ కోనేరు రంగారావు :- అధ్యక్షా, దీర్ఘకాలికమ్మైన ఒక ఆలోచనతో, వాటర్ సోర్సెస్ చూసి, ఎక్కడ అవకాశం ఉన్నా వాటన్నిటిని చూసి, ఒక పథకం ప్రకారం 24గంటల పాటు మంచినీరు ఇవ్వాలన్నది మా ఉద్ధేశ్యం. అలాగే 90mgdకి అదనంగా రిజర్వాయర్స్‌ని నిర్మించాల్సి ఉంది. వీటిని నిర్మించి, వాటి ద్వారా 140mgd లకు అదనంగా 90mgdలు ఇవ్వడానికి రిజర్వాయర్స్ నిర్మించబోతున్నాము. దానికి కావాల్సిన ఆలోచన, ప్లాన్ ఉంది. తొందరగా చేస్తాము. 2006-07వ సంవత్సరానికి సంబంధించిన బడ్జెటులో సొమ్మును కేటాయించాలనే ఆలోచన ఉంది. ఫ్యాబ్ సిటీకి సబ్సిడీ ఇచ్చే ఆలోచన గురించి సభ్యులు చెప్పారు. దీని విషయంలోఇంత వరకు ప్రభుత్వం నిర్ణయం తీసుకోలేదు. తీసుకోవాలన్న ఉద్ధేశ్యం కూడా లేదు. పరిస్థితులను బట్టి పెద్ద పరిశ్రమలు వచ్చినప్పుడు ఇటువంటివి తప్పకుండా ఆలోచిస్తామే తప్ప, ఇప్పుడు ఏవిధమైన సబ్సిడీ ఇవ్వడం లేదని

తెలియజేస్తున్నాను. ఓవైసీ గారు చెప్పినట్లు జంటనగరాలకు మంచి నీటి ఇబ్బందులను తొలగించడానికి అధికారులు పథకాలను తయారు చేస్తున్నారు. ఆయన చెప్పిన సూచనలను మనస్సులో పెట్టుకొని నీటి కొరత తీర్చడానికి ప్రయత్నం చేస్తామని మనవి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ :- ఓల్డ్ సిటీలో వాటర్ ట్యాంకుల నిర్మించాల్సిన అవసరం ఉం దని సభ్యులు చెపుతున్నారు.

శ్రీ కోనేరు రంగారావు :- అధ్యక్షా, ఓల్డ్ సిటీలో స్టోరేజీ ట్యాంకులు కట్టాలనే ఆలోచన ఉంది. ఓల్డ్ సిటిలో 6 రిజర్వాయర్ల నిర్మాణం చేయాలనే ప్రపోజల్స్ ఉన్నాయి. తప్పకుండా దానిని అమలు చేస్తామని తెలియజేస్తాము.

# నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు - వ్రాతపూర్వక సమాధానములు (అనుబంధము -1)

## స్వల్ప వ్యవధి ప్రశ్నలు

## నెల్లూరు జిల్లాలోని కోవూరు వద్ద ఇఫ్కో కర్మాగార నిర్మాణం

స్వల్ప వ్యవధి ప్రశ్న 90- ఎ (6067-ఎస్)

శ్రీ పి. శ్రీనివాసులు రెడ్డి (కోవూరు)- పర్యాటక, చక్కెర, భారీపరిశ్రమలు, వాణిజ్యం, ఎగుమతుల అభివృద్ధి శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(అ) నెల్లూరు జిల్లాలో కోవూరు వద్ద ఇఫ్కో కర్మాగారాన్ని నిర్మించడానికై అనుమతిని మంజూరు చేసిన విషయం వాస్తవమేనా:

(ఆ) అయినచో, దాని వ్యయపు అంచనా మొత్తమెంత :

(ఇ) సదరు కర్మాగార నిర్మాణం ఎప్పటిలోగా పూర్తవుతుంది?

**పర్యాటక, చక్కెర, భారీపరిశ్రమలు, వాణిజ్యం, ఎగుమతుల అభివృద్ధి శాఖ మంత్రి (డా.జె.గీతారెడ్డి):**

(అ) పబ్లిక్ ఇన్‌వెస్ట్‌మెంట్ బోర్డు(పిబిఐ) పెట్టుబడి మదింపుకు లోబడి, 1999, ఏప్రియల్‌లో ఈ ప్రాజెక్టుకు అమతినివ్వడానికి కేంద్రప్రభుత్వం సూత్రప్రాయంగా అంగీకరించింది.

(ఆ) ప్రాజెక్టుకు ప్రతి పాదించిన పెట్టుబడి మొత్తం రూ. 2,500 కోట్లకు మించి ఉంటుంది.

(ఇ ) ప్రాజెక్టు ప్రతిపాదన తుది ఆమోదం కోసం కేంద్రప్రభుత్వం వద్ద ఇంకా పెండింగులోనే ఉంది.

శ్రీ పి. శ్రీనివాసులు రెడ్డి :- అధ్యక్షా, ఇఫ్కో కర్మాగారానికి సంబంధించి ఇంత వరకు పురోభివృద్ధి కనిపించడం లేదు. 1995వ సంవత్సరంలో స్వర్గీయ పి.వి. నర్సింహారావు గారు ప్రధానిగా ఉన్నప్పుడు, స్వర్గీయ పెళ్లకూరి రామచంద్రారెడ్డి గారు ఇఫ్కో ఛైర్మన్‌గా ఉన్నారు. ఆంధ్ర రాష్ట్రంలో కొవ్వూరు నియోజకవర్గంలో ఇఫ్కో కర్మాగారాన్ని నిర్మించాలన్న ఆలోచనతో రోజుకు 2200 టన్నుల సామర్ధ్యంతో రూ.1500 కోట్ల వ్యయంతో ఆనాడు సంవత్సరానికి ఎడున్నర లక్షల యూరియా తయారు చేయాలన్న ఆలోచనతో మన రాష్ట్రంలో ఇఫ్కో

కర్మాగారాన్ని నిర్మించడానికి భూసేకరణ కార్యక్రమం చేయడం జరిగింది. అక్కడ ఏడున్నర లక్షల యూరియా తయారుచేసే కార్యక్రమం చేసి ఉంటే మూడు లక్షల టన్నుల యురియా మన రాష్ట్రానికి ఉపయోగపడేది. 1995వ సంవత్సరంలో ఈ ప్రాజెక్టుకి సంబంధించిన భూసేకరణ చేసినప్పుడు, 1997వ సంవత్సరంలో ఆనాడు ఉన్న తెలుగుదేశం ప్రభుత్వం దీనికి సంబంధించిన ప్రభుత్వ భూములు, ఈనాం భూములు రైతుల వద్ద నుండి సేకరించి రైతాంగానికి ఆనాడు మేము ఇఫ్కో కర్మాగార నిర్మాణం జరిగితే, ప్రతి కుటుంబానికి ఉద్యోగం ఇప్పిస్తామని మా నియోజకవర్గం వారికి చెప్పడం జరిగింది. గత పది సంవత్సరాల తెలుగుదేశం హయాంలో ఆ ఫ్యాక్టరీ నిర్మించడానికి ఎటువంటి చర్యలు గైకొనలేదు. ఎన్.డి.ఏ. ప్రభుత్వంతో కూడా సంప్రతించలేదు. గత సమావేశాల్లో కూడా నేను ఈ విషయమై ప్రస్తావించడం జరిగింది. 2770 ఎకరాల స్థలం ఇఫ్కో ఆధీనంలోకి 1997వ సంవత్సరంలో ఆనాడు ఉన్న ప్రభుత్వం అప్పజెప్పడం జరిగంది. దీనికి ఆనాడు ఉన్న కేంద్ర ప్రభుత్వం సూత్రప్రాయంగా అనుమతించడం జరిగింది. 1999 నుండి నేటి వరకు ఈ నిర్మాణలకు సంబంధించి ఎటువంటి పురోగతి సాధించలేదు. ఇఫ్కో యాజమాన్యం అతి తక్కువ ధరలకు భూములను సేకరించింది.
ఉ. 10.40

మరి ఎంత భూమిని మీరు వ్యవసాయదారుల నుంచి సేకరించారు? ఎంత ప్రభుత్వ భూములు ఇచ్చారు? దానికి ఎంత రేటు నిర్ణయించారు. 2000 సంవత్సరంలో ఇఫ్కో ప్రాజెక్టు యాజమాన్యం భూమిని హ్యాండోవర్ చేసుకున్నది. అప్పటి నుంచీ ఇంకా ఇప్పటి వరకూ అక్కడ ఫ్యాక్టరీ నిర్మాణం చేయకుండా ఉన్నారు. ఒరిస్సాలో ఒక ప్రాజెక్టును వారు నిర్మాణం చేశారు. సౌత్ ఇండియాలో పూర్తిగా పారిశ్రామిక రంగంలో మనం వెనుకబడి ఉన్నాము. నార్త్ ఇండియాకు ప్రాజెక్టులన్నీ తీసుకుపోబడుతున్నాయి. ఈ ఇఫ్కో యాజమాన్యం అతి తక్కువ ధరకు మన వద్ద నుంచి భూములను తీసుకోవడం జరిగింది. కానీ ఫ్యాక్టరీని ఇంకా మొదలు పెట్టలేదు. 2001 సంవత్సరం తర్వాత ఇఫ్కో యాజమాన్యం ఒరిస్సాలో కెమికల్ ఇండస్ట్రీని రూ. 2 వేల కోట్ల రూపాయలతో నిర్మాణం చేపట్టడం జరిగింది. అదే విధంగా గల్ఫ్‌లో, ఒమెన్‌లో ఈ ఇఫ్కో ఇండస్ట్రీల నిర్మాణం చేయడం జరిగింది. పవర్ ప్రాజెక్టు నిర్మాణం చేపట్టడం జరిగింది.

అధ్యక్షా, ఈ రోజు ఔటర్ రింగ్ రోడ్‌లో ఏదో ఒక వేయి, 2 వేల ఎకరాల భూమి పోతోందని అంటూ, రాజకీయ లబ్ధి కోసం ఎంత హడావుడి సృష్టిస్తున్నారంటే మరి ఆ నాడు ప్రభుత్వ భూములను ఇఫ్కో కర్మాగారానికి ఇబ్బందులు ఉన్న పరిస్థితులలో తెలుగుదేశం ఎమ్‌పిలు, ఎమ్ఎల్ఏలు ఉండి ఏమి చేస్తున్నారు? మరి ఈ ప్రాజెక్టు ఏ మాత్రం ప్రగతి సాధించకుండా ఉంది . ఈ రోజు ఆ భూముల , ప్రభుత్వ ఆస్తుల కాపాడటం కోసం గౌరవ ముఖ్యమంత్రి గారు రాజీవ్ పల్లెబాట కార్యక్రమానికి మా నియోజక వర్గం వచ్చారు.

అధ్యక్షా, ఇఫ్కో కర్మాగారానికి ఇచ్చిన భూమిని తిరిగి తీసుకోవడానికి సంబంధించి లేక, కర్మాగారం పెడుతున్నారా లేదా, ఏమి చేస్తారని ఆ యాజమాన్యాన్ని అడిగితే, వారు ఒకటి చెప్పారు. వాళ్లు మాకు న్యాచురల్ గ్యాస్ కావాలి. అలా ఇస్తే మేము ఇఫ్కో కర్మాగారం నిర్మాణం చేస్తామని చెప్పారు. ఈ రోజు గ్యాస్ అథారటీ ఆఫ్ ఇండియా ఉంది. ఇస్కో కర్మాగారానికి చిత్తశుద్ధి ఉంటే , మరి వాటితో గ్యాస్ ఇండస్ట్రీస్‌తో అగ్రిమెంట్ చేసుకుని చేయాలి.

మిస్టర్ స్పీకర్ : మినిష్టరు గారు చెబుతారు.

శ్రీ పి. శ్రీనివాసులు రెడ్డి : అధ్యక్షా, ఇఫ్కో ప్రాజెక్టు నిర్మాణం చేపడతారా లేదా? వారు ఏవేవో కుంటి సాకులు చెప్పి కేంద్ర ప్రభుత్వం నుంచి న్యాచురల్ గ్యాస్ కు అనుమతి ఇప్పించినట్లైతే మేము కడతామని చెప్పారు. అటువంటి పరిస్థితులలో ....

మిస్టర్ స్పీకర్ : శ్రీనివాసులు రెడ్డి గారూ నేను మాట్లాడుతున్నప్పుడు మీరు వినాలి. మీరు కొన్ని ప్రశ్నలు వేశారు. సమాధానాలు మినిస్టర్ గారు చెబుతారు.

శ్రీ పి. శ్రీనివాసులు రెడ్డి : సార్, 2000-01 సంవత్సరంలో ఇఫ్కో యాజమాన్యం వారు ఆ నాడు తెలుగు దేశం ప్రభుత్వంలో ఉన్నప్పుడు 600 మెగావాట్స్ పవర్ ప్రాజెక్టు నిర్మాణం చేస్తామని ప్రపోజల్స్ తయారుచేసి ప్రెజెంటేషన్ ఇచ్చింది వాస్తవం కాదా? ఎందుకు ఆ నాడు ఈ ప్రభుత్వం ఈ 600 మెగావాట్స్ విద్యుత్ కర్మాగారానికి పర్మిషన్ ఇవ్వకుండా పోయింది? ఈ నాడు మన కాంగ్రెసు ప్రభుత్వం ఏమి చేయదలచుకుంది? కేంద్ర మీద ఒత్తిడి తీసుకు వచ్చి ఈ కర్మాగారాన్ని తీసుకు వస్తారా లేదా? లేదా దానికి ఇచ్చిన భూమిని తిరిగి స్వాధీనం చేసుకుంటారా? ప్రభుత్వంతో వారు ఏదో నిర్లక్ష్యంగా మాకు కృష్ణా, గోదావరి బేసిన్‌లలోని మైన్స్ ద్వారా గ్యాస్ ఇవ్వండి. మేము నిర్మాణం చేస్తామంటున్నారు. ఆ మాట చెప్పి తప్పించుకుంటున్నారు. గౌరవ మంత్రి గారు, ముఖ్యమంత్రి గారు సభలో ఉన్నారు. 2,776.23 ఎకరాల భూమి అది. దశాబ్దాల నుంచి అది వేస్ట్‌గా ఉంది. దయచేసి దీనిని గురించి ఆలోచించాలని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీమతి జె. గీతా రెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీనివాసులు రెడ్డి గారి ఆవేదనను అందరం అర్థం చేసుకున్నాము. ఎందుకంటే 1997 వ సంవత్సరంలో దివంగత శ్రీ తిలకం శ్రీరామ చంద్రా రెడ్డి గారు ఆ రోజు ఈ ఇఫ్కో ఫ్యాక్టరీని, మరి ఆ రోజు గవర్నమెంట్ ఆఫ్ ఇండియాలో పి.వి. నరసింహా రావు గారు ప్రధాన మంత్రి గా ఉండగా వారు మన రాష్ట్రానికి ఏదో చేయాలని, మన రాష్ట్ర వాస్తవ్యులు కాబట్టి ఫర్టిలైజేషన్ ప్లాంట్ ను ' వేగచెరిక గ్రామం, కొడవటూరు మండలంలో, కావూరు నియోజక వర్గం నెల్లూరు జిల్లాలో ' పెట్టాలని ఆలోచించారు. దాని మేరకు అక్కడ ఇండస్ట్రీ అడ్మినిస్ట్రేషన్‌లో 2776. 23 ఎకరాలు ల్యాండును అక్వైర్ చేసుకున్నారు. దానిని రూ. 3 కోట్ల 76 లక్షలను దీనికి ఇవ్వడం జరిగింది. ఎంత ల్యాండు గవర్నమెంట్ ల్యాండు ఎంత ఎసైండ్ ల్యాండు, ఇనాం ల్యాండు అని వారు అడిగారు. ఆ వివరాలు నేను ఇస్తున్నాను.
Patta lands 229 ఎకరాలు ఉండగా రూ. 35,922 చొప్పున తీసుకోవడం జరిగింది. అసైండ్ ల్యాండ్ 1129.82 ఎకరాలు ఉంటే దానిని రూ. 11 వేల చిల్లరకు ఒక ఎకరం ఇవ్వడం జరిగింది ఇనాం ల్యాండు 1000 ఎకరాలను రూ. 13 వేల చిల్లరకు ఎకరా తీసుకుని గవర్నమెంట్ ల్యాండును 406 ఎకరాలు ఉండగా దీనిని 7వేల 242 కు తీసుకోవడం జరిగింది. In principle, approval has come. The Government of India has to accord financial approval for the project implementation report. ఫైనాన్షియల్ అప్రూవల్ రావాలి. దాని కోసం మనం వేచి చూస్తున్నాము.

నిజంగానే ఇందులో సమస్యే ఉంది. ఇంత చౌకగా ఆ రోజులలో భూమిని గవర్నమెంట్ భూములను ఇఫ్కో వారు కొన్నప్పటికీ దానిలో ఇంకా ప్రాజెక్టును పెట్టలేదు. ముందు ఈ ప్రాజెక్టుకు నాఫ్తాను రా మెటీరియల్‌గా వాడతామన్నారు. ఫర్టిలైజర్ కంపెనీ ఆ విధంగా అనుకున్నది. కానీ తర్వాత ఈ నఫ్తా ఎకనామికల్‌గా చాలా ఎక్కువనీ, గ్యాస్ అయితే ఎకనామికల్‌గా బాగుంటుందనీ , ఫీజబిలిటీ, వయబిలిటీ

ఉంటుందని వారు ఆలోచన చేశారు. అది చాలా వాస్తవం . నాఫ్తా కాస్ట్ చాలా ఎక్కువగా ఉంది. 20 యుఎస్ డాలర్స్ per ఎంబిటియు ఉంటుంది. న్యాచురల్ గ్యాస్‌కు 3.3 యుఎస్ డాలర్స్ వస్తుంది. అంటే రూ. 3 వేల చిల్లరకు వస్తుంది. కాబట్టి వారు మేము ఫ్యాక్టరీని నాఫ్తాతో నడుపలేం, కాబట్టి మాకు గ్యాస్ ఇప్పించండి అని అడిగారు.

2000-01 సంవత్సరంలో కృష్ణా, గోదావరి బేసిన్స్‌లో గ్యాస్ మైన్స్‌ను చూసిన ఆ యాజమాన్యం వారు , దానిపై ఆశపెట్టుకున్నారు. ఆంధ్ర ప్రదేశ్‌లో గ్యాస్ మైన్స్ అప్పుడే వచ్చాయి, మనకు ఎవయిలబిలిటీ ఉంటుందని వారు అనుకున్నారు. అదే విధంగా మేము ఇండస్ట్రీ డిపార్ట్‌మెంట్ వాళ్లం కలెక్టరు గారి ద్వారా ఇఫ్కో వారి మేనేజింగ్ డైరెక్టరు వద్దకు పోయి, లెటర్ రాయడం ద్వారా , మీరు ల్యాండ్స్ వాడతారా వాడరా? వాడలేకపోతే మా ల్యాండ్స్‌ను మాకు రిటర్న్ ఇవ్వమని అడగడం జరిగింది. ఆ విధంగా వారికి లెటర్ రాయించడం కూడా జరిగింది. అప్పుడు వారేమన్నారంటే, now there is availability of gas in your state by the year 2008 కాబట్టి మేము తప్పనిసరిగా ఇఫ్కో ఫ్యాక్టరీని పెడతామని వారు చెప్పారు. వారు రూ. 3 1/2 కోట్ల రూపాయలను చెల్లించారు. That is the state of affairs. We have to wait and see as to what happens by the year 2008.

శ్రీ పి. శ్రీనివాసులు రెడ్డి : అధ్యక్షా, ఈ రోజు ఈ ఇఫ్కో యాజమాన్యానికి ఆంధ్ర ప్రదేశ్‌లో కర్మాగారాన్ని పెట్టే ఆలోచన లేదని నా భావన. అక్కడకు రోజు గౌరవ ముఖ్యమంత్రి గారు పల్లెబాట కార్యక్రమానికి వచ్చినప్పుడు జిల్లా కలెక్టరు గారి ద్వారా ఆ ల్యాండు రీ ఆక్యుపై చేసుకోవాలని, అక్కడ ఫ్యాక్టరీ నిర్మాణం చేయడానికి ఆ ఇఫ్కో వారికి ఇష్టం లేకపోతే ల్యాండును తిరిగి వెనుకకు తీసుకోవలసిందిగా చెప్పడం జరిగింది. కలెక్టరు ద్వారా ఆ కంపెనీ వారికి లెటర్ రాయిస్తే వారు మేము ఫ్యాక్టరీ పెట్టడానికి సిద్ధంగా ఉన్నాము, కానీ కేంద్ర ప్రభుత్వం నుంచి న్యాచురల్ గ్యాస్ మాకు ఇప్పించండి అని చెప్పడం జరిగింది. మరి గౌరవ మంత్రి గారు మాట్లాడుతూ, నఫ్తా కెమికల్ అదీ అంటున్నారు. ఆ విషయం ఎప్పటి మాట? అది 1999 వ సంవత్సరంలో సూత్రప్రాయంగా కేంద్ర ప్రభుత్వం అనుమతించినప్పుడు చెప్పిన మాట . ఈ రోజు ఏ మాత్రం అయినా ఆ ఫ్యాక్టరీ యాజమాన్యానికి చిత్తశుద్ధి ఉంటే ...... కర్మాగారం ప్రారంభించాలని, లేదా ప్రభుత్వం ఆ భూమిని స్వాధీనం చేసుకోవాల్సి ఉంది.

గౌరవ ముఖ్య మంత్రి గారు మా జిల్లాలో ఏర్‌పోర్టు ఏర్పాటు చేస్తామని, శాంక్షన్ కూడా చేస్తామని చెప్పారు. ఆ రోజులలో ఎకరా భూమి రూ 7 వేల రూపాయలకు అమ్మారు. ఈ రోజు ఔటర్ రింగ్ రోడ్ గురించి గగ్గోలు పెడుతున్నారు. నేను మంత్రి గారిని కోరేది , ముఖ్య మంత్రి గారు కూడా సభలో ఉన్నారు. సార్ ఇది 2 వేల 770 ఎకరాల భూమండీ. దాని నుంచి దశాబ్దాలుగా ఒక్క పైసా ప్రయోజనం లేకుండా పోయింది. ఒక ప్రక్క ఫ్యాక్టరీకి ఇంత బ్రహ్మాండమైన ల్యాండు ఇచ్చారు. కర్మాగారం నిర్మాణం చేయబడకుండా నిలచి ఉంది. కాబట్టి ఈ ఇఫ్కో యాజమాన్యం మీద ఒత్తిడి తీసుకు వచ్చి వాళ్లు ఫ్యాక్టరీ కడతారా లేదా అన్న విషయంలో కమిట్‌మెంట్ తీసుకోండి.

ఉ.10.50

డా.జె.గీతారెడ్డి: అధ్యక్షా, మేము పర్స్యూ చేస్తున్నాము. నేను సమాధానంలో ముందే చెప్పాను. ముఖ్యమంత్రిగారు పర్స్యూ చేస్తున్నారు. మా ఇండస్ట్రీస్ డిపార్టుమెంటు ద్వారా మేము వాళ్లకి లేఖ లు రాయడం

జరిగింది. మీరు యుటిలైజ్ చేసుకోకపోతే మా ల్యాండ్ మేము తీసుకుంటామని ఇండస్ట్రీస్ పాజ్ పెడతామని చెప్పి కలక్టరు లేఖ రాయడం జరిగింది. వాళ్లు తప్పకుండా ఇప్పుడు గ్యాస్ ఎవైల్‌బుల్టి వుంది అని చెప్పి - we would like to retain the land అని లెటరు ఇచ్చారు. నా దగ్గర వుంది. రిటైన్ చేస్తామని మేము ఇచ్చేది లేదని చెప్పి వాళ్లు చెప్పారు. తప్పనిసరిగా ముఖ్యమంత్రిగారిచేత కూడా మేము ఒత్తిడి తీసుకొని వస్తాము. వారికి మేము లెటరు వ్రాస్తే వాళ్లు బాధ్యతతో మాకు లెటరు వ్రాయడం జరిగింది - "we would like to retain the land acquired for the purpose." వాళ్లు చెప్పిన తరువాత we have to give them a chance. ముఖ్యమంత్రిగారు కూడా వారిపైన ఒత్తిడి తీసుకొని వస్తున్నారు. మేము కూడా తీసుకొనివస్తాం . We are committed.

## చిన్నతరహా నీటివనరుల అభివృద్ధి

స్వల్పవ్యవధి ప్రశ్న నెం.90-బి(6066-జె)

సర్వశ్రీ/శ్రీమతి డి. నరేంద్రకుమార్, కె.అచ్చన్నాయుడు (హరిశ్చంద్రాపురం), ఎ.శ్రీదేవి (ఆసిఫాబాద్), నాగం జనార్ధనరెడ్డి (నాగర్‌కర్నూలు), టి.దేవేందర్‌గౌడ్ (మేడ్చల),ఇ.దయాకరరావు (వర్ధన్నపేట), కె.హరీశ్వర్‌రెడ్డి (పరిగి), ఎస్.మారుతి (చొప్పదండి), వి.నరేందర్‌రెడ్డి (మహబూబాబాద్) – గౌరవనీయులైన అడువులు, పర్యావరణ, శాస్త్ర, సాంకేతిక విజ్ఞాన, చిన్నతరహా సాగునీటి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా

అ) ఇటీవల భారీ వర్షాల కారణంగా అనేక రకాల చెరువులు, గుంటలు, కాలువలకు గండ్లు పడడం మూలంగా పంటలకు నష్టం కలిగి గ్రామాలు జలమయం అయిన్నందున, ప్రజాజీవితం స్తంభించిన విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా;

ఆ) ఇంతకుమునుపు సంభవించిన భారీ వర్షాల కాలంలో దెబ్బతిన్న చెరువులు, ,కాలువలకు ఇప్పటి వరకు మరమ్మతులను నిర్వహించన్నందున, వరదలు తీవ్ర నష్టాలకు కారణమయిన విషయం వాస్తవమేనా;

ఇ) అయితే, బాధితులకు నష్టపరిహారం చెల్లించేందుకు, అంతేకాకుండా, చిన్నతరహా సాగునీటి వనరులను అభివృద్ధిపర్చేందుకు ప్రభుత్వం తీసుకొన్న చర్యలు ఏమిటి?

**అడవులు, పర్యావరణ, శాస్త్ర, సాంకేతిక విజ్ఞాన, చిన్నతరహా సాగునీటి శాఖ మంత్రి (శ్రీ ఎస్.విజయరామరాజు)ః**

అ) అవునండి

ఆ) కాదు, తక్షణమే తాత్కాలిక పునరుద్దరణను చేపట్టడం జరిగింది. కోతకు సిద్ధంగా వున్న పంటలను కాపాడటం జరిగింది. రూ.72.41 కోట్ల వ్యయంతో 1786 నీటి వనరులకు పరిపాలక ఆమోదాన్ని తగురీతిగా ఇస్తూ, చిన్నతరహా సాగునీటి వనరుల శాశ్వత పునరుద్దరణను చేపట్టడమయింది. ఈ సంవత్సరంలో సంభవించిన 2533 చెరువులు గండ్లుకుగాను, ఇప్పటికే 1500 గండ్లను తాత్కాలికంగా మరమత్తులు చేపట్టడం జరిగింది . మిగతా చెరువులకు తాత్కాలిక మరమత్తులు జరుగుతున్నాయి.

ఇ) ప్రాణ హాని జరగలేదు. తక్షణమే మరమత్తులు చేపట్టి 2006 ఖరీఫ్ కాలానికి నీటిని అందించుటకు చర్యలు గైకొనబడినవి.

శ్రీ వి.నరేందర్‌రెడ్డి: అధ్యక్షా, మొన్నటి వర్షాలకు వరదలకు చాలా చోట్ల కుంటలు, చెరువులు తెగిపోవడం జరిగింది. వాస్తవంగా మంత్రిగారు 2533 కుంటలకు గండ్లు పడితే 1500 వాటిని పూడ్చినట్టు జవాబులో చెప్పినారు. గత సంవత్సరం జరిగిన నష్టానికి ఇప్పటివరకు మరమత్తులు కాకుండా చాలా కుంటలు, చెరువులు వుండిపోయాయి. తాత్కాలిక మరమత్తులు చేపట్టి వాటికి పూర్తి స్థాయిలో మరమత్తులు చేపట్టకపోవడంతోటి అదే చోట ఇవి అన్ని గండ్లు పడడం జరిగింది. ముఖ్యంగా వరంగల్ జిల్లాలో ములుగు దగ్గర గుండ్లవాగు ప్రాజెక్టు 9 కోట్ల రూపాయల ఖర్చుతో చేపట్టి4 వేల ఎకరాలకు సాగునీరు అందించే విధంగా ప్రాజెక్టు నిర్మాణ దశలోనే తెగిపోవడం జరిగింది. 4 వేల ఎకరాలకు నీరు పారటం ఏమో కాని దానికి వెయ్యి ఎకరాలు, 500 ఎకరాలు ల్యాండ్ కోతకు గురి అయిపోయింది. ఇంకా కూడా 500,600 ఎకరాలు ఇసుక మేట పెట్టడం జరిగింది. ఈ రాష్ట్రం లోపల ఇట్లాంటివి చాలా వున్నాయి. వీళ్లు చేసేవి ఏమి ఉన్నా పేరుకు 72 కోట్ల రూపాయలు మేము కేటాయించామని చెప్పి అంటున్నారు. పనులు తాత్కాలిక మరమత్తులు సరిపెడుతున్నారు తప్ప పర్మినెంటు మెజర్సు జరగడం లేదు. వాస్తవంగా మైనర్ ఇరిగేషన్ శాఖ అంటే అవినీతిమయం అనే పేరు సంపాదించుకుంటుంది. మరమత్తులు వున్న కూడా నామినల్ పనులు చేసి బిల్లులు తీసుకోవడానికి పరిమితం అవుతుంది తప్ప 9 కోట్ల రూపాయలతోటి చేపట్టిన ఈ ప్రాజెక్టు తెగిపోయింది ఒకసారి చూడండి. దానిని టోటల్ డిజైన్ లోపల తప్పు చేశారు. అసలు అయిన స్కీమ్ కాకుండా ప్రక్కన కరకట్ట మట్టి పూర్తిగా కొట్టుకుపోయింది. అక్కడ రైతాంగం యొక్క 400 ఎకరాలు భూమి కొట్టుకుపోయింది. ఆ భూములు ఎస్.సి., ఎస్.టిలకు సంబంధించినవి వాళ్లకు భూములు కొని ఇవ్వాలని చెప్పి ముఖ్యంగా గండ్లకు పర్మినెంటుగా రిపేరు చేయించాలని చెప్పి మీ ద్వారా మంత్రిగారికి మనవిచేస్తున్నాను.

శ్రీ కె.మోహన్‌రావు (పాతపట్నం ): అధ్యక్షా, శ్రీకాకుళం జిల్లాలో జులై 3వ తారీఖున వచ్చిన వరదలవల్ల చెరువులు, కొండకాలువలు, పూర్తి స్థాయిలో గండ్లు పడడం జరిగింది. వాటిని పూర్తి చేయలేదు. టెంపరరీ రిస్ట్రక్చర్ కూడా చేయలేదు. మళ్లీ అగష్టులో వరద వచ్చింది. రైతులు ఏమో నాట్లు వేసుకొనడానికి సిద్దంగా ఉన్న దశలో ఈ వరదలు రావడం గండ్లు పూడ్చకపోవడం మూలంగా మళ్లీ గండ్లు పడడం మొత్తం పూర్తి స్థాయిలో వంశదార నది, కలువగడ్డి, గుమ్మగడ్డి, బలిజిమాని గడ్డి కానీయండి పాతపట్నం నియోజకవర్గానికి సంబంధించినవి అలాగే జిల్లాలో అనేక చెరువులకు గండ్లు పడ్డాయి. మంత్రిగారి సమాధానంలో గండ్లు పూడ్చామని అన్నారు. గండ్లు పూడ్చలేదు. స్థానికంగా వున్న వ్యక్తులం కనుక గండ్లు పూడ్చని కారణంగా మళ్లీ 3వ సారి వరద వచ్చి నిన్న మళ్లీ 4వ సారి వరద వచ్చింది. పూర్తి స్థాయిలో రైతులకు చాలా ఇబ్బంది కల్గుతుంది. వంశాధార నదికి అటు ఒక కిలోమీటరు ఇటు ఒక కిలో మీటరు ఉన్నటువంటి గ్రామాల్లో పూర్తి స్థాయిలో ముంపునకు గురైనాయి. గ్రామాల్లోకి వెళ్లడానికి అవకాశం లేని పరిస్థితులు ఉన్నాయి. వెంటనే ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని తమద్వారా మంత్రిగారు తెలియచేస్తున్నాను.

శ్రీ కె.అచ్చన్నాయుడు:అధ్యక్షా, ఈ మైనర్ ఇరిగేషన్‌కు సంబంధించి ఈ ట్యాంక్స్ కాలువలు రాష్ట్ర ం మొత్తం మీద ఎన్ని ఉన్నాయో మా ఉత్తరాంధ్ర జిల్లాలో శ్రీకాకుళం, విజయనగరం,విశాఖపట్టణంలలో సుమారు 5,500 చెరువులు మైనర్ ఇరిగేషన్ సంబంధించినవి మా మూడు జిల్లాలో ఉన్నాయి. ఈ మధ్య కాలంలో ప్రభుత్వం పంచాయితీరాజ్ పరిధిలో ఉన్న చెరువులు కూడా ఒక జి.ఒ. ఇచ్చి మైనర్ ఇరిగేషన్‌కు హ్యాండ్ఓవర్ చేశారు. ఇన్ని చెరువులు ఉన్నప్పటికి కూడా శాశ్వతంగా ఒక కార్యక్రమం కూడా జరగడంలేదు. గత సంవత్సరం సెప్టెంబరు నెలలో శ్రీకాకుళం జిల్లాలో భారీ స్థాయిలో వర్షాలు పడ్డాయి. ఆ రోజు జిల్లా చాలా

చెరువులకు గండ్లు పడితే తాత్కాలిక మరమత్తులు చేయడం జరిగింది. ఆ రోజు చేసిన తరువాత పర్మినెంట్‌గా ఈ కార్యక్రమాలు చేయాలని చెప్పి జిల్లా యంత్రాంగం గవర్నమెంటుకు ఒక ప్రతిపాదన పంపిస్తే శాశ్వతంగా కూడా ఒక మరమత్తు కూడా ఇవ్వలేదు. ఈ సంవత్సరం జులై 3 వ తారీఖున భారీ వర్షాలు పడి చెరువులు అన్ని గండ్లు పడ్డాయి. ప్రభుత్వానికి ముందు చూపు వుందేమో మళ్లీ వర్షాలు వస్తాయి, మళ్లీ గండ్లు పడితే మళ్లీ ఇప్పుడు ఎందుకు కట్టాలని ముందుచూపుతో వుందేమో, జులై 3వ తారీఖున వర్షానికి తాత్కాలింగా ఒక్క గండీ కూడా పూడ్చలేదు. మళ్లీ అగష్టు 3వ తారీఖున మళ్లీ భారీ వర్షాలు వచ్చాయి. ఎక్కడైతే గండ్లు పడ్డాయో అదే గండ్ల క్రింద మళ్లీ వాటర్ అంతా వెళ్లిపోవడం జరిగింది. మళ్లీ అసెంబ్లీ ప్రారంభం రోజున 17,18 తారీఖులలో కూడా మళ్లీ మాకు భారీ వర్షాలు పడి మళ్లీ గండ్లు పడ్డాయి. నిన్న కూడా వర్షాలు పడ్డాయి, ఈసంవత్సరం 4 సార్లు వర్షాలు పడి గండ్లుపడితే మంత్రిగారు సమాధానంలో అధికారులు ఇచ్చింది చెబుతున్నారో? లేదో? మంత్రిగారికి మా జిల్లా మీద అవగాహన వుంది . ఆయన ఎంపిగా చేసేటప్పుడు మా జిల్లాలో కొన్ని నియోజకవర్గాలకు ప్రాతినిధ్యం వహించారు. వారికి పూర్తి అవగాహన వున్నది.
ఉ.11.00

ఆయనకు కూడా పూర్తి అవగాహన ఉన్నది. ఈరోజు మైనర్ ఇరిగేషన్‌కు సంబంధించిన టాంక్స్‌కుగాని, పంచాయితీరాజ్‌శాఖనుండి మీరు తీసుకున్న టాంక్స్‌కుగాని, ఒక్క చెరువుకు కూడా తాత్కాలిక మరమ్మత్తులు ఈరోజువరకు చేపట్టలేదు. ఎవరైనా ఒక అధికారి మాతో వస్తే తీసుకెళ్లి చూపిస్తాము. పరిస్థితి చాలా దారుణంగా ఉన్నది.

శ్రీ ఎస్. విజయరామరాజు: అధ్యక్షా, గౌరవసభ్యుల తాలూకూ ఆందోళనను ఈ ప్రభుత్వం గమనించింది, చర్యలు తీసుకుంటోంది. దాదాపు సిరీస్ ఆఫ్ సైక్లోన్స్, దఫదఫాలుగా ఒకే నెలలో రెండు, మూడుసార్లు వచ్చాయి. ఇటీవల కాలంలో తప్ప వర్షాలు రాలేదు. మన రాష్ట్రంకంటే ప్రక్కనే ఉన్న ఒరిస్సాలో అధిక వర్షాలు, వరదలవల్ల శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలేకాకుండా తెలంగాణా జిల్లాల్లోని అనేక ప్రాంతాల్లో చిన్ననీటివనరులకు అనేకచోట్ల గండ్లుపడ్డాయనేది వాస్తవం. ఫిగర్స్ కూడా మేము ఇచ్చాము. అటువంటిచోట్ల టెంపరరీగా మేము రెస్టొరేషన్ చేశాము. పర్మనెంట్ రెస్టొరేషన్ చేయాలంటే చెరువులలో ఉండే నీరు పూర్తిగా తీసివేయాలి. పంటలు అయిన తరువాత ఆ కార్యక్రమం తప్పకుండా చేస్తాము. మావద్ద ఎస్టిమేట్స్ రెడీగా ఉన్నాయి, తప్పకుండా చేస్తాము. 6 నెలల్లో పర్మనెంట్ రెస్టొరేషన్ కార్యక్రమాలు చేస్తాము.

శ్రీ కె. అచ్చన్నాయుడు: అధ్యక్షా, మంత్రిగారు మాట్లాడుతూ శాశ్వత కార్యక్రమాలు 6 నెలల్లో పూర్తిచేస్తామన్నారు. అసలు జరుగుతుందో, లేదో తరువాతి సంగతి. మా జిల్లాలో వర్షాధార ప్రాంతం ఎక్కువ. గండ్లుపడ్డచోట మీరు ఇమ్మీడియెట్‌గా మరమ్మత్తులు చేపట్టాలి. అసెంబ్లీ రేపటితో అయిపోతుంది. మంత్రిగారిది మా ప్రక్క జిల్లానే కాబట్టి వారికి కూడా అవగాహన ఉన్నది. రేపు సభ అయిపోయిన తరువాత జిల్లా శాసనసభ్యులు, మిగిలిన పెద్దలందరితో ఒక సమావేశం పెట్టమనండి. శాశ్వతంగా చేస్తారో, లేదో తరువాత సంగతి ముందు తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టమనండి.

శ్రీ ఎస్. విజయరామరాజు: తాత్కాలిక మరమ్మత్తులు అన్నీ చేశాము. చేయలేదని మీరంటే మేమేమీ చెప్పలేము. గత 9 సంవత్సరాలుగా మరమ్మత్తులు లేక చాలా చెరువులు ఎబాండన్ అయ్యాయి. మా గవర్నమెంట్ వచ్చిన తరువాత వ్యవసాయ రంగానికి, ఇరిగేషన్ రంగానికి ఇస్తున్న ప్రాధాన్యత దృష్ట్యా ఇప్పుడు

కూడా యుద్ధ ప్రాతిపదికపై చర్యలు తీసుకుంటాము. ఏల్లా ఎమ్.ఎల్.ఎ.లతో తప్పకుండా ఒక సమావేశం ఏర్పాటుచేస్తాము.

శ్రీ కె. అచ్చన్నాయుడు: అధ్యక్షా, అవకాశం ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్: మీటింగ్ కావాలన్నారు, మంత్రిగారు ఏర్పాటుచేస్తామన్నారు. మీరు అక్కడ మాట్లాడండి.

శ్రీ కె. అచ్చన్నాయుడు: అధ్యక్షా, మా జిల్లా చాలా నష్టపోయింది. అవకాశం ఇవ్వండి.

MR. SPEAKER: In Question Hour, you have raised few questions. Government has replied. Now, leave it there. That matter is closed. Now, Zero Hour.

## జీరో అవర్

శ్రీ వి. నరేంద్రరెడ్డి: అధ్యక్షా, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలమీద, నాయకులమీద ఈ రాష్ట్రంలో దాడుల పరంపర కొనసాగుతోంది. ఎక్కడో ఫ్యాక్షన్ రాజకీయాలు ఉన్నచోట పరిస్థితి వేరు. తెలంగాణాలో, ప్రశాంతంగా ఉన్న నిజామాబాద్ జిల్లాలో కూడా తెలుగుదేశంపార్టీ నాయకులపై ఈ రోజు హత్యా రాజకీయాలు ఏవిధంగా జరుగుతున్నాయో ఆలోచించాలి. ముఖ్యంగా బాన్స్‌వాడ, ఇబ్రహీంపేట గ్రామ ఎమ్.పి.టి.సి., తెలుగుదేశంపార్టీలో మా నాయకుడు, జిల్లాపార్టీ అధ్యక్షుడు అయిన పోచారం శ్రీనివాసరెడ్డి బావమరిది సాయిరెడ్డిని మొన్న సాయంత్రం కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తలు పైశాచికంగా నరికి చంపటం జరిగింది. గత రెండు సంవత్సరాల నాలుగు నెలలనుండి ప్రతిసారి తెలుగుదేశంపార్టీ తరపున మా కార్యకర్తలపై జరుగుతున్న హత్యలను వారి దృష్టికి తీసుకువస్తూనే ఉన్నాము. అయినప్పటికీ వారు అనుకుంటున్నట్లుగా నిర్విఘ్నంగా చేసుకుంటూనే పోతున్నారు. ఈ సాయిరెడ్డిగారి హత్య జరిగే ముందు కూడా తనను చంపే పరిస్థితి ఉన్నదని నాలుగుసార్లు పోలీస్ స్టేషన్లో పిటీషన్ ఇచ్చారు. ఎమ్.పి.టి.సి.గా గెలిచిన తరువాత మొన్న సర్పంచ్ ఎలక్షన్‌లో అతని మీద దాడి జరిగింది. అతను పిటిషన్ ఇచ్చాడు. ఇంత సీరియస్ ఇష్యూస్ కూడా మీరు ఆలోచించుకోకపోతే ఎట్లా? అక్కడ ఉన్న ఎమ్.ఎల్.ఎ. ప్రోద్బలంతో ఒక ఎమ్.పి.టి.సి.ని ఇంత పైశాచికంగా హత్య చేయటం దారుణం.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి: అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. రాజకీయాలకు అతీతంగా ఎవరు ఈ నేరాలకు పాల్పడినా కఠినమైన చర్యలు తీసుకుంటాము. మైక్‌ను రాజకీయం కోసం ఉపయోగించుకోవటం అనేది సమంజసం కాదనేది నా సలహా.

శ్రీ ఇ. దయాకరరావు: అధ్యక్షా,……………………..(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: జీరో అవర్‌లో ఇంతకంటే ఎక్కువ సమాధానం రాదు. జీరో అవర్‌లో ఇష్యూ రెయిజ్ చేశారు కాబట్టి government has made a note of it.

శ్రీ ఇ. దయాకరరావు: అధ్యక్షా, ఇది మీ జిల్లాకు చెందిన సమస్య. మీకు కూడా ఈ విషయం తెలుసు.

మిస్టర్ స్పీకర్: జీరో అవర్‌కు ఉన్న పరిమితులు మీకు తెలుసు. తెలిసి కూడా మీరు జీరో అవర్‌లో ఎందుకు లేవనెత్తుతారు? If you want an elaborate discussion on it, you can raise it in another form. జీరో అవర్‌లో ఇంతకంటే ఎక్కువ సమాధానం రాదు. ప్రభుత్వం కేవలం నోట్ చేసుకుంటుంది.

శ్రీ ఇ. దయాకరరావు: నోట్ చేసుకుంటే మాకు అభ్యంతరం లేదు. కాని వారు మాట్లాడిన మాటలు ఏమిటి సర్?

MR. SPEAKER: Let us close this issue.

శ్రీ జె. రంగారెడ్డి (మిర్యాలగూడ): అధ్యక్షా, చాలా ముఖ్యమైన సమస్య ఇది. మన రాష్ట్రానికి పూర్తిగా నష్టం జరుగుతోంది. కృష్ణా నదీ జలాల ట్రిబ్యునల్ మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. బ్రిజేష్‌కుమార్ అధ్యక్షతన ఉన్న ఆ ట్రిబ్యునల్‌కు మన రాష్ట్రప్రభుత్వం సరైన ఆధారాలు చూపించలేకపోయింది. అందువలనే కర్ణాటక, మహారాష్ట్రలలో క్రొత్తగా ప్రాజెక్ట్‌లు కట్టుకోవటానికి ఆ ట్రిబ్యునల్ అనుమతి ఇవ్వటం జరిగింది. కర్ణాటకలో 10, మహారాష్ట్రలో 48, మొత్తం 58 క్రొత్త ప్రాజెక్ట్‌ల నిర్మాణం జరిగితే మన రాష్ట్రానికి కృష్ణానదినుండి ఒక్క చుక్క కూడా నీరు రాని పరిస్థితి వస్తుంది. ఇది చాలా అన్యాయం. భవిష్యత్తులో మిగులు జలాలు ఏమాత్రం అడగమని చెప్పటం జరిగింది. ఇది చాలా ముఖ్యమైనది. మన రాష్ట్రం జలయజ్ఞం పేరిట యజ్ఞాలు చేస్తుంది. జలాలు పైన వారు వాడుకుంటున్నారు, మనం ఇక్కడ యజ్ఞాలు చేస్తున్నాము. మనకు ఆ యజ్ఞాలే మిగిలిపోతాయి. ట్రిబ్యునల్ తీర్పు ఇచ్చి మూడు నెలలు అవుతున్నప్పటికీ మన రాష్ట్రప్రభుత్వం ఆ తీర్పును బయటపెట్టకపోవటం అన్యాయం.

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డిః గవర్నమెంట్ ఈజ్ సీరియస్ అబౌట్ ది మేటర్ సర్, సంబంధిత మంత్రి గారు స్టేట్‌మెంట్ కూడా సభ ముందుంచుతామన్నారు.

MR. SPEAKER: Statement will be laid on the Table of the House.
ఉ.11.10

ట్రిబ్యునల్ తీర్పు ఇచ్చి మూడు మాసాలైనప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు దానిని బయటపెట్టకపోవటం చాలా అన్యాయం.

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డిః గవర్నమెంట్ ఈజ్ సీరియస్ అబౌట్ ది మేటర్ సర్, సంబంధిత మంత్రి గారు స్టేట్‌మెంట్ కూడా సభ ముందుంచుతామన్నారు.

MR. SPEAKER: Statement will be laid on the Table of the House.

శ్రీ జి.దేముడు (చింతపల్లి) : అధ్యక్షా, నేను లేవనెత్తుతున్న అంశానికి ముఖ్యమంత్రి గారు ఆన్సర్ చేయాలి. గిరిజనులకు సంబంధించిన ఇష్యూ ఇది. నిన్న ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య తరఫున ఇందిరా పార్కు వద్ద గిరిజనుల సమస్యలకు సంబంధించి సాగు నీరు, త్రాగు నీరు, ఇళ్లు, రోడ్లు, విద్య, వైద్యం మొదలైన

సమస్యల కొరకు పెద్ద ధర్నా జరిగింది. ఈ రోజు మా డెలిగేషన్ కూడా వచ్చి ముఖ్యమంత్రి గారిని కలుస్తారు. అందులో ముఖ్యంగా గిరిజన బెటాలియన్ గురించిన చర్చ వచ్చింది. మన రాష్ట్ర ప్రభుత్వంలో చాలా శాఖలున్నాయి. వాటిలో గిరిజనులకు సంబంధించిన బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయడం లేదు. నక్సలైట్ల సమస్యను సామాజిక, ఆర్థిక, రాజకీయ సమస్యగా గుర్తించామని ప్రభుత్వం ఇదే సభలో చెప్పింది. నక్సలైట్లలో ఎస్‌సి, ఎస్ టి, బిసి, మైనారిటీలు మరియు గిరిజనులు కూడా వున్నారు. ప్రభుత్వం గిరిజన బెటాలియన్ ఏర్పాటు చేస్తామంటున్నది. అలా ఏర్పాటు చేస్తే నక్సలైట్లలో వున్న గిరిజనులు, ఈ బెటాలియన్‌లో వున్న గిరిజనులు ఒకరినొకరు కాల్చుకొని చంపుకోవడానికే ప్రభుత్వం ఈ విధంగా ఏర్పాటు చేసినట్లుగా వుంది. అందువల్ల నేను ప్రభుత్వాన్ని కోరేదేమంటే మీకు నిజంగా గిరిజనుల సంక్షేమం,అభివృద్ధి మీద శ్రద్ధ వుంటే ఎన్నో డిపార్ట్‌మెంటులలో ఖాళీగా వున్న గిరిజనులకు సంబంధించిన బ్యాక్‌లాగ్ పోస్టులను అన్నింటినీ ఫిలప్ చేయడానికి చర్యలు తీసుకోవాలి. అలాగే గిరిజనులకు సంబంధించి అన్ని మౌలిక సదుపాయాలు అంటే రోడ్లు, ఇళ్లు విద్య, వైద్యం మొదలైన సౌకర్యాలు కల్పించాలని కోరుతున్నాను.

శ్రీ డి.ఎస్.రెడ్యానాయక్ః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. ఆ విషయాన్ని పరిశీలిస్తాను.

SYED AHMED PASHA KHADRI:

جناب سید احمد پاشاہ قادری۔ اس سیشن میں پہلی مرتبہ زیرو اوور دیا گیا ہے ۔ میں جس مسئلہ کو پیش کرنے والا ہوں یہ بہت ہی اہم ہے۔ میں چیف منسٹر صاحب سے درخواست کرتا ہوں کہ وہ توجہ کرے ۔ شہر حیدرآباد میں مسلمانوں پر عدالت کا آڑ لے کر سختی کی جارہی ہے اور ظلم کیا جارہا ہے۔ فٹ پاتھ پر کاروبار کرنے والوں کو بے دخل کیا جارہا ہے۔ چار دن سے ہزاروں کی تعداد میں مسلمان اور دیگر لوگ بے روزگار ہوگئے ہیں۔ یہ لوگ چالیس برس سے فٹ پاتھ پر کاروبار کررہے تھے ۔ اُن لوگوں کے پاس بلدیہ اور پولیس کی اجازت بھی تھی لیکن اچانک عدالت کی آڑ لیکر فٹ پاتھ پر کاروبار کرنے والوں کو بے روزگار کیا جارہا ہے۔ جب کہ خود گورنمنٹ آر۔ٹی۔سی۔ کے شیڈ پولیس کے سب اسٹیشن اور پبلک ٹائلیٹ بنا کر فٹ پاتھ پر قبضہ کیا گیا ۔ ان چیزوں کو کیوں نہیں توڑا جارہا ہے ۔ حکومت کو چاہیئے تھا کہ ان لوگوں کو کوئی متبادل جگہ فراہم کرتے ہوئے ہٹایا جاتا ۔ شہر حیدرآباد کو خوبصورت بنانے کے تعلق سے مجلس اتحادالمسلمین پیش کش کرتی رہی ہے لیکن صرف عدالت کو غلط باور کرواکر مسلمانوں کو بے روزگار کرنا ٹھیک نہیں ہے ۔ بلمٹ کے خلاف احتجاج کرتے ہوئے پولیس کے ساتھ تلخ کلامی کرنے کی خبر اخبار میں پڑھ کر عدالت اس پر کاروائی کرتی ہے لیکن مسلمانوں کے خلاف پولیس کے ظلم ہوتے ہوئے دیکھ کر وہی عدالت کیوں خاموشی اختیار کرتی ہے جیسا کہ پولیس کی زیادتی کی وجہہ سے دو مسلم نوجوانوں کی موت واقع ہوئی اسکے علاوہ خیریت آباد میں ایک مسلم شخص کو بلمٹ کے خلاف ورزی کرنے پر پولیس کی جانب سے شدید زد و کوب کرنے کی وجہہ سے آنکھ سے محروم ہونا پڑا ۔ اس پر چیف منسٹر صاحب نے چوبیس گھنٹے میں کاروائی کرنے کا تیقن دیا تھا لیکن اُس پر ابھی تک کوئی کاروائی نہیں کی گئی ۔ فٹ پاتھ پر ناجائز قبضوں کے خلاف کاروائی کرتے ہوئے ہزاروں مسلمانوں کو بے روزگار کیا جارہا ہے۔

శ్రీ కోనేరు రంగా రావుః అధ్యక్షా, నోట్ చేసుకున్నాను. ఈ సమస్య కోర్టులో వుంది. త్వరలోనే పరిష్కరించటానికి పరిశీలన చేస్తాము.

جناب اسپیکر ۔ یہ زیرو اوور ہے ۔ منسٹر صاحب نوٹ کرلئے ہیں اب آپ بیٹھ جایئے ۔

جناب سید احمد پاشاہ قادری ۔ مسلمانوں کے قاتلوں کو گرفتار نہیں کیا گیا ۔ فٹ پاتھ ناجائز قبضوں کےخلاف صرف اولڈ سٹی ہی میں کیوں کاروائی کی جارہی ہے کیوں نیو سٹی کے پنجہ گٹہ اور دیگر علاقوں میں کاروائی نہیں کی جارہی ہےجبکہ وہاں بھی فٹ پاتھ پر ناجائز قبضہ ہو رہے ہیں ۔

جناب اسپیکر ۔ آپ سیئے منسٹر صاحب آپ کےاٹھائےہوئے مسئلہ کو نوٹ کر لئے ہیں۔ وہ ضرور کاروائی کریں گے ۔

جناب سید احمد پاشاہ قادری ۔ مسلمانوں کو بے روزگار کیاجارہا ہے ۔ قاتل پولیس کو گرفتار نہیں کیاجارہاہے یہ تو سراسر ناانصافی ہورہی ہے ۔

MR. SPEAKER: Quadri Sab, this is Zero Hour. In Zero Hour there are limitations. They have made a note of it. Whatever you have said he will take necessary action. Note has been made.

శ్రీ కొమిరెడ్డి రాములు (మెట్‌పల్లి) ః అధ్యక్షా, ఇది చాలా ఇంపార్టెంట్ విషయం. విద్యా శాఖకు సంబంధించినది. ఈ నాడు పాఠశాలలో తగిన వసతులు లేవు. చాలా స్కూళ్లలో టీచర్లు కూడా లేరు. ముఖ్యంగా రూరల్ గ్రామాలలో చాలా కష్టంగా వుంది. ఈ విషయమై నేను మంత్రి గారికి చెప్పాను. ముఖ్యమంత్రి గారికి కూడా చెప్పాను. ఇటీవల జరిగిన ప్రజాపథం కార్యక్రమంలో ఎమ్ ఎల్ ఎలు ఎక్కడికిపోయినా ఈ విషయం గురించి ప్రజలు చెప్పడం జరిగింది. అదేవిధంగా క్లాసెస్ అప్‌గ్రేడ్ చెయ్యాలన్న డిమాండ్ కూడా ఎక్కువగా వచ్చింది. అయితే ఇటీవల ఒక హైకోర్టు ఆర్డర్ వచ్చింది. ఏమనంటే ఎక్కడైతే స్కూళ్లల్లో తగిన వసతులు లేవో వాటిని అప్‌గ్రేడ్ చేయవద్దని. అలా అప్‌గ్రేడ్ చేయకపోతే విద్యార్థులకు చాలా ఇబ్బంది అవుతుంది. నేను ఇటీవల నా నియోజకవర్గంలో ఎక్కడకిపోయినా అప్‌గ్రేడ్ చెయ్యాలన్న డిమాండ్ ఎక్కువగా వచ్చింది. అందువల్లనేను కోరేదేమంటే హైకోర్టు ఆర్డర్ పైన తక్షణమే ప్రభుత్వం అప్పీల్ చేయాలని నేను కోరుతున్నాను. అదేవిధంగా నా నియోజకవర్గంలోని మేడిపల్లిమండలంలోనిమన్నెగూడలో ఎస్ ఎస్ సి పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చెయ్యాలని, అదేవిధంగా మెట్‌పల్లిలో స్కూల్ కాంప్లెక్స్ ఏర్పాటు చెయ్యాలని కోరడం జరిగింది. వాటిపై కూడా తగిన చర్య తీసుకోవాలని మంత్రి గారిని కోరుతున్నాను. క్లాసెస్ అప్‌గ్రేడ్ చేసే విషయంలో హైకోర్టులో తక్షణమే అపీల్ చేయాలి. లేకపోతే విద్యార్థులు ఇబ్బందుల్లో పడతారు.......

శ్రీమతి ఎన్.రాజ్యలక్ష్మిః అధ్యక్షా, అన్ని వసతులు సమకూర్చాలన్న ఆలోచనతో విద్యా శాఖ పని చేస్తున్నది. తప్ప కుండా తగు చర్యలు తీసుకుంటాము.

శ్రీ జి.కిషన్ రెడ్డి (హిమాయత్‌నగర్) ః అధ్యక్షా, హైదరాబాదు, తెలంగాణా మరియు రాయలసీమ జిల్లాలలొ ప్రధానంగా సివిల్ సప్లైస్ డిపార్ట్‌మెంటు ద్వారా తెల్ల రేషన్ కార్డుల మీద ఇస్తున్న బియ్యం చాలా ముక్కిపోయి దుమ్ము ధూళితో, దుర్గంధంతో కూడుకొని తినడానికి వీలులేని విధంగా వున్న బియ్యాన్ని , పంజాబ్ రాష్ట్రానికి సంబంధించిన బియ్యాన్ని ఇస్తున్నారు. రేషన్ డీలర్లు ఆ బియ్యాన్ని కొలిచి ఇచ్చేటప్పుడు ఆ దుర్గంధాన్ని భరించలేని పరిస్థితుల్లో మూతికి బట్టలు కట్టుకొని వినియోగదారులకు ఇస్తున్నారు. అసలు సివిల్ సప్లైస్ డిపార్ట్‌మెంటు వారు ఏమి చేస్తున్నారు? ఈ రకంగా ముక్కిపోయిన బియ్యాన్ని మన రాష్ట్రంలోని పేద ప్రజలకు పంజాబ్ నుండి ఇలాంటి బియ్యాన్ని తెప్పించి పంపిణీచేయడానికి సివిల్ సప్లైస్ డిపార్ట్‌మెంటు

ఎందుకు పూనుకున్నది. మన రాష్ట్రంలో కూడా బియ్యం ఉత్పత్తి ఏమీ తక్కువగా లేదు. మన రాష్ట్రంలో బియ్యం ఉత్పత్తి ఎక్కువగా ఉన్నప్పటికీ మన రాష్ట్ర బియ్యాన్ని మన రాష్ట్ర ప్రజలకు ఇవ్వకుండా పంజాబ్ బియ్యాన్ని మన రాష్ట్రంలో ఏ రకంగా పంపిణీ చేస్తున్నారు? ఈ బియ్యాన్ని మీ ద్వారా మంత్రి గారికి పంపిస్తున్నాను. ఈ బియ్యాన్ని మంత్రి రఘువీరా రెడ్డి గారు ఈ రాత్రికి తింటే ప్రజలందరూ తింటారు అధ్యక్షా ......

(బియ్యాన్ని స్పీకర్ గారికి పంపించారు)

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డిః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. తప్పకుండా నాణ్యమైన బియ్యాన్నే ప్రజలకు అందుబాటులో వుంచుతాము.

SRI AKBARUDDIN OWAISI: One meeting with the City MLAs can be called for, Sir.

SRI N. RAGHUVEERA REDDY: I will call for the meeting with the City MLAs.

శ్రీ ఎల్.రాజారావ్ (పాడేరు) ః అధ్యక్షా, ఇది చాలా సీరియస్ అంశం. మహబూబ్‌నగర్ జిల్లా మక్తల్‌కు చెందిన దళిత విద్యార్థులు బండారి మల్లేష్ మరియు వడ్డెర మనోహర్‌లు 6.3.2006న బెయిల్‌పై విడుదలయ్యారు. ఆ తరువాత వీరి తల్లిదండ్రులతో పాటు విద్యార్థులను కూడా పోలీసులు అపహరించడం జరిగింది. 7.3.2006న తెల్లవారు జాము సమయంలో మహబూబ్‌నగర్ అడవుల్లో తల్లిదండ్రులను విడిచిపెట్టారు. విద్యార్థులను మాత్రం విడిచిపెట్టలేదు.

ఉ.11.20

ఈ విషయం నాదృష్టికి వచ్చిన తర్వాత ఇదే జీరో అవర్‌లో 16.3.2006 న ప్రభుత్వ దృష్టికి తమరి ద్వారా తీసుకరావడం జరిగింది. ఈ విషయాన్ని గౌరవ హోం మినిస్టర్‌గారి దృష్టికి మరియు గౌరవ సభాపతులైన తమరి దృష్టికి తీసుకొచ్చాను. ఈ విద్యార్థుల ఆచూకీ చెప్పాలని, ఎన్‌కౌంటర్ కాబడివుంటే వారి శవాలను తల్లిదండ్రులకు అప్పగించాలని తమరి ద్వారా ప్రభుత్వానికి విన్నవించాను. నేటికి సుమారు ఐదు మాసాలైంది. ఈరోజు వరకు కూడా అసలు వారు బతికే వున్నారా లేక చంపబడ్డారా, ఏమి చేయబడ్డారు, వారి అడ్రసు ఎక్కడ, వారు ఎక్కడున్నారో వారి తల్లిదండ్రులకు జవాబు చెప్పవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వుంది. బెయిల్‌పై విడుదలైన విద్యార్థులను సాయుధులైన పోలీసులు ఎందుకు అపహరించారు? అపహరించబడ్డ విద్యార్థులు ఎక్కడ వున్నారు? బతికి వున్నారా లేదా? ఎన్‌కౌంటర్ చేయబడ్డారా? బతికి వుంటే ఎక్కడున్నారు, వారి అడ్రసు చెప్పండి . ఎన్‌కౌంటర్ చేయబడితే వారి శవాలను అప్పగించండి. ఈవిషయంలో ఇప్పటి వరకు ఎటువంటి జవాబు రావడం లేదు ప్రభుత్వం నుండి. గౌరవ ముఖ్యమంత్రిగారు జోక్యం చేసుకుంటే తప్ప ఇది తేలేటట్లు లేదని మనవి చేస్తూ, దయచేసి ముఖ్యమంత్రిగారు స్పందిచాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి ః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని హోం మినిస్టర్‌గారి దృష్టికి తీసుకెళ్లి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ జి. మురళీ రామకృష్ణ (చింతలపూడి) ః అధ్యక్షా, మీద్వారా ఫారెస్ట్ మినిస్టర్‌గార్కి తెలియజేసేదేమంటే, వన సంరక్షణ సమితుల ద్వారా పేద ప్రజలకు ఇచ్చి కోటి మొక్కలు నాటే కార్యక్రమాన్ని

గౌరవ ముఖ్యమంత్రిగారు ఈమధ్య చేపడితె మేము ఫారెస్ట్‌లోకి వెళ్లాం . అక్కడ వున్న రిజర్వ్ ఫారెస్ట్ భూములను కొంత మంది ఆక్రమించుకుని అనుభవిస్తున్నారు. మనం ప్రాజెక్టులు కట్టాలన్నా, కాల్వలు త్రవ్వాలన్నా పర్మిషన్లు కావాలంటారు . కాని మా చింతలపూడి నియోజకవర్గంలో ని రిజర్వ్ ఫారెస్ట్‌లో గతంలో అధికారంలో వున్న పార్టీకి చెందిన కొంతమంది ప్రముఖులు ఆ భూములన్నీ కైంకర్యం చేశారు. ఫారెస్ట్ డిపార్టుమెంటుకు సంబంధించి 400 హెక్టార్లుంటే ఇప్పుడు 200 హెక్టార్లు కూడా లేని పరిస్థితి వుంది. అక్కడ మొక్కలు నాటడానికి వెళితే గొడవలు జరిగాయి, ఫారెస్ట్ భూమికి సంబంధించి బౌండరీస్ లేవు. వాటికి రెవెన్యూ డిపార్టుమెంటు వాళ్లు పట్టాలు ఇచ్చారు, విద్యుత్ శాఖ వారు కరెంటు ఇచ్చారు. రికార్డులు వెరిఫై చేస్తే సదరు భూమి రిజర్వ్ ఫారెస్ట్ క్రింద వుంది. మా చింతలపూడి నియోజకవర్గంలోనే రెండు వేల ఎకరాల భూములకు సంబంధించి జమీందారీ ఎస్టేట్ చట్టం రద్దయినట్లుగా పట్టా కాగితం తీసుకరావడం, వాటికి పాసుపుస్తకాలు పొందడం, గతానికి చెందిన రికార్డులు లేకుండా చేయడం జరిగింది. అంతేగాకుండా వాటిపై కోఆపరేటివ్ సొసైటీలలో లక్షలాది రూపాయల బినామీ లోన్లను తీసుకుని ఆ భూములను కైంకర్యం చేశారు. కావున దీని మీద ఒక కమిటీ వేయాలని కోరుతున్నాను. అక్కడ వున్న డిఎఫ్ఓస్, ఫారెస్ట్ రేంజర్స్‌కు, ఫారెస్ట్ డిపార్టుమెంటుకు వారి ఫారెస్ట్ బౌండరీస్ వారికే తెలియని పరిస్థితి వుంది. ఒకసారి రెవెన్యూ డిపార్టుమెంటు, ఫారెస్ట్ డిపార్టుమెంటు రెండు కలిసి అసలు ఫారెస్ట్ భూమి ఎంత వుందో కొలిచి తేల్చ వలసిన అవసరం వుంది. ఇది చాలా అన్యాయం సార్, ఎకర రెండు, మూడు లక్షల ఖరీదు చేసే ఆ భూములను అక్కడున్న కొంతమంది భూస్వాములు ఆక్రమించుకుని తోటలు పెంచుకుంటుంటే ఇప్పటి వరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదు. కావున దయచేసి ఈ విషయంపై వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ శత్రుచర్ల విజయరామరాజు : అధ్యక్షా, గౌరవ సభ్యులు ఇదివరకే ఈ విషయాన్ని నా దృష్టికి తీసుకొచ్చారు. కొన్ని చోట్ల రెవెన్యూ డిపార్టుమెంటు పొరపాటుగా వారికి పట్టాలు ఇవ్వడం జరిగింది. తప్పకుండా వాటిని రెక్టిఫై చేస్తాం .

శ్రీమతి ఎస్. స్వర్ణాసుధాకర్ (అమరచింత) : అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు డా. వై.యస్. రాజశేఖర్‌రెడ్డిగారు అధికారం చేపట్టాక యానిమల్ హజ్‌బెండ్రీకి ఎన్నో నిధులు సమకూర్చడం జరుగుతోంది. దీని వల్ల రాష్ట్రంలో పశుసంపద గణనీయంగా పెరుగుతోంది. ముఖ్యంగా అనేక గొర్రెలకు వ్యాధులు సోకి మరణాలు సంభవించి ఎక్కువ నష్టం జరుగుతుండడం వల్ల వాటిని అరికట్టడానికి గవర్నమెంటు నుంచి మందులు కూడా బాగా సప్లై చేస్తున్నారు. కాని ఇక్కడ ఒక విషయం మనవి చేయదలుచుకున్నాను. ఏ జిల్లాలో వున్న గొర్రెలకు ఆ జిల్లాలో మాత్రమే మందులు సప్లై చేస్తున్నారు. కాని గొర్రెలు ఎక్కడ మేత దొరుకుతుందో అక్కడికి వెళతాయి, ఆవిధంగా వేరే జిల్లాలకు తరలిపోతుంటాయి. ఈవిధంగా వేరే జిల్లాలకు వెళ్లిన గొర్రెలకు అక్కడ మందులు ఇవ్వడం లేదు. దీనివల్ల గవర్నమెంటు ఏ ఉద్దేశ్యంతోనైతే ఈ కార్యక్రమం చేపట్టిందో అది నెరవేరడం లేదు. గొర్రెలకు న్యాయం జరగడం లేదు . ఎక్కడ వున్నా సరే గొర్రెలన్నింటికీ తప్పకుండా మందులు సప్లై చేయాలని కోరుతున్నాను.

శ్రీ జి. సూర్యారావు : స్పీకర్ సార్, గౌరవ సభ్యురాలు చెప్పిన విషయాన్ని నేను నోట్ చేసుకున్నాను. గొర్రెలన్నింటికీ సహాయసహకారాలు అందించడంలో శ్రద్ధ తీసుకుని తగు చర్యలు తీసుకుంటాం .

శ్రీ బాజిరెడ్డి గోవర్ధన్ (బాన్స్‌వాడ) ః అధ్యక్షా, సోదరులు గౌరవ నరేందర్ రెడ్డిగారు బాన్సువాడలో జరిగిన సంఘటనను ప్రస్తావిస్తూ , ఆ హత్యలో నా ప్రమేయం ఉందని, ఆ హత్యకు నా ప్రోత్సాహం ఉందని మాట్లాడారు. దానికి వివరణ ఇవ్వడం నా ధర్మం కాబట్టి మాట్లాడుతున్నాను. ఈ హత్య మొన్న సాయంత్రం ఆరు గంటలకు జరిగింది. నాకున్న సమాచారం మేరకు సాయిరెడ్డి తెలుగుదేశం పార్టీకి చెందిన ఎంపిటిసి . సాయంత్రం ఆరుగంటల ప్రాంతంలో సాయిరెడ్డి పొలం నుంచి వస్తుంటే గ్రామం మధ్యలో కుబేర అనే వ్యక్తి వెనక నుంచి వచ్చి గొడ్డలితో నరికితే అక్కడికక్కడే ఆయన మరణించడం జరిగింది. ఆ హత్య వార్తను విన్న వెంటనే నేను తీవ్రంగా దాన్ని ఖండించడం జరిగింది. తెలుగుదేశం పార్టీ సోదరులకు నేను మనవి చేసేదేమంటే మన తెలంగాణా ప్రాంతంలో నాకు తెలిసినంత వరకు రాజకీయ హత్యలు జరగవు , ప్రత్యేకంగా మా నిజామాబాదు జిల్లాలో జరగవు. మన ప్రాంతంలో వ్యక్తిగత హత్యలు, భూఆక్రమణ కేసులు, అక్రమ సంబంధాలకు సంబంధించి హత్యలు జరిగితే జరగవచ్చు గాని అక్కడ రాజకీయ హత్యలు జరగవు. జరిగిన హత్యకు సంబంధించి దాంట్లో నన్ను జోడించి, దానికి రాజకీయ రంగు పులిమి దాని ద్వారా రాజకీయ లబ్ధి పొందాలనుకుంటున్నారు నా ప్రత్యర్థి అయిన జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శ్రీనివాసరెడ్డిగారు. సాయిరెడ్డి ఆయన సొంత బావ మరిది . నాకు తెలిసినంతవరకు సాయిరెడ్డి చెడ్డవాడు కాదు. నాకు బాగా తెలుసు, రెండు మూడు సార్లు కలిసినపుడు నాతో మర్యాదగానే మాట్లాడారు. ఆ వ్యక్తి జీవితాంతం తన బావగారైన శ్రీనివాసరెడ్డిగార్కి రాజకీయ సేవ చేశారు. అలాంటి వ్యక్తి మరణిస్తే బాధపడేది పోయి, ఆ కుటుంబాన్ని ఆదుకోవడం మరచిపోయి, చనిపోయిన ఆ వ్యక్తి శవంతో కూడా రాజకీయ లబ్ధి పొందాలని ప్రయత్నిస్తుంటే దానికి తమరు మద్దతు పలకడం నాకు చాలా బాధగా వుంది. ఈరోజు ఎంక్వైరీ జరుగుతోంది. నేను చట్టాన్ని గౌరవిస్తాను. చట్టానికి లోబడి వుండే వ్యక్తిని. ఎంక్వైరీలో ఏమి తెలుతుందో చూద్దాం . ఈ హత్యను రాజకీయాలకు ముడిపెట్టకూడదని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

Mrs. CHRISTINE LAZARUS (Nominated): Mr. Speaker, Sir, this pertains to the Revenue Minister. In connection with the certification for everything today we need MRO/RDO certificate of community. The Anglo Indian Community in particular are being ignored and are not given certificates and many of our people are really upset. Recently, in the Newspapers also two or three or our members have written exhibiting their anger and I request that the RDO/MRO should know that our Anglo Indian Community can get the certification under our article. The Christian Community, particularly, the Christians with SC origin are also not being given certificates hence their inability to get houses or Minority Finance Corporation loans and other things. It is really an agony because so many different issues are coming up. We request the Revenue Minister to please ratify this immediately.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి ః అధ్యక్షా, ఈ క్యాస్ట్ సర్టిఫికేట్స్ ఇచ్చే విషయంలో అధికారులు వారి వారి పనులు చేయాలని మరొకసారి ఇన్‌స్ట్రక్షన్స్ ఇవ్వడం జరుగుతుంది.

ఉ.11.30

## సంతాప ప్రతిపాదనలు

### 1. ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ కొరటాల సత్యనారాయణగారి మృతి పట్ల

MR.SPEAKER: 1. This House places on record its deep sense of sorrow at the demise of Sri Koratala Satyanarayana, former Member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family".

Sri Koratala Satyanarayana was born on 24th September, 1923. He represented Vemuru and Repalle Assembly Constituencies in Guntur District during 1962-67 and 1978-83. He led several movements for rights of under privileged, specially Agriculture Labour and Farmers and he was imprisoned several times. He was a Managing Trustee for Sundarayya Vignan Kendra and Chairman for Prajashakthi Sahithi Samastha. He did a lot of service for the development of his Constituency.

He passed away on 1st July, 2006. He was 83 years.

**2. ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ జి.ఎం.ఎస్.వి. ప్రసాదరావు గారి మృతి పట్ల**

2. This House places on record its deep sense of sorrow at the demise of Sri G.M.N.V. Prasada Rao, former Member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family".

Sri G.M.N.V. Prasada Rao, was born on 20th October, 1936. He represented as MLA from Tadikonda Assembly Constituency, Guntur District during 1994-99. He worked as Vice-Chairman of APSRTC Employees Union. He did a lot of service to the RTC labour.

He passed away on 22nd July, 2006. He was 70 years.

**3. ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ పర్వత సుబ్బారావు గారి మృతి పట్ల**

3. This House places on record its deep sense of sorrow at the demise of Sri Parvatha Subba Rao, former Member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family".

Sri Parvatha Subba Rao was born on 15th May, 1935. He represented as MLA from the Prathipadu Assembly Constituency, East Godavari District during 1994-99. He served as Chairman to the Shankavaram Samithi and Shankavaram Society. He strived for the development of his Constituency.

He passed away on 27th July, 2006. He was 71 years.

**4. ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ డా. సజ్జా చంద్రమౌళి గారి మృతి పట్ల**

4. This House places on record its deep sense of sorrow at the demise of Dr. Sajja Chandramouli, former Member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family".

Dr. Sajja Chandramouli was born on 15th July, 1927. He represented as MLA from the Chirala Assembly Constituency in Prakasham District during 1983-85 and 1985-89. He served as Chairman to the State Textile Corporation. He strived for the development of his Constituency.

He passed away on 28th July, 2006. He was 79 years.

## 5. ఉమ్మడి మద్రాసు రాష్ట్ర శాసనసభ మాజీ సభ్యులు శ్రీ భూపతిరాజు సత్యనారాయణ రాజు గారి మృతి పట్ల

5. This House places on record its deep sense of sorrow at the demise of Sri Bhupathiraju Satyanarayana Raju, former Member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family".

Sri Bhupathiraju Satyanarayana Raju was born on 10th November, 1914. He represented as MLA from Chodavaram Assembly Constituency in Visakhapatnam District during 1947-52 in Composite Madras State. He strvied for the development of his Constituency.

He passed away on 2nd June, 2006. He was 92 years.

Let us observe silence for two minutes as a mark of respect to the departed souls.

(The House then observed silence for two minutes at 11.40 a.m. as a mark of respect to the departed souls.)

The House is adjourned for Tea Break for ten minutes.

(The House then adjourned at 11.42 a.m. for Tea Break for ten minutes)

(టి విరామానంతరం సభ ఉ. 11.51 గంటలకు పున: ప్రారంభం అయినది)

(గౌరవసభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

## లఘు చర్చ

## జంటనగరాలు, పరిసర ప్రాంతాలలో భూసేకరణ మరియు కాందిశీకుల భూముల గురించి

MR. SPEAKER: We will be taking up Short Discussion on 'Acquisition of lands in and around Twin Cities and evacuee lands'. ఈ చర్చపై మనం అనుకున్న ప్రకారం సమయం డిసైడ్ చెయ్యడం జరిగింది. ప్రపోర్షనేట్‌గా we will have the discussion.

(INTERRUPTIONS FROM DR. N. JANARDHAN REDDY)

షార్ట్ డిస్కషన్ పైన ప్రపోర్షనేట్‌గా సమయం కేటాయించడం జరుగుతుంది. ఇది కొత్త సాంప్రదాయం కాదు. కావున if the outer limit is fixed for three hours, the Congress Party with 186 Members will have 90 minutes. TDP 30 minutes. TRS 15 minutes and the other Parties will get 10 minutes.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, మాకు సమయం ఎక్కువ కావాలి.

మిస్టర్ స్పీకర్: నోముల నర్సింహయ్య గారు మీరు సమయం ఎక్కువ కావాలని అంటున్నారు. నేను సంఖ్యను బట్టి సమయాన్ని కేటాయించాలి. Anyway, we will start now.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్: అధ్యక్షా, ఇది పెద్ద సబ్జెక్ట్. మరీ 20 నిముషాలంటే కష్టం సార్. Kindly be liberal. 30 నిమిషాలు ఇస్తే బాగుంటుందని నా అభిప్రాయం. మా జిల్లాకు సంబంధించిన వ్యవహారం కనుక I would like to bring certain facts before this House.

మిస్టర్ స్పీకర్: మీరు చాలా సీనియర్ మెంబర్. అలాట్ అయిన టైంలో అన్నీ చెప్పే కెపాసిటీ ఉంది మీకు.

శ్రీ టి. దేవేందర్ గౌడ్: తప్పకుండా సార్. ఎవరినీ ఇబ్బంది పెట్టము.

అధ్యక్షా, ముందు మీకు ధన్యవాదాలు. ఇది చాలా ముఖ్యమైన సబ్జెక్ట్. మా జిల్లా జనం అనేక రకాలుగా ఇబ్బంది పడుతున్నారు. ఇక్కడ డిబేట్ జరిగి, సమస్యను సభ దృష్టికి తీసుకొచ్చి వారికి అన్యాయం జరగకుండా న్యాయమైన పద్ధతిలో సమస్యను పరిష్కరించాలని మా అభిప్రాయం. వేలాది మంది మనవైపు చూస్తున్నారు. కనుక సరైన విధంగా ప్రభుత్వం స్పందిస్తుందని, సమస్యకు పరిష్కార మార్గాన్ని కనుగొనడానికి ప్రయత్నం చేస్తుందని నేను భావిస్తున్నాను. మనకు అనేక విధాలైన సమస్యలు వచ్చాయి, అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి. కాని ఇప్పుడు ప్రజానీకం అంతా చాలా ఆందోళనకు గురవుతున్నారు, ఎప్పుడు ఏమి జరుగుతుందో అని భయపడుతున్నారు. ఇది వాస్తవం. మేము జనం దగ్గరకు వెళ్లినప్పుడు చూసాము. వాళ్ల

వ్యక్తం చేసిన విషయాలను మీ దృష్టికి తేవడానికి ప్రయత్నం చేస్తున్నాము, లేనిపోనివి తీసుకొచ్చి రాజకీయం చెయ్యాలని మా ఉద్దేశ్యం కాదు. పీపుల్ దగ్గర నుండి వచ్చిన రిప్రజెంటేషన్స్, ప్రజలు తీసుకొచ్చిన సమస్యను మీ దృష్టికి తీసుకొస్తున్నాము. ప్రభుత్వం దీనిపై ఆలోచించి, పరిష్కరించాలని మీ ద్వారా రిక్వస్ట్ చేస్తున్నాను.

అధ్యక్షా, ముఖ్యంగా అభివృద్ధి కార్యక్రమాలు జరగాలి. ప్రధానంగా రోడ్లు వెయ్యడం, పరిశ్రమలు రావడం ఇవన్నీ జరగాలి. ఎవరు ప్రభుత్వంలో ఉన్నా ఇవన్నీ చెయ్యాలి. అవి చేస్తేనే, ఆయా ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయి. రోడ్లు వెయ్యడానికి కంపల్సరీగా భూమి ఉండాలి. భూమి పైనే రోడ్లు వెయ్యాలి కాని ఇంకెక్కడో వేసే పరిస్థితి లేదు. భూమికి అక్విజిషన్ తీసుకోడానికి ల్యాండ్ అక్విజిషన్ యాక్ట్ మన కాన్స్టిట్యూషన్ లోపల మనం ఇచ్చినటువంటి సార్వభౌమాధికారం స్టేట్‌కి ఉంది. గవర్నమెంట్ ప్రాపర్టీని ఎక్వైర్ చెయ్యగలుగుతుంది. ఎంత పెద్ద కోటీశ్వరుడైన ల్యాండ్‌ని కొనగలుగుతాడు తప్ప ల్యాండ్‌ని ఎక్వైర్ చెయ్యడం ప్రభుత్వం వల్లే అవుతుంది. ఇది అర్థం చేసుకోవాలి. ల్యాండ్ అక్విజిషన్ యాక్ట్‌లో స్పష్టమైన విధాన రూపకల్పన చెయ్యడం జరిగింది. మంత్రి గారు కొంత జవాబు చెప్పారు. ఎంత బాధ్యతతో ఈ జవాబు ఇచ్చారో అర్థం అవుతుంది. రింగ్‌రోడ్ అక్విజిషన్ ఏవిధంగా జరిగింది, ఇండస్ట్రియల్ అక్విజిషన్ పైన మేము నోటీసు ఇచ్చాము. ల్యాండ్ అక్విజిషన్ యాక్ట్ ఏమి చెబుతుంది, ఏ విధంగా కాంపెన్సేషన్ ఇస్తారో చెప్పారు తప్ప ఎంత మందికి నోటీసు ఇచ్చారు, ఎంత అక్వైర్ చెయ్యదలచుకున్నారు, ఏ పర్పస్‌కి అక్వైర్ చెయ్యదలచుకున్నారో చెప్పలేదు. కొన్ని డ్రాప్ చేశారు, ఎందుకు డ్రాప్ చేశారో చెప్పలేదు. అదే విధంగా అలైన్మెంట్స్ వచ్చాయి. ఇవన్నీ చెబితే దానిపై చర్చ జరగడానికి ఈజీగా ఉండేది. అవేవి జవాబులో పొందుపరచలేదు. అసలు సబ్జెక్ట్‌లోకి పోలేదు. వాళ్ల దగ్గరున్న సమాచారం ఈ పద్ధతిలో ఉండడం సరైనది కాదు. అధ్యక్షా, ఫస్ట్ అఫ్ ఆల్ రోడ్డు వెయ్యాలనే ప్రతిపాదన తీసుకుంటే హైదరాబాద్ నగరం ఏ విధంగా పెరిగిపోతుందో మనకు తెలుసు. భారతదశానికి సెంట్రల్ ప్లేస్ హైదరాబాద్. ఇక్కడకి చాలా ట్రాన్సిట్స్‌లో వస్తుంటాయి. ముంబాయి, చెన్నై, కలకత్తా లాగ సముద్ర తీర ప్రాంతాన ఉన్న పట్టణం కాదు. హైదరాబాద్ సెంట్రలీ లొకేటెడ్ ఏరియా. పదమూడు ఎంట్రీ పాయింట్స్ ఉన్నాయి. ముంబై నుండి వచ్చేటువంటివి విజయవాడ వెళ్లాలన్నా, బెంగుళూరు నుండి కలకత్తా పోవాలన్నా సిటీలోనుండి వెళ్లాలి. ట్రాఫిక్ సమస్యను తగ్గించాలనే ఉద్దేశ్యంతో రింగ్ రోడ్ యొక్క కాన్సెప్ట్ అప్పుడు తీసుకురావడం జరిగింది. ఇన్నర్ రింగ్ రోడ్ ఆరోజు వేసుకున్నాము. Inner ring road is also a part of the Hyderabad city. పెరుగుతున జనాభా దృష్ట్యా, ఎక్స్‌ప్యాన్షన్ అవుతున్న సిటీ కనుక ఇంకొక రింగ్ రోడ్ అవసరమని ప్రతిపాదన రావడం జరిగింది. ఆ ప్రతిపాదనకు అనుగుణంగా రింగ్ రోడ్‌కు సైంటిఫిక్ స్టడీ చేయించాము. టోటల్‌గా వెహికులర్ ట్రాఫిక్ ఎంత ఉంది, రాబోయే పదిహేను, ఇరవై సంవత్సరాలలో ట్రాఫిక్ ఏవిధంగా పెరుగుతుంది, ఎక్కడెక్కడ కనెక్టివిటీ అవసరం ఉంది, 20 ఇయర్స్ లోపల హైదరాబాద్ పరిస్థితి ఏమిటని థరోగా లొకాలిటీ వారీగా, ఏరియా వారీగా స్టడీ చేయించాము. స్టడీ చేసిన తరువాత రింగ్‌రోడ్ ప్రపోజల్ తీసుకొని రావడం జరిగింది. అవుటర్ రింగ్‌రోడ్ ఎక్కడ ఉండాలి, ఏమిటి అనే విషయాన్ని స్పష్టంగా మెన్షన్ చెయ్యడం జరిగింది. ఆరోజు ఎటువంటి అబ్జెక్షన్ లేదు. Neither in the Press, nor in the Opposition Parties. ఆ రోడ్డుకు సంబంధించిన అలైన్‌మెంట్ మీద ఎవరికీ ఎటువంటి గొడవ లేదు. అలైన్మెంట్ ఎక్కడ వస్తుందని మార్కింగ్ జరిగింది.

మ.12-00

ఈ లోపు ప్రభుత్వం మారింది. ప్రభుత్వం మారిన తరువాత అలైన్‌మెంట్‌లో మార్పులు తీసుకొచ్చారు. అప్పుడు ప్రపోజ్ చేసిన వెడల్పు మూడు వందల అడుగులు ఉంటే సరిపోతుందని అనుకున్నాం . ఆ

రోజులలో హుడా గానీ, ఆర్ అండ్ బీ డిపార్టుమెంటు గాని రోడ్డు ప్రపోజల్స్ వచ్చినపుడు రైల్వే ట్రాక్ కూడా ఉండాలని ఆర్గ్యుమెంట్ చేశారు. ఈ రోజు రైల్వే ట్రాక్ కూడా పెట్టారు. మేము ఆ రోజు చాలా స్పష్టంగా అడిగాము. దానికి జవాబు చెప్పలేక అల్టిమేట్‌గా డ్రాప్ చేసుకున్నారు. మనము ఇప్పుడు చర్చిస్తున్నది రింగు రోడ్డు కానీ హైవే కూడా కాదు. 8 లేన్ల ట్రాక్ మనం వేస్తున్నప్పుడు అదే రింగ్ రోడ్డు ప్రక్కన రైల్వే ట్రాక్ ఎందుకు అవసరమని అంటే సరైన జవాబు చెప్పలేకపోయారు. రోడ్డు ప్రక్క అదే అలైన్‌మెంట్‌లో రింగు రోడ్డు లోపల ట్రాక్ వెళ్లడంకోసం ఇంకా అదనంగా భూమి తీసుకోవలసి వస్తుంది. అలా అదనంగా తీసుకోవడానికి సుమారు 25 శాతం అదనంగా తీసుకోవలసి వస్తుంది. అలా కాకుండా మొదట అనుకున్న ప్రకారం తీసుకుంటే ఇలా అదనంగా తీసుకొనే అవసరం తగ్గిపోతుంది కాబట్టి దీని గురించి ఆలోచించాలని వారిని కోరుతున్నాను. You consult experts as to whether railway line is required all along this ring road. అది కూడా మీరు ఆలోచించాలని వారిని కోరుతున్నాను. అదే విధంగా రింగ్ రోడ్డు పరిస్థితి చూస్తే ఇంతకు ముందు మేము అనుకున్న దానికంటె కొన్ని చోట్ల పది కిలోమీటర్ల లోపలకు రింగు రోడ్డు వస్తుంది. కండ్లకోయ దగ్గర హైదరాబాదు నగరానికి మరీ దగ్గరకు తీసుకొచ్చారు. అదే విధంగా సమాంతరంగా 120 అడుగుల రోడ్డు ఘట్‌కేసర్ వరకు ప్యారలల్‌గా పోతుంది. నేను ఈ విషయం అధికారులతో కూడా చెప్పాను. I do not know as to why you are proposing that road nearby that area. మేం చెప్పినా వారు పట్టించుకోలేదు. ఆ విధంగా కొన్ని ప్రాంతాలలో ప్యారలల్‌గా రోడ్ నెట్‌వర్క్ పోతుంది, అది కూడా కొన్ని చోట్ల ఒకటిన్నర కిలోమీటర్ల లోపే ఉంది. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రోడ్డు వెడల్పు మూడు వందల అడుగుల నుంచి 500 అడుగులకు పెంచారు. Though I am not an expert in it, నాకున్న అనుభవంతో, కామన్‌సెన్స్‌తో అడుగుతున్నాను 300 అడుగుల నుంచి 500 అడుగులకు ఏ విధంగా పెంచారు, టెక్నికల్‌గా ప్రపోజ్ చేస్తున్నారనేది దయచేసి నాకు ఎక్స్‌ప్లెయిన్ చేయాలని వారిని కోరుతున్నాను.

ఇప్పుడున్న జాతీయ రహదారులు అన్నీ కూడా జాతీయ రహదారులు 7,9 తో సహా, అలాగే ముంబై ఎక్స్‌ప్రెస్ రోడ్డు కానీ, అలాగే ఢిల్లీ – ఆగ్రా ఎక్స్‌ప్రెస్ రోడ్డు కానీ, దేశంలో ఏ ఒక్క రోడ్డు కూడా మూడు వందల అడుగుల కంటే ఎక్కువ లేదు. మరి ఈనాడు హైదరాబాదు చుట్టుప్రక్కల తీసుకొస్తున్న రోడ్డును 500 అడుగులకు ఎక్స్‌పాన్షన్ పెట్టారు. ఎక్స్‌ప్రెస్ హైవే అటు నాలుగు, ఇటు నాలుగు లేన్లు, వాటితోబాటు రెండు వైపులా సర్వీసు రోడ్లు పెట్టారు. ఈ సర్వీస్ రోడ్లే కాకుండా వాహనాలకు ఏదైనా ప్రాబ్లమ్ వచ్చినట్లయితే ప్రక్కన పెట్టడానికి 15 ఫీట్లతో ప్రక్కన టోచన్ చేసుకోవడానికి ఒక రోడ్డు ప్రపోజ్ జేశారు. మొత్తం పది లేన్లు అయింది . కొంత మంది గ్రామస్తులు నా భూమి రోడ్డు ప్రక్కనే ఉంది అమాయకంగా అనుకుంటున్నారు కానీ కనెక్టివిటీ లేదు. ఒక చోట రోడ్డు ఎక్కితే 15, 20 కిలోమీటర్లు వెళితేగానీ దిగడానికి వీలులేదు. Compulsorily, you have to go to some other junction. దిగడానికిగానీ, ప్రక్కకు తిరగడానికి వీలు లేదు. ఈ పది లేన్లు కాకుండా గ్రామస్తులు ఈ రోడ్డు మీదకు రాకుండా చేయాలని చెప్పి, గ్రామస్తులు ఎక్స్‌ప్రెస్ హైవే ఎక్కగూడదని రోడ్లకు రెండు వైపులా ముప్పై అడుగులతో రెండు వైపులా ఒక్కొక్కవైపు రెండు లేన్లతో రోడ్డును ప్రపోజ్ చేశారు. This is how they are bringing it. దీనికి మధ్యలో డివైడర్స్ మొత్తం కలిపి ప్లాన్ చేశారని నాకు తెలిసినంతవరకు నేను చెబుతున్నాను. దీని ప్రకారం మొత్తం పద్నాలుగు లేన్లు ప్రపోజ్ చేశారు. బహుశా ముఖ్యమంత్రిగారు నవ్వుతున్నారు. అలా కాదని అనుకుంటే, నాకు తెలియదనుకుంటే ఎక్స్‌ప్లైన్ చేయండి. మొత్తంగా పద్నాలుగు లేన్లు ప్రపోజ్ జేశారు. బహుశా ఎంత మంది మంత్రులు చూశారో, లేదో తెలియదు. దీనితోబాటు రింగు రోడ్డు ప్రక్కన రైల్వే ట్రాక్ పెట్టారు. మొత్తం మీద ఈ రోడ్డు ఏమైనా బెంగుళూరుకు

వేశారా, ఢిల్లీకి వేశారా, కలకత్తాకు వేశారా? ఇదంతా హైదరాబాదు చుట్టూ తిరగడానికి మాత్రమే . వాస్తవంగా ఈ రింగ్ రోడ్డు కాన్సెప్ట్ ఏమిటి? రింగ్ రోడ్డు కాన్సెప్ట్ హైధరాబాదు నగరం దాటి వెళ్లవలసినవి వాహనాలు నగరంలోకి రాకుండా వాహనాలు బయటినుంచే వెళ్లాలి. ముంబై నుండి విజయవాడ వెళ్లాలంటే సిటీలోకి ప్రవేశించకుండా బయటినుంచే వారు వెళ్లడానికి అవకాశం ఉంటుంది. అక్కడే రిపేర్ సెంటర్లు, మెయింటెనెన్స్ సెంటర్సు పెట్టుకుంటారు. వాహనాలు అక్కడే ఉంటాయి. బయటి నుంచే అవి వెళ్లాలి .

ఎక్స్‌ప్రెస్ హైవే పేరుతో రైల్వే ట్రాక్‌లు వేయడం మరొకటి. మీరు పూర్తిగా ట్రాఫిక్ గురించి స్టడీ చేశారా? You are not going to allow two wheelers. మన వాహనాల సంఖ్యలో క్రితం సారి సర్వే చేసినప్పుడు ఉంది. అది ఇప్పుడు సుమారు యాభై శాతానికి పైగా ఉన్నాయి. అలాగే ఈ హైవేలో ఆటోలను అనుమతించరు. ద్విచక్ర వాహనాలను అనుమతించరు. ఇక బస్సులు ఎవరు ఎక్కాలి. ఒక జంక్షన్ నుంచి మరొక జంక్షన్‌కు వెళ్లాలంటే దగ్గర దగ్గర ఇరవై కిలోమీటర్లు ఉంటుంది. ఇక షంషాబాదు నుంచి సిటీకి రావాలంటే షంషాబాదు దగ్గర బస్ ఎక్కితే అప్పా దగ్గర దిగాలి. మధ్యలో హిమాయత్‌సాగర్ దగ్గర దిగడానికి లేదు. మీరు ఎలా ప్రపోజ్ చేశారో తెలియదు గానీ 25,30 అడుగుల ఎత్తున మట్టి కట్ట వస్తుంది. You are almost building a China wall. అటు వైపున్న గ్రామాలకు బస్సులు వెళ్లాలంటే ఇంత ఎత్తు ఉండాలని ఇంత ఎత్తు లేపుతున్నారు. హైదరాబాదు నగరం చుట్టూ చైనా గోడలాగా కట్టేస్తున్నారు. ఒకసారి మీరు చూడండి గాలి మోటార్లో పోతున్నట్లు చెబుతున్నారు. You talk with technical people and explain to me. కాబట్టి ఆ విధమైన ఖర్చు మొదటి, రెండవ దశలలో కిలోమీటరుకు ఇరవై ఐదు కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నారని, దాని గురించి ఆలోచించమని కోరుతున్నాను. మీ పర్పస్ ఏమిటి, దానికి తగినట్లుగా చేసుకోవాలి తప్ప బృహత్తరమైన పథకాన్ని తీసుకొచ్చినట్లు చెబితే ఎలా? ఇప్పుడు ఆరు వేల ఎకరాలకు అక్విజిషన్ పెట్టారు. మీరు నష్టపరిహారం ఎంత ఇస్తున్నారు అనేది తర్వాత మాట్లాడుదాం . కానీ అల్టిమేట్‌గా హైదరాడాదు చుట్టుప్రక్కలనున్న ఎకరా భూమి కోట్ల రూపాయలు పైగా పలుకుతోంది. ఈనాడు మనం ఈ రోడ్డు కోసం ప్రతి కిలోమీటరుకు ఇరవై ఐదు నుంచి ముప్పై కోట్ల రూపాయలు, అలాగే భూమి ధరతో కలుపుకుంటే కిలోమీటరుకు 50 కోట్ల రూపాయలకు పైగా ఖర్చు పెడుతున్నారు. మా వాదన ఏమంటే ఆ రోడ్డులో ట్రాఫిక్ చూడాలి. క్యాచ్‌మెంట్ చూడాలి కదా. కనుక రోడ్లను యూజ్ చేసుకోవడానికి క్యాచ్‌మెంట్‌ను కూడ చూస్తాం . ఏ ప్రాంతం నుంచి వచ్చే వాహనాలు ఎక్కడివరకు రావాలి. ఆ రోడ్డు యుటిలిటీ ఏమిటి? ఆ రోడ్డు కాక ఇంకెన్ని రోడ్లు ఉన్నాయి. ఈ రేడియల్ రోడ్లన్నీ కనెక్ట్ చేసి ఇప్పుడున్నటువంటి పరిస్థితుల్లో ఉన్న రింగ్ రోడ్ యొక్క కంజెషన్ తగ్గించడానికి ప్లాన్ చేయాలి తప్ప వాడు తొడ కోసుకుంటే నేను మెడ కోసుకుంటాను అన్నట్లు చేయకూడదు.

ఇక మా జిల్లానుంచి రోజుకు రెండు, రెండున్నర లక్షల మంది హైదరాబాదు సిటీకి బ్రతుకుదెరువుకోసం వస్తుంటారు. రోజూ కూరగాయలు, పాలు తెస్తుంటారు. వారికి వేరే జీవనాధారం లేదు. ఎందుకంటే తొమ్మిది శాతం మాత్రమే ఇరిగేషన్ ఏరియా ఉంది . హైదరాబాదు మాత్రమే మా జిల్లాకు మేజర్ సోర్స్. ఇప్పుడు మా జిల్లాకు బస్సులన్నీ బందవుతున్నాయి. రెండు రోజులకొకసారి మేము ఆర్టీసీ డిపో మేనేజర్లతో కొట్లాడాల్సి వస్తుంది. వారేమో రోడ్లన్నీ పాడయ్యాయి, సంవత్సరం, సంవత్సరన్నర నుంచి రోడ్లు గండ్లు పడి భయంకరమైన స్థితిలో ఉన్నాయి. రోడ్లు బాగుచేయడానికి ప్రభుత్వం రూపాయి కూడా ఇవ్వడం లేదని అధికారులు, ఇంజనీర్లు చెబుతున్నారు. కానీ రింగ్‌రోడ్డుకోసం కిలోమీటరుకు కిలోమీటరుకు ఇరవై అయిదు, ముప్పై కోట్ల రూపాయలతో ప్రపోజల్ పెట్టారు.

మ.12.10

కాబట్టి దాని టెక్నికాలిటీస్ ఎక్స్‌ప్లేన్ చేయాలి. అవసరం ఏమున్నదని చెప్పాలి. దురదృష్టం ఏమంటే, ఒక పెద్ద ప్రాజెక్ట్, కాంట్రావర్సీ ప్రాజెక్ట్ అయినప్పుడు డెమాక్రసీలో ఎలక్టెడ్ గవర్నమెంట్ కాబట్టి చేయాలి. కనీసం ప్రజా ప్రతినిధులను పిలిపించి అక్కడున్న ప్రజలను పిలిపించి ఏమిటి, ఏ విధంగా చేయాలని తెలుసుకోలేదు. ఇంతవరకూ ఒక్క మీటింగ్ కూడా పెట్టలేదు. పొన్నాల లక్ష్మయ్యగారిని అడిగాము. ఈ విధంగా జరుగుతోంది కనీసం ఒక్కసారి మీటింగ్‌కి పిలవండి, అభిప్రాయాలు చెబుతాము, దాని ప్రకారంగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతాము. ఎందుకంటే మాకు డిడిఆర్‌సిలో ఈ విషయాలు మాట్లాడే అవకాశం ఉండదు. ఇక్కడా మాట్లాడే అవకాశం ఉండదు. ప్రజల ప్రజాప్రతినిధుల అభిప్రాయాలు సేకరించాలి. రోజూ పేపర్లలో వస్తోంది దానిని పట్టించుకోరు. మేము తలచుకున్నది చేస్తామంటే ఎలా సాధ్యమవుతుంది. డెమాక్రసీలో ఇదెలా సాధ్యపడుతుంది? రోడ్డు ప్రపోజ్ చేసిన తరువాత ఎన్ని సార్లు మార్చారో ఒక్కసారి ఆలోచించాలి. ఇప్పుడున్న రోడ్డు 500 అడుగులతో దగ్గరకి మార్చి దానిని అరౌండ్‌గా తీసుకున్నారు. క్రైటీరియా ఏమిటి? మొదట తీసుకున్న అలైన్‌మెంట్‌ని మార్చి రెండవ అలైన్‌మెంట్ చేయడానికి ఏమి క్రైటీరియా పాటించారు. ఏ కమిటి వేశారు, ఏ ఎక్స్‌పర్ట్స్ అడ్వైజ్ తీసుకున్నారు. ఏమి స్టడీ చేశారు, ఎందుకు మార్చారో జవాబులో చెప్పాలని తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. టోటల్‌గా ఒక ఇమాజినరి మ్యాప్ తీసుకొని దాని ప్రకారంగా పెన్సిల్, పెన్‌తో గీసారు. ఫీల్డ్ సర్వే చేశారా? చేస్తే ఎవరు చేశారు, ఎక్కడ చేశారు, చెప్పలేదు. ఫిల్డ్ సర్వే చేయలేదు. కావలసిన ఎక్స్‌పర్ట్ సర్వే చేయలేదు. ఊరికే ఆఫీస్‌లో కూర్చొని మ్యాపింగ్ తయారుచేశారు. తరువాత యం.ఆర్.ఓ.తోమొత్తం కలెక్ట్‌చేశారు. సర్వే నంబర్ ప్రకారంగా ఎక్కడ గీత గీసారో దానిప్రకారంగా అందరికి నోటీసులు ఇచ్చారు. ఈ రోజుకు 5,000 ఎకరాలలో రిక్వైర్‌మెంట్ ఉంటే 20,000 ఎకరాలలో లిటిగేషన్ ఉంది. ఈ రోజుకీ సర్వే నంబర్‌లో ఏ పార్ట్ పోతుందో వారి అధికారులు చెప్పలేకపోతున్నారు. ఒక్కో సర్వే నంబర్‌లో 4,5,10 ఎకరాల వరకూ ఉంటుంది. ఊరికే నోటీస్ ఇచ్చారు. ల్యాండ్ అక్వైర్ చేస్తున్నామన్నారు. దానిలో పెద్ద కుంభకోణం ఉంది. ఒక్కసారి సర్వే నంబర్ నోటిఫై చేసిన తరువాత అమ్ముదామంటే ఎవరూ కొనరు. డెవలప్ చేయడానికి ఏమీ ఉండదు. ఒక సంవత్సరం నుండి అలాగే ఉంది. ఆ విధంగా డిఫరెన్స్ ఫేజెస్‌లో ఉంది ఎన్నో సార్లు మార్చారు. 115 సార్లు మార్చారు. ఒకటి, రెండు సార్లు కాదు. అధికారులంతా కలిసి రకరకాలుగా మార్చారు. అధికారులను తీసుకువచ్చారు. ఒక్కో దగ్గర ఇళ్లు పోతున్నాయి. కొన్ని గ్రామాలు దీని కిందకు పోతున్నాయి. దీనికి సంబంధించి సైంటిఫిక్ రీజన్స్ వివరించవలసిందిగా కోరుతున్నాను. కండ్ల కోయ విషయం చూస్తే, అది హైకోర్ట్‌కి పోయింది. దానిని ఎందుకు మార్చారు? ఎవరిని రక్షించడానికి మార్చారు? కండ్లకోయ నుండి మునిరాబాద్‌కి ఏ విధంగా మార్చారో మంత్రిగారు జవాబులో చెప్పాలని తమ ద్వారా వారిని కోరుతున్నాను. మొదట ఎందుకు ఇచ్చారు. ఆ తరువాత ఎందుకు మార్చారు. మొదట ఇచ్చిన సర్వే నంబర్స్ ఏమిటి? ఆ తరువాత ఇచ్చిన సర్వే నంబర్స్ ఎలా మారాయి. అది పూర్తి సమాచారం ఇవ్వాలని కోరుతున్నాను. అక్కడున్న వ్యక్తులను మార్చడానికి మొత్తం ఆ ఊరంతా కూడా మొత్తుకున్నారు. ఎందుకు మార్చుతున్నారంటే కూడా చెప్పలేదు. అసలు రోడ్ ఇఞనీరింగ్ అనేది ఉంటుంది. ఎన్ని కర్వ్స్ ఉండాలి, ఎన్ని బెండ్స్ ఉండాలి, ఏ స్పీడ్ లోపల ఏ టర్నింగ్‌లో ఉండాలనేది ఉంటుంది. వారు, మేము రోడ్ ఇంజనీరింగ్ చదవలేదు. కావలసిన ఎక్స్‌పర్ట్స్ ఒపీనియన్‌తో అలైన్‌మెంట్ ఉండాలితప్ప ఇష్టం వచ్చిన దగ్గర మార్చడానికి కాదు. ప్రత్యేకంగా అలైన్‌మెంట్ ఇస్తే ఆ తరువాత మార్చడానికి

కారణం ఏమిటనేది వివరించాలని కోరుతున్నాను. 115సార్లు మార్చడానికి కారణాలు ఏమిటి? ప్రతిసారి మార్పుకు రికార్డ్ ఉండాలి. ప్రతీది రికార్డ్ చేయాలి. ఇది ప్రైవేట్ అఫేర్ కాదు.

( అంతరాయం )

రోడ్డు వద్దనీ, రోడ్డు వేయరాదని చెప్పడం లేదు. ఇక్కడ జరిగిన అవకతవకల గురించి చెబుతున్నాము. అభివృద్ధి కార్యక్రమాలను అడ్డం పెట్టుకొని అవకతవకలు చేశారు. ఎక్కడెక్కడ చేశారనేది చెబుతున్నాను. దానికిగాను జవాబు చెప్పమంటున్నాను. టెక్నికల్‌గా వీరు చేస్తున్న పని వల్ల ఎవరినీ కన్విన్ చేయలేకపోతున్నారు. దాని గురించి చెప్పవలసిందిగా కోరుతున్నాను. ఏదో రకంగా అనవసరమైన విషయం చెప్పను. ఎప్పుడైనా అనవసరంగా కూడా నేను ఇక్కడ ఆర్గ్యూ చేయను. ఏదైనా ఆర్గ్యూ చేస్తే మైక్ కట్ చేయండి, కూర్చుంటాను. మన హౌజ్ ఎలా జరుగుతుందనేది బయట ప్రపంచానికంతా తెలుసు. ఇది మేజర్ ఇష్యూ. పరిష్కారం కావాలనే ప్రజలు చూస్తున్నారు. అందుకుగాను పరిష్కారం కావాలని కోరుతున్నాను. ఉప్పరపల్లి వద్ద పేదవారికి పట్టాలు ఇచ్చారు. ఈనాడు దానిని రింగ్ రోడ్‌లో తీసివేస్తున్నారు. ఒకరిని రక్షించడానికిగాను, ఎక్కడి నుండో తీసుకువచ్చి వారికిచ్చినదంతా తీసివేస్తున్నారు. కండ్లకోయ గ్రామంలో మొత్తం మూడుసార్లు జంక్షన్స్ మార్చారు. అటూ, ఇటూ అంతా మార్చారు. దానికిగల కారణం ఏమి చెబుతున్నారంటే ఒక దగ్గర సరస్సు వస్తుంది కాబట్టి ఆ కుంటను రక్షించడానికి ఇంకో దగ్గర రోడ్డు మార్చామని కోర్టులో చెప్పారు. కోర్టులోనూ, బయట జరిగిన వ్యవహారాలు చెబుతున్నాను. ఒక కుంట వచ్చింది దానిని ఏమి చేస్తారంటే, కుంట మార్చడానికి ఓవర్ బ్రిడ్జ్ వేస్తామంటున్నారు. ముఖ్యమంత్రిగారు వీరికి బ్లాంక్ చెక్ ఇచ్చారాఅని తమ ద్వారా అడుగుతున్నాను. ఎంత ధర అయినా కానివ్వండి, ఎన్ని బ్రిడ్జిలయినా వేయండని చెప్పారా? ఒక దగ్గర వీరు చెప్పిన మాటలను నిలబెట్టడానికి ఇంకో దగ్గర ఓవర్‌బ్రిడ్జ్ వేస్తాము, ఫ్లైఓవర్ వేస్తామంటున్నారు. అక్కడ రైల్వే ట్రాక్ ఉంది. దాని ప్రక్కనున్న కుంట ఏమి చేస్తారంటే ఓవర్ బ్రిడ్జ్ వేస్తామంటున్నారు. ఈ విధంగా పొంతన లేకుండా ఇష్టం వచ్చినట్లు కొన్ని ప్రదేశాల్లో, కొంత మందికి ఫేవర్ చేయడానికి, వారి ఆర్గ్యుమెంట్‌ని బిల్డప్ చేసుకోవడానికి చెప్పే కారణాలుతప్ప మరొకటి కాదు. ఇది ప్రాపర్‌గా లేదు. ఒకసారి కోకాపేట దగ్గర సర్వే నం.143,149,145,118,119,120 అక్విజిషన్‌కి ఇచ్చారు. ఆ లెటర్ గురించి చెబుతాను. అదే విధంగా ఈ జంక్షన్స్ దగ్గర మార్చారు. ఇవి ఎందుకు మార్చారనేదానికి క్లారిఫికేషన్ ఇవ్వాలని కోరుతున్నాను ఎన్ని సార్లు ఎన్ని విధాలుగా ఎన్ని టర్నింగ్స్ తీసుకున్నారు, ఎక్కడెక్కడ మార్చుకుంటూ వచ్చారు, మార్చినప్పుడు జరిగిన ట్రాన్సాక్షన్స్ ఏమిటి? మొదట్లో వీరిచ్చిన దాని ప్రకారంగా ఏ సర్వే నంబర్స్ , ఓనర్స్ ఎవరు, మారిన తరువాత సర్వే నంబర్స్ మొదలైన వివరాలివ్వాలని మంత్రిగారిని కోరుతున్నాను. ఎందుకంటే మొన్న టి.వీలోకూడా చూశాను. నానక్‌రామ్‌గూడలో 87/1 సుధాకర్ నాయుడుఅనే సినిమా యాక్టర్ క్లియర్‌గా చెబుతున్నారు. దానిని ఒప్పుకోవడానికి కూడా ఇబ్బంది పడుతున్నారు. డాక్యుమెంట్‌తోసహా చెబుతున్నారాయన. ఒరిజినల్ అలైన్‌మెంట్‌లో నా దగ్గర లేదు. తరువాత రోడ్డు మార్చారు. నా ఇల్లు అందువల్ల పోతోంది. మార్చక ముందు హుడా అధికారి మా ఇంటికి వచ్చారు. తిరిగారని చెప్పారు. జూనియర్ ఆఫీసర్స్ 20 సంవత్సరాల నుండి వారు ఒకరొకరు తిష్టవేసుకొని కూర్చున్నారు. మేము కూడా చూస్తున్నాము. వారెవర్నీ ట్రాన్స్‌ఫర్ చేయడానికి వీలు లేదు. వారిష్టానుసారంగా ఉన్నారు. వారంతా మహారాజులు .

మ. 12.20

వారిని ట్రాన్స్‌ఫర్ చేయడానికి లేదు. అక్కడ వారు ఏది చేస్తే అది నడువవలసిందే. అమ్మితే సరి లేకపోతే అలైన్‌మెంట్ పెడతాము. రికార్డెడ్‌గా చెబుతున్నాము. అతను నా దగ్గర అప్పుడు ఆయన మాట్లాడింది రికార్డెడ్‌గా ఉందని చెబుతున్నారు. నన్ను అమ్మమంటే నేను అమ్మనందుకు ఇలా చేస్తున్నారు. అంటే రోడ్డు వస్తే నాకు బాగుంటుందని క్లియర్‌గా ఉంటుందని చెప్పాడు. అమ్మి రిజిస్ట్రేషన్ చేస్తే ఆ టెక్నికాలిటీస్ మార్చారు. మ్యాపింగ్స్ నా దగ్గర ఉన్నాయి. మ్యాప్స్ ఎక్కడెక్కడ వచ్చాయో కూడా చూపిస్తాను. నాలుగైదుసార్లు అలైన్‌మెంట్లు ఒక్కొక్క జంక్షన్లు దగ్గర మారుతున్నాయి. మా జిల్లా అంతా గందరగోళంగా మారుతుంది. ఇక్కడ మారుతుందని, అక్కడ మారుతుందని అంటున్నారు. అల్టిమేట్‌గా ఎక్కడ వస్తుంది? ఇన్నిసార్లు మీ ఇష్టానుసారం చేస్తుంటే , ఇలా మారుస్తుంటే ఎలా? హుడాలో జరుగుతున్న తంతు అంతా కూడా మీరు డిఫెండ్ చేస్తున్నారు. వారు స్ట్రెయిట్‌గా చేశారు, మాకు సంబంధం లేదు అంటున్నారు. వీళ్లు కొన్ని చోట్ల కొన్ని జాగాలలో ఒక చైను తీసుకువచ్చి కొలిచి రోడ్డు ఇక్కడి నుండి అక్కడికి పోతుందని అంటున్నారు. వీళ్లు ఐదు పది ఇవ్వగానే పోతలేదు అంటారు. ఆ రోడ్డు అలాగే ఉంటుంది. ఆ ఊరిలో మార్చాము, ఈ ఊరిలో మార్చాము. వీళ్లు , వాళ్లు కలవడం, కలవగానే వాళ్ల పేర్ల మీద రిజిస్ట్రేషన్లు చేయిస్తారు. పైసలు లేకుండా రిజిస్ట్రేషన్లు చేసుకున్నారు. నా దగ్గర డబ్బు లేదు. మొన్నటి వరకు రైతాంగం వ్యవసాయం చేసుకున్నారు. రెండు మూడు ఎకరాలున్న వాళ్లు చాలామంది ఉన్నారు. వారికి డబ్బు ఉండదు. ఒకవైపు లక్షలు వస్తున్నాయని ఆశ . ఏమి లేదంటే ఎవరో పేరు మీద రిజిస్ట్రేషన్ చేసేసెయ్. ఇలా ఎన్నో జరిగాయి. ఎన్నో చేశారు. ఎక్కడెక్కడో చేస్తున్నారు అని అంటున్నారు. హుడా ఆ విధమైన కరప్షన్ సెంటర్‌గా తయారైంది. ఈ విధంగా ఉన్న వారు బిజీగా 24 గంటలూ వాళ్లు అదే పనిలో ఉన్నారు. వారితో రిజిస్ట్రేషన్లు, వీరితో డబ్బులు తీసుకోవడం ద్వారా ప్రజలలో ఒక భయాన్ని క్రియేట్ చేశారు. ఆ రోడ్డు ఏమి వస్తుందో, ఎటు వస్తుందో కాని ఈ రోజు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ల్యాండ్ టు ల్యాండ్ ఇవ్వండి. కంపెన్సేషన్ సరిగా ఇవ్వడంలేదు. ల్యాండ్ పోతుందని ఇలా చేస్తున్నారు. వాళ్లు మరల కొనుక్కునే పరిస్థితిలో లేరు. ఆ రోజు ఉన్న ధరలు వేరు. ఈరోజు ఉన్న ధరలు విపరీతంగా పెరిగాయి. వాళ్లకు పది లక్షలు ఇస్తే తప్ప ప్లాటు కొనుక్కోవడానికి వీలు లేదు. ప్రక్కకు అదే ఏరియాలో ల్యాండ్ ఇవ్వాలి కదా. మొదటి నుండి ఉన్న ప్లేసులో తాను ఉండాలనుకుంటాడు. మీరు ఇచ్చే డబ్బులతో ప్లాటు కూడా కొనుక్కునే పరిస్థితి లేదు. ఆ విధంగా ల్యాండ్ రేట్లు పెరిగాయి. రైతాంగానికి ఐదు లక్షలు ఇచ్చారు. నాలుగువందల ఎకరాలకు రు.443 కోట్లు ఇచ్చారు. ఫేజ్-1లో పుప్పాలగూడా, కోకపేట ప్రాంతం అంతా రు.5లక్షల వరకు ఇచ్చారు. రైతాంగం దగ్గరకు వచ్చి మీరు ఫిక్స్ చేసి నాలుగైదు లక్షలు ఇస్తారు అదే రోడ్డులో . ఇదే హుడా ల్యాండ్ అక్విజిషన్ యాక్ట్ గురించి ఏమి చెబుతుంది? You must give fair price క్లియర్‌కట్‌గా రైతుకు ముప్పై శాతం ఎక్సెస్ ఇవ్వాలి. ఒకవైపు రు.5 లక్షలు ఇచ్చి ఆఫ్‌సెట్ ప్రైజ్ ఎంతో ఫిక్స్ చేశారు. అదే హుడా ఒక చేత్తో రు.5 లక్షలు ఇస్తారు. అదే డిపార్ట్‌మెంట్ ఇంకో చేత్తో రు.4.5కోట్లు ఆఫ్‌సెట్ ప్రైజ్ ఫిక్స్ చేశారు. రు.14 కోట్లు వస్తే రైతాంగానికి రు.5 లక్షలు అంటే వాళ్లు ఏమి కొనుక్కోవాలి? మా దగ్గర రంగారెడ్డి జిల్లాలో చాలా పైసలు వస్తున్నాయి. కొన్ని ఏరియాలలో మెజారిటీ ఆఫ్ ది పీపుల్ సోషియో ఎకనామిక్ స్టడీ మా దగ్గర చేయించాము. వాళ్లు చేయించిన దగ్గర నలబై, యాబై వేల రూపాయలకు అమ్ముకొన్న వారు ఈ రోజు వారి పిల్లలు పెద్దగయ్యాక స్థలం కొందామంటే ప్లాటుకు సరిపోను పైసలు లేవు. వీరికి ఆ విధమైన పరిస్థితి ఉంటే వారికి సెటిల్‌మెంట్ చేసే బాధ్యత లేదా? ఏదైనా డెవలప్‌మెంట్ వస్తే ఎన్నో ఏళ్ల నుండి ఉన్న పేదవారు బాగుపడాలా? లేక ఇంకొకరుబాగుపడాలా? రోడ్డు పెద్దగా వేస్తే , మనం చేస్తున్న పని అందరికీ బెనిఫిట్ కావాలి. పేదవారిని

తీసుకువెళ్లి బయటపడవేసి వాళ్లకు కనీసం ఉన్న ఇల్లు పోతే ఎలా? శంషాబాద్ జంక్షన్‌లో ఒక్కో ఇంటికి రు.100 పర్ స్క్వేర్ యార్డ్ ఇస్తామన్నారు. ఇక్కడే ఉన్నారు మంత్రిగారిని చెప్పమనండి. ఇప్పుడు అక్కడ రు.10 లేక 15 వేలకు తక్కువ లేదు. ఇళ్లు పోయాయి. కొంతమంది ప్లాట్సు కొనుక్కున్నారు. వారికి రు.50లు ఇస్తామంటున్నారు. ప్లాట్సు రేటు కట్టించమంటున్నారు. మా పీరియడ్‌లో శంషాబాద్ ఎయిర్‌పోర్టు, అపేరల్ పార్క్ కొరకు పదివేల ఎకరాలు తీసుకున్నాము. అక్కడ ఇటువంటి గొడవలు వచ్చాయా? అప్పుడు ఎందుకు గొడవలు రాలేదు.? ఇప్పుడెందుకు గొడవలు వస్తున్నాయి. మేము, అందరిని కూర్చోపెట్టి మాట్లాడి , పరిష్కరించి లక్షరూపాయలు మార్కెట్ వాల్యూ ఉంటే రు.4 లక్షల వరకు పేమెంట్ చేశాము. ఎస్‌సి, ఎస్‌టి వారికి భూములు పోతే పహాణీల కాలమ్‌లో, ఉంటే పట్టా లేకున్నా మేము వారికి డబ్బులు ఇప్పించాము. జి.ఒ.లు ఇచ్చాము. మీ దగ్గర కాపీస్ ఉన్నాయి. చూడమని చెబుతున్నాను. ఈ రోజు మీరు అలా చేస్తున్నారు. ఎస్‌సి, ఎస్‌టిలకు ఇచ్చినవన్నీ గవర్నమెంట్ ల్యాండ్స్. వాటిని ఈనాడు కబ్జాదారులకు బెనిఫిట్ కలిగే విధంగా చేస్తున్నారు తప్ప, ఇళ్లు పోగొట్టుకుంటున్న వారికి ఒక్క రూపాయి కంపెన్సేషన్ ఇవ్వడం లేదు. వారి పరిస్థితి ఏమిటి? దాని గురించి జవాబు చెప్పాలి.

(అంతరాయం)

Mr. Speaker:It is already 40 minutes.

(శ్రీ చల్లా రామకృష్ణా రెడ్డి నుండి *★★అనే మాటలు వినిపించాయి)

శ్రీ టి. దేవేందర్ గౌడ్: తుక్కుగూడాలో మా తాతలు తండ్రులు నుండి అక్కడే ఉన్నాము. ★★ మాకు భూములున్నాయి. మీ దగ్గర గవర్నమెంట్ ఉంది, మీరు తెప్పించి చూసుకోండి. గవర్నమెంట్ నుండి చూసుకోండి. I was born in that village. It is my land. It is my own land. కాకపోతే ★★ ఇలా చేస్తున్నారు. అది మీ కర్మ, మా కర్మ కాదు. మీ ఆలోచనా విధానంలో లోపం ఉంటే మీరు సరిచేసుకోండి. మీకు తప్ప ఎవరికీ ఉపయోగాలు ఉండకూడదు. ★★ మీకు ఉంటే ఆ విధమైన పరిస్థితికి నేను ఏమి జవాబు చెప్పలేను. Yes I got land. నాకు ఉన్నాయి. నాకు తప్పనిసరిగా ఉన్నాయి.

(అంతరాయం)

మీ ఆలోచనా విధానం సరైంది కాదు. ఈ రోజు ఏమి కొత్తగా వచ్చింది కాదు. మేము ఎప్పటి నుండో సఫర్ అయ్యాము. నా హిస్టరీ మీరు తీసి చెప్పదలచుకుంటే ఈ రోజు జవాబు చెప్పజాలరు. ఏమి ఉండకూడదా? Are we not the citizens of this country.. ఈ రాష్ట్రంలో మేము పౌరులము కాదా? మాకు ఆస్తులు ఉండకూడదా? భూములు ఉండకూడదా? ఏమి ఉండకూడదా? ఎందుకు ఉండకూడదు? చెప్పమనండి. రామకృష్ణా రెడ్డిని చెప్పమనండి. ఈ రాష్ట్రంలో మేము పౌరులము కాదా? మాకు ఆస్తులు ఉండకూడదా? చెప్పమనండి. రామకృష్ణా రెడ్డిగారిని చెప్పమనండి. ★★ చెప్పమనండి. ★★ ఏమి అనుకుంటున్నారు? ఏమి చేసి సంపాదించామండి?

(అంతరాయం)

* Expunged as ordered by the Chair.

మిస్టర్ స్పీకర్ః మెయిన్ సబ్జక్ట్‌లోకి రండి. This is not the occasion for that. This is not proper now.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్: ఆయనను రమ్మని చెప్పండి. ఆయన సంగతి ఏమిటో నేను చెబుతాను.

MR. SPEAKER: No deviations now. We have to go to the main subject.

(అంతరాయం)

మ.12.30

మిస్టర్ స్పీకర్ : మీరు పూర్తి చేయండి. దేవేందర్ గౌడ్ గారు. I am calling Devender Gowd garu. There will be no deviation.

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డి (వాయల్పాడు): దేవేందర్ గౌడ్ గారు చాలా సీనియర్ సభ్యులు. అట్లా పర్సనల్ రిమార్క్స్ పాస్ చేసి, either he has to withdraw his remarks or Ithe Member has to be given an opportunity for personal explanation. He cannot pass personal remarks like this. ఇది మంచిది కాదు. ఆయన స్టేటస్‌కి మంచిది కాదు. Either he has to withdraw it or the Member has to be given opportunity. It cannot go like this.

MR. SPEAKER: We are all democratically elected people here. We are in a free country. everybody xxx

శ్రీ చల్లా రామకృష్ణా రెడ్డి (కోయిలకుంట్ల): సార్, మాది కర్నూలు జిల్లా కోయిలకుంట్ల అసెంబ్లీ నియోజకవర్గం, సార్.

( తెలుగు దేశం పక్షం నుంచి అంతరాయం)

నీ వంటి వాళ్లను నిక్కర్లు కట్టుకున్నపుడే చూశాను.

అధ్యక్షా, దేవేందర్‌గౌడ్ గారి విషయం గురించి నేను ఏనాడూ ఏ సందర్భంలోనూ కూడా... hats off to you అని ఆయనే ఒకసారి ఆయన టెర్మ్‌లో నేను టెక్నికాలిటీస్ గురించి మాట్లాడినపుడు నేషనల్ హైవే 7 పైన యాక్సిడెంట్సు గురించి డీటెయిల్డు స్టాటిస్టిక్సుతో మాట్లాడితే, ఆయనే అయ్యా, నేను హోం మినిస్టరుగా నాకు విపరీతమైన ఇన్‌ఫ్రాస్ట్రక్చరు ఉంది, మాకు లేని ఇన్ఫర్మేషను మీరు చెబుతున్నారు, హేట్సాఫ్' అని అన్నారు. అటువంటి వ్యక్తిని, భారత రాష్ట్రపతి అవార్డు తీసుకున్న ఒక వ్యక్తిని ఆయన ఏం మాట్లాడతాడు? ఏం మాట్లాడతాడు?

నేను వాస్తవాలు మాత్రమే మాట్లాడతానని గాంధీ మహాత్ముడి మీద ప్రమాణం చేస్తున్నాను. గాంధీ మహాత్ముడి మీద ప్రమాణం చేస్తున్నాను. నేను ఒక్క మాట కూడా అవాస్తవంగా మాట్లాడను.

ఆయన 6th lane అన్నాడు. 8th lane అన్నాడు. 14th lane అన్నాడు. రింగ్‌రోడ్, అవుటర్ రింగ్ రోడ్, ఫ్లైన్ రోడ్డు అన్నాడు. నేను 8 సార్లు విన్నాను. ఎన్నిసార్లు రిపీట్ చేస్తారని నేను అన్నాను. దానికి ఆయన ఏమి కామెంట్ చేశాడు సార్? నమస్కారం చేస్తాను, దయచేసి నన్ను కంప్లీట్ చేయనివ్వండి సార్.

MR. SPEAKER: Ramakrishna Reddy garu, we will leave it there.

( తెలుగుదేశం పక్షానికి చెందిన గౌరవ సభ్యులు లేచి నిలబడ్డారు.)

శ్రీ చల్లా రామకృష్ణారెడ్డి : ప్రతి వాడికీ ఒక పేరంటూ ఉంటుంది. నాకు ఆయన ఒక నిక్‌నేమ్ ఇచ్చాడు. నేను ఒక టీ తాగను, సిగరెట్ కాల్చను, డ్రింక్ చేయను. నా పర్సనల్ కేరక్టర్‌లో నేను ఫెయిల్ కాలేదు. అటువంటి వ్యక్తిని. నా ఊరిలో 22 సంవత్సరాల నుంచి ఒక్క రేప్ కేసు గాని, ఒక తెఫ్ట్ కేసు గాని, ఒక మర్డర్ గాని ఉంటే నేను నా నూరేళ్ల జీవితం భార్యాబిడ్డలతో ఆంధ్రప్రదేశ్ నుంచి బయటకు వెళ్లిపోతాను. నా మీద ఏం మాట్లాడతాడు? ★★ ఈ రంగారెడ్డి జిల్లాలో హోం మినిస్టరుగా ...

MR. SPEAKER: Leave it there.

శ్రీ చల్లా రామకృష్ణా రెడ్డి : అటువంటి వ్యక్తి తను పవిత్రంగా ఉన్నాడని, నేనేదో అంటూ ఏం మాట్లాడతాడు ఆయన?

MR. SPEAKER: Ramakrishna Reddy garu, what is that you want to say?

శ్రీ చల్లా రామకృష్ణా రెడ్డి : 1999 నుంచి 2004 వరకు ఆయన హోం మినిస్టరుగా ఉన్నాడా లేదా? ఇదేమైనా అబద్ధమా? ఆయన హోం మినిస్టరుగా అప్రతిహతమైన చంద్రబాబు నాయుడు గారి రాజ్యంలో సర్వాధికారిగా చేసుకున్నాడు. నేను ★★ అయితే నాపైన యాక్షను తీసుకోవచ్చుగా. ఎందుకు తీసుకోలేదు?

MR. SPEAKER: Ramakrishna Reddy garu, what is that you want to say? Please conclude.

( తెలుగు దేశం పక్షం నుంచి అభ్యంతరాలు)

మిస్టర్ స్పీకర్ : మీరు కూర్చోండి. Go back to your seats. మీ సబ్మిషను మీరు చేశారు. Now leave it there. దేవేందర్ గౌడ్ గారూ. I am calling Devender Goud garu. మీరు చెప్పారు. go back to your seats. Ramakrishna Reddy garu, you have made your submission. Leave it there. Ramakrishna Reddy garu, please take your seat. Ramakrishna Reddy garu, what do you want to submit? Leave it there. Go back to your seats. Leave it there. I am calling Devedender Goud garu. Ramakrishna Reddy garu, you have made your submission. Let us all leave personal challenges. Ramakrishna Reddy garu, please take your seat now. Let him speak now.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : స్పీకర్ సర్, మా దగ్గర జరుగుతున్న ప్రధానమైన అంశం ఇది. ఈ అంశంలో ఏదో రకంగా చర్చకు వచ్చేక న్యాయం జరుగుతుందని, న్యాయం కాదు, అన్యాయం జరగకుండా ఉంటుందని,

న్యాయం జరగడానికి అక్కడేం లేదు. because you are taking their land ప్రజలందరూ చూస్తున్నారు. అన్ని రాజకీయ పార్టీలు ఈ మధ్య కాలంలో ఒకే అంశం మీద ఇంత యాజిటేషను ఎప్పుడూ చేయలేదు. ఇటువంటి ప్రధానమైన అంశం చర్చిస్తూ వుంటే మీరు వ్యక్తిగతమైన విమర్శలు వెనకవైపు కూర్చుని ఇష్టానుసారం మాట్లాడుతున్నారు. అందువల్లనే గాని, నేను ఎవరినీ హర్ట్ చేయాలని కాదు, ఇబ్బంది పెట్టాలనీ కాదు. నా లైఫ్‌లో నాకు అనుభవాలు ఉన్నాయి. ఆ అనుభవంతో మాట్లాడుతున్నాను. మాకూ ఆవేదన ఉంది. మేము మనుషులం కామా? మీ ఇష్టానుసారం మాట్లాడితే, మేము కూడా ఎవరికీ తల వంచి బ్రతకలేదు. ఇక ముందు తలవంచి బ్రతకం. మీరేదో బెదిరిస్తే, we are not going to yield. జీవితంలో లేదు. చచ్చేంతవరకూ లేదు. డిగ్నిఫైడ్ గానే బ్రతుకుతాము.

అధ్యక్షా, ఈ రోజు another issue .. ...

SRI N. KIRAN KUMAR REDDY: Sir, through you I request Devender Goud garu to withdraw the words. పర్సనల్ ఎలిగేషన్స్ చేసే పద్ధతి మంచిది కాదు. ఏదో కోపంతో అంటే, I request him to withdraw the words. It cannot go on like this. He has to withdraw the words. పర్సనల్ ఎలిగేషన్స్ చేశాక he has to withdraw the words.

MR. SPEAKER: No personal allegations please. There cannot be any personal allegat ions. If at all any personal allegations are to be made then proper notice has to be given. మీకు తెలుసు వివరాలు. నేను చెప్పేది, పర్సనల్ ఎలిగేషన్స్ from anyside...

(Interruptions)

What is that you want to say? When somebody speaks on the mike then it goes on record.

మ.12 .40

మిస్టర్ స్పీకర్ : నేను చెప్పేది ఏమిటి ? పర్సనల్ ఎలిగేషన్స్ నోటీసు లేకుండా ఇవ్వడానికి వీలులేదు . మీరు మాట్లాడేది రికార్డుకు వెళ్లే సమయంలో పర్సనల్ ఎలిగేషన్స్ నోటీసు లేకుండా చేయకుడదు . దేవేందర్ గౌడ్‌గారూ, దయచేసి కూర్చోండి . This is as per rules and conventions. Yes. Devender Goud garu. Please take your seats. I have set the records straight now. నేను క్లియర్‌గా చెప్పాను . వ్యక్తిగతమైన విమర్శలు నోటీసు ఇవ్వకుండా చేయడానికి అటువైపు గానీ, ఇటువైపు గానీ చేయడానికి వీలులేదు . మీ వెర్షన్ మీరు చెప్పారు . అటువంటి ఉద్దేశ్యం లేదని చాలా స్పష్టంగా చెప్పారు . You have made your point. Now, he will make his point. He will make his view on that. Yes, Devender Goud garu.

శ్రీ టి . దేవేందర్ గౌడ్ : సర్ , ఇర్రిలెవెంట్‌గా ఇక్కడ ఏ విషయం ప్రస్తావన చేయవద్దని నేను బిగినింగ్‌లోనే చెప్పాను . ఎంత సమాచారం ఉన్న నాకు సంబంధించినంతవరకు సమస్య తీరాలి, పరిష్కారం కావాలని ప్రిపేర్ అయ్యాను తప్ప, మీరు దొంగ, మేము దొంగ రోజూ ఇదే కదా, ఇంకా మనకేమన్నా పని ఉందా అధ్యక్షా, బయట అంటున్నారు, రోజూ మీకు ఇదే సరిపోతుంది, ఇక డిబేట్ వద్దు డిస్కషన్ వద్దు, లేవడం మాట్లాడడం, ప్రొవొకేట్ చేయడం, చేసిన తరువాత మేము కూడా ఉప్పుకారం తింటాము, మాకు కొంత ఇది ఉంటుంది . ఏ పొరబాటు చేయంది, ఎవరుబడితే వాళ్లు

ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే మేము ఎందుకండి ఇది చేసేది, మీ ఇష్టానుసారం ఇష్టం వచ్చినట్లు పర్సనల్ ఎలిగేషన్స్ చేస్తూ ఉంటే మేము ఏమి నేరం చేశాము ? మీ ఇష్టం వచ్చినట్లు మాట్లాడి, ప్రొవొకేట్ చేసి డైవర్ట్ చేయడానికి నేను వచ్చినపుడు, మీరా, నా గురించి మాట్లాడేది అని నేను చెబుతున్నాను అధ్యక్షా .

MR. SPEAKER: Your intention was not to cast personal aspersions on him. That was the intention. You leave it there. He will make it clear. Devender Goud garu, I have set the records straight. He will explain it. That is what he is going to say.

( అంతరాయం )

దేవేందర్ గౌడ్‌గారూ, the issue is చల్లా రామకృష్ణా రెడ్డిగారు మాట్లాడుతూ he has made it very clear. వారు ఇంటర్ వీన్ అయినప్పుడు చాలా క్లియర్‌గా చెప్పారు . during the course of the debate మీరు మాట్లాడిన ఇష్యూ రిపిటీషన్ అయింది అని చెప్పాను కానీ ఇతర విషయాలు ఏమీ చెప్పలేదు . the other thing what he meant was ఒకప్పుడు ఫ్లైవే పైన మాట్లాడినప్పుడు మీరు నన్ను అభినందించారు . Apart from that I have no other intention. He has made it very clear. The same thing you may kindly make your version also.

( అంతరాయం )

వారి వెర్షన్ వారు కూడా చెబుతారు . We will leave it there.

శ్రీ ఎన్ కిరణ్‌కుమార్ రెడ్డి : ఆయన కోపంలో ఏమి మాట్లాడారో ఆయనకు తెలిసినట్లు లేదు సార్, ఒకసారి రికార్డు చూడమనండి . he has to withdraw the words and apologize. మీరు మెంబర్ల గురించి ఎట్లా అంటే అట్లా మాట్లాడడానికి లేదు . He cannot pass personal remarks. Either he should aplogize or withdraw his words.

( అంతరాయం )

MR. SPEAKER: All of you please take your seats. అందరూ కూర్చోండి . There are two issues which are coming up. రెండు ఇష్యూలు వస్తున్నాయి . ఒకటి దేవేందంక్ గౌడ్‌గారిపైన వారు పర్సనల్ రిమార్క్ చేశారని, దేవేందర్ గౌడ్‌గారు వారిపైన పర్సనల్ రిమార్క్స్ చేశారనీ దానిపైన రామకృష్ణా రెడ్డిగారు he has clarified his view point.. మీకు దేవేందర్ గౌడ్‌గారిపైన ఎటువంటి పర్సనల్ యాస్పిరేషన్స్ కలుగలేదని అన్నారు . మీరు మాట్లాడే సమయంలో రింగ్‌రోడ్ విషయంలో రిపిటీషన్ అవుతున్నదని చెప్పారు, గతంలో ఒక ఎస్ఎన్‌క్యూపైన మాట్లాడినప్పుడు వారు అభినందించారని చెప్పారు . then it was okay. You said about him holding certain extent of land. I am setting the record straight. అనే ఇష్యూ మీరు చెప్పారు . రెండవసారి మాట్లాడినప్పుడు ఆ మాట అన్నారు . దేవేందర్ గౌడ్‌గారూ మాట్లాడుతూ, his remark came. It was not on the record.. కాని సైడ్ రిమార్క్ ఎవరో పాస్‌చేస్తే you have also made certain specific allegations against him by which the Member has hurt. ............ దానిపైన రికార్డు సెట్ చేయడానికి, ఇందులో రెండు ఇష్యూలు ఉన్నాయి One is any personal remark is coming across each other and the second one is. ఈ విధంగా సోషల్ ఇష్యూస్ రెయిజ్ చేయడం జరిగింది . this is duly elected democratic House. వచ్చిన సభ్యులందరూ కూడా they are duly elected by the people. Let us not get into such issues. Whatever personal aspersions వారిపైన గానీ ఇటువైపున గానీ

వచ్చిన దానికి I request the Members to withdraw so that we will go along with the agenda. From both sides personal aspersions have to be withdrawn. If any personal aspersions are there I have to set the record straight. ముందు రామకృష్ణా రెడ్డిగారు మాట్లాడుతారు . Ramakrishna Reddy garu, while speaking if there is any personal allegation it can be withdrawn. You meant that you have not made any personal allegation. I will set the record straight. I have to set the records straight.

శ్రీ చల్లా రామకృష్ణా రెడ్డి : అధ్యక్షా, నేను గౌరవనీయుడైన సోదరుడు దేవేందర్ గౌడ్‌గారిని పర్సనల్‌గా నేను ఏమన్నా అన్నానేమో అది ఒక పాయింట్ చెప్పమనండి . మొదట ఆయన పర్సనల్ ఏమన్నారో ఆయననే చెప్పమనండి . నేను ఆయనను అప్లికబుల్ చేయను . ఆయన చెప్పి ఉంటే క్షమాపణ చెప్పాలి . నేను ఏమన్నా అని ఉంటే క్షమాపణ చెప్పడానికి సిద్ధంగా ఉన్నాను .

మిస్టర్ స్పీకర్ : రామకృష్ణా రెడ్డిగారూ, పర్సనల్ ఎలిగేషన్ ఏదన్నా లెవెల్ చేస్తే that will have to be withdrawn.

శ్రీ చల్లా రామకృష్ణా రెడ్డి : స్పీకర్ సర్, దయచేసి నేను కాంట్రడిక్ట్ చేయడంలేదు . నేను ఆయనను పర్సనల్‌గా ఏదన్నా మాట్లాడి ఉంటే, హి ఈజ్ ఇంటలెక్చుయల్ పొరబాటు నేనే చేసి ఉండవచ్చునేమో, పొరబాటు చేసి ఉంటే, ఆయన మహా మేధస్సు ఇంటలెక్చుయల్ నామీద ప్రయోగించమను . కాదనను . ఆయన ఏమన్నారో దయచేసి ఆ సోదరుడినే చెప్పమనండి . ఆమాటకు నాకు క్షమాపణ కావాలి . There is no doubt at all.

(Interruptions)

MR. SPEAKER: It is only personal explanation. I do not need any assistance in this matter. I will leave it there. I do not need any opinion on this. It is personal issue which I leave to both the Members. Kindly co-operate.

డా ఎన్ . జనార్థన రెడ్డి : సార్, కిరణ్‌కుమార్ రెడ్డిగారికి ఇస్తారు, మేము కూడా డెప్యూటీ లీడరే కదా ఇవ్వండి .

మిస్టర్ స్పీకర్ : జనార్థన రెడ్డిగారూ, నేను చేసే ప్రయత్నం హౌస్‌ను ఆర్డరులోకి తెచ్చి, మళ్లీ సబ్జక్టుకు వెళ్లడానికి ప్రయత్నం చేస్తున్నాను . you kindly co-operate. Now, we will leave it there. Do not get into that.

( అంతరాయం )

డా ఎన్ . జనార్థన రెడ్డి : అధ్యక్షా, ఈ రోజు ....... అవుటర్ రింగ్ రోడ్ గానీ, దీంట్లో తుక్కుగూడ అని గానీ, దేవేందర్ గౌడ్‌గారు హోం మినిస్టరుగా ఉండగా ★★ చేశారని గానీ మాట్లాడడం సమంజసమా సార్ ? అవి కిరణ్ కుమార్ గారికి గానీ, ముఖ్యమంత్రిగారికి గానీ వినపడడం లేదా ? ముఖ్యమంత్రిగారు రెచ్చగొడుతున్నారు .

MR. SPEAKER: Janardhana Reddy garu, you leave it there. You are deviating from the main subject. Leave it there. I have to get the House into order. పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్ వారు చెప్పారు, దేవేందర్ గౌడ్‌గారు చెప్పారు .

డా ఎన్ . జనార్ధన రెడ్డి : రాష్ట్రంలో ల్యాండ్ స్కాం జరుగుతున్నది . దానిపైన చర్చ జరుగుతుంటే ముఖ్యమంత్రిగారు రెచ్చగొడుతున్నారు .

మిస్టర్ స్పీకర్ : మీకు మైక్ ఇచ్చింది ఎందుకు ? హౌస్ ఆర్డరులోకి తెచ్చేందుకు సహకరించాలని ఇచ్చాను .

మ.12.50

( తెలుగుదేశం సభ్యుల నుంచి అంతరాయం )

MR. SPEAKER(Contd..): Devender Goud Garu, he made it very clear. I request you not to create further controversy.

శ్రీ టి.దేవేందర్ గౌడ్ : స్పీకర్ సర్, మేము డిబేట్ చాలా ఫెయిర్‌గా జరగాలని బెగినింగ్‌లోనే చెప్పాము. దీనికి పరిష్కారం దొరకాలి. అన్ని రాజకీయ పార్టీలూ యాజిటేట్ చేయడమే కాకుండా ప్రజలు విపరీతమైన ఆందోళనలో వున్నారు. ఏ ఊరికి వెళ్లినా వారు చాలా ఆందోళనలోనే వున్నారు.

మిస్టర్ స్పీకర్ : మీరు సబ్జెక్ట్‌లోకి వెళ్లే ముందు ఒక్క మాట వినండి. రామకృష్ణారెడ్డి గారు మాట్లాడుతూ, he has expressed his opinion about the whole issue.

శ్రీ టి.దేవేందర్ గౌడ్ : ఆయన మైకులో అన్నారు. నేను హోమ్ మినిస్టర్‌గా వున్నపుడు ★★ అన్నారు. నేనంటున్నాను, గవర్నమెంట్ వారి చేతిలో వుంది, వారు వెరిఫై చేసుకోవచ్చు. నేను 10 సంవత్సరాలు అధికారంలో వున్నాను. మేము నైతికంగా కట్టుబడి, మా పద్ధతిలో రాజకీయాలు చేసుకుంటున్నాము, ఒక దైవ కార్యంగా చేసుకునే వ్యక్తులం . నేను ఛాలెంజ్ చేస్తున్నాను.

నేను 5 సంవత్సరాలు రంగారెడ్డి జిల్లా చైర్మన్‌గా వున్నాను, 9 సంవత్సరాల పాటు మినిస్టర్‌గా చేసాను. 10,000 ఆర్డర్స్‌కు పైనే నేను సైన్ చేసి వుంటాను. నేను డీల్ చేసిన డిపార్ట్‌మెంట్స్ అన్నీ ఇప్పుడు మీ చేతిలో వున్నాయి. నేను చేసినవన్నీ కంప్యూటరైజ్ చేసాము, కంప్యూటర్‌లో వున్నాయి. ఎక్కడైనా, ఏదైనా ఒక చిన్న పొరపాటు జరిగి వుంటే, వ్యక్తిగతంగా ఫేవర్ చేసి వుంటే, అవినీతి అక్రమాలు చేసి వుంటే, ఒక్క కేసైనా ప్రూవ్ చేస్తే, నేను శాసన సభ్యత్వానికే కాదు, శాశ్వతంగా రాజకీయాల నుంచే వెళ్లిపోతాను. మీ దగ్గర రికార్డులు వున్నాయి. ఒక్క చిన్న పొరపాటు చేసినా తల వంచుకుంటాను.

మేము రాజకీయాలలో వుండకూడదా ? ముఖ్యమంత్రిగారు ఒక్క మాట వినాలి. ఆయన 2000, 3000 అంటున్నారు. మా ఆస్తులకు సంబంధించిన వివరాలు మీకు ఇచ్చాము. కావాలంటే ఒక సెషన్ పెట్టండి, ఎవరికి ఏ ఆస్థులు వున్నాయో, ఎంత మేరకు వున్నాయో, ఏ విధంగా సంపాదించుకున్నారో, ఎట్లా వచ్చాయో అన్ని తెలుస్తాయి. ప్రజలకు సంబంధించిన ఇష్యూస్‌ను ఇక్కడ మాట్లాడితే మమ్మల్ని ఈ విధంగా సైడ్ ట్రాక్‌లోకి తీసుకెళ్లి, లేనిపోని ఎలిగేషన్స్ పెట్టి, బురద చల్లడం మంచి పద్ధతి కాదు. మేము ఇక్కడ ప్రజా సమస్యలను ప్రస్తావించకూడదా ? In what way Ramakrishna Reddy Garu is concerned?

ఆయనకూ నాకూ ఏమి సంబంధం ? అనవసరమైన విషయాలను ఆయన ఇక్కడ మాట్లాడవలసిన అవసరమేమిటి ? Yes, I was born in a social community which was deprived opportunities in

the country. తరతరాలుగా అణగతొక్కబడిన జాతుల నుంచి వచ్చిన వాడిని. మాకు కడుపు మంట ఎందుకు వుండకూడదు ? మాకూ వుంటుంది. చిన్నతనంలో మంచి బట్టలు కట్టుకుని స్కూల్‌కు వెళితే చూసిన వాళ్లకు కళ్లు మండిపోయేవి. అప్పటి నుంచీ ఎదురవుతున్న అవమానాలను మేము చచ్చే వరకూ భరించాలా ? మాకు ఆస్థులు వుండకూడదా ? మేము వ్యాపారాలు చేసుకోకూడదా ? ★★ మేము చేసుకో కూడదా ? నా గురించి వారు మాట్లాడేదేమిటి ?

MR.SPEAKER: The issue should not get diverted. Please go back to the subject. This is not the point. Let me set the House to order.

SRI T.DEVENDER GOUD: You ask him to control himself. వారి ఉద్దేశ్యం ఏమిటో, ఎందుకు ఇట్లా మాట్లాడుతున్నారో చెప్పండి.

( మైక్ కట్ చేయబడింది )

MR.SPEAKER: One minute. We are on a very specific subject, not on social issue. I have very categorically stated. నేను చాలా క్లియర్‌గా చెప్పాను. ఈ విధంగా సోషల్ ఇష్యూస్ మీద డీవియేట్ అయి చర్చించడం మంచిది కాదు. This House belongs to everybody who is duly elected. Everybody has got equal rights. Every member has to respect the other member. It is the duty of each and every member to respect other members also. ప్రతి ఒక్క గౌరవ సభ్యుడూ మిగిలిన గౌరవ సభ్యులను గౌరవించాలి. ఆ విధంగా ఒకరినొకరు గౌరవించుకునే సాంప్రదాయాన్ని మనం కొనసాగించాలి. దీనిని ఎవరూ కూడా ఎక్స్‌ప్లాయిట్ చేయడానికి వీలు లేదు. I am making this appeal to everybody and to all the sides and all sections.

ఎటువైపు నుంచైనా కానీయండి, పర్సనల్ ఎలిగేషన్స్ వచ్చాయి, మీ ఒపీనియన్ మీరు చెప్పారు. దేవేందర్ గౌడ్ గారూ, I have already told you. Let us not get into social aspect. పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్ మీద మీరు చెప్పిన దానిని క్లోజ్ చేసి సబ్జక్ట్‌కు రండి. ఈ విధంగా చేయడం ప్రాపర్ కాదు. Nobody can take advantage of a situation.

శ్రీ ఎన్.కిరణ్ కుమార్ రెడ్డి : సర్, డిబేట్ సందర్భంలో రామకృష్ణా రెడ్డి గారు ఏమన్నారండి ? మైక్ లేనపుడు ★★వుందని అన్నారు. వుంటే వుందని అనాలి, లేకపోతే లేదు, మీరు ఎంక్వైరీ చేసుకోండని చెప్పమనండి. What did Devender Goud Garu talk? ఆయన సోషల్ జస్టిస్ గురించి తాను బి.సి. నని ఎందుకు చెప్పడం ? ★★ ' అని మాట్లాడారు. ఇది వారి కల్చర్. ఒక తోటి శాసన సభ్యుడిని గురించి ఇట్లా మాట్లాడడం మంచిదేనా? Let him apologize first and then talk. ఆయన హోమ్ మినిస్టర్‌గా 5 సంవత్సరాలు వున్నారు. ఒక శాసన సభ్యుడిని గురించి ఇంత దారుణంగా మాట్లాడారు కదా, అటువంటివి ఏమైనా వుంటే వారు కేసు ఎందుకు పెట్టలేదు ?

(Interruptions from Telugu Desam Party members)

MR.SPEAKER: Devender Goud Garu, please leave it there.[§]

( తెలుగుదేశం సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

దేవేందర్ రెడ్డి గారూ, ప్లీజ్ రెస్పాండ్, Let me set the record straight.

శ్రీ టి.దేవేందర్ గౌడ్ : అధ్యక్షా, అదే విధంగా హుడాతోపాటుగా ఎ.పి.ఐ.ఐ.సి. కూడా ల్యాండ్ అక్విజిషన్ చేసిన సందర్భంలో

( ట్రెజరీ బెంచెస్ నుంచి అంతరాయం )

MR.SPEAKER: Let me set the record straight. Certain sentiments have come. Whatever you wanted to express, you have expressed. But in the process there were certain personal issues that came up and certain allegations also came up. That should not be the intention of anyone. Please get into the subject. We will leave it there. I don't want to convert it into a different debate.

శ్రీ టి.దేవేందర్ గౌడ్ : స్పీకర్ సర్, మిమ్మల్ని ఇబ్బంది పెట్టాలని నా ఉద్దేశ్యం కాదు. డిబేట్ చాలా ఫెయిర్‌గా జరగాలని నా ఉద్దేశ్యం . ఈ రోజు మేము మాట్లాడిన కోర్స్ ఆఫ్ డిస్కషన్‌లో మేము మాట్లాడిన విషయాలు, వారు మాట్లాడిన విషయాలూ రికార్డులలో వున్నాయి. అన్‌పార్లమెంటరీగా ఏమైనా వుంటే తొలగించండి. ఎవరినీ ఇబ్బంది పెట్టాలనేది నా ఇంటెన్షన్ కాదు. డిబేట్‌లో వారు కావాలని పర్సనల్ విషయాలను తీసుకొచ్చి పెట్టారు. ఒక వైపున ప్రజలు చస్తున్నారు. వారి సమస్యలను గురించి పట్టించుకోకుండా ఇక్కడ పేర్లు పెట్టి నీది ఎంత, నాది ఎంత అనే విషయాలు తెచ్చారు.

( ట్రెజరీ బెంచెస్ నుంచి తీవ్ర అంతరాయం )

MR.SPEAKER: I will examine it. Repeatedly I have been making an appeal.

( అంతరాయం )

రామకృష్ణా రెడ్డి గారికీ, దేవేందర్ గౌడ్ గారికీ అప్పీల్ చేస్తున్నాను, సబ్జెక్ట్ తప్పించి, ఎలిగేషన్స్ ఏమైతే చేసారో, దాని పైన అటు వైపున కాని, ఇటు వైపున కాని ......

( తిరిగి అంతరాయం )

I am only trying to set the record straight.
మ. 100

మిస్టర్ స్పీకర్: అక్కడ వారు వాడినా, యిక్కడ వీరు వాడినా , పర్సనల్ ఎలిగేషన్స్ వచ్చినప్పుడు , మరలా ఆవేశంగా ఎమోషనల్‌గా యట్ టైమ్స్ జరిగిపోతూ వుంటుంది. పర్సనల్ ఎలిగేషన్స్ వచ్చినప్పుడు , ఎవరిపై పర్సనల్ ఎలిగేషన్స్ చేశారో ఆ సభ్యునికి అవకాశం యిస్తారు. ఎమోషనల్‌గా కావచ్చు, కోపంగా కావచ్చు, వ్యక్తిగతంగా కావచ్చు ఎలిగేషన్స్ వచ్చాయి. సమయం యిచ్చినప్పుడు ఆ సమయాన్ని ఉపయోగించుకొని, ఆవేశంగా, ఎమోషనల్‌గా మాట్లాడినందుకు తమ విచారం వ్యక్తం చేస్తారు. అటువైపు, యిటువైపు వారు చెప్పారు. If you don't relent, then definitely I will go through the record and set it straight. This was an opportunity given. ఎందుకంటే ఒకటి రెండుసార్లు అవకాశం వచ్చినప్పుడు అందరూ ఈ విధమైన వాతావరణం రాకుండా వుండడం కోసం సహకరించాలి. రెండవది I

have been telling that this is not the occasion. సోషల్ జస్టిస్ పైన చర్చ వచ్చినప్పుడు మాట్లాడవచ్చు. ఈ యిస్యూ వచ్చినప్పుడు అటు ఆయన, యిటు ఈయన పర్సనల్ ఎలిగేషన్స్ రెయిజ్ చేయడం వల్ల unnecessarily we are shifting away from the main subject. I leave it to the wisdom of the member. After this I will verify the record and set it straight.

శ్రీ టి. దేవేందర్ గౌడ్: రెండవ ప్రధానమైన ఏజన్సీ .....

శ్రీ చల్లా రామకృష్ణా రెడ్డి: అధ్యక్షా,

( తనకు మాట్లాడడానికి అవకాశం యివ్వవలసిందిగా కోరుతూ శ్రీ చల్లా రామకృష్ణారెడ్డి తన సీటు వదిలి ముందుకు వచ్చారు )

MR. SPEAKER: This is the last opportunity given to express your views Ramakrishna Reddy Garu.

శ్రీ చల్లా రామకృష్ణా రెడ్డి: అధ్యక్షా, వారి రన్నింగ్ కామెంటరీలు వద్దు . అధ్యక్షా, ఆయనేమో ' మాదంతా దైవ పాలన జరిగింది. ఇప్పుడు దయ్యం పాలన జరిగింది' అని ఆ కామన్‌సెన్స్‌తో యింకొకటి మాట్లాడారు. వారు దైవాంశ సంభూతులని మాకు తెలుసు. నాది ఒకటే పాయింట్. ఇతరత్రా డీవియేట్ అయ్యే పరిస్థితిలో లేను. ఆవేశంలో లేను. నేను స్టడీ మైండ్‌తో మాట్లాడుతున్నాను. ఆయన అన్నది ఏమిటి? అది అన్‌పార్లమెంటరీ మాట అవునా, కాదా? నేను అన్‌పార్లమెంటరీ మాట మాట్లాడితే నేను సభ ముందు, స్పీకర్ గారి ముందు తల వంచుకోవడానికి సిద్ధంగా వున్నాను. ఆయన అన్‌పార్లమెంటరీగా ఒక పర్సన్‌ను, ఒక పర్సనాలిటీని ఒక మాట అన్నాడు. మాది యింత పెద్ద జమీందారీ అని అన్నారు. మాదీ రెడ్డి రాజుల వంశం .

MR. SPEAKER: Leave it there.

శ్రీ చల్లా రామకృష్ణారెడ్డి: ఆయన నాకు క్షమాపణ చెప్పి తీరాలి.

MR. SPEAKER: I will go through the records and set it straight. Now no more on this. I will set it straight. ప్రతి ఒక్కరు పెద్ద వారే. ఇక్కడ వున్న వారందరు పెద్ద వారు. Now leave it here. దయచేసి కూర్చోండి.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, ఒక నిముషం అవకాశం యివ్వండి.

మిస్టర్ స్పీకర్: ఇందులో మీ యింటర్‌వెన్షన్ ఏమి వుంది? I will verify the record and set it straight.

శ్రీ నోముల నర్సింహయ్య: మీ యింటర్‌వెన్షన్ నడుస్తే నా యింటర్‌వెన్షన్ అవసరం లేదు. అదేకదా నా బాధ .

శ్రీ చల్లా రామకృష్ణారెడ్డి అధ్యక్షా,.............

శ్రీ టి. దేవేందర్ గౌడ్: అధ్యక్షా మరొక ఏజన్సీ ఎపిఐఐసి 5500 ఎకరాలు యాక్విజిషన్ చేశారు. అయ్యా, నువ్వు రెడ్డి రాజువు. సామాన్య కుటుంబం నుండి వచ్చిన వ్యక్తిని నేను. మా జీవితమంతా మీకు సలాములు కొట్టి వచ్చాము రామకృష్ణా రెడ్డిగారూ. హౌస్ నుండి పంపించినా సరే, నా మీద చేసిన ఫాల్స్ ఎలిగేషన్‌కు నేను జవాబు చెప్పాను. అధ్యక్షా, నేను ఖచ్చితంగా చెప్పదలచుకున్నాను. Even if you send me from this House, I am prepared for that. సోషల్‌గా మమ్మల్ని ఏమి అన్నా నేను వొదిలిపెట్టే పరిస్థితి లేదు. ఎట్టి పరిస్థితుల్లో, నా బొందిలో ప్రాణం వున్నంతసేపు మీకు తలవంచి బ్రతుకుతాము అనుకోవడం పొరబాటు. అది జరిగేపని కాదు.

MR. SPEAKER: It is not proper. బాధ్యతగల సీనియర్ మెంబర్స్ కూర్చొని this is not proper. Nothing of these will go on record. Please take your seat.

( ఇంటరప్షన్స్ )

ఎటువైపు వెడుతున్నారు? ఇటు వైపు, అటువైపు ఇదంతా ఏమిటి? Where are you leading? Where are you heading? Is this the way? All are responsible members.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, అసలు సమస్యను పక్కకు పెట్టి , ఎంతో ప్రాధాన్యత గల సమస్యను .....

( మీకూ అదే కావాలి కదా అంటూ టిడిపి సభ్యుల నుండి కామెంట్ )

( అధికార పార్టీ సభ్యుల నుండి యింటరప్షన్స్ )

మీకు ఏమి కావాలో కనబడుతూనే వుంది. సర్, నేను ఏమి మాట్లాడాను? వారి నుండి వస్తున్న రన్నింగ్ కామెంటరీ ఏమిటి? శాసనసభ సమావేశాల ప్రారంభం నుండి కూడా ఔటర్ రింగ్ రోడ్ ఎలైన్‌మెంట్‌లో కాని, ల్యాండ్ యాక్విజిషన్‌లో గాని, భూములు తీసుకున్న వారికి అన్యాయం జరిగిందనేది గాని, ఎలైన్‌మెంట్‌ను డిఫరెంట్ వే లో ఎవరికో సూటబుల్‌గా వుండే విధంగా .....

( ' ఎస్ యు ఆర్ కమింగ్ టు ది పాయింట్' అంటూ డాక్టర్ యన్. జనార్ధనరెడ్డి నుండి కామెంట్ )

MR. SPEAKER: Janardana Reddy Garu, what is your intention? లెజిస్లేటివ్ ఎఫైర్స్ మంత్రిగారు హౌస్‌ను ఆర్డర్‌లోకి తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నారు. What is this? Janardana Reddy Garu, it is not proper.

డాక్టర్ యన్. జనార్ధనరెడ్డి: నేను ఏమన్నాను? కరెక్టుగానే అన్నాను.

మిస్టర్ స్పీకర్: మీకు, రోశయ్య గారికి మధ్య కొన్ని ఎట్రాక్షన్స్ వున్నాయి. కానీ యిప్పుడు కాదు. It is not proper.

శ్రీ కె. రోశయ్య: ఇది పద్ధతి కాదనే వుద్దేశంతో సర్దుబాటు చేయడానికి ప్రయత్నిస్తూ వుంటే ఈ విధంగా రన్నింగ్ కామెంటరీ చేస్తూ వుంటే ఎలా? ఇది పద్ధతి కాదు. నేను ఒకటే మనవి చేస్తున్నాను. మామూలుగా నాకు కొంచెం వినబడడం లేదు. వారు అన్నది కూడా ఎదురుగా వున్నాను కాబట్టి విన్నాను. విన్నది కరెక్టు అని నేను అనుకోవడం లేదు. దేవేందర్ గౌడ్ గారికి ఒక సజెషన్. రామకృష్ణారెడ్డి గారు చేసిన కామెంట్, వారిని గురించి నేను పర్సనల్‌గా మళ్లా, మళ్లా చెబుతున్నాను. నేను స్ట్రెయిట్‌గా వున్నది వున్నట్లు చెప్పడానికి, సర్దుబాటు చేయడానికి, సభ నడవడానికి, సమస్యను చర్చించడానికి దోహదపడేఆలోచన తప్ప మరొకటి కాదు. వారేమి అన్నారో సరిగా వినలేదు. పర్సనల్‌గా వారు ఒక మాట అన్నారు. దీనికి యింత రభస అవసరం లేదు. దేవేందర్ గౌడ్ గారు లేచి ' నేను పర్సనల్‌గా నిన్ను వుద్దేశించి అన్న మాట, మీరు ఏదో అంటే నేను ఉద్రేక పడి అన్నాను' అనే మాట అంటే సమస్య ముగిసిపోతుంది. సాఫీగా చర్చ జరగడానికి వీలు వుంటుంది. దేవేందర్ గౌడ్ గారూ, మరీ మరీ చెబుతున్నాను. మీరు మాట్లాడే మాటల్లో ఇప్పుడైనా సరే, మీ యిద్దరి మధ్య వచ్చిన సంవాదం వొదిలిపెట్టి, కులాలు , వర్గాలు ....

( ' వారు ఏమి మాట్లాడుతున్నారు?' అంటూ టిడిపి సభ్యుల నుండి కామెంట్ )

వారు మాట్లాడినా, నేను మాట్లాడినా, ఎవరు మాట్లాడినా అది సవ్యమైన మాట కాదు. కులాల అంతరాలు తీసుకురావడం మంచిది కాదు. వారి క్వాలిఫికేషన్ గురించి, వారి సేవ గురించి, తరతరాలుగా వున్న వ్యవసాయ కుటుంబం గురించి, తండ్రి గురించి చెప్పడంలో తప్పు లేదు. కానీ కులాల వ్యవహారం తీసుకువచ్చి మాట్లాడడం బాగా లేదు. దయచేసి మీరు గుర్తు పెట్టుకోండి. చెడు వుద్దేశంతో అన్నా, లేకపోయినా ★★ అన్నారు.

మ. 1.10

జానారెడ్డి గారు వ్యాపారం చేసుకోవచ్చా, దివాకరరెడ్డి గారు వ్యాపారం చేసుకోవచ్చా, రాజశేఖరరెడ్డి గారు వ్యాపారం చేసుకోవచ్చా అనడం న్యాయమేనా. నేను సరిగా వినలేదు. మీరు వ్యాపారం చేయవచ్చు. ఈ ముగ్గురిలో ఎవరైనా మిమ్మల్ని అన్నారా. చర్చలో మీకు రామకృష్ణారెడ్డికి మధ్య ప్రతి వాదం వచ్చి అఫెండై రామకృష్ణారెడ్డి గారు పదే పదే నేనేమి అనలేదు అన్నారు. మీరే ఆలోచించండి. నేను విత్‌డ్రా చేసుకొంటాను అంటే సరిపోతుంది. దానికి తోడుగా మరో ముగ్గురి పేర్లు చెప్పారు. మీరు నా పేరు చెప్పాల్సింది. ఎందుకంటే నేను వ్యాపార కుటుంబం నుండి వచ్చాను. నున్ను వదిలిపెట్టేశారు.

(అంతరాయం )

బలరామకృష్ణమూర్తి గారు నేనీమధ్య మారడం కాదు. నీవు మారడం మంచిది. వ్యాపారాలు చేసుకోవడం కానీ, ఎవరికి ఉన్న వ్యాపకాలు వారికి ఉన్నాయి. ఎవరూ కాదనడం లేదు. ఇప్పుడు కూడా దేవేందర్ గౌడ్ గారు ఆ హీటెడ్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ వర్డ్స్‌లో వీరందర్ని కూడా కలిపారు. అలా కలపాల్సిన పని లేదు.

డా. ఎన్. జనార్ధనరెడ్డి :- ఏమన్నారు.

శ్రీ కె. రోశయ్య :- ఏమన్నారా. నీకు వినపడలేదా. దేవేందర్‌గౌడ్ గారు అన్నది నాకు ఇక్కడకు వినిపించింది. బహుశా ప్రక్కనే కూర్చొన జనార్ధనరెడ్డి గార్కి వినిపించలేదేమో. దేవేందర్‌గౌడ్ గారు సభను సవ్యంగా నడిపించుకొందాము. మీ ఆవేదన అర్ధమౌతోంది. అక్కడ ఉన్న ప్రజలకు ఇబ్బంది కలుగుతోంది,

దాన్ని సరిదిద్దాలన్న సదుద్దేశ్యంతో చర్చ చేసుకొని ఏదైనా మార్గ మెతుకుదాము అని మీరు అనుకొన్నప్పుడు మీరు ఈ పట్టుదలకు పోకుండా వ్యవహరించండి. మీరు ఉపయోగించిన పదం గౌరవ ప్రదమైన పదమైన పదం కాదు. మంచిమాట కాదు. ఖచ్చితంగా ఒక వ్యక్తి గురించి నేను ఆ మాటను రిపీట్ చేయడం మంచిది కాదు. ఇష్టం లేదు. ఆ మాటలు గౌరవ ప్రదంగా ఉండవు. రికార్డులు స్ట్రెయిట్ చేయడం కాకుండా, మీరు ఎంతో అనుభవం కలవారు. మీరు అన్న పదాన్ని మీరే సరిచేసుకొని, 'ఆ పదాన్ని విత్‌డ్రా చేసుకొంటున్నాను, ఆవేశంలో అన్నాను' అనడం ఒకటి. మధ్యలో వారి వారి పేర్లను తీసుకురావడం ఏ మాత్రం సముచితం కాదు. దయచేసి ఆలోచించండి. సభను నడుపుకొని, చర్చను ఫలవంతంగా చేసుకోడానికి ప్రయత్నం చేయాలి. సమస్య పరిష్కారం కావాలంటే అందరం సంయమనం పాటిద్దామని మనవి చేస్తున్నాను.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి :- అధ్యక్షా, గడచిన 28 సంవత్సరాలుగా నేను శాసనసభలోనూ, పార్లమెంట్‌లోనూ ఉన్నాను. ఇంత వరకు ఏ ఒక్క సభ్యుడు, మరొక సభ్యుని ఇంత పర్సనల్‌గా డేరొగేటరీగా, ఈ రోజుదేవేందర్‌గౌడ్ గారు మాట్లాడిన పద్ధతిలో మాట్లాడడం నేను నా జీవితంలో చూడలేదు. I stand by it, ఎట్లా జరిగిందన్న విషయానికి వస్తే in the course of..... దేవేందర్ గౌడ్ గారు మాట్లాడినప్పుడు, అంతకు ముందు రిపిటీషన్ గురించి మాట్లాడారు రామకృష్ణారెడ్డి గారు. దాని తరువాత ★★ అనే అర్థం వచ్చేట్లు మాట్లాడారు. ఆయనకు కోపం వచ్చింది. మా తండ్రులకు, తాతలు వ్యవసాయ కుటుంబం నుండి పుట్టాము అని చెప్పారు. మాకు ఆస్థులు ఉండకూడదా అని చెప్పారు. అంత వరకు బాగానే ఉంది. అంతవరకు అయితే ఫర్వాలేదు. దాని తరువాత అన్‌పార్లమెంటరీ ల్యాంగ్వేజ్‌ని వాడారు. అవతల సభ్యుణ్ణి పట్టుకొని ★★ ఒక సభ్యుని ఇంకో సభ్యుడు ఇంత నిండు సభలో మాట్లాడడం, ఇది చాలా పర్సనల్‌గా డీరోగేటరీగా ఉంటుంది. ఎప్పుడైనా పొరపాటు జరగవచ్చు. ఆయన హర్ట్ మాట్లాడవచ్చు. పార్లమెంట్‌లో జవహర్‌లాల్ నెహ్రూ లాంటి వారు కూడా పొరపాటు చేసినప్పుడు, పార్లమెంట్‌లో వెంటనే విత్‌డ్రా చేసుకోవడం లో ఏమి ఇబ్బంది పడలేదు. నేను కూడా ఈ సభలో ఎప్పుడైనా పొరపాటుగా మాట్లాడితే అవతల వ్యక్తి హర్ట్ అయితే I very magnanimously withdrew or apologized. ఇంత అన్యాయమైన మాట పర్సనల్‌గా వాడిన తరువాత, మళ్లీ మీరు చెప్పుకోడానికి అవకాశం ఇస్తే, నేను ఉప్పు, కారం తినలేదా అని ఆయన మాట్లాడుతున్నారు. ఈ హౌజ్‌లో ఉప్పు, కారం తినని వారు ఎవరైనా ఉన్నారా అని నేను అడుగుతున్నాను. ఉప్పు కారం తిన్నాం కదా అని ఇష్టం వచ్చినట్లు మాట్లాడతామా? ఆయన పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్స్ ఎంత వరకు వెళ్లాయంటే, కులాన్ని అడ్డం పెట్టుకొని ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం. ఒక సోషల్ ల్యాంగ్వేజ్‌ని తీసుకు వచ్చి, ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం చాలా చాలా తప్పు. I am really dazed. ఇంత అన్యాయమైన డిస్కషన్ ఈ హౌజ్‌లో నా కళ్ల ముందు జరుగుతుంటే, నా చెవులతో వింటుంటే I feel that this is a black day in democracy. ఒక హౌజ్‌లో ఒక గౌరవ సభ్యుని ఇంత అన్యాయంగా ఎవరైనా మామూలుగా మాట్లాడితే అర్థం చేసుకోవచ్చు. గతంలో దేవేందర్‌గౌడ్ గారు హోం శాఖ మంత్రిగా పనిచేసినప్పుడు రామకృష్ణారెడ్డి గారు మాతో అపోజిషన్‌లో ఉన్నారు. వారి పరిపాలనలో, రామకృష్ణారెడ్డి గారు తప్పు చేస్తే, ★★ was that Government so inefficient to take action? అంత చేతులు ముడుచుకొని ఉందా గవర్నమెంట్ ఆ రోజు రామకృష్ణారెడ్డి గారిపై యాక్షన్ తీసుకోడానికి అన్ని అవకాశాలు ఉంటే ఎందుకు వాడుకోలేదు. ఇది చాలా తప్పు . I urge upon Devender Goud Garu for heaven's sake and in the best interests of democracy-- దయచేసి మీరన్న మాటలను విత్‌డ్రా చేసుకోండి. గౌరవసభ్యుడు బాధ పడితే అపాలజీ చెప్పండి. ఏమాత్రం తప్పు లేదు. ఆ విధంగా చెపితే మీ గౌరవం ఇనుమడిస్తుంది. దయచేసి ఆలోచించండి. హుందాగా ఉంటుంది. ఉప్పు కారం తినలేదా అని మూడు, నాలుగు సార్లు అనడం, సోషల్ ల్యాంగ్వేజ్ ఉపయోగించడం

చాలా తప్పు. నేను చాలా సార్లు చెపుతుంటాను. 'దేవేందర్ గౌడ్ గారు you are a very sweet talker అంటుంటాను. అంతబాగా మాట్లాడతారు. బయట మాట్లాడేటప్పుడు ఎంతో బాగా మాట్లాడతారు. You are a sweet talker అని I complimented him. కానీ నేడు ఇది పద్ధతిగా లేదు. దేవేందర్ గౌడ్ గారు మీరు వింటానంటే నేను ఒక మాట చెపుతాను. I urge upon Devender Goud Garu. ఇటువంటి మాటలు అసెంబ్లీలో మాట్లాడిన తరువాత, అసెంబ్లీ మర్యాదలు, మన మర్యాదలు నిలుపుకోవాలంటే please withdraw దీనికి రిగ్రెట్స్ చెపితే తప్పు లేదు. అపాలజీ చెపితే తప్పు లేదు. please.

MR. SPEAKER: As the Leader of the House, Hon'ble Chief Minister has made an appeal. In the larger interests, you have to react.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు (కుప్పం) :- అధ్యక్షా, దేవేందర్ గౌడ్ గారు మొదటి నుండి చాలా ఫ్యాక్ట్స్ మాట్లాడుతూ, ఎక్కడా ఎవర్ని పర్సనల్‌గా అబ్యూజ్‌చేయడం గానీ, అలిగేషన్స్ చాలా ఉన్నా ఎవరిపైనా వ్యక్తిగతంగా ఆరోపణలు చేయకుండా, మా దగ్గర కూడా డాక్యుమెంటరీ ఎవిడెన్స్‌లు ఉన్నా, రంగారెడ్డి జిల్లాలో ప్రజా సమస్య ఉందని, దాన్ని పరిష్కరించాలని గవర్నమెంట్‌ని all the way request చేస్తూ అనేకసార్లు అప్పీల్ చేశారు.

మ. 1.20

అప్పీల్ చేసినప్పుడు ఆయన చెపుతూ ఉంటే ఇమ్మీడియట్‌గా రోశయ్య గారు అయితే కన్వీనియంట్‌గా కొంత వరకూ విన్నామంటున్నారు. ముఖ్యమంత్రి గారయితే మొత్తం విన్నామని చెబుతున్నారు. అక్కడ నుంచి తక్కుగూడ ★★ అన్నారు. మీరు విని , మీరు కూడా రెఫర్ చేశారు. రెండవది హోం మినిష్టరు గారు అనడం. ★★ రికార్డులో ఉంది. మైకు లేకపోతే రికార్డులో రాశారు. మీరు కూడా రెఫర్ చేశారు. ఈ రెండు విషయాలూ ముఖ్యమంత్రి గారు విన్నారు. నేచురల్‌గా ఒక సభ్యునికి బాధ కలిగినప్పుడు వారు తిరిగి మాట్లాడతారు. అందుకే వారు మీరు ★★ చేస్తున్నారు అనే విధంగా మాట్లాడారు . ముఖ్య మంత్రి గారు అంటున్నారు. ఒక ఆనరబుల్ మెంబర్ తప్పు చేశారని చెప్పి లీడర్ ఆఫ్‌ది హౌస్ అన్నారు. లేచి మాట్లాడమని అన్నారు. మీరు , మేము అందరం చూస్తున్నాము. ప్రెస్ వారు చూస్తున్నారు. వారు లేవండి, లేవండి మీరు చెప్పండి అని రెచ్చగొట్టే పరిస్థితి తెస్తే ఏం చెప్పాలో అర్థం కావడం లేదు.

మీరు దీనిని క్లియర్‌గా అర్థం చేసుకోవాలి. అదే విధంగా మీరు చెప్పారు. హౌస్‌లో నేను రికార్డులు చూస్తాను, చూసిన తర్వాత ఏదైనా సరే అన్‌పార్లమెంటరీగా ఉన్నా, డెరిగేటరీ ఉన్నా నేను ఎక్స్‌పంజ్ చేస్తానని పదేపదే చెబితే ఊరుకున్నాము. ముఖ్యమంత్రి గారు తర్వాత లేచి చీఫ్ విప్‌ని , వాళ్ల సభ్యులను వెనుక వేసుకునే పరిస్థితి వస్తే ఈ హౌస్ ఎక్కడకు వెడుతున్నదో దయచేసి ఒకసారి చూడండి.

మీరు ఒక మాట చెప్పారు. మిరు రికార్డ్స్ చూస్తామన్నారు. దీనిని స్ట్రైటెన్ చేస్తామని అన్నారు. అంతటితో వదలి పెట్టండి అన్నారు. అంతటితో వదలి పెట్టి ముందుకు పోకుండా ఇంకా రెచ్చగొట్టే విధంగా మాట్లాడినప్పుడు ఈ చర్చ వచ్చింది అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్ : హౌస్‌లో కొన్ని రికార్డ్స్ రిమార్క్స్ వచ్చినప్పుడు దానిపైన ముఖ్యమంత్రి గారు మాట్లాడటానికి అవకాశం లీడర్ ఆఫ్‌ది హౌస్‌కు వస్తుంది.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, మీ మీద మాకు గౌరవం ఉంది. మీరు చెప్పారు. మీరు స్పష్టంగా రికార్డులు చూస్తామని చెప్పారు. దానిని స్ట్రైటెన్ చేస్తామన్నారు. మేము మీ మీద గౌరవం పెట్టాము. వారు కూడా గౌరవం పెట్టాలి కదా? అలా పెట్టకుండా ముఖ్యమంత్రి గారు లేచి ఆ విధంగా చెప్పారు. మనం ఇదే హౌస్‌లో ఉన్నప్పుడు, ఇంకా ఎక్కువగా తిట్టిన సందర్భాలు కూడా ఉన్నాయి. గతంలో దూషణలు చేసినవి ఉన్నాయి ఈ అసెంబ్లీలో. ఆ విధంగా మాట్లాడినప్పుడు బాధపడకుండా ఈ విధంగా చేయడం కరెక్టు కాదు. మాట్లాడిన దానిని ఇంత ఇష్యూ చేయడం ఏమిటి అధ్యక్షా?

MR.SPEAKER: Chief Minister has made an appeal.

SRI N.CHANDRABABU NAIDU: I am also appealing, Sir. మీరు ఒక మాట చెప్పారు. మీ లెవెల్‌లో ఉంది. మీరు వెరిఫై చేస్తానని అన్నారు. మీరు ముందే చెప్పారు. అన్‌పార్లమెంటరీ ఉంటే చూసి దానిని స్ట్రైటెన్ చేస్తానని అన్నారు. ఆ విధంగా చేయడం మంచిది అధ్యక్షా.

MR.SPEAKER: I only hope and pray that good sense will prevail. అంతకు తప్ప ఇంక ఏమీ చేసేది లేదు. సలహా ఇస్తాను అన్నారు. కరెక్టుకాదు.

శ్రీ కె.రోశయ్య : అధ్యక్షా, గౌరవ సభ్యులందరూ కూడా రెస్పాండ్ అయ్యారు. సభా ప్రతిపక్ష నాయకులు గారు వారు మాట్లాడటం జరిగింది. వారు ఏదైనా మాట్లాడుతారనుకున్నాను. మాట్లాడటానికి వారికి సంపూర్ణమైన హక్కు ఉంది. వారి తరపునా మాట్లాడవచ్చు. లేదా దేవేందర్ గౌడ్ గారి తరపునా మాట్లాడవచ్చు. తప్పు లేదు. వారు దీనిని రాద్ధాంతం చేయడం మంచిది కాదు అంటున్నారు. మేము విన్నా వినకపోయినా వారు మాట్లాడ్డినప్పుడు విన్నామని చెప్పాము.

నేను కోరేది ఒకటే అధ్యక్షా, ఇది ఒక చర్చనీయాంశంగా చేస్తున్నారు. అసలు చర్చనీయ అంశం ప్రక్కకు పోతోంది అన్నారు. హౌస్‌ను ఇమీడియట్‌గా నిలుపుదల చేసి మీరు రికార్డులు చూడండి. 10 నిమిషాలు వేచి చూడండి. ఇది డెరగేటరీనా కాదా అని మీరు చెప్పండి. మీ తీర్పు విన్న తర్వాత వారి ప్రసంగాన్ని కొనసాగించ మనండి.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, ఒకటయితే నిజం . ఈ వర్షాకాలం సమావేశాలలో ప్రజల సమస్యలు చర్చకు వస్తాయి అనుకుంటే, అవి చర్చించకుండా, వ్యక్తి గత దూషణలకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నారు. ఇది బాధాకరం, పార్లమెంటేరియన్ విధానానికి ఇది ఒక కళంకం లాంటిది. నా అభిప్రాయం ప్రకారం . ఒకటి సార్, తమరు రెండు సార్లు గౌరవ సభ్యులకు అవకాశం ఇచ్చారు. రామకృష్ణా రెడ్డి గారు దేవేంద్ర గౌడ్ గారి గురించి ఏమి మాట్లాడినా, దేవేందర్ గౌడ్ గారు రామకృష్ణా రెడ్డి గురించి ఏమి మాట్లాడినా సరే 2– 3 సార్లు అవకాశం ఇచ్చారు. ఇచ్చినా వాళ్లు మాట్లాడేది వాళ్లు మాట్లాడారు. తర్వాత మళ్లీ తమరు ఒక మాట చెప్పారు. నేను రికార్డులు చూసి సరి చేస్తానని అన్నారు. మేము ఇంటర్విన్ కావలసిన ఈఅవసరం

లేదని అనుకున్నాము. ఆ విధంగా మీరు సరి చేస్తారని అనుకున్నాము. ఒకటైతే నిజం సార్. ఎటు వైపు నుంచి దూషణలు, పొగడ్తలు ఇక్కడ ఉండ కూడదు. అందుకు వీలు లేదు. ఒక వేళ ఉన్నా అన్ని రకాలుగా దురదృష్టం సభను వాయిదా వేసి రికార్డులు పరిశీలన చేసి రాజులు, రెడ్డి రాజులు ఎవరు ఇంక రాజులు ఎవరు? ఆ రోజులు పోయాయనే చెప్పాలి. ఈ రోజు రాజకీయంగా ఉన్నటువంటి అభాగ్యులు, నిర్వాసితులు అందరి గురించి చర్చలలో ఏమి చెప్పలేదు. అది ప్రధానంగా చెప్పాలా లేదా? అది అప్రధానమా సార్? ఇప్పుడు అసలు సమస్యలను ప్రక్కకు తప్పించుకునే విధంగా పోయే పరిస్థితి ఉంది తప్ప మరోటి కాదు. ఒక వైపు మీరు చెప్పారు. మీరు చెప్పింది మేము ఒబే చేశాము. చేసిన తర్వాత ఇదేమిటండీ? మేమడిగేది ఏమిటంటే ఇప్పుడు రాజులు లేరు, రెడ్డి రాజులు లేరు. మనం ఆ కాలంలో లేము. ఈ రోజం ఏదైనా మాట్లాడినా మనం ప్రజాస్వామ్య క్రమంలో ఉన్నాము. ఇందులో ఎవరూ, ఏ రకమైనటువంటి రాజులు కారు. ఆ రాజులను తరిమి కొట్టింది. తెలంగాణా సాయుధ పోరాట సమితి . 4 వేల మందిని బలిదానం చేసి ఈ రాజులను తరిమి ఖతం చేసింది. ఆ రోజులను మరచి పోయి ఇంకా, ' బాంచను దొర, నీ కాలు మొక్కుతా ' అనే బ్రతుకు ఇప్పుడు ఎవరు బ్రతుకుతున్నారు?

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, నేను తమ అనుమతి తీసుకుని మాట్లాడాను. నర్సింహయ్య గారు కూడా మీ అనుమతి తీసుకుని మాట్లాడటానికి సంపూర్ణమైన స్వేచ్ఛ వారికి ఉంది. నేను అడ్డగించడం లేదు. కానీ నేను ఏమి చెప్పాను, ఇదంతా రిపీట్ చేయడం, పదే పదే అనుకోవడం మంచిది కాదన్న ఉద్దేశ్యంతో, నేను సంపూర్ణంగా వినలేదు అన్నాను. దానిని కూడా నేను సీరియస్‌గా తీసుకోవడం లేదు. హ్యూమరస్‌గా తీసుకుంటాను. నర్సింహయ్య గారు ఇప్పుడు సభను ఆపుచేసి రమ్మని చెప్పడం ఏమిటండీ ఇది అంటున్నారు. అది మీ అభిప్రాయం. మీ అభిప్రాయం మీది , నా అభిప్రాయం నాది. నా అభిప్రాయం నాకు ఉండ కూడదా? నేను కోర కూడదా? దానికి కూడా అభ్యంతరమా?

ఇప్పుడు దేవేంద్ర గౌడ్ అన్నటువంటి మాటలను రికార్డు నుంచి తీసి చదివి వినిపిస్తాను. ' ఈ రాష్ట్రంలో మేము పౌరులం కాదా? ఎవరు కాదన్నారు? ఎవరూ అనరు. తప్పు . ఇలా ఎవరూ అనరు. జ్ఞానం కలిగిన వాళ్లు ఎవరూ అనరు. మాకు ఆస్తులు ఉండ కూడదా ? చెప్పమనండి. దాని వరకూ ఏ విధమైన తప్పూ లేదు. రామకృష్ణా రెడ్డి గారిని చెప్పమనండి. ఇది మోస్ట్ అప్రాప్రియేషన్. ★★ ఏమను కుంటున్నారు? ఏమి చేసి సంపాదించామన్నారు. ఇది పార్లమెంటరీ సంప్రదాయమా? నర్సింహయ్య గారూ మీరు చెప్పండి? ఇది మంచిదా ఏమిటి? దీనిని మీరు సపోర్టు చేస్తారా? ఇది విత్‌డ్రా చేయమని అడిగితే తప్పా? అది భాష, నర్సింహయ్య గారూ, మీలాటి గౌరవ నీయులు కూడా ఇలాంటి పదాలను గురించి చూస్తారని, చూడాలని చెప్పాను. రికార్డులు చూస్తామని అంటే, అలా కాకుండా చర్చను ప్రక్కకు పట్టించాలని చేస్తున్నారంటే, చర్చను ప్రక్కదోవ ఎవరు పట్టిస్తున్నారండీ? చర్చ కావాలను కుంటే ఇలాంటి పదాలు ఉపయోగించరు. అక్కర లేదు అనుకుంటే చర్చ పేరుతో ఏదో ఒకటి అని , మాట్లాడి, ఈ సమావేశాన్ని అర్థాంతరంగా ముగించాలని అనుకుని వారు మాట్లాడుతున్నారు. దయచేసి వారు మాటలను చదవండి, చూడండి అంటే తప్పా?

MR.SPEAKER: The records are very clear. ఇప్పుడు నేను ఇక్కడ ఎటు వైపు నుంచి పొరపాటు అయినా, అటువైపు నుంచి అయినా, ఇటువైపు నుంచి పొరపాటు జరిగిందా అని చెప్పలేదు. నేను ఇది రిపీట్ అవకూడదని చెప్పాను. ఆ వైపు నుంచి గాని, ఈ వైపు నుంచి గానీ I have been

repeatedly saying... చేయండని వారికి అవకాశం ఇచ్చాను. వారు మాట్లాడారు. మీరు మాట్లాడేది మీరు మాట్లాడారు. తర్వాత లీడర్ ఆఫ్ ది హౌస్ సి.ఎం గారు కూడా అపీల్ చేశారు. లీడర్ ఆఫ్ అపోజిషన్ వారి వర్షన్ వారు అప్పీల్ చేశారు. After all this-- ఈ విధంగా జరిగిన తర్వాత సభలో రెండు ఇష్యూలు వచ్చాయి. ప్రధానంగా పర్సనల్ ఎలిగేషన్సు చేసినప్పుడు Hon'ble Member has to express his regrets. ఇంత చెప్పినా కూడా if everybody sticks to his own guns, then మంచి సంప్రదాయం కాదు. ఒకసారి మీరు ఆవేశంలో, కోపంతో ఏదైనా చెప్పవచ్చు.

మ.1.30

(అంతరాయం)

మిష్టర్ స్పీకర్: ఈ విధంగా పూర్తిగా డీవియేట్ అయి ఇటువంటి సెన్సిటివ్ ఇస్యూస్ వచ్చినప్పుడు it is the responsibility of the senior leaders of this House to advise the Members. ఇటువంటి passions flair up అయినప్పుడు అడ్వైజ్ మన ప్రక్క మెంబర్సుకు కూడా ఇటువైపు కాని అటువైపు కాని passions flair up అయినప్పుడు..................

(అంతరాయం)

మీరు వినండి సర్. I am just only appealing. వారికి కూడా అవకాశం ఇస్తాను మీరు వినండి. You have to have patience Ramakrishnudu Garu. ఇటువంటి వర్డింగ్స్ కాని ఎక్స్‌ప్రెషన్సు కాని హౌస్‌లో రాకూడదు. I have been repeatedly saying that this House is truly and democratically elected House. దీంట్లో ప్రతి ఒక్క సభ్యుడికి పూర్తి హక్కులు ఉన్నాయి. ప్రతి ఒక్క సభ్యుడు ప్రక్క సభ్యుడిని గౌరవించే బాధ్యత వుంది. It has to be reciprocated from all sides and amongst all the Members. ఇంతసేపు చెప్పిన తరువాత when the Leader of the House has appealed and the Leader of the Opposition has made his remarks, I can only hope and pray that better sense prevails, both the Members will not stick to their guns.

మిష్టర్ స్పీకర్: చంద్రబాబునాయుడుగారు,

(అంతరాయం)

వారు మాట్లాడిన తరువాత I want to make an appeal and I want to speak.

(Interruptions from Sri R. Damodhar Reddy)

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడుఃఅధ్యక్షా, నన్ను మీరు పిల్చారు.

MR. SPEAKER: It is very unfortunate. I am sorry, this is not good.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: ఎట్లా అధ్యక్షా, హౌస్ ఆర్డర్లో లేదు కదా?

(అంతరాయం)

MR. SPEAKER: ఈ విధంగా హౌస్‌ని డీవియేట్ చేయడం it is not good. I have made my efforts. Ultimately, as the custodian of this House, I will set the records straight. The House is adjourned to meet again at 4.00 p.m., today.

(Then the House adjourned at 1.33 p.m., to meet again at 4.00 p.m., today i.e., Wednesday, the 30th August, 2006.)

సభ తిరిగి సాయంత్రం **4.00** గంటలకు ప్రారంభమైనది.

( శ్రీ నాదెండ్ల మనోహర్ అధ్యక్ష స్థానంలో వున్నారు )

CHAIRMAN: To-day we have a lot of business to be transacted, hence I request the Members to kindly cooperate with the Chair. Now, let us take-up the Government Bills.

## ప్రభుత్వ బిల్లు

## 1. 2006, ఆంధ్రప్రదేశ్ గృహనిర్మాణ మండలి (సవరణ) బిల్లు

(ఆమోదించబడినది)

హోం శాఖా మంత్రి (శ్రీ కె. జానారెడ్డి ): అధ్యక్షా, ' ఆంధ్రప్రదేశ్ గృహనిర్మాణ మండలి సవరణ బిల్లు 2006' పరిశీలనలోనికి తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

CHAIRMAN: Motion moved. I request the Minister to explain the salient features of the Bill.

శ్రీ కె. జానారెడ్డి: అధ్యక్షా, హౌసింగ్ బోర్డ్ ఆధ్వర్యంలో మధ్య తరగతి కుటుంబాలకు , పేదలకు గృహనిర్మాణం చేయడం కోసం ఈ సంస్థ 1946లో స్థాపించబడి ఇప్పటివరకు 70 వేల ఇళ్ల నిర్మాణం చేయడం జరిగింది. అయినప్పటికీ పెరుగుతున్న జనాభా, ప్రజల అవసరాలు, మారిన పరిస్థితులు, సాంకేతికంగా, ఆర్థికంగా మారిన పరిస్థితుల్లో ఎక్కువ మందికి ఇళ్లు కట్టడం కోసం , ఎక్కువ ప్రదేశంలో కట్టడానికి ఇప్పుడున్న చట్టానికి సవరణలు తీసుకురావలసిన అవసరం వుంది. ఈ సవరణ చేసినట్లయితే ఇంకా ఎక్కువగా మార్కెట్ నుండి బారో చేయడానికి, లేదా ఎక్కువగా ఇళ్లు నిర్మాణం చేయడానికి అవకాశం వుంటుంది. నేషనల్ హౌసింగ్ పాలసీ ఆధారంగా ఈ సవరణ చేయడం జరుగుతుంది అధ్యక్షా.

శ్రీ పి. కేశవ్ (ఉరవకొండ): అధ్యక్షా, ఈ బిల్లును లాస్ట్‌లో యింట్రడ్యూస్ చేసినా ఫస్ట్ కన్సిడర్ చేస్తున్నారు. మాకు వచ్చిన సమాచారం ఎక్సయిజ్ బిల్ టేకప్ చేస్తారనేది. హౌసింగ్ బోర్డ్ బిల్ చూడడానికి చాలా సింపుల్‌గా కనబడుతుంది. ఈ బిల్ ప్రభుత్వ విధానాన్ని స్పష్టంగా వ్యక్తీకరిస్తోంది. గవర్నమెంట్ రియల్ ఎస్టేట్ కంపెనీగా తయారయిందని మేము చెబుతూ వస్తున్నాము. అదే కోవలో ఈ బిల్ తీసుకువస్తున్నారు. ప్రభుత్వ భూములను ప్రైవేట్ కంపెనీలకు ధారాదత్తం చేస్తున్నారు. ప్రైవేట్ ఐటి కంపెనీలకు యిస్తున్నామనే ముసుగులో రెసిడెన్షియల్ కాంప్లెక్స్‌లకు, యితరత్రా అవసరాలకు యిస్తున్నారు. విప్రో వారికి 37 ఎకరాల భూమి యిస్తే 25 వేలమందికి ఎంప్లాయ్‌మెంట్ యిస్తామన్నారు. అదే విప్రో కంపెనీకి 25 వేల ఉద్యోగాల కోసం 500 ఎకరాల భూమి కట్టబెడుతున్నారు. రెసిడెన్షియల్ కాంప్లెక్స్‌లకు ప్రభుత్వం భూమిని యివ్వవలసిన అవసరం ఎందుకు వచ్చిందో తెలియదు. ప్రైవేట్ డెవలపర్స్ కొనుక్కొని కట్టవచ్చు కదా. గవర్నమెంట్ ప్రభుత్వ భూమిని ప్రైవేట్ వ్యక్తులకు ఇళ్లు నిర్మించుకొని అమ్ముకోవడానికి యివ్వడమనేది అత్యంత దారుణం మరియు ప్రమాదకరమైన విషయం . అదే దిశలో బిల్లును హడావిడిగా తెచ్చారు. బిల్ యింట్రడ్యూస్ అయింది నిన్న

అంటే ఆగస్ట్ 29వ తేదీ సాయంత్రం 4.30 గంటలకు. ఈరోజు సాయంత్రం 4.00 గంటలకు దీనిపైన డిస్కషన్ చేసి సైలెంట్‌గా పాస్ చేసే ప్రయత్నం ప్రభుత్వం చేస్తున్నది. దయచేసి పునరాలోచన చేయవలసిందిగా కోరుతున్నాను. వారు విత్‌డ్రా చేసుకుంటారో, సెలెక్ట్ కమిటీకి రిఫర్ చేస్తారో ఆలోచించుకోవలసిందిగా కోరుతున్నాను. ఇందులో చాలా సీరియస్ అంశాలు వున్నాయి. హౌసింగ్ బోర్డ్‌ను యిప్పటికే ప్రైవేట్ పరం చేశారు. ఆ సంస్థ ఉద్యోగస్థులు రోడ్ల మీదకు వచ్చే పరిస్థితి వుంది. ప్రైవేట్ సంస్థలకు కట్టబెడుతున్న పరిస్థితి స్పష్టంగా కనబడుతోంది. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో యిన్నొవేటివ్ ప్రాజెక్ట్ తీసుకోవాలని , డ్రైవ్ క్రియేట్ చేయాలని పెడితే , వీరు ఆ సాకుతోట యథేచ్ఛగా బంధుమిత్రులకు, హితులకు, సన్నిహితులకు హౌసింగ్ బోర్డ్ భూములను కట్టబెట్టే పరిస్థితి ఏర్పడింది. ఈ బిల్‌కు సంబంధించిన ఎయిమ్స్ అండ్ ఆబ్జెక్ట్స్ చాలా స్పష్టంగా వ్రాశారు. ప్రైవేట్ , జాయింట్ వెంచర్స్ టేకప్ చేస్తున్నామన్న మాట ఒక్కపేజ్‌లో కూడా లేదు. క్లాజులలో ప్రైవేట్ , పబ్లిక్ జాయింట్ వెంచర్ అంటున్నారు. ఎవరిని మోసం చేయాలని? శాసనసభనా, శాసనసభ్యులనా? ఆ బాధ్యతను మంత్రిగారు తీసుకుంటారా? లేదా బిల్‌ను డ్రాఫ్ట్ చేసిన అధికార యంత్రాంగం బాధ్యత తీసుకుంటుందా? ప్రభుత్వం బాధ్యతతీసుకుంటుందా? శాసనసభ తరఫున తమరు ప్రభుత్వానికి మార్గదర్శకాలను సూచిస్తారా అని అడుగుతున్నాను. ఈ బిల్లును చాలా హడావిడిగా ప్రవేశపెట్టారు. ఈ బిల్ ప్రభుత్వ ఆలోచనలకు ప్రతిరూపంగా కనబడుతోంది. ఎవరికీ కనబడకుండా ముసుగులో ఆర్డినెన్స్ తెచ్చుకునే అవకాశం వారికి వుంది. ఆ విధంగా చేస్తే పెద్ద ఎత్తున గగ్గోలు అవుతుందనే వుద్దేశంతో ఈ బిల్ నిన్న సాయంత్రం యింట్రడ్యూస్ చేసి ఈరోజు పాస్ చేసుకుంటున్నారు. ఈరోజు హౌసింగ్ బోర్డ్ యింటిగ్రేటెడ్ టౌన్‌షిప్స్ ఎవరి కోసం కేటాయించింది? వారి ప్రధాన వుద్దేశం ఏమిటి? ప్రధానంగా యల్ఐజి, యంఐజి ఇళ్లు కట్టడానికి హౌసింగ్ బోర్డ్ ప్రతీకగా నిలిచింది. ప్రభుత్వ భూములను విలాసవంతమైన భవనాలు కట్టడం కోసం యిస్తున్నారా? లేక బడుగు, బలహీన వర్గాల కోసం యిస్తున్నారా అనేది మంత్రిగారు సమాధానం చెప్పాలి. గత ఒక సంవత్సర కాలంగా హౌసింగ్ బోర్డ్ అటువంటి చర్యలను చేపట్టలేదు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత యిచ్చిన ప్రభుత్వ భూములన్నింటిని బడా బాబులకు లేదా పెద్ద పెద్ద సంస్థలకు కట్టబెట్టారే తప్ప సామాన్య ప్రజలకు ఉపయోగపడే విధంగా , హౌసింగ్ కొరత తీర్చే విధంగా చేయలేదు. హౌసింగ్ బోర్డే ఈకార్యక్రమం చేస్తే బయట పరిస్థితి ఏమిటి? జూబ్లీహిల్స్‌లో స్థలం గజం లక్ష రూపాయలకు అమ్ముడుపోతోంది. పుప్పాలగూడాలో ఎకరం రు. 15 కోట్లకు వేలంలో అమ్ముడుపోతోంది. సామాన్యుడికి కొనే శక్తి లేదు. కొనాలనే ఆశ గతంలో వుండేది. కనీసం కలగనే ఆస్కారం కూడా లేకుండా చేసింది ఈ ప్రభుత్వం . యల్ఐజి, యంఐజి, మల్టీ స్టోరీడ్ బిల్డింగ్‌లను ప్రైవేట్ జాయింట్ వెంచర్‌లో టేకప్ చేస్తామని అంటున్నారు. ఇదంతా మిగిలిన ప్రభుత్వ స్థలాలను మిత్రులకు, సన్నిహితులకు, బంధువులకు కట్టబెట్టి జాయింట్ వెంచర్ పేరుతో లాభాలను వారికి పంచిపెట్టడానికా సర్?

సా.4.10

లాటరీ సిస్టంలో డ్రా తీస్తామంటున్నారు. ఫ్లాట్లు కట్టడం, లాటరీ సిస్టం ద్వారా అలాట్ చేసినా వచ్చే ఆదాయం ఎవరికి పోతుంది సర్? ఈ రోజు హౌసింగ్ బోర్డు ద్వారా ప్రైవేట్ కంపెనీలతో జాయింట్ వెంచర్ బిజినెస్ చేయడం కోసం గవర్నమెంట్ విలువైన భూములను వాళ్లకిచ్చి వాళ్లు ఇళ్లు కట్టుకొని అమ్మడం ద్వారా ఆ లాభాలను వాళ్లే తీసుకుపోయే పరిస్థితిని ఈ బిల్లు ద్వారా మీరు కల్పిస్తున్నారు. అంటే కేశవ్ అండ్ కో పేరు మీద నేను హౌసింగ్ బోర్డుతో జాయింట్ వెంచర్ చేస్తానంటే హౌసింగ్ బోర్డు వాళ్లు నాకు విలువైన భూములు ఇస్తే నేను ఇళ్లు నిర్మించి ఆ లాభాన్ని నేను తీసుకుపోయే పరిస్థితిని ఈ రోజు ఈ బిల్లు ద్వారా కల్పిస్తున్నారు. సార్, ఈ రాష్ట్రం మొత్తం ఒక రియల్ ఎస్టేట్ కంపెనీలాగా తయారైంది తప్ప పేద ప్రజల ప్రయోజనాల కోసం

కాని, ప్రజల సంక్షేమం కోసం కాని పని చేసి వాళ్లకు ఒక నీడ కల్పించాలన్న ఆలోచన ఏ మాత్రం లేదు. ఇందిరమ్మ ఇందిరమ్మ అంటూ మీరు గ్రామాల్లో ప్రచారం చేసుకుంటూ తిరుగుతున్నారు. అలాగే రాజీవ్ గృహ నిర్మాణం పేరుతో పట్టణాల్లో ప్రచారం చేసుకుంటూ తిరుగుతున్నారు. ఆ రెండు పథకాలు ప్రచారానికేపరిమితమవుతున్నాయి తప్ప సొంతంగా డబ్బు పెట్టుకొని నిర్మించే అవకాశమున్నా హౌసింగ్ బోర్డును ఈ రోజు ప్రైవేట్‌పరం చేసే దిశగా పోతున్నారు కాబట్టి ఈ బిల్లును విత్‌డ్రా చేసుకొమ్మని మేము ప్రభుత్వాన్ని కోరుతున్నాము. అవసరమైతే అన్ని పార్టీలతో మీరు చర్చించి మీ ఉద్దేశమేమిటో చెప్పండి. ఈ బిల్లును రూపొందించిన తీరు మొదలుకొని ఈ సభలో ప్రవేశపెట్టిన విధానం వరకు, ఈ బిల్లులో వున్న కారణాలనన్నింటినీ మేము తీవ్రంగా నిరసిస్తున్నాము. మళ్లీ ఒకసారి రికార్డు కోసం చెబుతున్నాను. Aims and objectives రాసిన విధానం బాగాలేదు. ఇందులో క్లాజులు బాగా లేవు. ప్రైవేట్ పరం చేసేదిగా వుంది కాబట్టి ఇది సరియైనది కాదు. అందువల్ల దీనిని విత్‌డ్రా చేసుకొమ్మని కోరుతున్నాను.

శ్రీ కె.వెంకట నరసయ్య (మధిర) : సార్, ఈ బిల్లును హడావిడిగా ప్రవేశపెట్టారు. వాస్తవంగా గత అనేక దశాబ్దాలుగా పేదలు, మధ్య తరగతి ప్రజలకు అందుబాటులో వుండే ఈ సంస్థను జాయింట్ వెంచర్ పేరుతో ప్రైవేట్ వారి ద్వారా నిర్వహించటం సామాన్య ప్రజలకు అందుబాటులో వుండకుండా పోవటానికి తప్ప వేరొకటి కాదు. జాయింట్ వెంచర్ అంటే మనం చాలా అంశాల్లో చూస్తున్నాం. జాయింట్ వెంచర్ అంటే యాజమాన్యపు హక్కు వారికే వుంటుంది తప్ప ప్రభుత్వరంగ సంస్థలు నిర్వహించటం లేదు. కాబట్టి దీనిని తప్పనిసరిగా పరిశీలించటం అవసరం. ప్రభుత్వం దీనిని వాయిదా వేసి అన్ని పార్టీలతో సమావేశాలు జరిపి దీనికిసరియైనటువంటి నిర్ణయం తీసుకోవటం మంచిదని మా అభిప్రాయం . మేం ఒక విషయం గుర్తు చేస్తున్నాము. నిజాం షుగర్ ఫ్యాక్టరీ జాయింట్ వెంచర్ విషయంలో 49 శాతం గవర్నమెంటుకు వున్నప్పటికీ నామ మాత్రం పని కూడా అక్కడ గవర్నమెంటు తరఫున చేయటం లేదు. దానిని ప్రైవేట్ యాజమాన్యమే నిర్వహిస్తున్న పరిస్థితి వుంది. అందుకనే గృహ నిర్మాణ సంస్థ విషయంలో కూడా జాయింట్ వెంచర్ ద్వారా ప్రైవేట్ వారికి ఈ రకంగా కట్టబెట్టటమనేది న్యాయం కాదు. ఇది పేదలకు అనుకూలమైన పరిస్థితి కాదు.దీనిని విస్తృత పరచాలని మంత్రి గారు చెప్పిన మేరకు అందుకు అనుగుణంగా మార్పులు తీసుకురావాలే తప్ప ఇందులో ప్రైవేట్ వారి జోక్యం కల్పించడమంటే దానిని నష్టపరచటమే తప్ప ఉపయోగకరం కాదని మా అభిప్రాయం. మేం దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం.

శ్రీ పల్లా వెంకట రెడ్డి (మునుగోడు): అధ్యక్షా, ఈ బిల్లును మంత్రి గారు ప్రతిపాదించినప్పుడు ఆ లక్ష్యాల గురించి వివరణ చేయలేదని నేను భావిస్తున్నాను. వాస్తవంగా ఇవ్వాళ హౌసింగ్ బోర్డు విధానం క్రింద 46 సంవత్సరాల్లో కేవలం75 వేల మందికి మాత్రమే ఇళ్ల నిర్మాణం చేశారని చెప్పారు. కాని ఎక్కువ మందికి అవకాశం కల్పించటానికి ఈ సవరణలు చేయకుండా అవకాశం లేదా? మరీ ముఖ్యంగా ప్రభుత్వం ఆ వైపు ఆలోచించి ఎక్కువ మందికి ఇళ్లను నిర్మించి ఇవ్వాలి. ఈ రియల్ ఎస్టేట్ వ్యాపారం వచ్చిన అనంతరం అది విస్తృ తంగా వ్యాపించిన సందర్భంలో మధ్య తరగతి వారికి ఉద్యోగులకు నగరాలలో ఇళ్లు నిర్మించుకునే పరిస్థితి లేకుండా పోయింది. ఇళ్లు లేని పేదవారిని గుర్తించి హౌసింగ్ బోర్డు ద్వారా అందరికీ ఇళ్లు కట్టిస్తామని ఒక హామీ ఇవ్వవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వుంది. అలాంటి హామీ లేకుండా ఇవ్వాళ ప్రభుత్వ రంగాన్ని నిర్వీర్యం చేసి

ప్రైవేట్ రంగాన్ని అందులో ఇన్‌వాల్వ్ చేసి ఇవ్వాళ మన దేశంలో, విదేశాలలో ఇళ్లు నిర్మించాలన్న లక్ష్యాన్ని ఇందులో చెప్పినట్లుగా మాకు అర్థమవుతున్నది. కాని ఆ వివరణ మంత్రి గారు మాత్రం చెప్పలేదు.

చైర్మన్‌: అదనంగా సూచనలు ఏమైనా వుంటే చెప్పండి ......

శ్రీ పల్లా వెంకట రెడ్డి: అందువల్ల వీరు మన వాళ్ల కంటే, మధ్యతరగతి ప్రజానీకం, ఉద్యోగుల కంటే దేశ విదేశాలలో వున్న వారిని ఆకర్శించటానికి ప్రయత్నం చేస్తున్నారని మాకు అర్థమవుతున్నది. అందువల్ల మేముఈ బిల్లును వ్యతిరేకిస్తున్నాము. ఇంత హడావిడిగా ఈ బిల్లును ప్రవేశపెట్టడం, ప్రైవేట్ రంగాన్ని ఇందులో ఇన్‌వాల్వ్ చేసే ఉద్దేశం ఉండటం సరియైనది కాదు. ఇప్పటికే ప్రభుత్వం మీద అనేక విమర్శలు వస్తున్నాయి. ఈ విమర్శను కూడా ప్రభుత్వం తన పై వుంచుకోవడం సరియైనది కాదు. అందువల్ల ఈ బిల్లును బేషరతుగా ఉపసంహరించుకోవాలి. లేకపోతే మా పార్టీ తరఫున మేము వ్యతిరేకిస్తామని మనవి చేస్తున్నాను.

శ్రీ జి.కిషన్ రెడ్డి (హిమాయత్‌నగర్‌): అధ్యక్షా, 49:51 నిష్పత్తిలో ఈ రోజు ప్రైవేట్ కంపెనీలతో ఒక ఒప్పందం కుదుర్చుకొని హౌసింగ్ బోర్డు సుమారు రు. 98 కోట్ల విలువైన భూములను రియల్ ఎస్టేట్ రంగానికి అప్పగించేటట్లు, సుమారు రు. 17 వేల కోట్ల ఆదాయం రాబట్టడానికి ప్రయత్నం చేస్తున్నట్లు, ఇప్పటికే రు. 8 వేల కోట్ల విలువైన భూములను హౌసింగ్ బోర్డు దగ్గరున్నట్లు ఈ రకంగా రకరకాలుగా నూతన చట్టం ద్వారా ప్రభుత్వం ప్లాన్స్ వేస్తున్నది. మేము చేప్పేది ఒకటే. ఈ రోజు హౌసింగ్ బోర్డును ఏ లక్ష్యం కోసం పెట్టారో ఆ లక్ష్యాన్ని విస్మరించింది. గత 10, 15 సంవత్సరాలుగా ఆంధ్రప్రదేశ్ హౌసింగ్ బోర్డు నిర్వీర్యమైపోయే పరిస్థితి ఏర్పడింది. ఈనాడు హైదరాబాదు నగరం తీసుకున్నా లేకపోతే పెద్ద పెద్ద పట్టణాలు తీసుకున్నా హౌసింగ్ బోర్డు వారు నిర్మించిన భవనాలు, కాలనీలు తప్ప వేరేవి వుండవు. హైదరాబాదులో చూస్తే కూకట్‌పల్లి మౌలాలి,బాగ్‌లింగంపల్లి, కాచిగూడ మొదలైన ప్రాంతాలలో హౌసింగ్ బోర్డు నిర్మించిన ఇళ్ల కాలనీలున్నాయి ఆ విధంగా వాళ్లు పేద మధ్య తరగతి వారికి ఇళ్లు నిర్మించడమే పనిగా పెట్టుకోవడం జరిగేది. అలాంటిది ఈ రోజున ఆ పని ఆపేసి ఫ్యూచర్ అవసరాల కోసం ఆయా కాలనీలలో పార్కులు, స్కూళ్లు తదితర అవసరాల కోసం ప్రిజర్వ్ చేసిన ఖాళీ జాగాలను కూడా ఈ రోజున వేలం వేసి అమ్ముకోవడం చూస్తే చాలా బాధనిపిస్తుంది. ఈనాడు పేద మధ్య తరగతి ప్రజలకు ఇళ్లు నిర్మించి ఇవ్వాల్సిన హౌసింగ్‌బోర్డు ఈ విధంగా రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయడం వలన ఆయా వర్గాలకు చెందిన ప్రజలు తమ సొంత ఇంటిని నిర్మించుకోవాలన్న ఆశలు కూడా అడుగంటిపోయాయి. అలాగే ప్రభుత్వం ఈ మధ్యన మునిసిపల్ శాఖ ద్వారా తీసుకొచ్చిన జిఓ 86 ప్రకారం సామాన్య ప్రజలు సొంత ఇంటినిర్మాణం కోసం కాని అపార్ట్‌మెంటులో ఫ్లాట్ కొనుగోలు చేయడమనేది కలలో కూడా ఊహించుకోలేని పరిస్థితి ఏర్పడింది. మేము బిల్డర్స్‌కు అనుకూలంగా మాట్లాడడం లేదు.400 గజాలు వున్న వారు కూడా ఇళ్లు కట్టుకునే పరిస్థితి లేకుండా పోయింది. ఆ జి ఒ మేరకు బ్యాంకులు కూడా లోన్స్ ఇచ్చే సరిస్థితి లేదు. ఒక వేళ లోన్స్ తీసుకోవాలన్నా ఒక ఫ్లోర్‌నే వాళ్లకు మార్ట్‌గేజ్ చేయవలసివస్తుంది.

చైర్మన్‌: దిసీజ్ ఇర్రిలెవెంట్ టు దిస్ బిల్ .... మీరు బిల్ గురించి మాట్లాడండి.

శ్రీ జి.కిషన్ రెడ్డి: అధ్యక్షా, పేద, మధ్య తరగతి ప్రజలకు ఇళ్లు నిర్మించి ఇవ్వాల్సిన హౌసింగ్ బోర్డు జాయింట్ వెంచర్ పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసేందుకు ఉద్దేశించిన ఈ బిల్లును నేను వ్యతిరేకిస్తున్నాను. ఈ బిల్లును ఉపసంహరించుకోవాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

SRI AKBARUDDIN OWAISI (Chandrayanagutta): Mr. Chairman, Sir, it seems that the Hon'ble Minister has introduced this Bill in a very hasty manner. As far as our Party is concerned, we feel that it is a step ahead for the closure of the Housing Board. It is a well known fact that privatisation has never been helpful to the general public. Joint venture system has never been successful and they have always been failure. Therefore, our Party opposes this Bill and request the Government to kindly take back this Bill and let us all sit together and then get back with a proper bill in a proper manner, so that it would be helpful to the State as a whole.

సా. 4.20

శ్రీ ఎస్. ఉదయభాను: అధ్యక్షా, ఈరోజు హైదరాబాద్ నగరంలో సుమారు నలభై ఆరు సంవత్సరాల క్రితం కూకట్‌పల్లిలో, బాగ్‌లింగంపల్లిలో, రాంనగర్‌లో కలిపి హౌసింగ్‌బోర్డు ద్వారా డబ్బై అయిదు వేల ఇళ్లను కట్టారు. గత పదిహేను సంవత్సరాల నుండి చూస్తే హౌసింగ్ బోర్డు ద్వారా ఇళ్లు కట్టలేదు. కారణం ఏమిటంటే, కన్స్‌ట్రక్షన్ కాస్ట్ పెంగడం, సిబ్బంది కొరత, స్థల సేకరణ ఇటువంటి అనేక రకాల ఇబ్బందులున్నాయి. హౌసింగ్ బోర్డు కేవలం నామమాత్రంగా మిగిలిపోయింది. పేదల అవసరాలకు అనుగుణంగా దీంట్లో మార్పులు తీసుకురావాలని ఈ బిల్లును తీసుకురావడం చాలా హర్షదాయకం. అన్ని వర్గాల వారికి ఎంతో ఉపయోగపడే ఈ బిల్లును అందరూ స్వాగతించాలి. ఆంధ్రప్రదేశ్‌లో పెరుగుతున్న జనాభాకి తగ్గట్లుగా హౌసింగ్ అనేది చాలా అవసరం. భారతదేశంలో ఎక్కడా లేనటువంటి విధానాన్ని మన ప్రభుత్వం ఇందిరమ్మ గ్రామాల ద్వారా 18 లక్షల ఇళ్లు కట్టడం అనేది చాలా గొప్ప విషయం. దీంట్లో కొన్ని మార్పులు చేసి అందరికీ వీలుగా ఉండేలా ఈ యాక్ట్‌ని అమెండ్ చేసుకుంటున్నాము. ప్రభుత్వ భాగస్వామ్యంతో, ప్రైవేట్ భాగస్వామ్యంతో జాయింట్ వెంచర్‌గా చెయ్యడంలో ఎటువంటి తప్పు లేదు. తప్పనిసరిగా ఇది విజయవంతం అవుతుంది. ఈ బిల్లును అందరూ స్వాగతించాలి. ఎప్పుడో 75 వేల ఇళ్లు కట్టి, దాదాపు పది సంవత్సరాల నుండి హౌసింగ్ బోర్డు సిబ్బంది పని లేకుండా ఖాళీగా ఉన్నారు. వారందరికీ పనికల్పించవలసిన తరుణంలో ఈ నిర్ణయం తీసుకోవలసిన అవసరం ఏర్పడింది. టౌన్‌షిప్ అభివృద్ధి చెయ్యడం, ప్రైవేట్ భాగస్వామ్యం ద్వారా జాయింట్ వెంచర్ ద్వారా గాని వాల్యూ ఛేంజ్ అండ్ టెక్నాలజీ అప్‌గ్రేడేషన్, ప్రీకాస్ట్ ఫర్నీచర్ మొదలగునవి తయారుచేసుకోవడం కూడా ఈ జాయింట్‌వెంచర్ ద్వారా ఉపాయోగపడుతుంది. దీని ద్వారా సివిల్ కన్స్‌ట్రక్షన్ మొదలగునవి చేపట్టవచ్చు. ఏమాత్రం కూడా ఎవరికి ఉపయెగాపడదని కేశవ్ గారు చెప్పారు. ఇది అందరికీ ఉపయోగపడుతుంది. కాబట్టి తప్పనిసరిగా అందరూ స్వాగతించాలి. నెలకి ఇరవై వేల రూపాయలు సంపాదించే బ్యాంకు ఉద్యోగులు కూడా హైదరాబాద్‌లో అపార్ట్‌మెంట్స్ కొనలేని పరిస్థితి ఏర్పడింది. అటువంటిది హౌసింగ్ బోర్డు ద్వారా ఏర్పాటుచేయుడం జరుగుతుందని, ఇది అందరికి ఉపయోగపడుతుందని, అందరూ దీనిని ఆలోచించాలని కోరుతూ, మంత్రి గారు ఈ బిల్లును పాస్ చెయ్యాలని కోరుతున్నాను.

శ్రీ కె. జానారెడ్డి : అధ్యక్షా, సభ్యులందరికీ హౌసింగ్ బోర్డు గృహ నిర్మాణ విధులు, నిర్వహిస్తున్న తీరు తెలుసు కాబట్టి, మేము ఇచ్చినటువంటి దాంట్లో పూర్తి వివరణ ఉంది కాబట్టి వారు అర్థం చేసుకున్నారని నేను ఎక్కువగా విపులీకరించలేదు. హౌసింగ్ బోర్డు 1956లో ఏర్పడిన తరువాత ఈ యాభై సంవత్సరాలలో జరిగినటువంటి తీరును ఒకసారి గమనిస్తే, హౌసింగ్ బోర్డు లక్ష్యం నుండి ప్రభుత్వం దూరం అవడం లేదు. ఏదైతే లక్ష్యం ఉందో ఆ లక్ష్యానికి అనుగుణంగా కొనసాగిస్తూనే ఇంకా విస్తృతంగా దీనిని చేపట్టాలని మా ప్రధానమైన లక్ష్యం. యాభై సంవత్సరాల తరువాత ఒకసారి గమనిస్తే, సాంకేతికంగా ఎన్నో మార్పులు వచ్చాయి, తరువాత ఆర్థికావసరాలు కావలసి వచ్చాయి. పెరిగినటువంటి జనాభాకు ఇళ్లు ఎక్కువ భాగం కావలసి వచ్చింది.

వీటిని పూర్తి చెయ్యడానికి, ఆర్థికంగా ఎక్కువ డబ్బు సంతరించుకోవడానికి కాని భూమిని సేకరించడానికి కాని లేక భూమిని అభివృద్ధిపరచడానికి గాని మారిన టెక్నాలజీని ఉపయోగించుకొని ఇళ్ల నిర్మాణం చేయడం ద్వారా వీకర్ సెక్షన్స్‌కు, బడుగు వర్గాల వారికి, మధ్యతరగతి వర్గాల వారికి అవసరమైన విధంగా ఈ సవరణ అవసరమని భావించాము. అందుకు ఒకటి, రెండు విషయాలు గుర్తుచేస్తున్నాను. ఇది ఏర్పడినప్పటి నుండి ఇప్పటి వరకూ యాభై సంవత్సరాలలో డెబ్బై వేల ఇళ్లు మాత్రమే నిర్మాణము చేశాము. రాజీవ్ గృహ కల్ప క్రింద నలభై మూడు వేల అయిదు వందల ఇళ్లు, జాయింట్ వెంచర్‌లో 20 వేల ఇళ్లు, ఎల్.ఐ.సి హౌసింగ్‌కు సంబంధించి ఆరు వేల ఇళ్లు సుమారు డెబ్బై వేల ఇళ్లు గత రెండు సంవత్సరాల నుండి నిర్మాణంలో ఉన్నాయి. వీటిని సంబంధిత వర్గాల వారికి కేటాయించడంలో ఈ ప్రభుత్వం నిమగ్నమై ఉంది. యాభై సంవత్సరాల పనితీరుని, ఈ రెండు సంవత్సరాల పనితీరును ఒకసారి ఆలోచించాలని కోరుతున్నాను. అందుకే ఈ మార్పు అవసరమని భావిస్తున్నాను. ఇది ఒక్కటే కాకుండా దేశంలో మారిన పరిస్థితుల రీత్యా భారత ప్రభుత్వం ఒక నేషనల్ హౌసింగ్ పాలసీని లే డౌన్ చేశారు. అందులో ఏమన్నారంటే, Housing Board should become one of the important Facilitator అని ఒక ఆలోచన ఇచ్చారు. Revamping of the Public and Private partnership, functioning of the marketing system, users requirement, technology development ఇవన్నీ వచ్చాయి. ఇది కూడా ఆలోచనకు తీసుకోండి అన్నారు. వాళ్లు చెప్పినట్లు చెయ్యాలని లేదు. మన రాష్ట్రంలో హౌసింగ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో సుమారు పద్దెనిమిది లక్షల ఇళ్లు నిర్మాణం చేస్తున్నాము. అదే విధంగా యాభై, అరవై వేల ఇళ్లు హౌసింగ్ బోర్డు ఆధ్వర్యంలో పేదల కొరకు నిర్మాణం చేస్తున్నాము. 18 లక్షల ఇళ్లను ఆంధ్రప్రదేశ్ హౌసింగ్ కార్పొరేషన్ చెయ్యడం చాలా కష్టం అవుతుంది. అందుకని, హౌసింగ్ బోర్డ్ ఆధ్వర్యంలో చేయించే అవకాశం ఉంటుంది. అన్ని వర్గాలకు చెయ్యవలసిన అవసరం ఉంది. వీటిని దృష్టిలో పెట్టుకోవాలి.

సా.4.30

ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వ ఆమోదం తరువాత జాయింట్ వెంచర్‌గా వెళ్లినా, ఇతర కార్యక్రమానికి పోయినా కేవలం హౌసింగ్ బోర్డుకు పూర్తి అధికారాలు ఇవ్వడం లేదు. ఈ పని చేయడానికి ఫెసిలిటేట్ చేస్తున్నాము. ఏదైనా నిర్ణయం చేయదలచుకుంటే ప్రభుత్వం దగ్గరకు ఎప్పటికప్పుడు వచ్చి నిర్ణయం తీసుకొని వివరించవలసిన అవసరం ఉంటుంది. మారుతున్న పరిస్థితుల దృష్ట్యా ఏదైనా నిర్ణయం వెంటనే తీసుకోవాలంటే ఈ ఫెసిలిటీ కల్పించడం చాలా అవసరం . ఈ సవరణ ద్వారా బోర్డు యొక్క లక్ష్యం మారదు. ఇప్పుడు కట్టిన ఇళ్ల కంటే ఇంకా ఎక్కువ నిర్మాణం చేస్తాము. ఇంకా విస్తృతంగా చేయడానికి అవకాశం తీసుకుంటామని సభ్యులు గమనించాలి. మీకు అనుమానాలుంటే టైమ్ టు టైమ్ ప్రభుత్వం నిర్ణయం చేయవలసి ఉంది. కాబట్టి అప్పుడు మీరు సూచనలు, అభిప్రాయాలు ఇవ్వవచ్చు. దానికి ముందు పార్ట్‌నర్‌షిప్ ముఖ్యమని కాదు. గత ప్రభుత్వాన్ని నిందించాలనో, విమర్శించాలనో కాదు. మారుతున్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని గత ప్రభుత్వం జాయింట్ వెంచర్‌ను మొదలు పెట్టింది. అంతమాత్రం చేత మీ వెమ్మటి మేము వస్తున్నామని కాదు. గతంలో ఉన్న ప్రభుత్వం 2004 వరకు మీరు తీసుకున్న నిర్ణయాలలో ఎనిమిది మందితో జాయింట్ వెంచర్ వేయడానికి అనుమతి ఇచ్చి టెండర్సు వేయడం అనే విషయాలు ఆ సమయంలో జరిగాయి. ఆ విధానంలో కొంత ఉపయోగం ఉంటుందనే ఉద్దేశ్యంతో పారదర్శకంగా టెండర్సు వేసి అత్యధికమైన టెండర్సు ఆమోదించడం జరిగిన విషయాన్ని మీరు గమనించాలి. కేవలం మేము ఆలోచించింది కాదు. ఈ విషయం ఆ రోజు మీరు మార్కెట్‌లో ప్రపంచంలో పోతున్న పరిస్థితులను మీరు ఒకసారి గుర్తు చేసుకోండి. అది కేవలం మేమే చేస్తే ఫరవాలేదు కాని మీరు ఎందుకు

చేశారని ఉద్దేశ్యము కాదు. మీరు చేసిన దానిలో మంచి ఉంటే, మేము తీసుకోవడంలో అభ్యంతరం లేదు. లోపం ఉంటే ప్రక్కకు పెడతాము. మేము చేసింది సరైంది అయితే సమర్థించడం మీ విధానం . ప్రయివేటులో ఏమి వచ్చిందో ఆలోచించాలి. ఇంతకంటే విపులంగా చెప్పాలని సభ్యులు కోరుతున్నారని అనుకోను. వారి స్టాండ్ ఆ విధంగా చెప్పాలని ఉద్దేశ్యము. హౌసింగ్ బోర్డు ఆధ్వర్యంలో ఆ లక్ష్యానికి విఘాతం కలుగకుండా బడుగువర్గాలకు, మధ్యవర్గాలకు ఇళ్లు కట్టే విధానం కొనసాగుతుంది. అవసరమైతే పెద్దవారికి అవసరమైతే బిజినెస్ చేసి సంపాదించి చిన్నవారికి ఏర్పాటు చేయడానికి వీలు అవుతుంది. రాజీవ్ గృహ కల్ప ద్వారా కట్టే ఇళ్లు నిర్మాణంలో మౌలిక సదుపాయాలు కల్పించడంలో హౌసింగ్ బోర్డు ఎంత ఉపయోగపడుతుందో చూడండి. ఈ సవరణను ఆమోదించవలసిందిగా గౌరవసభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ పి. కేశవ్ః స్పీకర్ సర్, మంత్రిగారు చెప్పిన తరువాత సామాన్యుడు ఎవరైనా మరచిపోయి ఒప్పుకోవలసిన పరిస్థితి ఉంటుంది. హౌసింగ్ బోర్డు ప్రధాన లక్ష్యాలు ఏమి కూడా మారలేదని చెప్పారు. గత ప్రభుత్వంలో చేశాము కాబట్టి మేము చేస్తున్నామని అన్నారు. ఆ రోజు కాంపిటేటివ్ బేసిస్‌గా చేశారు. ఈ రోజు to construct integrated townships on non-competitive basis నాకు నచ్చిన వ్యక్తితో , నేను మెచ్చిన వ్యక్తికి, నాకు ఇచ్చిన వ్యక్తికి నేను నాన్ కాంపిటేటివ్ బేసిస్‌లో ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాను. ఈ ప్రభుత్వం వచ్చి రెండున్నర సంవత్సరాలైంది. ఒకటే రిప్లై ఇస్తున్నారు తప్ప ఈ కారణాలతో చేస్తున్నాము, ఇది చేయలేకపోతున్నామని చెప్పే అలవాటు లేదు. గత లక్ష్యాల గురించి చెప్పారు. ఏడు క్లాజులు పెడితే ఆరు క్లాజులు అనుమానాస్పదంగా ధనిక వర్గానికి చేశారు. To construct integrated townships outside the state and outside the country with the prior approval of the State Government. నోముల నర్సింహయ్యగారు అయితే చాలా సామెతలు చెబుతారు. ఇక్కడ ఇల్లు కట్టడానికి దిక్కులేదు. ఇక్కడ సామాన్యుడికి కొనడానికి స్థలం లేకుండా చేశారు. హైదరాబాదులో కట్టాలనే ఆలోచన కలలో కూడా రాకుండా చేసింది ఈ ప్రభుత్వం . వీరు వెళ్లి పొరుగు రాష్ట్రాల్లో కట్టడానికి పొరుగు దేశాల్లో కట్టడానికి అనుమతి అడుగుతున్నారు. వారు గతంలో లక్ష్యాల నుండి ఏ మాత్రం మారడం లేదు. To enter into joint ventures in public and private అంటే ప్రయివేటుకు పెత్తనం ఇవ్వడానికి సిద్ధం అయ్యారు. వారికి మెజారిటీ షేర్ ఇవ్వడానికి to construct group housing and integrated townships ఎక్కడికి పోతున్నాము. మంత్రిగారికి ఏమి బ్రీఫింగ్ ఇచ్చారో, ఏమో? వారు లా అండ్ ఆర్డర్‌లో బిజీగా ఉంటారు. To enter into town ships for development of town ships for housing development projects and other civil construction projects. ఫైనల్‌గా వీళ్లు ఏమి చేయాలంటే to carry the interior decorations. అనే విధంగా తయారయ్యారు. మంత్రిగారు ప్రభుత్వ అనుమతి తీసుకోవాలని అంటున్నారు. ముందు కంపెనీ ఫార్మేషన్ కొరకు అనుమతి తీసుకోవాలని అంటున్నారు. బోర్డుకు విస్తృత అధికారాలు కట్టబెట్టాలని చూస్తున్నారు. To carry out such other functions as may be specified by the Board or as the case may be మీరు ఓన్లీ or may be the Government ఉన్నారు. స్పెసిఫైడ్ బై ది బోర్డ్ అంటే రేపు బోర్డు ఏమి నిర్ణయం చేసినా, ఏమి ఆలోచన చేసినా దానికి గుత్తాధిపత్యాన్ని కట్టబెడితే ఎలా సర్? ఆబ్జెక్ట్సులో సరిగా లేదు. క్లాజులలో ఇలా తీసుకువచ్చారు. మంత్రిగారు సమాధానంలో సభను తప్పుదోవపట్టించే విధంగా చెప్పించడం బాధాకరము. ప్రభుత్వం భేషజాలకు పోవద్దు. మేము రాజకీయంగా తప్పు పట్టాలని కాదు. ఈ రోజు ఈ ప్రభుత్వం మీద ప్రధానమైన విమర్శ ఏమిటంటే ప్రభుత్వం భూములను ప్రయివేటు వ్యక్తులకు కట్టబెడుతున్నారని అంటున్నారు. దాని దిశగా ఈ బిల్లును తీసుకువస్తున్నారు. హౌసింగ్ బోర్డులో ఎన్ని వేల ఎకరాల భూమి ఉందో క్లారిఫై చేయమనండి. దానిని ఎలా

సద్వినియోగపరుచుకుంటారో చెప్పమనండి. కోట్ల రూపాయల ప్రభుత్వ భూములను ప్రయివేటు వారికి ఇస్తున్నారు. సామాన్యుడికి నష్టం కలిగేలా ఉంది. భవిష్యత్తులో ముందు తరాల వారికి భూమి లేకుండా చేస్తున్నారు. చంద్రమండలాన్ని కూడా అమ్మి వేస్తారు.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, 1964 ఎ.పి. యాక్ట్ 35/95 అనేదానిలో సెం .2 క్లాజు ఒకసారి చదవమనండి. ఈ క్లాజు కన్నా లక్ష్మీనారాయణగారు వెనుకనే ఉన్నారు. ఇంతకుముందు మ్యాక్స్ సొసైటీకి ఒకటి సవరణ చేశారు. అది చాలా గొప్పది . ఇటువైపున్న వారు (టిడిపి పార్టీని ఉద్దేశించి ) పాల సొసైటీలను మ్యాక్స్ సొసైటీల క్రింద అప్పచెప్పాము. ఎవరికి వారు ఒంగోలు, వైజాగ్‌లోని వారు రకరకాలుగా రాజులు, మహారాజులు, సామంతులు అయ్యారు. ఈ క్లాజ్ –2కు సంబంధించి a Society under the provisions of the Andhra Pradesh Cooperative Societies Act, 1964 or Andhra Pradesh Mutually Aided Cooperative Societies Act, 1995.

సా .4.40

అయ్యా, మీరెక్కడకు పోతున్నారు? మంత్రిగారు ప్రొద్దునలేస్తే పోలీసుల తలనొప్పితో అలసి ఉంటాడు. అర్ధంచేసుకోవటానికి కూడా తీరికలేదు. సమభావన సంఘాలు, డ్వాక్రా సంఘాలు, మాక్స్ సొసైటీలలో పార్లల్ గవర్నమెంట్ సాగుతోంది. అది వీరిని (ప్రతిపక్షం) ఎక్కడకు పంపించిందో మిమ్మల్ని (అధికారపక్షం) కూడా అక్కడకే పంపుతుంది. వీటి బ్యాడ్ ఎఫెక్ట్స్‌ను అర్ధంచేసుకోవాలి. Mutually Aided Cooperative Societiesలాగానే దీనివల్ల కూడా నష్టం జరుగుతోంది. మీ కాన్‌స్టిట్యుయెన్సీలలోని మీకు నచ్చిన వ్యక్తులు వీటిని కట్టటానికి వీలుంది. రూ.35,000 ఇస్తేనే వారికి సరిపోవటంలేదు. ఆ డబ్బులో కూడా కనీసం రూ.5,000 అయినా తినకుండా వారు కడతారా? ఫెసిలిటేట్ చేయటం కాదు. Government is only a facilitating agency అని విజన్ 2020లో చెప్పారు. మీరు ఎక్కడకుపోతున్నారు? ఈ ఫెసిలిటేట్ చేయటం ఎవరి కోసం, ఎందుకోసం చేస్తున్నారు? ఇందిర ఆదర్శ గ్రామాలు ఎబ్‌నార్మల్‌గా వచ్చిన మాట నిజమే. కట్టటానికి ఏజన్సీలేని మాట కూడా నిజం. కట్టాలన్నా కట్టలేకపోతున్న మాటా నిజం. మీవద్ద డబ్బులు ఉన్నాయి. మా జిల్లాలో నా నియోజకవర్గానికి సంబంధించి రూ.20 లక్షల పేమెంట్ ఇవ్వాలి. వెంటనే పంపిస్తామన్నారు, పంపలేదు. మీవద్ద డబ్బు లేకుండా ఎట్లా చేస్తారు? “మింగటానికి మెతుకు లేదు, మీసాలకు సంపెంగ నూనె” అన్నట్లు ఉంది. నా కాన్‌స్టిట్యుయెన్సీలో రూ.20 లక్షలు ఇవ్వలేకపోయారు ఇప్పుడు Mutually Aided Societiesకు డబ్బులు ఇస్తాము, కట్టిస్తాము, ఏజన్సీలు ఇస్తాము అంటే ఎట్లా? అడుగు, బడుగు వర్గాలవారికి సాంకేతిక పరిజ్ఞానం అంటున్నారు. అంటే ఇప్పటివరకు అందివ్వలేదా? మధ్యవర్తులు, బయటివారు ఆ పరిజ్ఞానాన్ని అందివ్వాలా? సర్కారులోని సగభాగాన్ని కూడా కౌలుకు ఇవ్వండి. హౌసింగ్ బోర్డ్‌కు సంబంధించి ఇటువంటి పద్ధతులు అనుసరించి దానికి చిల్లులు పొడవకుండా దయచేసి చూడా. అడుగు, బడుగు వర్గాలకు కట్టే ఇళ్లను కూడా కొంతమంది పెద్దలకు ధారాదత్తంచేసి వారి రియల్ ఎస్టేట్లు ఏర్పాటుచేసుకునేట్లు చేయవద్దు. మన చుట్టూ తిరిగేవారే ఏజెంట్లు అవుతారు. మా మంత్రిగారు గతంలో 9 శాఖలు నిర్వర్తించారు. గతంలో 5,000 ఇళ్లు ప్రైవేటువారు కట్టారు. పేదవారు ఇళ్లలోకి కూడా పోకుండానే కట్టిన ఇళ్లు కూలిపోయాయి. ఆ విషయం మంత్రిగారికి కూడా తెలుసు. దయచేసి ఇటువంటి పనులు చేయవద్దు. ఈ బిల్లును విత్‌డ్రా చేయాలని కోరుతున్నాను.

శ్రీ పి. శశిధర్‌రెడ్డి (మెదక్): అధ్యక్షా, మంత్రిగారిని ఒక ప్రశ్న అడగదలచుకున్నాను. ప్రైవేటువారిని దీనిలో ఇన్‌వాల్వ్ చేయటంవలన ఇది ప్రైవేటు వ్యక్తుల చేతులలోకి వెళ్లే అవకాశం ఉన్నట్లు వీరు

మాట్లాడుతున్నారు. దీనిని మంత్రిగారు నివృత్తి చేయాలి. పెరుగుతున్న అవసరాల దృష్ట్యా ఇంకా ఎక్కువ ఇళ్లు కట్టించాలనే ఆలోచన ప్రభుత్వానికి నూటికి నూరు శాతం ఉందనే విషయాన్ని మనందరం ఒప్పుకోవాలి. అయితే ఇందిరమ్మ గ్రామాలలో ఎ.ఇ.లు, వర్క్ ఇన్‌స్పెక్టర్లు లేరనే విషయం మనందరకు తెలిసినదే. హౌసింగ్‌బోర్డు కట్టించే ఇళ్లకు సంబంధించిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, వర్క్ ఇన్‌స్పెక్టర్లు, ఎ.ఇ.లను ఎక్కడనుండి తీసుకువస్తారు? దానిగురించి కూడా స్పష్టంగా సభలో వివరించాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ జి. కిషన్‌రెడ్డి: అధ్యక్షా, అసలు దీని ఉద్దేశ్యాలే సరిగా లేవు. రాష్ట్రంలోనే కాదు, రాష్ట్రం బయట, దేశం బయట కూడా నిర్మాణాలు టేకప్ చేస్తారట. ఈరోజు సూటిగా అడుగుతున్నాను. ఈనాడు ప్రైవేటు బిల్డర్స్ కడుతున్న దానికంటే మీవద్ద రేటు తక్కువగా ఉంటుందా? ప్రభుత్వం వ్యాపారం చేయవలసిన అవసరం ఏముంది? బయట దేశాలలో ఆంధ్రప్రదేశ్ హౌసింగ్ బోర్డ్‌వారు వెళ్లి కడతారట. పేద, బడుగు, బలహీన, మధ్యతరగతి వర్గాలవారికి ఇళ్లు కట్టే దిక్కు లేదు, అటువంటప్పుడు ఈ ప్రయత్నాలు ఎందుకు? ప్రైవేట్ బిల్డర్స్ కూడా కాంపిటీటివ్ స్పిరిట్‌తో కడుతున్నారు. వారికంటే మీవద్ద రేటు తక్కువగా ఉంటుందా? వారికంటే తక్కువగా ఉండనప్పుడు మీరు కట్టవలసిన అవసరం ఏమిటి? రాజీవ్ గృహకల్పకు, హౌసింగ్ బోర్డ్‌కు సంబంధం లేదు. అది వేరు, హౌసింగ్ బోర్డ్ వేరు. దానిని, దీనిని మిక్స్‌చేసేది ఎందుకు? ఆ అవసరం ఎందుకు వచ్చింది.

SRI AKBARUDDIN OWAISI:

جناب اکبرالدین اویسی۔ اسمیں کوئی فائدہ نہیں ہے۔ پہلے بھی ہماری پارٹی کا موقف یہی تھا۔ سارے اپوزیشن پارٹیاں یہی بول رہی ہیں۔ منسٹر صاحب نے تھوڑے وقت میں کچھ سمجھادیا ہم ان کی تائید کرتے ہیں لیکن میں ریکارڈ میں لانا ضروری سمجھتاہوں کہ ہاؤزنگ اسکیم کے تحت سارے آندھراپردیش میں Rural and Urban areasمیں مائناریٹیز کو 10% and 20% allotment کرنے کیلئے ایک جی او جاری کیا گیا۔ کانگریس کی حکومت برسر اقتدار آکر ڈھائی برس کا عرصہ گزرنے کے بعد ایک فیصد بھی گھریں مسلمانوں کو نہیں دئے گئے۔ یہ کوئی میرے طرف سے statestic نہیں کہہ رہاہوں بلکہ میں نے ایک لیٹر منسٹر صاحب اور کلکٹرس کو لکھا تھا انھوں نے مجھے جواب میں لکھا کہ ایک فیصد گھریں مسلمانوں کو الاٹ کئے گئے ہیں۔ میں ان کے جواب کو بنیاد بنا کر ہی کہہ رہاہوں۔ مسلمانوں کے ساتھ انصاف ہونا چاہئے۔ حکومت ہاؤزنگ بورڈ کو بند کرنے کی طرف مائل ہے۔ غریب لوگوں کو کوئی فائدہ نہیں ہورہا ہے۔ بلکہ صرف اور صرف real state and builders کو فائدہ پہونچانے کے لئے حکومت یہ کام کررہی ہے۔ زمینات کی قیمتیں کئی گناہ بڑھ گئی ہیں۔ یہ سب لوگوں کے سامنے ہیں۔ اس سے کچھ فائدہ ہونے والا نہیں ہے۔ میں آپ کے ذریعہ حکومت سے یہ مطالبہ کرنا چاہتاہوں کہ اس بل کو واپس لیں۔ ہماری جماعت کا موقف یہ ہے کہ اس بل کی تائید ہم نہیں کرینگے۔

---

శ్రీ కె. జానారెడ్డి: అధ్యక్షా, గౌరవసభ్యులు కేశవ్‌గారు మాట్లాడుతూ కాంపిటీషన్ విషయం చెప్పారు. కాంపిటీషన్ అంటే ఇది పబ్లిక్ ఏజన్సీకి కాంపిటీటివ్‌గా ఉండకూడదనే. హౌసింగ్ కార్పొరేషన్ ఒక చోట ఇళ్లు కడుతుంటే ఆ కార్పొరేషన్‌కు పోటీ సంస్థగా ఇది పనిచేయకూడదు. అవసరమైనప్పుడు ఇది పబ్లిక్ ఏజన్సీగా ఉపయోగపడాలనే ఉద్దేశ్యమే. డబ్బు లేనటువంటి విషయాన్ని నర్సింహయ్యగారు చెప్పారు. అందుకనే, ఈ డబ్బు సమకూర్చుకోవటం ఈ సవరణద్వారా వీలవుతుంది. ఆ తరువాత ఇతర దేశ సంస్థలకు, విదేశాలకు అనే అంశం విషయానికి వస్తే ఇది విస్తృతంగా ఉండాలనే ఉద్దేశ్యం మాత్రమే. ఎప్పుడైనా మరలా మరలా మార్పు

చేసుకోవటం ఎందుకు? ఏదైనా అటువంటి పరిస్థితి వస్తే మన సంస్థకు కూడా అధికారాలు ఉండాలనేది దీని ప్రధాన ఉద్దేశ్యం. మాక్స్ సొసైటీస్‌గురించి చెప్పారు. ఒకవేళ హౌసింగ్ బోర్డ్‌వారు మాక్స్ సొసైటీస్‌గురించి ఆలోచించినప్పుడు మరలమరల మార్పులు చేర్పులు లేకుండా ఉండటానికై, దాని పరిధి చాలా ఎక్కువగా పెట్టామనే విషయాన్ని గమనించాలి. మైనారిటీల కొరకు హౌసింగ్ బోర్డ్‌లో గతంలో ఏదైతే రిజర్వేషన్ ఉన్నదో దానిని ఇప్పుడు కూడా ఇచ్చి ఉన్నా, లేకపోతే ఆ రిజర్వేషన్‌ను కొనసాగించటానికి, లేక నిలుపుదలచేసి ఉంటే ఆ విషయాన్ని పరిశీలించి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుంది. వీకర్ సెక్షన్స్ హౌసింగ్‌లో ఇప్పుడు మైనారిటీలకు కూడా కొనసాగుతున్నది. అది తప్పనిసరిగా ఇంప్లిమెంట్ చేస్తున్నామనే విషయాన్ని గమనించి ఈ సవరణ చాలా విస్తృతమైన పరిధిలో ఉండటానికి, అవసరమైతే ఆవిధంగా నిర్ణయం తీసుకోవటానికి, మాటమాటకూ ఆలోచించకుండా ఉండటానికి, ఒకవేళ పరిస్థితులు వేరేగా ఉంటే అనుమతి ప్రభుత్వం ఇవ్వాలా, లేదా అనే విషయాలు ఉన్నాయి కాబట్టి అన్ని విషయాలను దృష్టిలో పెట్టుకుని ఈ సవరణను గమనించి ఆమోదించాలని గౌరవసభ్యులను కోరుతున్నాను.

SRI P. KESHAV: Sir, we want division.

SRI NOMULA NARASIMHAIAH: We too press for division.

CHAIRMAN: We will go by Voice Voting. Then, we will go for division.

The question is:

"That the Andhra Pradesh Housing Board (Amendment) Bill, 2006 be taken into consideration."

(PAUSE)

The Motion was adopted and the Bill was considered.

CLAUSE II, CLAUSE I, ENACTING FORMULA AND LONG TITLE

CHAIRMAN: There are no amendments to Clause II, Clause I, Enacting Formula and Long Title and they are before the House. The question is:

"That Clause II, Clause I, Enacting Formula and Long Title do stand part of the Bill."

(PAUSE)

The Motion was adopted and Clause II, Clause I, Enacting Formula and Long Title were added to the Bill.

SRI NOMULA NARASIMHAIAH: We want division.

SRI P.KESHAV: We press for division.

CHAIRMAN: Then, we will go for division.

(PAUSE)

The House divided thus.

Yes: 80
Noes: 37
Neutrals: Nil

SRI K. JANA REDDY (MINISTER FOR HOME): Sir, I beg to move:

"That the Andhra Pradesh Housing Board (Amendment) Bill, 2006 be passed."

CHAIRMAN: Motion moved. The question is:

"That the Andhra Pradesh Housing Board (Amendment) Bill, 2006 be passed."

(PAUSE)

The Motion was adopted and the Bill was passed.

## చట్టబద్ధ తీర్మానము

### 1. 2006, ఆంధ్రప్రదేశ్ ఆబ్కారీ (సవరణ) ఆర్డినెన్సు (2006, ఆర్డినెన్సు నెం.5)(నిరాకరించబడినది)

SRI NOMULA NARASIMHAIAH: Sir, I beg to move:

"That this House disapproves the Andhra Pradesh Excise (Amendment) Ordinance, 2006 (A.P. Ordinance No.5 of 2006) promulgated by the Governor on 25th May, 2006."

CHAIRMAN: Motion moved.

## ప్రభుత్వ బిల్లు

### 2. 2006, ఆంధ్రప్రదేశ్ ఆబ్కారీ (సవరణ) బిల్లు (2006/ఎల్.ఎ.బిల్లు నెం.14) (ఆమోదించబడినది)

SRI KONATHALA RAMAKRISHNA (MINISTER FOR COMMERCIAL TAXES, PROHIBITION AND EXCISE, LAW AND COURTS): Sir, I beg to move:

"That the Andhra Pradesh Excise (Amendment) Bill, 2006 be taken into consideration."

CHAIRMAN: Motion moved.

సా.4-50

శ్రీ కొణతాల రామకృష్ణ: అధ్యక్షా, మే నెల 25 వ తేదీన ఆర్డినెన్స్ ద్వారా కొన్ని చిన్న సవరణలు ఎక్సైజ్ చట్టంలో తీసుకురావడం జరిగింది. మీద్వారా గౌరవసభ్యులను కోరుతూ ఈ సవరణకు ఆమోదం తెలుపవలసిందిగా వారిని కోరుతున్నాను. ఈ బిల్లు ముఖ్యోద్దేశం గతంలో రిటైల్ షాపులన్నింటికీ ఏడాది గడువు మాత్రమే ఉండేది. ఈ సవరణద్వారా రెండు సంవత్సరములకు పొడిగించడం జరిగింది దానితోబాటు గతంలో ఉన్నటువంటి చట్టం ప్రకారం బల్క్ లీటరుకు ప్రూఫ్ లీటరు మీద ట్యాక్స్ ఉండేది. దానితోబాటు ADVALOREM SYSTEM అని విలువపై పన్ను వేసే అవకాశం ఉండేది. ఎనేబ్లింగ్ సెక్షన్ ఇందులో పొందుపరచడం జరిగింది. గతంలో బీర్‌కు బల్క్ లీటర్‌కు పదిహేను రూపాయల పన్ను ఉండేది. దానికి నూట ఇరవై రూపాయల విలువపై ట్యాక్స్ వేసే అవకాశం కూడా ఈ సవరణద్వారా పొందుపరచడం జరిగింది అదే విధంగా IMFL విషయంలో ప్రూఫ్ లీటర్‌కు కూడా రూ.230 ఉండేది. అది కూడా విలువ ఆధారంపై 120 శాతం విధించడానికి అవకాశం కల్పిస్తూ కొన్ని చిన్న సవరణలు చేయడం జరిగింది. వీటికి మీద్వారా సభ్యులందరినీ ఆమోదం తెలుపమని, ఆర్డినెన్స్ బదులు బిల్లును ప్రవేశపెట్టడం జరిగింది.

CHAIRMAN: It is a very small amendment.

SRI NOMULA NARASIMHAIAH: He has not satisfied the House.

శ్రీ పి. కేశవ్: అధ్యక్షా, తమరు అధ్యక్ష స్థానంలో కూర్చుని ఇది చిన్న బిల్లు అని చెప్పడం సముచితం కాదు. బిల్లు చిన్నగా ఉంది, ఒక్క పదమే యాడ్ చేస్తామంటున్నారు కానీ వీరు గ్లాసుల గల గలలతో ఖజానాను కళకళలాడించే ప్రయత్నాలలో ఇది ఒక అడుగు. గతంలో వారు ఏమి చెప్పారో ప్రభుత్వానికి ఒకసారి గుర్తు చేస్తాను. ఇది చాలా ప్రధానమైన బిల్లు. ఈ రోజు ప్రతి బల్క్ లీటర్, ప్రూఫ్ లీటర్‌కు advaloremగా మారుస్తామని ఒకటి తీసుకొచ్చారు. రెండవది ఒక సంవత్సరమున్న కాలపరిమితిని రెండు సంవత్సరాలు చేస్తామంటున్నారు. రెన్యూవల్ పీరియడ్ చేయడానికి మాకు అభ్యంతరం లేదు. ఈ ఎక్సైజ్ పాలసీ మీద ఈ ప్రభుత్వం గతంలో ఏమి చెప్పింది, ఇప్పుడు ఏమి చేస్తున్నది. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో మద్యపానానికి బానిసలైనవారి వల్ల సమాజం ముఖ్యంగా మహిళలు ఇబ్బందులకు గురవుతున్నారని కాంగ్రెస్ పార్టీ గుర్తిస్తుంది. మద్యపానానికి బానిసలు కావడంవల్ల కలిగే నష్టాన్ని ప్రజలకు తెలియజెప్పడానికి, బెల్టు షాపుల మూసివేతకు, పబ్బులు, బార్లు అడ్డూ, అదుపు లేకుండా పెరిగిపోతుండడాన్ని నివారించడానికిగాను మా ప్రభుత్వం చర్యలు తీసుకొంటుందని చెప్పారు.

సా.5.00

ఇది ప్రణాళికలో వుంది సార్. రాజశేఖర్‌రెడ్డిగారు ఎన్నికల ప్రచారంలో గాని, లేకపోతే వారి పాద యాత్ర సందర్భంగా గాని కొంతమంది మహిళలు వారిని కలిశారు. ఏప్రిల్ 13, 15 తేదీలలో కలిసిన మహిళలకు వారు ఒక హామీ ఇచ్చారు. మేము అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ రాష్ట్రంలో బెల్ట్ షాపులనేవి కన్పించకుండా చేస్తామని ఆరోజు చెప్పారు. ఎన్నికలలో ఏమి చెప్పారంటే, మంచినీళ్లు లేకపోయినా మద్యం

మాత్రం ప్రతి ఊరిలో పారుతోందన్నారు. రోశయ్యగారైతే మరీ ముందుకెళ్లి ఉగ్గుపాలతో, పాలసీసాతో చంద్రబాబు మద్యం తాపిస్తున్నారన్నారు. మరి ఈ ప్రభుత్వం ఏమి చేస్తోంది ఈరోజు? ఈరోజు అది రెట్టింపు అయింది. టార్గెట్లకు మించిపోతున్నారు. వీరెలా తాపిస్తున్నారో రోశయ్యగారు చెప్పాలి. గతంలో పుట్టిన పిల్లలకు తాపిస్తే ఈరోజు మీరెవరికి తాపిస్తున్నారు, ఎలా తాపిస్తున్నారు, ఎలా రెట్టింపు అయిందో చెబితే దానికి మేము కూడా చెబుతాం . మేము దశల వారీగా మద్యపాన నిషేధం తీసుకొస్తామని చెప్పారు. ఆరోజు రాజశేఖర్‌రెడ్డిగారు మాట్లాడుతూ చంద్రబాబు ప్రచార వ్యయమే రూ. 350 కోట్లు అవుతోంది, అందులో రూ. 250 కోట్లు మిగిల్చి రైతాంగానికి ఉచిత విద్యుత్‌నిస్తాం, మిగతా దాని నుంచి త్రాగుడును నిరుత్సాహపరిచేందుకు ఉధృత రీతిలో ప్రచారం చేస్తామన్నారు. మరి ఈరోజు దాని మీద ప్రభుత్వం ఎంత ఖర్చు పెట్టిందో వివరాలు చెప్పాలి . ఈరోజు ప్రభుత్వం ఈ బిల్లు లో తీసుకున్న చర్యల వల్ల ఎవరికి లాభం జరుగుతోంది సార్? ప్రభుత్వ ఆదాయం పెరుగుతోందే తప్ప సామాన్యునికి ఎటువంటి ప్రయోజనం చేకూరడం లేదు. ఇటు కంపెనీలకు, అటు ప్రభుత్వానికి లాభం జరుగుతోందే తప్ప సామాన్యుని మీద భారం పడే పరిస్థితి వుంది. ఈనాడు మొలాసిస్ ధర సగానికి సగం తగ్గుతోంది. కాని ప్రభుత్వం గత సంవత్సరంలో ఏ రేట్లకైతే కాంట్రాక్టులు చేసుకున్నారో అదే రేట్లకే కాంట్రాక్టులు చేసుకుని పెద్దపెద్ద కంపెనీలకు లాభాలు వచ్చే వ్యవహరిస్తోంది.

అధ్యక్షా, ఎక్సైజ్ వర్గాల అంచనా ప్రకారం రాష్ట్రంలో 1.13 లక్షల బెల్ట్ షాపులున్నాయి. ఇంకా ఎక్కువే ఉండవచ్చని వారి అసోసియేట్ సభ్యులు (శ్రీ పి. శశిధర్ రెడ్డి) చెబుతున్నారు. దశల వారీగా మద్యపాన నిషేధం అమలు చేస్తామని చెప్పి ఈరోజు బెల్ట్ షాపులను ప్రోత్సహిస్తున్నారు. టార్గెట్లు పెట్టారు, ఆ టార్గెట్లు పూర్తి చేయని వారికి మీరు మెమోలు కూడా ఇస్తున్నారనే విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. వృత్తిపరంగా వున్న గీత కార్మికులకు నష్టం కలుగజేసే విధంగా వారి కడుపుకొట్టి ఈరోజు కంపెనీల ఖజానాలు నింపే విధంగా ప్రభుత్వం జీ.ఓ . నెం . 767 తీసుకొచ్చింది. దాని గురించి కూడా పునరాలోచించాలని కోరుతున్నాను. ఈరోజు అడ్వలోరం అని చెప్పారు, ఎందుకు సార్ ఈ అడ్వలోరం ? గతంలో బల్క్ లీటర్ ప్రూఫ్‌లంటే కేవలం మద్యం మీద మాత్రమే ట్యాక్స్ వుండేది. ఈరోజు అడ్వలోరం అంటే అది వ్యాల్యూ బేస్డ్ అవుతుంది. అడ్డపెట్టె కాస్ట్ దాంట్లో పడుతుంది, ప్యాకింగ్ కాస్ట్, బాటిలింగ్ కాస్ట్, ట్రాన్స్‌పోర్టు కాస్ట్ పడుతుంది. హ్యాండ్లింగ్ ఛార్జెస్ కూడా పడతాయి, ఇవన్నీ పడిన తర్వాత, మళ్లీ దాని మీద కూడా ట్యాక్స్ వేయడం జరుగుతుంది. ఇదేమిటి సార్? చిన్న సవరణతో పెద్ద ఎత్తున ఖజానా నింపుకునే ప్రయత్నం ఇది. రోశయ్యగారు స్పందించాలి, ఖజానా నింపుకుంటూ వారు మౌనంగా వున్నారు. దీన్ని మేము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం . ఇది ధరల పెరుగుదలకు దోహదపడుతుంది. మన రాష్ట్రానికి, పొరుగున వున్న కర్ణాటక రాష్ట్రానికి మధ్య ధరల విషయంలో ఎంత తేడా వుందో చెబుతాను. సి అండ్ డి కేటగిరీ టీచర్స్ బ్రాండ్ కర్ణాటకలో రూ. 850 లకు దొరికితే ఆంధ్రప్రదేశ్‌లో అది రూ. 1600లకు దొరుకుతోంది. హండ్రెడ్ పైపర్స్ అక్కడ రూ. 836 లకు దొరికితే ఇక్కడ రూ. 1270 లకు దొరుకుతోంది . అలాగే పీటర్‌స్కాచ్ అక్కడ రూ. 525 లుంటే ఇక్కడ రూ. 650 లుంది. ధరలు దాదాపు 40 నుంచి 50 శాతం ఎక్కువగా వున్నాయి. వంద శాతం ఎక్కువ వున్న బ్రాండ్లు కూడా వున్నాయి . ధరలు పెంచుతూ తమ ఖజానా నింపుకుంటున్నారు. ధరలు పెంచి కన్‌జమ్షన్ తగ్గిస్తామన్నారు, ధరలే కాదు కన్‌జమ్షన్ కూడా మీరు పెంచుతున్న విషయం స్పష్టమవుతోంది. కేవలం మీ ఖజానాను నింపుకోవడానికే తీసుకుంటున్న ఈ చర్యలను మేము తీవ్రంగా నిరసిస్తున్నాం .

శ్రీ జె. రంగారెడ్డి (మిర్యాలగూడ)ః అధ్యక్షా, ఒక సంవత్సరం వున్న కాల వ్యవధిని రెండు సంవత్సరాలకు పెంచుతున్నట్లుగా ఈ బిల్లులో పేర్కొనడం జరిగింది. ఒక సంవత్సరం ఉండడం వల్ల ఇబ్బందులు ఏర్పడుతున్నాయి అందుకే రెండు సంవత్సరాలు చేస్తున్నామని చెప్పారు. ఒక సంవత్సరం ఉండడం వల్ల ఎంత ఆదాయం వచ్చింది? రెండు సంవత్సరాలు చేయడం వల్ల ఆదాయం పెరుగుతుందా, లేక తగ్గుతుందా స్పష్టంగా చెప్పాలి. ఎక్కడ చూసినా విపరీతంగా ఈ బెల్ట్‌షాపులున్నాయి . ప్రతి మండల హెడ్ క్వార్టర్‌లో, ప్రతి టౌన్‌లో వున్నాయి. ఎక్కడికక్కడ సిండికేట్లుగా ఏర్పడి పెద్ద ఎత్తున రేట్లు పెంచి ప్రజల మీద భారం వేయడం జరుగుతోంది. తాగుడన్నది పెరుగుతోందే గాని తగ్గడం లేదు. ప్రజలకు బాగా తాగించి ఎక్కువ ఆదాయం రాబట్టుకుంటే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందనుకుంటే దాని వల్ల ఉపయోగం లేదు. ప్రజల ఆరోగ్యాన్ని పట్టించుకోవడమే శ్రేయస్కరం తప్ప ఆదాయం వచ్చేది చూడకూడదు. ప్రజల ఆరోగ్యాన్ని కూడా ప్రధానంగా చూడాలి. ఈ బెల్ట్ షాపులు, సిండికేట్ల వ్యవహారంపై చర్యలు తీసుకోవాలి. చాలా కాలంగా వస్తున్న ఒక సంవత్సరం కాల వ్యవధిని రెండు సంవత్సరాలు చేయవలసిన అవసరం లేదు. ఒక సంవత్సరం సరిపోతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ జి. దేముడు (చింతపల్లి) ః అధ్యక్షా, వైన్ షాపుల వారి ఒత్తిడితోటే ఒక సంవత్సరం నుంచి రెండు సంవత్సరాలకు ఈబిల్లు ద్వారా మారుస్తున్నట్లు కనబడుతోంది. గత ప్రభుత్వం చేసిన పనులే ఈ ప్రభుత్వం కూడా చేస్తూపోతోంది. ఎందుకంటే ఇప్పుడు బడి ముందు, బడి వెనకాల, గుడి ముందు, గుడి వెనకాల ఈ వైన్ షాపులకు అనుమతులు ఇస్తున్నారు. ముఖ్యంగా ఈ బెల్ట్ షాపులు కోకొల్లలుగా వచ్చి గిరిజన తండాల మీద ఎక్సైజ్ పోలీసులు దాడులు చేస్తున్నారు. బెల్ట్ షాపుల యజమానుల ఒత్తిడితోటే ఈవిధంగా దాడులు చేస్తున్నారు. చాలా మంది గిరిజనులు మరణించడం కూడా జరిగింది. గత ప్రభుత్వం చేసినట్టే ఈ ప్రభుత్వం కూడా చేస్తే ఇక మీరు చేసిన మెరుగు, మేలు ఏముంది? తక్షణమే బెల్ట్ షాపులను తగ్గించాలి . గిరిజనుల మీద ఎక్సైజ్ పోలీసుల దాడులను అరికట్టాలని మనవి చేస్తున్నాను.
సా.5.10

శ్రీ జి. కిషన్ రెడ్డి : అధ్యక్షా, ఎన్.టి. రామారావు అధికారంలోకి వచ్చిన తరువాత ఈ రాష్ట్రంలో మద్యపాన నిషేధం పెడితే, దానికి పాతర వేసి, ఆ రోజున రాష్ట్రంలో పునరుద్ధరించబడింది. నా నియోజకవర్గంలో రెండు, మూడు నెలల కిందట ఏడెనిమిది మంది చనిపోయారు. నేను ఏ రాజకీయ పార్టీని విమర్శించడం కోసం చెప్పడం లేదు. అయితే బిజెపి కాని, కాంగ్రెస్ పార్టీ గాని, టి.డి.పి. గాని ఈ దేశంలోని అన్ని రాజకీయ పార్టీలు ఆలోచన చేయవలసిన విషయం. నా నియోజకవర్గంలోని ప్రతి బస్తీలో పొద్దున బ్రేక్‌ఫాస్ట్ మొదలుపెడితే, ఇదే పని. ఇంటి పనులు పట్టించుకోరు. తాగుతూ, తిరుగుతుంటారు. ఈ రోజు ప్రజల చేత ఎన్నుకోబడిన సంక్షేమ ప్రభుత్వాలు ప్రజల్లో ఉన్న బలహీనతలతో వ్యాపారం చేసి, ఖజానా నింపుకోవడానికి ఢిల్లీ నుండి గల్లీ వరకు ఉన్న ప్రభుత్వాలు ప్రయత్నం చేస్తున్నాయి. మహానుభావుడు ఎన్టీఆర్ తీసుకుని వచ్చిన మద్యపాన నిషేధాన్ని మన తెలుగుదేశం పార్టీ మిత్రులు ఏ రకంగా బొక్క కొట్టారో మనందరికీ తెలుసు. అదే విధంగా ఈ ప్రభుత్వం కూడా అనేక విషయాలు చెప్పింది. మన గౌ.ఆర్థిక మంత్రిగారు మద్యపాన నిషేధానికి గాను ప్రచారం చేసే నిమిత్తం బడ్జెట్‌లో రూ.10 కోట్లు పెట్టారు. కాని అందులో నుండి ఒక్క నయాపైస కూడా మద్యపాన నిషేధ ప్రచారానికి ఖర్చు పెట్టిన పాపాన పోలేదు. పేపర్లు మీద ఖర్చు పెట్టినట్లుగా చూపిస్తే నేనేమి చేయలేను. మొన్న జరిగిన ఎన్నికల్లో బేవరేజెస్ కార్పొరేషన్ మద్యాన్ని సప్లయ్ చేయలేకపోయింది. కోట్లాది రూపాయల టర్నోవర్ జరిగింది.

కార్పొరేషన్ సప్లయ్ చేయలేకపోవడంతో, బ్లాక్ మార్కెటర్స్ తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల నుండి తీసుకుని వచ్చి రాజకీయ పార్టీలకు సరఫరా చేశారు. ఆ విధమైన దుస్థితి ఏర్పడితే, మరి ఈ రాష్ట్రాన్ని, ఈ దేశాన్ని ఎవరు రక్షించగల్గుతారో మనమంతా ఆలోచించవలసిన అవసరం ఉంది. ఇప్పుడు ఇక్కడ ముఖ్యమంత్రిగారు, ఆర్థిక మంత్రి రోశయ్యగారు కూడా ఉన్నారు. మద్యపానం వల్ల ఎక్కడెక్కడ ఎంత మంది చనిపోతున్నారు అనే విషయాన్ని ఎప్పుడైనా సర్వే చేయించారా? కనీసం అటువంటి సర్వే జరిపించి, ఎంత మంది చనిపోతున్నారు, ఎన్ని కుటుంబాలు నాశనం అయిపోతున్నాయి అని తెలుసుకుంటే మద్యపాన ప్రభావం గురించి ప్రభుత్వానికి ఒక అవగాహన వస్తుంది. రాజకీయ దృక్పథంతో కాకుండా సంక్షేమ ప్రభుత్వంగా ఆలోచించవలసిన అవసరం ఉందని నేను రోశయ్యగారికి చెపుతున్నాను. దయచేసి నేను చెప్పిన విషయాలను దృష్టిలో పెట్టుకుని ముందుకు వెళ్లవలసిన అవసరం ఉందని చెప్పి తెలియచేస్తున్నాను.

శ్రీ కొణతాల రామకృష్ణ : అధ్యక్షా, మద్యపానం అనే దానిని సామాజికంగా అమలు చేయడం అంత సులువైన పని కాదని చరిత్రే నిరూపించింది. చాలా రాష్ట్రాలు, దేశాలు అమలు చేయాలని చెప్పి భావించి, విఫలమైన సందర్భాలు అనేకం చూశాము. గత ప్రభుత్వం కూడా అమలు చేసే ప్రయత్నం చేసి, వారు కూడా వైఫల్యం అయిన సంగతి తెలిసిందే. సిండికేట్స్ పెరిగి, ఇల్లిసిట్ డిస్టిలేషన్ వచ్చి, వందలాది మంది చనిపోయిన పరిస్థితిని కూడా చూశాము. ఏది ఏమైనప్పటికీ, ఈ ప్రభుత్వం దశల వారీగా అయినాసరే మద్యపానాన్ని తగ్గించాలని, అవేర్‌నెస్ క్రియేట్ చేయాలని, సమాజంలో మార్పు తీసుకుని రావాలని, ప్రతి ఒక్కరిలో ఆ కోరిక కల్గకుండా మార్పు తీసుకుని రావాలని ప్రయత్నిస్తోంది. మనం గుర్రాన్ని చెరువు దగ్గర వరకు తీసుకుని వెళ్లగలం గాని, నీళ్లు తాగించలేము కదా !

(శ్రీ పి. కేశవ్ నుండి అంతరాయం )

గతంలో ఉన్న వైన్ షాప్స్, బార్ షాప్స్ సంఖ్యను కంపేర్ చేస్తే, ఈ రెండు సంవత్సరాలలో వాటి సంఖ్యను 1200 వరకు తగ్గించడమయింది. 2002-03 సం.లో 8830 వైన్ షాపులు, బారు షాపులు ఉంటే, ఇప్పుడు 2006-07 సంవత్సరానికి 7600కు తీసుకుని రావడమయింది. ఈ ఏడాది ఇంకా తగ్గించే కార్యక్రమం చేస్తున్నాము. సుమారు 1200 తగ్గించడమయింది. అదే కాకుండా,

(సిండికేట్లు పెరిగాయని శ్రీ పి. కేశవ్ అనగా )

సిండికేట్లును కూడా తగ్గించడమయింది. అయితే రెన్యూవల్‌ను రెండు సంవత్సరాలకు చేయడానికి ముఖ్య కారణం, పరిపాలన సౌలభ్యం కొరకే. ప్రతి ఏడాది ఈ ప్రక్రియ వల్ల చాలా ఇబ్బంది కల్గుతోంది. కాబట్టి రెండు సంవత్సరాలకు ఒకసారి రెన్యూవల్ చేయాలనే ఆలోచనతో ఈ నిర్ణయం తీసుకున్నాము. దీనితోపాటు, మద్యపానాన్ని దశల వారీగా రద్దు చేయడానికి కావలసిన ప్రచారం చేయడానికి సుమారు రూ.10 కోట్లు కేటాయించి, దీనికి సంబంధించి త్వరలోనే ఎలక్ట్రానిక్ మీడియా, రేడియోల ద్వారా వివిధ రకాలుగా ప్రజల్లో అవేర్‌నెస్ క్రియేట్ చేయడానికి కావలసిన ఏర్పాట్లు జరుగుతున్నాయి. అదే కాకుండా, ప్రొక్యూర్‌మెంట్ విషయంలో గత ఏడాది ప్రొక్యూర్‌మెంట్ పాలసీ తీసుకుని, పారదర్శక విధానంతో కార్యక్రమం చేపట్టడం అయింది. గత ఏడాది తీసుకున్న ప్రొక్యూర్‌మెంట్‌లో కూడా గతంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం అయిదు సంవత్సరాలపాటు ఒక్కటే ప్రొక్యూర్‌మెంట్ రేటును కంటిన్యూ చేసిన సందర్భాన్ని గుర్తు చేస్తున్నాను. పాపం కేశవ్‌గారు మరిచిపోయారు. 2001 లో పెట్టిన దానిని 2005 వరకు అదే కంటిన్యూ చేశారు. ఈ ప్రభుత్వం

వచ్చిన తరువాత, ప్రొక్యూర్‌మెంట్‌లో మీడియం రేంజ్‌లోనూ, ప్రీమియం రేంజ్‌లోనూ వారు 2001లో తీసుకున్న రేట్లు కంటే తక్కువ రేట్లకే ప్రొక్యూర్‌మెంట్ చేయడం జరిగింది. ...

శ్రీ పి. కేశవ్ : మొలాసిస్ రేటు సగానికి సగమయింది.

శ్రీ కొణతాల రామకృష్ణ : మీరు ఉన్నప్పుడు ఇ.ఎన్.ఏ. రేటు రూ.21 ఉండేది మీరు ఫిక్స్ చేసినపుడు. ఇప్పుడు అది 32 నుండి 35 రూ.లు అయింది. ఇఎన్ఏ రేటును బట్టి నిర్ణయం తీసుకుంటాము. మొలాసిస్‌ను బట్టి కాదు. మీ ప్రభుత్వంలో చేసిన లెక్కలు తీద్దాం. రెడీగా ఉన్నాము. అంతే కాదు అధ్యక్షా, 1997లో వారు ఫైనలైజ్ చేసేటప్పుడు కూడా ఇతర రాష్ట్రాల కంటే తక్కువ కోట్ చేస్తే ఇస్తామని చెప్పినటువంటి వారు, ఇతర రాష్ట్రాల కంటే ఎక్కువ రేట్ల ప్రొక్యూర్‌మెంట్ చేసిన సందర్భాలున్నాయి. ఆ వ్యవహారం సుప్రీంకోర్టు వరకూ వెళ్లింది. అందువల్ల గత చరిత్రలోకి వెళ్లడం మంచిది కాదు. ఇప్పుడు పారదర్శక విధానంతో ఒక రిటైర్డ్ హైకోర్టు జడ్జిని పెట్టి, ఒక ఐఏఎస్ ఆఫీసర్‌ను, ఒక ఛార్టెడ్ అకౌంటెంట్‌ను పెట్టి వారి ద్వారా ఈ టెండర్లు ఫైనలైజ్ చేయడం జరుగుతోంది.

సా . 5 . 20

దీనితోపాటు మనకు విలువ ఆధారిత పన్ను విషయంలో సామాన్యులకు చాలా నష్టం జరుగుత్నుది, త్రాగడానికి చాలా ఖరీదుగా ఉందని చెబుతున్నారు . ఇప్పుడు వున్న స్లాబ్ సిస్టంలో ఒకే రేటు ఉంటుంది . రు . 400 ల వరకు ఒకరేటు, రు 400 నుండి రు . 700 వరకు ఒక రేటు ఉంది . రు . 700 దాటిన తరువాత ఒక రేటు ఉంది . ఎంత విలువ ఉంటే దాని మీదనే ట్యాక్స్ వేసే పద్ధతి వలన తక్కువ రేటు ఉన్న వాటికి తక్కువ, ఎక్కువ రేటు ఉన్నవాటికి ఎక్కువ మద్యం సరఫరా అయ్యే అవకాశం ఉంటుంది కాబట్టి కేశవ్‌గారు చెప్పినట్లు ఈ వాల్యూ యాడెడ్ ట్యాక్స్ వలన సామాన్యులు ఇబ్బంది పడే అవకాశం లేదని తెలియజేస్తున్నాను . దీనితోపాటు రెండు సంవత్సరాలు పెట్టడం వలన ఆదాయం పెరిగింది అన్నారు . వాస్తవానికి మందుతాగేవారిని బాగా ప్రోత్సహిస్తున్నారు అని కేశవ్‌గారు, ఇతర గౌరవసభ్యులు కూడా తెలియజేశారు . గతంలో 1999 నుండి 2004 వరకు తాగింది 11 . 5 శాతం వరకు గ్రోత్‌రేటు ఉంటే ఇప్పుడు 7 . 5 శాతం మాత్రమే గ్రోత్ రేటు ఉంది . ఆదాయం కూడా రెండు సంవత్సరాలు పెట్టడం వలన రు 825 కోట్లు వచ్చింది . గతంలో రు 320 కోట్లు లైసెన్సు ఫీజుల వలన ఉండేది రు . 500 కోట్లు అదనంగా ఆదాయం వచ్చింది . లైసెన్సు ఫీజు రీటెయిలర్స్ ఇచ్చే మార్జిన్, కారణం ఏమిటో తెలియదు గానీ వారి కాలంలో చాలా ఎక్కువ మార్జిన్ రీటెయిలర్స్‌కు ఉండేది . ఇప్పుడు ఆ మార్జిన్ తగ్గి ప్రభుత్వానికి వచ్చే ఆదాయం పెరిగింది తప్ప లిక్కర్ వాల్యూం కన్‌జప్షన్ మీద పెరిగింది కాదు . వారిటైంలోనే ఎక్కువ ప్రోత్సహించారు, వారి టైంలోనే ఎక్కువ షాపులు ఉన్నాయి, వారి టైంలోనే ఎక్కువ అమ్మకం జరిగింది . రీటెయిలర్స్‌కు మార్జిన్ తగ్గింది కాబట్టి వారి ప్రాఫిట్ తగ్గి, ఆ మార్జిన్ ప్రభుత్వానికి వచ్చే ఆదాయం పెరిగింది కాబట్టి రెవిన్యూ పెరిగిందని తెలియజేస్తున్నాను . ఇది కాకుండా సోదరులు అక్బరుద్దీన్ ఒవైసీ గారు తెలియపరచిన విధంగా ఏమన్నా స్పెసిఫిక్ కేసు ఉంటే ఎక్కడయినా వయొలేట్ చేసి షాపులు ఇచ్చిన పరిస్థితి ఉంటే తప్పకుండా అధికారుల మీద చర్యలు తీసుకుంటాము . కొంతమంది అధికారులను సస్పెండ్ చేయడం కూడా జరిగింది . అటువంటిది ఉంటే తప్పకుండా వారిపైన చర్య తీసుకోవడం జరుగుతుంది . హైకోర్టు ఆదేశాల ప్రకారం స్టిప్యులేట్ కండిషన్స్ ఫాలో కావాలని క్లియర్‌గా ఇనస్ట్రక్షన్స్ ఇచ్చారు . అటువంటిది ఉంటే గౌరవసభ్యులు ఆ డీటెయిల్స్ ఇస్తే

చర్యలు తీసుకుంటాము . ఇతర రాష్ట్రాలతో కంపేర్ చేసినపుడు ఈ రాష్ట్రంలో చాలా ఎక్కువ రేట్లు ఉన్నాయని తెలియజేశారు . ఇతర రాష్ట్రాలతో కంపేరిటివ్ స్టేట్‌మెంట్ కావాలంటే ఎంఆర్‌పి రేట్లు చూస్తే బ్యాగ్‌పైపర్ రీటెయిల్ ఆంధ్రరాష్ట్రంలో రు 39 . 50 , కర్ణాటకలో రు 52, కేరళలో రు 80 తమిళనాడులో రు 64 ఉంది . ఈ రకంగా రేట్లు కావాలంటే గౌరవసభ్యులకు పంపుతాను . పర్చేజ్‌ప్రైస్, ప్రొక్యూర్‌మెంట్ ప్రైస్ తీసుకున్నా బాగ్‌పైపర్ విషయంలో ఆంధ్రరాష్ట్రంలో రు 400 అయితే, కర్ణాటకలో 649, కేరళ లో రు 712, తమిళనాడులో 484 ఈ విధంగా కేశవ్‌గారికి తెలిసినట్లు నాకు ఆ బ్రాండ్స్ అవి స్పష్టంగా తెలియవు . ఏ బ్రాండ్ ఎంత రేటు అనేది ఈ గౌరవసభలో చదవడం అంత సమంజసం అనిపించలేదు . కావాలంటే ఆ లిస్ట్ వారికి పంపుతాను . ఈ బిల్లును ఆమోదించవలసిందిగా కోరుతున్నాను .

శ్రీ పి . కేశవ్ ః సర్, బేసిగ్గా మంత్రిగారు బిజినెస్ మ్యాన్ . ఆ సంఖ్యా శాస్త్రాన్నంతా ఉపయోగించి తనకు కన్వీనియంట్‌గా ఉన్న ఫిగర్స్ చెప్పారు . రాష్ట్రంలో బెల్ట్ షాపులు ఉన్నాయా ? ఉంటే ఎన్ని వున్నాయని ప్రభుత్వం, అధికార వర్గాలు అంచనా వేశారు ? నేను అడిగితే గతంలో కంపేరిజన్, ఇంకొకటి చెబుతారు అది వేరే సంగతి . 2003-04 లో ప్రభుత్వం ఆదాయం ఎంత ? 2005-06 లో ప్రభుత్వం ఆదాయం ఎంత వీటికి చెప్పండి . మంత్రిగారు అంతా సవ్యంగా ఉందని చెప్పే ప్రయత్నం చేశారు . సాక్షాత్తు రాష్ట్ర హైకోర్టు ఏమని కామెంట్ చేసింది ? ఎంత భయకరమైన అక్షింతలు వేసింది ? పరువు కాపాడుకోడానికి బెంచ్‌కి వెళ్లి స్టే తెచ్చుకున్నారు ఈ పాలసీ మీద , అది చెప్పి ఉంటే బాగుండేది, చితికిపోతున్న కుటుంబాల గురించి , ఆ పిల్లల భవిష్యత్తు గురించి, త్రాగునీటి సరఫరా లేని గ్రామాల గురించి ఈ ప్రభుత్వం ఆలోచించడం లేదు గానీ మద్యం పెంపకాల మీద ఆలోచిస్తున్నాయి . ఇందిరమ్మ రాజ్యం అంటే ఇంటింట మద్యం అన్నట్లుగా తయారయింది సార్ . ఈ పాలసీని డోర్ డెలివరీ సిస్టం వరకు ఈ ప్రభుత్వం తీసుకుని వెళ్లింది సార్, అది మర్చిపోయి, మంత్రిగారు అట్లా చేశాము, ఇట్లా చేశాము అని చెబుతున్నారు, దయచేసి ఈ రెండింటికి క్లారిఫికేషన్ ఇవ్వాలని కోరుతున్నాను .

శ్రీ నోముల నర్సింహయ్య ః సార్, మద్యం షాపులకు సంబంధించి ఈ రెండున్నర సంవత్సరాలలో ఎన్ని షాపులు అదనంగా పెరిగాయనే దానిమీద వివరాలు ఇస్తే బాగుంటుంది . ఆదాయం పెరిగిందని ఒప్పుకుంటున్నారు . దానితోపాటు బెల్ట్ షాపులకు సంబంధించి రెవిన్యూ మంత్రిగారు ఇక్కడ కూర్చున్నపుడు అధికారులతో దాదాపు రెండు మూడు గంటలు గొడవ చేశారు . బెల్ట్ షాపులు గ్రామాలలో పెరిగిపోయాయి . బెల్లంతో చేసే నాటుసారా భరించలేకుండా పోయింది . దీనిని కంట్రోల్ చేయడానికి వీలు లేకుండా పోయింది . బెల్ట్ షాపుల సంఖ్య పెరిగిందా, తగ్గిందా ? ప్రతి షాపు లైసెన్సు రెండు సంవత్సరాలకు చేసి వారికి రేషన్ పెడుతున్నారు . ఇంత డ్రా చేయాలి, ఖచ్చితంగా అమ్మాలని ఖచ్చితంగా కోటా సిస్టం పెడుతున్నారు . వారు విధిలేక రకరకాలుగా మద్యం అమ్ముతున్నారు . బెల్ట్ షాపుల పేరుతో విస్తారంగా అమ్ముతున్నారు . నిజమా కాదా అనేది మంత్రిగారు చెప్పాలి . లైసెన్సులు తీసుకున్నపుడు, మద్యం షాపులు ఎక్కడ ఉండకూడదు అని ప్రొహిబిట్ చేశారో ఆ ప్రాంతాలలో చాలా ఎక్కువగా ఉంటున్నాయి . నేను ఏమంటున్నాను అంటే ఎంఆర్‌వోల ద్వారా మండలాల్లో పూర్తి వివరాలు తీసుకుని, లొకేషన్ ఫిక్సప్ చేయించి, రిపోర్టు తెప్పించుకుంటే ఖచ్చితంగా యాక్షన్ తీసుకుంటే ప్రయోజనం కలుగుతుంది . కొంత వూరట కలుగుతుంది . ఈ మద్యానికి సంబంధించి దీనితో పాటు ఇది ఎక్సయిజ్‌లోనే వస్తుంది, ఈ ట్యాడీ ట్యాపర్స్ వారికి ప్రభుత్వం రు . 1లక్ష ఎక్స్‌గ్రేషియా ఇచ్చేది . మినిస్టరుగారే దానికి కన్సరన్ కాబట్టి , కమీషనర్ గారు, అధికారులు ఉన్నారు కాబట్టి ఇప్పుడు ఆ ఎక్స్

గ్రేషియా తీసివేశారు . ఈ గీత కార్మికులకు సంబధించి ఇన్స్యూరెన్స్ చేస్తేనే, లైసెన్సు ఉంటుంది, అడ్డాకు కడుతున్నారు . ఇన్స్యూరెన్స్ రు . 60 చేస్తేనే వాళ్లకు ఇన్స్యూరెన్స్ వస్తుంది, ప్రభుత్వం గీత కార్మికుడికి కొంత దీంట్లో నుండి ఎక్స్ గ్రేషియా ఇచ్చేది పోయి ఇన్స్యూరెన్స్‌కు అప్పగించితే ఎట్లా సార్ ? మొదటి నుండి మనం అంతో ఇంతో లాభం చేస్తామని అనుకున్నాము గానీ ఈ పాలసీని మార్చడం వలన బరువును దించివేసుకున్నట్లుగా తయారయింది, చేతివృత్తుల వారికి దారుణమైన అన్యాయం జరిగింది . దీనిని ఏ రకంగా అరికడతారు ? ఇది ఎక్సయిజ్ సబ్జక్టు, దీనికి ఏమి ఆలోచిస్తారో చెప్పాలని కోరుతున్నాను .

సా.5.30

శ్రీ జి. కిషన్‌రెడ్డి: అధ్యక్షా, నేను ఒక విషయం క్లియర్‌గా అడిగాను. ఈరోజు మనం మద్యపాన నిషేధ శాఖ పెట్టాము. కనీసం ' నిషేధం' అనేది తీసివేసి మద్యపాన శాఖ అని పేరు పెడితే బాగుంటుంది. లేదా మద్య ప్రమోషన్ శాఖ అని పేరు పెట్టండి. గ్రామాల వారీగా మద్యపానం కారణంగా అనారోగ్యానికి గురియై చనిపోతున్న వారి వివరాలు సేకరించే సిస్టం వుండడం చాలా అవసరం . దానికోసం ప్లాన్ చేస్తే బాగుంటుంది. ఈరోజు గ్రోత్ రేట్ తగ్గిందని అంటున్నారు. నేడు బెల్ట్ షాప్స్ పెరిగిన కారణంగా గ్రోత్ తగ్గిందా? లేదా దొంగ సరుకు సప్లయ్ కారణంగా ప్రభుత్వానికి గ్రోత్ రేట్ తగ్గిందా? బస్తీలలో త్రాగేవారి సంఖ్య తగ్గడం లేదు. గ్రోత్ రేట్ ఏవిధంగా తగ్గింది? ఇటీవల హైకోర్ట్ ఒక డైరెక్షన్ యిచ్చింది. కల్లు దుకాణాల మూతకు దారితీసిన జీవో 767 రద్దు చేస్తూ వెంటనే ఆ దుకాణాలు తెరవడానికి అనుమతి యివ్వాలని రాష్ట్ర హైకోర్ట్ ప్రభుత్వానికి డైరెక్షన్ యిచ్చింది. ఎందుకు ఆ డైరెక్షన్ యింప్లిమెంట్ చేయడం లేదు? హైదరాబాదులో ఫుట్‌పాత్ షాప్స్ తీసివేస్తామని అంటారు. ప్రజలకు యిబ్బందులు కలిగిస్తారు. కల్లు దుకాణాలు తెరవాలని హైకోర్టు డైరెక్షన్ యిస్తే ప్రభుత్వం ఎందుకు తెరవడం లేదు? జవాబు చెప్పవలసిందిగా కోరుతున్నాను.

SRI AKBARUDDIN OWAISI: Mr. Chairman, Sir, a large number of wine shops in Hyderabad Twin Cities are voilating the rule provision of establishing wine shops fifty and hundred meters of distance from educational instituions and religious places. I request the Government to kindly direct the authorities concerned to identify these shops which are violating the rule provision and initiate immediate necessary action against them. Further, the belt shops which are increasing day in and day out should be brought down. The entire House, I hope and believe, might have surprised to know the fact that from starting to ending of the recent Panchayat Election process, more than Rs. 100 croes was spent over the illicit liquor by various political parties. During the said process, the Excise and Revenue Departments have generated nearly an amount of Rs. 220 crores. I am really surprised. The Hon'ble Minister has just now stated that the percentage of linquor drinkers has considerable come down in the State. ***"Peene wale cum haito sharab ke dhukane kaise budrahe hai"?*** I am at a very loss to understand as to how the turn over is being increased when the percentage of drinkers is coming down. How is it possible?

శ్రీ కొణతాల రామకృష్ణ: అధ్యక్షా, కేశవ్ గారు మాట్లాడుతూ రాష్ట్రానికి ఆదాయం పెంచారని చెబుతున్నారు. అప్పుడు వాల్యూం కంజమ్షన్ గ్రోత్‌కు, యిప్పుడు వాల్యూం కంజమ్షన్ గ్రోత్‌కు తేడా వుంది. అప్పుడు వాల్యూం కంజమ్షన్ గ్రోత్ 11.5 కాగా ఇప్పుడు 7.5 వుంది. రెండు సంవత్సరాల్లో ఈ విధంగా నమోదయిందని చెప్పాను. అంతే కాకుండా ఈ ఏడాది మొదలు పెట్టి కావాలంటే యింకా బడ్జెట్ పెంచడానికి చర్యలు తీసుకుంటాము. కొన్ని ఫిల్మ్స్ కూడా తీయించడం జరుగుతుంది. బెల్టు షాప్స్ లేవు అని చెప్పడం

లేదు. మా నోటీసుకు వచ్చిన బెల్ట్ షాప్స్ విషయంలో చర్యలు తీసుకుంటున్నాము. బెల్ట్ షాప్స్ అనేవి లైసెన్స్డ్ షాప్స్ కాదు కాబట్టి లెక్కలు మా దగ్గర లేవు అధ్యక్షా.

శ్రీ పి. కేశవ్ : వారు ఇటువైపు వున్నప్పుడు లెక్కలు కట్టి ఇదే శాసనసభలో చెప్పారు. అధికారంలోకి వచ్చిన తరువాత లెక్కలు లేవంటున్నారు సర్.

శ్రీ కొణతాల రామకృష్ణ: పేపర్లలో యిచ్చిన వారు సమాధానం చెప్పాలి. నా దగ్గర సమాచారం లేదు. నా నోటీసుకు వచ్చిన వాటి విషయంలో కల్తీకి సంబంధించి తీవ్ర చర్యలు తీసుకుంటున్నాము. 1950 షాప్స్ సీజ్ చేసి చర్యలు తీసుకోవడం జరిగింది. పిడి యాక్ట్ క్రింద కేసులు బుక్ చేయడం జరుగుతుంది. ఇల్లిసిట్ లిక్కర్‌కు సంబంధించి , వెస్ట్ గోదావరి జిల్లా కొవ్వూరులో యిల్లిసిట్ డిస్టిలరీ పెట్టుకొని, గవర్నమెంట్ లేబుల్స్, స్టిక్కర్స్ పెట్టుకొని బిజినెస్ చేస్తూ వుంటే , పెద్ద స్థాయిలో వారిపైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ట్యాడీ షాప్స్ విషయంలో కిషన్‌రెడ్డి గారు, నర్సింహయ్య గారు అడిగారు. జీవో 767 ప్రకారం మరలా రెన్యూ చేసి లైసెన్సులు తీసుకొని చేయాలని హైకోర్టు ఆదేశాలు యిచ్చింది. దీనికి సంబంధించి సుప్రీం కోర్టుకు వెళ్లడం జరిగింది. సుప్రీంకోర్టు యింటీరిం డైరెక్షన్స్ యిచ్చి స్టే యిచ్చింది. అందువల్ల దీనిపై తదుపరి చర్యలు తీసుకోవడం లేదు. ట్యాడీ ట్యాపర్స్‌కు ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత చాలా వెసులుబాటు కల్పించింది. వారి నుండి గతంలో రు. 54 కోట్ల ఆదాయం వుంటే, యిప్పుడు రు. 14 కోట్లు వస్తోంది. గతంలో రెన్యువల్ ఫీజ్ రు. 400 వున్నదాన్ని యిప్పుడు రు.50, రు. 25కి తగ్గించడం జరిగింది. గతంలో చనిపోయిన ట్యాడీ ట్యాపర్స్‌కు ఎక్స్‌గ్రేషియా రు. 50 వేలు వున్న దాన్ని రు. 1 లక్ష చేయడం జరిగింది. ముఖ్యమంత్రిగారు తగు శ్రద్ధ తీసుకొని రు.1 లక్ష సరిపోదని, రు. 2 లక్షలు చేశారు. అంతే కాకుండా శాశ్వత అంగవైకల్యం కలుగుతే రు. 50 వేలు యిచ్చే ఏర్పాటు చేశారు. వారు రు. 60 కట్టనక్కరలేదు. ప్రభుత్వమే ప్రీమియం కట్టే ఏర్పాటు చేస్తుంది. అంతే కాకుండా గతంలో ట్యాడీ ట్యాపర్స్ 2 లక్షల 75 వేలమంది కాగా యిప్పుడు అదనంగా మరొక 5 వేలమందిని చేర్చుకోవడం జరిగింది. షాప్స్ విషయంలో గతంలో 12,300 షాప్స్ వుండగా యిప్పుడు 12,640, అంటే అదనంగా 340 షాప్స్ యిచ్చే ప్రక్రియ మొదలయింది. సియంసిఆర్ఐ అనే యిన్‌స్టిట్యూట్ మైసూరులో వుంది. అది ఫుడ్ టెక్నాలజీ యిన్‌స్టిట్యూషన్. ట్యాడీ ఏ విధంగా ప్రిజర్వ్ చేసుకొని సెల్ఫ్ లైఫ్ పెంచుకోగలం అనే విషయంలో రీసెర్చ్ చేసి ఫైండింగ్స్ యివ్వవలసిందిగా ప్రభుత్వం ద్వారా వారిని కోరాము. ఆవిధంగా చేస్తే ఎడల్ట్రేషన్ తగ్గుతుంది. రియల్ ట్యాడీ ట్యాపర్స్‌కు మేలు జరిగి వేల్యూ ఎడిషన్ వచ్చే విధంగా ప్రభుత్వం చిత్తశుద్ధితో కార్యక్రమాలను చేపడుతోంది. శ్రీలంకలో ట్యాడీ నుండి వైన్ తయారవుతోంది. దాన్ని గురించి తెలుసుకునేందుకు డిపార్ట్‌మెంట్ అధికారులను పంపించే ఏర్పాటు చేస్తున్నాము. ఆ విధంగా ట్యాడీ ట్యాపర్స్‌ను ఆదుకోవడానికి కావలసిన ఏర్పాట్లు ముఖ్యమంత్రి గారి ఆదేశాల మేరకు చేయడం జరుగుతోంది. ఈ బిల్లును ఆమోదించవలసిందిగా తమ ద్వారా సభ్యులందరినీ కోరుతున్నాను.

శ్రీ జి. కిషన్ రెడ్డి: అధ్యక్షా, మద్య పాన నిషేధానికి సంబంధించి నా మనవి ఏమంటే కనీసం ఒకరోజు ఫ్లోర్ లీడర్స్‌తో సమావేశం ఏర్పాటుచేయమనండి. ఖర్చు చేసే డబ్బు ఏవిధంగా ఖర్చు చేస్తున్నారు? ప్రజా సంఘాలను, మహిళా సంఘాలను కూడా యిందులో యిన్‌వాల్వ్ చేయవచ్చు. త్రాగేవారు పెరుగుతున్నప్పటికీ సంక్షేమ రాజ్యంలో మనం నిర్వర్తించవలసిన బాధ్యతలు వున్నాయి. మద్యనిషేధం అని పేరు పెట్టినందుకైనా స్పందించవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కొణతాల రామకృష్ణ: వారి సజెషన్ పరిశీలిస్తాను. మద్యం త్రాగని సభ్యులు వుంటే వారితో కమిటీ వేస్తాము.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, మంత్రి గారికి తమ ద్వారా ఒక వినతి . ఎక్సయిజ్‌కి సంబంధించి , గీత కార్మికులకు సంబంధించి ఎక్స్‌గ్రేషియా చెల్లించడంలో యిన్సూరెన్స్ పెట్టారు. రు. 65 కట్టిన వారికి యిస్తామంటున్నారు. ఇది ' కొండ నాలుకకు మందు వేస్తే ఉన్న నాలుక వూడింది' అన్నట్లుగా వుంది. ఇది ఎందుకు? అంతే కాకుండా యంఆర్‌వోతో ఎంక్వయిరీ చేయించండి అన్నాము. నిబంధనలకు వ్యతిరేకంగా వుంటే తీసివేయండని అన్నాము. నాటు సారాకి సంబంధించి చెప్పాము. ఈ మూడు అంశాలకు సంబంధించి మంత్రిగారిని చెప్పమనండి.

శ్రీమతి పి. అరుణ (గజపతినగరం): మంత్రిగారు 'శాసనసభ్యులు' అన్నారు. మహిళలు త్రాగే పరిస్థితి ఎక్కడా లేదు. ఎవరైనా వున్నారేమో నాకు తెలియదు. వారిని కూడా సభ్యులుగా తీసుకోవాలి.

శ్రీ కొణతాల రామకృష్ణ: సభ్యులు అంటే మహిళా సభ్యులు అని కూడా వస్తుంది. నాకు అనుమానం లేదు, వారికి అనుమానం వుందేమో?
సా.5.40

చైర్మన్ : మంత్రి గారూ, నోముల నర్సింహయ్య గారు చెప్పిన విషయాన్ని గురించి కూడా ఒక క్లారిఫికేషన్ ఇవ్వండి.

శ్రీ కొణతాల రామకృష్ణ : సర్, ప్రస్తుతం రు.2 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వడం జరుగుతోంది. గత ప్రభుత్వ హయాంలో చెల్లించని ఎక్స్‌గ్రేషియా బ్యాక్‌లాగ్ అమౌంట్స్‌ను కూడా ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఇవ్వడం జరుగుతోంది. అప్ టు డేట్‌గా ఎప్పటికప్పుడు ఎక్స్‌గ్రేషియా చెల్లించాల్సిందిగా ఆదేశాలను ఇవ్వడం జరుగుతోంది. అందువల్ల వారికి అన్ని సంక్షేమ కార్యక్రమాలనూ కూడా అమలు చేయడానికి ఈ ప్రభుత్వం సిద్ధంగా వుంది.

**Statutory Resolution**

CHAIRMAN : The Statutory Resolution moved by Sri Julakanti Rangareddy and others is there before the House.

Now, the question is :
"That this House disapproves the Andhra Pradesh Excise (Amendment) Ordinance, 2006 (A.P. Ordinance No.5 of 2006) promulgated by the Governor on 25th May, 2006.

(Pause)

The Motion was negatived and the Statutory Resolution was lost.

శ్రీ పి.కేశవ్ : అధ్యక్షా, గతంలో ఏమి చేసారు, ఇప్పుడేమి చేసారు అనే చర్చలోకి నేను వెళ్లడం లేదు. It is a social evil. మనమందరమూ కట్టియిల్ చేయాలనే దిశలో కొన్ని కొన్ని సలహాలను ఇచ్చాము.

ప్రమోషనల్ క్యాంపెయిన్ గురించి మంత్రి గారు ఏమీ స్పందించలేదు. ఎలక్షన్స్‌లో ప్రైమ్ టైమ్‌లో క్యాంపెయిన్ చేసారు. ఆ టైమ్‌లో త్రాగుడు మానండని ప్రచారం చేసి వారిలో ఆలోచనలు కలుగజేసి వుండి వుంటే బాగుండేది. ఎక్సైజు ద్వారా ఆదాయం పెంచుకోడానికి చేపట్టిన చర్యల మీద మేము మా నిరసన తెలియజేస్తున్నాము.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, మంత్రి గారికి 2, 3 స్పెసిఫిక్ విషయాలను గురించి చెప్పాను. ఇల్లీగల్‌గా, అనాథరైజ్డ్‌గా ఎక్కడైతే లైసెన్స్‌లు వయొలేట్ చేసారో అటువంటి చోట్ల, వుండకూడని చోట్ల వున్న షాపుల గురించి చెప్పినా మంత్రి గారు పట్టించుకోలేదు. మద్యం ఏరులై పారుతోంది. ఇప్పుడు కూడా మేము అడుగుతున్నది ఏమిటంటే, గీత కార్మికుల గురించి ఒక్క మాట కూడా మంత్రి గారి నోట రాలేదు. వారు మనకు సంపద సృష్టించిన వారు. వారేం పాపం చేసారని మీరు చిన్న చూపు చూస్తున్నారు ? నల్గొండ జిల్లాలో ఒక పరిమిత జడ్.పి.టి.సి.లో 3, 4, 5 కోట్ల రూపాయల ఆదాయం వచ్చింది. ఈ బిల్లును తెచ్చిన మంత్రి గారు దీని గురించి కొద్దిగానైనా ఆలోచించాలి. గీత కార్మికులకు ఎక్స్‌గ్రేషియా ఇవ్వడం లేదు. గీత కార్మికుల హక్కులను హరించే విధంగా వుంది. ఎక్సైజ్ అంటే, ' లేనా బ్యాంకు ' తప్ప ' దేనా బ్యాంకు ' కాదన్నట్లుగా తయారైన ఈ ప్రభుత్వ విధానానికి మేము ప్రొటెస్ట్ తెలియజేస్తున్నాము.

శ్రీ జి.దేముడు : అధ్యక్షా, ఈ ప్రభుత్వం వస్తే మొత్తం వైన్ షాపులను క్రమబద్ధీకరిస్తామని, గత ప్రభుత్వం చేసినట్లుగా చేయమని చెప్పడం జరిగింది. మేమొస్తే, ఇందిరమ్మ రాజ్యం తీసుకొస్తామని అన్నారు. మరి ఇందిరమ్మ రాజ్యంలో వీధికొక షాపు వచ్చింది. ఎక్కడ పడితే అక్కడ విచ్చల విడిగా షాపులు వెలిసాయి. అయితే గిరిజనుల, ఎస్.సి.ల మీద భారీ ఎత్తున దాడులు చేసి కేసులు పెట్టి అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఎక్కడైతే షాపు వుండకూడదో, అక్కడ షాపు పెట్టారు. ఎస్.సి., ఎస్.టి. ల మీద చేసే దాడులకు వ్యతిరేకంగాను, విచక్షణా రహితంగా ఎక్కడ పెడితే అక్కడ షాపులు ఏర్పాటు చేస్తున్నందుకు వ్యతిరేకంగానూ మేము నిరసన తెలియజేస్తూ కూర్చుంటున్నాము.

جناب اکبر الدین اویسی ۔ میں اور ہماری پارٹی کی جانب سے اس بل کی مخالفت کرتا ہوں اور اس پر شدید احتجاج کرتا ہوں۔ حکومت نے الیکشن manifesto میں وعدہ کی تھی کہ نشہ پر پابندی لگادی جائیگی۔ اس پر حکومت ناکام ہو چکی ہے۔ نشہ بندی پر 10 کروڑ روپے رکھے گئے ہیں۔ میں یہ کہنا چاہتا ہوں کہ ہمارے مذہب اسلام میں نشہ حرام ہے ہم اس بل پر احتجاج کرتے ہوئے ایوان سے واک آؤٹ کرتے ہیں۔

( Mr. Akbaruddin Owaisi and others belonging to MIM staged a walk out )

శ్రీ జి.కిషన్ రెడ్డి : అధ్యక్షా, జి.ఒ. నెం. 767 ను రద్దు చేస్తూ హైకోర్టు తీర్పును ఇచ్చినప్పటికీ ప్రభుత్వం మొండి వైఖరితో సుప్రీం కోర్ట్‌కు వెళ్ళి స్టే తెచ్చుకోవడం జరిగింది. హైదరాబాదు నగరానికి చుట్టు ప్రక్కల ప్రాంతాలలో వున్న గీత కార్మికులు నష్టపోతున్నారు. వారు రోడ్డున పడ్డారు. కాబట్టి ప్రభుత్వం ఇప్పటికైనా ఆలోచన చేసి జి.ఒ. 767 విషయంలో సుప్రీం కోర్టులో వున్న కేసును ఉపసంహరించుకోవాలని మేము కోరుతూ, ప్రభుత్వం యొక్క మొండి వైఖరికి నిరసన తెలియజేస్తున్నాము.

CHAIRMAN : I shall now put the clauses to vote.

There are no amendments to Clauses 2 to 5, Clause 1, Enacting Formula and Long Title and they are before the House.

Now, the question is :
"That Clauses 2 to 5, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(PAUSE)

The motion was adopted and Clauses 2 to 5, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

CHAIRMAN : Now, I request the Minister for Commercial Taxes, Prohibition and Excise, Law and Courts to move the motion for passing the Bill.

SRI KONATHALA RAMAKRISHNA : Sir, I beg to move:

"That the Andhra Pradesh Excise (Amendment) Bill, 2006 (L.A.Bill No.14 of 2006) be passed.

CHAIRMAN : Motion moved. The question is:

"That the Andhra Pradesh Excise (Amendment) Bill, 2006 (L.A.Bill No.14 of 2006) be passed.

(PAUSE)

The motion was adopted and the Bill was passed.

శ్రీ కొణతాల రామకృష్ణ : అధ్యక్షా, ఈ బిల్‌ను మూవ్ చేసే ముందు కన్‌సిడరేషన్‌కు నాదొక చిన్న విన్నపం . ' ఎ.పి. వ్యాట్ ' కు సంబంధించి మొత్తం 3 బిల్స్ వున్నాయి. ఏ సబ్జక్ట్ మాట్లాడాలనుకున్నా ఈ మూడూ కలిపి తీసుకుని మాట్లాడవచ్చు. అన్నీ ట్యాక్స్ మ్యాటర్స్ కాబట్టి ఒకేసారి తీసుకుంటే మంచిదని సభ్యులకు మనవి చేస్తున్నాను.

CHAIRMAN: Yes, you can do that.

## ప్రభుత్వ బిల్లులు

**3. 2006,** ఆంధ్రప్రదేశ్ వృత్తులు, వ్యాపారములు, ఆజీవికలు మరియు ఉద్యోగములపై పన్ను, ఆంధ్రప్రదేశ్ స్థానిక ప్రాంతముల లోనికి మోటారు వాహనముల ప్రవేశముపై పన్ను, ఆంధ్రప్రదేశ్ గ్రామీణాభివృద్ధి, ఆంధ్రప్రదేశ్ స్థానిక ప్రాంతముల లోనికి సరుకుల ప్రవేశముపై పన్ను విధింపు చట్టములను సవరించు (సవరణ) బిల్లు

**(2006/ఎల్.ఎ.బిల్లు నెం.16 )**

**4. 2006,** ఆంధ్రప్రదేశ్ గ్రామీణాభివృద్ధి (సవరణ) బిల్లు

**(2006/ఎల్.ఎ.బిల్లు నెం.17)**

**5. 2006,** ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారిత పన్ను (రెండవ సవరణ) బిల్లు

**(2006/ఎల్.ఎ.బిల్లు నెం.18)**

(ఆమోదించబడినవి)

SRI KONATHALA RAMAKRISHNA : With your permission, I beg to move:

"1) That the Andhra Pradesh Tax on Professions, Trades, Callings and Employments, The Andhra Pradesh Tax on Entry of Motor Vehicles into Local Areas, the Andhra Pradesh Rural Development and the Andhra Pradesh Tax on Entry of Goods into Local Areas, Acts (Amendment) Amending Bill, 2006 (L.A.Bill No.16 of 2006) be taken into consideration,

2) The Andhra Pradesh Rural Development (Amendment) Bill, 2006 (L.A.Bill No.17 of 2006) be taken into consideration and

3) The Andhra Pradesh Value Added Tax (Second Amendment) Bill, 2006 (L.A. Bill No.18 of 2006) be taken into consideration."

CHAIRMAN : Motion moved. Now, the Minister for Commercial Taxes, Prohibition and Excise, Law and Courts will explain the salient features of the Bills.

శ్రీ కొణతాల రామకృష్ణ ః అధ్యక్షా, బేసిక్‌గా ఈ 3 బిల్స్ ట్రేడర్స్‌కు వెసులుబాటు కల్పించాలనే ఆలోచనతో 2 సంవత్సరాల క్రితం ఏప్రిల్ 1, 2005 వ తేదీ నుంచి ' ఎ.పి. వ్యాట్ ' ను తీసుకోవడం జరిగింది. ఆ యాక్ట్ వచ్చిన తరువాత కొన్ని సవరణలు చేయడం జరిగింది. మొదటి బిల్ ప్రకారం జనవరి 2 నుంచి ' ఎ.పి. వ్యాట్ ' అమలయ్యే విధంగా కొన్ని మార్పులను తీసుకురావడం జరిగింది. కొన్ని మాన్యుఫాక్చరింగ్ ఇండస్ట్రీస్ వాడే ఇన్‌పుట్స్‌ను ఈ ఎంట్రీ టాక్స్‌కు అనుసంధానం చేస్తూ రిట్రాస్పెక్టివ్ ఎఫెక్ట్‌తో అమలు చేయాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది.

అయితే మనం తీసుకున్నది జనవరి 2 నుంచి కాబట్టి అప్పటికే టాక్స్ కలెక్ట్ అయి వుంది కాబట్టి దానిని ప్రాస్పెక్టివ్‌గా అమెండ్ చేయాలని మీ ద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. ఇక రెండో బిల్లు విషయంలో, గతంలో ఎ.పి.జి.ఎస్.టి. వున్నపుడు కాజూ నట్ మీద 8 శాతం టాక్స్ వుండేది. దాని మీద అదనంగా 5 శాతం ఆర్.డి. సెస్ వుండి, వెరసి 13 శాతం వుండేది. 'ఎ.పి. వ్యాట్' వచ్చిన తరువాత కాజూనట్ మీద 12.5 శాతం టాక్స్ వుంది కాబట్టి దాని మీద మళ్లీ 5 శాతం ఆర్.డి. సెస్ వేసినట్లయితే మొత్తం 17.5 శాతం అవుతుంది కాబట్టి హెల్దీ కాంపిటీషన్‌కు ఇబ్బందవుతుంది కాబట్టి, ట్రేడ్‌కు ఇబ్బందవుతుంది కాబట్టి కాజూనట్ మీద 5 శాతం ఆర్.డి. సెస్ పూర్తిగా తీసివేసి కేవలం 12.5 శాతం టాక్స్ మాత్రమే వుండే విధంగా నోటిఫికేషన్ ద్వారా ఇవ్వడం జరిగింది. అదే ఇప్పుడు ఈ బిల్ ద్వారా సభ ఆమోదం కోసం సభలో వుంచడం జరిగింది.

సా.5.50

శ్రీ కొణతాల రామకృష్ణ: మూడవ బిల్లు, ఏ.పి. వాల్యూ యాడెడ్ టాక్స్. ట్రిబ్యునల్‌లో గతంలో ఏపిఏటి యాక్ట్ తీసుకున్నప్పుడు ట్రిబ్యునల్ ముగ్గురు సభ్యుల తీర్పు ఇవ్వాలని చట్టంలో నమోదు చేసుకున్నాము. దీని వల్ల పరిపాలనా ఇబ్బందులు ఉన్నాయి కాబట్టి ముగ్గురు సభ్యుల్లో ఏ ఇద్దరు సభ్యులున్నా వారు జడ్జిమెంట్ ఇవ్వడానికి అవకాశం కల్పిస్తూ, అంతేగాక రు.5 లక్షల టర్నోవర్ తగ్గిన కేసులు ఉంటే అది సింగిల్ మెంబర్ ఎవరున్నా వారు తీర్పిచ్చే విధంగా మూడవ సవరణ చేస్తూ, వారు యునానిమస్ ఒపీనియన్‌కిరాని విషయంలో మెజారిటి ఒపీనియన్‌తో తీర్పు ఇవ్వవచ్చని అమెండ్‌మెంట్ తీసుకురావడం జరిగింది. ఫర్దర్‌గా ఈ టాక్స్‌లో రెండు అమెండ్‌మెండ్స్, క్లోజింగ్ స్టాక్ విషయంలో, స్టాక్స్ ఆన్ హ్యాండ్ విషయంలో ఫర్దర్‌గా అమెండ్ చేసి... తీసుకువచ్చాము. మ్యానుఫ్యాక్చరింగ్ ఆర్ అదర్ ఫార్మ్స్‌లో ఉన్న వాటికి తీసుకోవాలని కల్పించాము. అంతేకాకుండా, ఏ.పి.వ్యాట్‌లో ఇన్‌పుట్ ట్యాక్స్ రిఫండ్ ఉంటాయి కాబట్టి కాలపరిమితి ఎక్కువగా ఉంటుంది కాబట్టి 31.3.2007 తరువాత 90 రోజుల మధ్య ఇవ్వాలని ఉంది. అయితే చాలా ఇండస్ట్రీస్ సఫర్ అవుతాయి కాబట్టి వారికి వర్కింగ్ క్యాపిటల్, లాకింగ్ పిరియడ్ ఎక్కువ అవుతుంది కాబట్టి త్వరితగతిన వారికి రావలసినది ఇచ్చే అవకాశం కల్పించాలని త్వరగా సవరణ చేసే విధంగా ఇంతకుముందు రిఫండ్ గురించి ఒక సవరణ తీసుకురావడం జరిగింది. గతంలో చికెన్ ఉంది. ఇప్పుడు ఆ చికెన్‌కి బదులు ఫ్లెష్ ఆర్ పౌల్ట్రీకి మార్చడం జరిగింది. అంతేకాకుండా, ఫిష్ ఉన్న చోట డ్రై ఫిష్ ఇంక్లూడ్ చేయడం జరిగింది. సిల్క్ వార్మ్‌కి సంబంధించి చూస్తే, చేనేత కార్మికులకు చైనా నుండి ఎక్కువగా రా సిల్క్ ఇంపోర్ట్ అవుతుంది కాబట్టి ఇక్కడున్న నేత కార్మికులకు ఇబ్బంది అవుతుంది కాబట్టి ఇంపోర్ట్ అయిన రా సిల్క్‌కి ఇది వర్తించదని ఇందులో పొందుపరచడం జరిగింది. ఏ.పి. గిరిజన కోఆపరేటివ్ కార్పొరేషన్‌కి గతంలో ఏ.పి. వ్యాట్ ట్యాక్స్‌నుండి ఎగ్జెంప్షన్ ఇవ్వడం జరిగింది. అందువల్ల ఇన్‌పుట్ ట్యాక్స్ వారు క్లెయిమ్ చేయడానికి కొనుగోలుదారుకు నిర్ణయం లేదు కాబట్టి అది కూడా జీరో ట్యాక్స్ రేట్‌లో తీసుకురావడం జరిగింది. ఇడిబుల్ ఆయిల్‌ని 4 శాతం ట్యాక్స్ పరిధిలో తీసుకురావడం జరిగింది. ఎన్విరాన్‌మెంట్ ఫ్రెండ్లీ బాటరీ ఫండ్‌కి ఆపరేటెడ్ సైకిల్స్ తీసుకురావాలని 4 శాతానికి ట్యాక్స్ తగ్గించడం జరిగింది. గతంలో 12.5 శాతం ఉండింది. ఇడిబుల్ ఆయిల్‌తోబాటు యూజ్డ్ క్లీనింగ్ ఆయిల్ క్లారిఫికేషన్‌లో లేదు కాబట్టి 12.5 శాతం ఉంది. అది కూడా ఈ సవరణ ద్వారా 4 శాతానికి తగ్గించడం జరిగింది. చాలా ఐటెమ్స్ ఇందులో పొందుపరచడం జరిగింది. కుకింగ్ గ్యాస్ డిక్లైన్ గ్యాస్‌గా కేంద్ర ప్రభుత్వం నమోదు చేయడంవల్ల 1 శాతం ట్యాక్స్ తగ్గించడం జరిగింది. అంతేకాకుండా, 231 ఇండస్ట్రియల్ ఇన్‌పుట్స్ జనరల్ మ్యాటర్స్‌లో ఉన్నాయో, గతంలో 12.5 శాతం ఉన్నది 4 శాతానికి తగ్గించడం జరిగింది. హ్యాండిక్రాఫ్ట్స్ టూల్స్‌అండ్ ఇన్‌పుట్స్, హౌజ్‌హోల్డ్ బోల్ట్స్ అండ్ నట్స్, హార్డ్‌వేర్ వేస్ట్ మ్యాటర్స్, బయో మెటల్స్, బయో మాస్, మీట్ అండ్ పౌల్ట్రీ వీటన్నింటికి 4 శాతానికి తగ్గించడం జరిగింది. ఇందులో మెడికల్

ఇక్విప్‌మెంట్స్‌కి , పాపడ్స్‌కి, కప్స్ అండ్ ప్లేట్స్ పేపర్‌తో చేసినవి, లెన్సెస్, ఆప్టికల్ గ్లాసెస్ 4 శాతానికి తగ్గించడం జరిగింది. ఏవియేషన్ మ్యాటర్స్ 34 నుండి 33 శాతానికి, ఏవియేషన్ టర్‌బైన్స్ 34 నుండి 33 శాతానికి ఈ విధంగా వివిధ క్యాటగిరిలలో తగ్గించడం జరిగింది. డీజిల్ 23 నుండి 22.5 శాతానికి తగ్గించడం జరిగింది. దీని వల్ల రు.135 కోట్ల లక్షల ఆదాయం కోల్పోతున్నాము. ఇటువంటి సవరణలు తీసుకువచ్చాము. కాబట్టి సభ్యులందరూ దీనిని ప్రవేశపెట్టడానికిగాను ఆమోదించాలని కోరుతున్నాను.

శ్రీ డి. నరేంద్ర కుమార్ః ఏదయితే బిల్లు నెంః16, 18 ఉందో, రెండింటికి సంబంధించి బిల్లు నెంః16లో ఎవరయితే ఈ వ్యాట్ డీలర్స్ ఉన్నారో వారు బయటి రాష్ట్రం నుండి దిగుమతి చేసుకుంటున్న వస్తువుల పన్ను మినహాయింపులకు సంబంధించిన అమెండ్‌మెంట్. తమ ద్వారా మంత్రిగారిని కోరేదేమంటే, 1.4.05 నుండి కాక 2.1.06 నుండి అమలుపరచే విధంగా ప్రతిపాదించడం కోసం అమెండ్‌మెంట్ తెచ్చారు. మంత్రిగారిని కోరేదేమంటే, ఈ పరిధిలో ఎంత మంది ఎగుమతిదార్లు వస్తారు? దీని క్రింద ఎంత మంది రిజిష్టర్ అయ్యారు. ఇప్పటివరకు ఈ రిఫండ్ కోసం వారు చెల్లించిన పన్ను కోసం ఎన్ని అప్లికేషన్స్ వారి వద్దకు వచ్చాయి, దాని వల్ల ఎంత మొత్తం వారికి చెల్లించవలసిన అవసరం ఉందని తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.దీనిలో మంత్రిగారు చెప్పిన ప్రకారంగా 1.4.05కి బదులు 2.1.2006 నుండి అమలుపరచడానికి ఇది ప్రతిపాదించడం జరిగింది. దాని వల్ల ఎంత లాభం మనకు ప్రభుత్వపరంగా జరుగుతుందనేది తెలియచేయవలసిందిగా కోరుతున్నాను. అదే విధంగా ఈ బిల్లు నెంః18లో ముఖ్యంగా అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్, దాని ఫంక్షన్స్ చెప్పారు. కేసులను త్వరగా పరిష్కరించడానికి రు.5 లక్షలవి సింగిల్ మెంబర్ తీర్పు క్రిందకు తీసుకురావడం జరిగిందన్నారు. ఇది క్లారిఫై చేయాలి. ఎగ్జెంషన్‌లో ఇచ్చారు. సింగిల్ మెంబర్ ఎవరనేదానిలో ...ఛైర్మన్‌ని నామినేట్ చేయాలా, లేదా సింగిల్ మెంబర్‌నా? ఎవరు ఆ మెంబర్‌ని నామినేట్ చేస్తారు? ముగ్గురు మెంబర్స్ అందులో ఉన్నప్పుడు ఒక్కరు ఛైర్మన్‌గా అన్నప్పుడు ఫలానా వ్యక్తి రు.5 లక్షల లోపు ఉన్నదానిని చూడాలన్న బాధ్యతను నిర్వర్తించేది ఎవరు? ఎవరో ఒకరి మీద ఉండాలి. ఇది కన్‌ఫ్యూషన్‌గా ఉందని నా ఉద్ధేశ్యము. డివైడెడ్ ఒపీనియన్ వచ్చినప్పుడు మెజారిటి లేదా ఇదిఅని వస్తే ముగ్గురు సభ్యులు ఇస్తారు. సింగిల్ మెంబర్ అన్నప్పుడు కొంత కన్‌ఫ్యూషన్ తప్పకుండా వస్తుందని తెలియచేస్తున్నాను. మిగతావంతా డీలర్స్‌కి చెల్లించవలసినవి త్వరితగతిన చల్లించడంకానీ, వారి దగ్గరున్న సరుకులో పన్ను తొలగించడానికి తీసుకువచ్చారు. నిర్ధారణ చేసి దానిలో కొన్ని ఇబ్బందులను తొలగించడానికి తీసుకువచ్చారు. వాటన్నింటిని సమర్థిస్తున్నాము. పెట్రోల్, డీజిల్ మీద 1 శాతం తగ్గించడం వల్ల ఆదాయం కోల్పోతున్నామని చాలా బాధతో ఆయన చెప్పారు. ఏదో ఆవేదనతో చెప్పినట్లు నాకు అర్ధమవుతోంది. ఈనాడు ఎక్కడ చూసినా దేశ వ్యాప్తంగా ఇదే చర్చ జరిగినా, సెంట్రల్ గవర్నమెంట్ పెంచకుండానే పెట్రోల్, డీజిల్ ధరలు ఇప్పటికే నాలుగు సార్లు పెరిగాయి. సేల్స్ ట్యాక్స్ అనేది రాష్ట్ర ప్రభుత్వాలు తగ్గించాలని కేంద్ర ప్రభుత్వం చెబుతోంది. సేల్స్ ట్యాక్స్ విషయంలో రాష్ట్రం అత్యధిక స్ధానంలో ఉంది.

సా. 6.00

అమ్మకం పన్ను ఎక్కువగా ఉండడం వల్ల ధర కూడా పెరిగిపోతుంది. దాని వల్ల సామాన్యుల మీద భారం పడుతుందని చెప్పిన పరిస్థితులను చూసాము. అటువంటి పరిస్థితులలో ఒక శాతం, అర శాతం కాకుండా మంత్రి గారు సహృదయంతో దానిని పది శాతమో, అయిదు శాతమో తగ్గిస్తే తప్పకుండా హర్షిస్తాము. ఏదో ఒక శాతం, అర శాతం తగ్గించడం వల్ల ఎవరికీ ఉపయోగం ఉండదు. పెట్రోల్, డీజిల్ ధరలు పెరగడం వల్ల ప్రతి ఒక్కటి పెరుగుతుంది. అవి నిత్యావసర వస్తువులు కావచ్చు ఏమైనా కావొచ్చు. ఏదైతే అమ్మకం పన్ను

సేల్స్ టాక్స్, పెట్రోల్, డీజిల్ మీద ఉందో దానిని ఒకసారి పున: సమీక్షించాలని ఎన్నో సందర్భాలలో చెప్పిన పరిస్థితి ఉంది కాబట్టి ఈ అమ్మకం పన్ను తగ్గించే ప్రతిపాదన ఏదైనా ఉందా అని మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీమతి పి.అరుణ: అధ్యక్షా, జీడి పిక్కల మీద 5 శాతం వ్యాట్ నుండి తగ్గించడాన్ని మేము స్వాగతిస్తున్నాము. జీడి ఫ్యాక్టరీలు చాలా నష్టాలలో ఉన్నాయి. కార్మికులు పనిలేక చాలా ఇబ్బందులలో ఉన్నారు. విజయనగరం, శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాలలో సుమారు అరవై, డెబ్బై వేల మంది జీడిపప్పు వలిచే కార్మికులుగా పనిచేస్తున్నారు. కార్మికులు వీధిన పడే పరిస్థితులలో ఉన్నారు. పలాసలో అయితే కార్మికులు ధర్నాలు కూడా చేసిన పరిస్థితులున్నాయి. దానికి తోడు ప్రకృతి వైపరీత్యం వల్ల పంట చాలా నష్టపోయాయి. జీడిపప్పు విదేశాలకు ఎక్స్‌పోర్ట్ అవుతుంది. అలాంటిది 5 శాతం మాత్రమే వ్యాట్ నుండి తగ్గించడం జరిగింది. దాని కంటే ఎక్కువ పెంచే ఆలోచన ప్రభుత్వం చేస్తుందా అని అడుగుతున్నాను. ఇక్కడ ఫ్యాక్టరీలు మూతపడిన విషయం వాస్తవమా, కాదా? పంటలు లేక రైతులు కూడా గిరిజన గ్రామాలలో ఇబ్బంది పడుతున్నారు. పంటలు పండలేని పరిస్థితులను మనం చూస్తున్నాము. అందుకోసం, ఎంత మంది కార్మికులున్నారో వారికి ఉపాధి కల్పించాలని అదే విధంగా 5 శాతం కాకుండా ఇంకా పెంచే ఆలోచన ఉంటే అందరికీ ఉపయోగపడుతుందని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, మంత్రి గారు ప్రవేశపెట్టిన బిల్లులకు సంబంధించి , బిల్లు నెం. 16కు సంబంధించి ఈ బిల్లును వ్యతిరేకించలేకపోయినా, జూరిస్‌డిక్షన్ లేకపోవడం వల్ల ఈ బిల్లును పెట్టారు. అంతవరకూ స్వాగతిస్తున్నాను. విలువ ఆధారిత చట్టం వచ్చిన తరువాత క్లాత్ మర్చెంట్స్‌కి సంబంధించిన ఆందోళన బాగా పెరిగింది. అది మంత్రి గారికి తెలుసు. వీరికి సంబంధించి పర్టిక్యులర్‌గా దీని కిందకి రావలసిన వాళ్లు 200 పైచిలుకని లెక్క చెప్పారు. వారు ఎవరనేది చెప్పలేదు. ఎవరికైతే కష్టాలు వస్తున్నాయో వారిని న్యాయసమ్మతంగా మనమే రక్షించాలి. అటువైపు కూడా దృష్టి సారించాలి. 17కి సంబంధించి, జీడిపిక్కల కొనుగోలుకు సంబంధించి 5 శాతం సెస్ విధించడం జరిగింది. అయితే పన్నెండు శాతం ఎక్కువ అవుతుందని సరిచేస్తూ ఈ బిల్లును తీసుకొచ్చారు. ఈ బిల్లు గ్రామీణాభివృద్ధి కోసం ఉపయోగపడుతున్నా అటవీ ఉత్పత్తులకు సంబంధించి ఇంకా కాస్త లోతుగా అధ్యయనం చేసి ఏ రకంగా చేస్తే వెసులుబాటు జరుగుతుందో ఆలోచించాలని కోరుతున్నాను. ఇలా చెయ్యడం వల్ల గిరిజన ప్రజలకు రావలసిన ఆదాయం పెంచడానికి ఉపయోగపడుతుంది. పరిపాలన సులభతరం చేసుకోడానికి వీలుంటుంది. బిల్ నెం. 18 కి సంబంధించి అపీల్ ఇంతకు ముందు జిల్లా జడ్జి గారు చేశారు. మనం ట్యాక్స్‌ను ఇంపోజ్ చెయ్యాలి, టాక్సెస్‌ను రాబట్టాలి. వ్యాపారులు, చంద్రమండలం మీద విహరించి వచ్చిన వాళ్లకంటే తెలివైన వాళ్లు కాబట్టి ఎవేడ్ చేసుకోడానికి ప్రయత్నం చేస్తున్నారు. పేదల మీద పడే భారం తగ్గడం లేదు. ప్రభుత్వానికి రావలసిన ఖజానాలో గండుపడుతోంది. మనం కొన్ని అంశాలకు సంబంధించి రాష్ట్రప్రభుత్వం, కొంత వెసులుబాటు కల్పించడం వల్ల వినియోగదారులకు ప్రయోజనం కలుగుతుంది. గవర్నమెంట్‌కు రావలసిన ఆదాయాన్ని రాబట్టాలి అంతేకాకుండా వాళ్లకు రావలసిన అనేక అంశాలను కూడా మనం పరిగణలోకి తీసుకొని కాన్సిట్యూషనల్ స్పిరిట్‌తో యాక్ట్ చెయ్యవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను.

శ్రీ జి. దేముడు : అధ్యక్షా, బిల్ నెం. 16కి సంబంధించి నేను సపోర్ట్ చేస్తున్నాను. ఇది మన ప్రభుత్వానికి ఆదాయం వస్తుంది. మన వ్యాట్ కంటే ముందు కొన్ని వ్యాపార వర్గాలు ధార్నాలు చేశారు. అంతకు ముందున్న యాక్ట వల్ల ఆదాయం ఎక్కువ వస్తుందా, వ్యాట్ వచ్చిన తరువాత ఆదాయం ఎక్కువ

వస్తుందా మంత్రి గారు చెప్పాలని కోరుతున్నాను. బిల్ నెం. 17కి సంబంధించి గ్రామీణ అభివృద్ధి పన్ను 5 శాతం, సాధారణ పన్ను 8 పర్సెంట్ మొత్తం 13 అవుతుంది. వ్యాట్ తరువాత పన్నెండున్నర, అయిదు మొత్తం పదిహేడున్నర అవుతుంది కనుక తగ్గిస్తున్నామని 5 శాతం తగ్గించారు, మంచిదే. జీడిపిక్కలకు సంబంధించి ప్రధానంగా శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాలలో జీడిపప్పు ఎక్కువగా పండుతుంది. ఫ్యాక్టరీలు కూడా ఇక్కడే ఉన్నాయి. పన్ను పెరిగినందుకు కొంత మంది ఒరిస్సా వెళ్లి అక్కడ పెట్టుకున్నారు. ఎక్కువ లేబర్ ఉండే జిల్లా శ్రీకాకుళం. మన దేశంలో ఎక్కడికి వెళ్లినా వాడు తెలుగు మాట్లాడుతున్నాడంటే వాడు కంపల్సరీ శ్రీకాకుళానికి చెందినవాడు. కొన్ని జీడి ఫ్యాక్టరీలు మూత పడ్డాయి. లేబర్ పని లేక చాలా ఇబ్బందులలో ఉన్నారు. ప్రభుత్వం ఆలోచించి ఫ్యాక్టరీలను తెరిపిస్తారా? నేను కూడా రైతుని, నాకు కూడా జీడి తోట ఉంది. మా జిల్లాలో రైతులు ఏవిధంగా ఇబ్బంది పడుతున్నారో స్వయంగా మంత్రి గారికి తెలుసు. ఫిక్సిడ్ రేట్ ఉండదు. ఈ రోజున్న రేటు రేపు ఉండడం లేదు.
సా. 6.10

వారు సిండికేట్‌గా తయారై రేటు తగ్గిస్తున్నారు. ప్రధానంగా గిరిజన ప్రాంతాలలో ప్రజలు బాగా మోసపోతున్నారు. దీనికి సరైన రేటు లేదు. అందువల్ల ప్రభుత్వం దీనిని ఆలోచించి, ఒక ఫిక్స్‌డ్ రేటును సీజనులో నిర్ణయించాలని తమ ద్వారా మనవి చేస్తున్నాను. 5 శాతం గ్రామీణాభివృద్ధి కొరకు తీసివేయాలని మనం గతంలో అనుకున్నాము. 5 శాతం తీసివేసినా గ్రామీణాభివృద్ధికి ఎంత, మండలాలకు ఎంత ఖర్చు పెట్టారో తెలియాలి. అయితే ఇప్పుడు 12.5 శాతం నుంచి 5 శాతం తీసి, గ్రామీణాభివృద్ధికి ఖర్చు పెడతారా? ఎంత ఖర్చు పెడతారని మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ పి. వెంకటేశ్వర్లు : ఈ బిల్లు నెం.18ని నేను సపోర్టు చేస్తున్నాను. ప్రధానంగా అప్పిలేట్ ట్రిబ్యునల్‌కు సంబంధించి, డీలర్లకు సంబంధించి, ఈ పన్ను చెల్లించడానికి సవరణ తీసుకురావడం జరిగింది. ఈ బిల్లు వచ్చే సందర్భంలో కూడా మన రాష్ట్రంలో వ్యాపారస్థులు, వ్యాపార వర్గాలు అనేక ఆందోళనలు, ధర్నాలు, రాస్తా రోకోలు చేశారు. పెద్ద ఎత్తున ఆందోళనలు, నిరశన కార్యక్రమాలు చేపట్టారు. అదే విధంగా వ్యాట్ వచ్చిన తర్వాత మన రాష్ట్రంలో ఆదాయం పెరిగిందా లేదా అన్నది మినిస్టరు గారు చెప్పాలి. అదే విధంగా ఇతర రాష్ట్రాలలో ఇది ఏ విధంగా అమలు అవుతున్నదో దానితో బాటు డీలరుకు పన్ను వాపసు ఇవ్వడంలో 3 నెలలకు, సంవత్సరానికి ఇచ్చేందుకు సవరణ చేస్తూ ఇప్పుడీ బిల్లును తీసుకురావడం జరిగింది. డీలరుకు ఇచ్చే పన్నులు ఏవైతే ఉన్నాయో వాటిని వెంటనే ఇచ్చే విధంగా చేయాలని గౌరవ మంత్రి గారిని కోరుతూ బిల్లును సపోర్టు చేస్తున్నాను.

శ్రీ జి. కిషన్ రెడ్డి : ఈ బిల్సుకు సంబంధించినటు వంటి 16 గాని, 17 గాని, 18 గాని విషయాలలో నేను ప్రభుత్వాన్ని కోరేది ఏమిటంటే, మనం ఎన్ని రకాలుగా ఈ టాక్సును పరిధిలోకి తీసుకువచ్చాము? అనేకమైన కొత్త కొత్త వస్తువులపై అల్టిమేట్‌గా దీని వల్ల ప్రజల మీద భారం పడుతున్నది తప్ప, ప్రభుత్వానికి ఆదాయం వస్తున్నది తప్ప, కొన్ని గిరిజన కార్పొరేషన్సులో సీఫుడ్స్‌కు సంబంధించి, చేనేతకు సంబంధించిన వస్తువులు, కుటీర పరిశ్రమకు సంబంధించిన వస్తువులు, చిన్న తరహా పరిశ్రమకు సంబంధించిన వస్తువులు గతంలో వ్యాట్ పరిధిలోకి తీసుకురావడంతో ఈ రోజు అల్టిమేట్‌గా కుటీర పరిశ్రమలను, చిన్న తరహా పరిశ్రమలను ప్రోత్సహించే విధానం కొరవడుతున్నది. చైనా దేశ ప్రజలను, ఇతర దేశాలలోను చూసినట్లైతే ఈ కుటీర పరిశ్రమల ద్వారా అనేక విధాలుగా ఎంప్లాయిమెంట్ జనరేట్ అవడం మనకు కనపడుతోంది. మన

దేశంలో కూడా ఎంప్లాయిమెంటు జనరేషన్ కావాలాలంటే సెల్ఫ్ ఎంప్లాయ్‌మెంట్‌ను, కుటీర పరిశ్రమలను ప్రోత్సహించాల్సి ఉంది . వ్యాట్ పరిధిలో ఏ విధంగా అయితే అనేక వస్తులను మనం జోడించామో ఆ విధంగా భవిష్యత్తులో ఈ చిన్నతరహా, కుటీర పరిశ్రమలను ప్రోత్సహించి నట్లైతే ఉపాధి అవకాశాలు పెరిగే అవకాశం ఉంటుంది. లేని పక్షంలో ఈ పరిశ్రమలేవీ కూడా బ్రతికి బట్టకట్టే పరిస్థితి లేదు. కాబట్టి ఈ విధానాన్ని గురించి ప్రభుత్వం ఆలోచించవలసిన అవసరం ఉంది.

ఈ రోజు మన దేశం అత్యధిక జనాభా కలిగిన దేశం . నిరుద్యోగుల సంఖ్య పెరుగుతున్న దేశం మనది. కాబట్టి ఈ విషయమై ప్రభుత్వం ఆలోచన చేయవలసి ఉంది. వ్యాట్ విషయంలో ఎప్పటికప్పుడు సంస్కరణలు చేయాలి తప్ప దాని పరిధిని పెంచకుండా చేయడం వల్ల ఎటువంటి లాభం లేదు. సెల్ఫ్ ఎంప్లాయ్‌మెంట్ ద్వారా తయారు చేయబడిన వస్తువులు, చిన్న తరహా పరిశ్రమలలో తయారు చేయబడిన వస్తులను ప్రిజర్వు చేయడం, రిజర్వు చేయడం ద్వారా వాటిని ఎంకరేజ్ చేయాలి. ఆ విషయంలో మన రాష్ట్రం, మన దేశం ముందు ఉండాలి. కమర్షియల్ టాక్స్ మంత్రి రామకృష్ణ గారు, గౌరవ ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారు ఈ విషయంలో ముందుండాలి. ఆ విధంగా ఈ పరిశ్రమలను ప్రోత్సహించవలసిందిగా నేను తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ సున్నం రాజయ్య (భద్రాచలం) : అధ్యక్షా, 17 వ బిల్లుకు సంబంధించిన అంశం గురించి నేను తెలియజేస్తున్నాను. ఈ బిల్లు జీడి పిక్కలకు సంబంధించింది. ఏజెన్సీ ఏరియాలలో ఉత్తరాంధ్రలోనే కాకుండా మా ఖమ్మం జిల్లాలో కూడా ఈ పంట విస్తరించి ఉంది. కొండ ప్రాంతాలలో ఇది బాగా పండుతుంది. ఐ.టి.డి.ఎ. లలో ఉన్న గిరిజనులను ప్రోత్సహించాలి. వారికి ఆర్థిక పరిపుష్టిని కలుగ జేయాలన్న ఉద్దేశ్యంతో ఈ బిల్లును చేయడం జరిగింది. వర్తకులు, వ్యాపారస్తులు ఈ పంటలను గిరిజనుల నుండి చాలా చౌక ధరలకు కొంటారు. గిరిజన రైతులకు పండించిన దానికి తగిన విధంగా పంటలకు సరైన ధరలు రావడం లేదు. నేనూ రైతునే. నా స్వీయ అనుభవంతో నేను ఈ విషయం చెబుతున్నాను. ఈ జీడి పిక్కలను కారు చౌకగా కె.జి రూ.25 లేక 30 లకు కొని డీలర్సు దానిని బయట రూ. 40 లేక 50 లకు అమ్ముకుంటున్నారు. లాభాలను పొందుతున్నారు. స్పీకరు గారు, మంత్రి గారు కూడా రైతులే కాబట్టి వారికి కూడా ఈ విషయాలు తెలుసు. కాబట్టి ఈ ప్రభుత్వం వీటికి ధరలను నిర్ణయించి వ్యాపారులకు, కొనుగోలు దారులకు మధ్య దళారీలు ఉండకుండా డైరెక్టుగా రైతు నుంచే డి.సి.సి.ల ద్వారా అమ్మకాలు జరిగేలా చేయాలని కోరుతున్నాను. ఎందుకంటే , అటవీ ఫలసాయాలను కారు చౌకగా కొనుగోలు చేస్తున్నారు. ఆ ఫలాన్ని పొందడంలో గిరిజనులు అడవిలోకి ఎండనకా వాననకా పోయి సంపాదించడం జరుగుతుంది. తేనె, చింతపండు, జిగురు వంటి ఫలాలను సంపాదించడంలో గిరిజనులు అడవులలోకి పోవలసి వస్తుంది. ఆ సందర్భంలో వారు క్రూర మృగాల బారిన పడి చనిపోవడమో, లేక అంగవైకల్యం పొంది బ్రతక వలసిన స్థితి వస్తున్నది. ఇలాంటి వారికి వచ్చే ఫలసాయాన్ని నామినల్ రేట్స్‌కు కొనడం బాధాకరం . ఇది ' అమ్మబోతే అడవి – కొనబోతే కొరివి ' అనే విధంగా ఉంటుంది. కాబట్టి ప్రభుత్వం ఈ విషయంలో ఒక నిర్ణయం తీసుకుని దాని ప్రకారం గిరిజనులకు అన్యాయం జరగకుండా న్యాయం జరిగేలా ధరలను నిర్ణయించాలని , వస్తువులను కొనుగోలు చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఆర్. సూర్య ప్రకాశ్ రావు (రాజమండ్రి) : అధ్యక్షా, ఆంధ్ర ప్రదేశ్ అవతరించిన పిదప 1957 వ సంవత్సరంలో జనరల్ సేల్స్ టాక్స్ చట్టం అమలులోకి వచ్చిన తదుపరి వివిధ కమిటీలు ఏర్పడ్డాయి. 1962 వ

సంవత్సరంలో ' లోకనాథం కమిటీ గాని, 1968 వ సంవత్సరంలో ' భూతలింగం' కమిటీ గాని, 1999 వ సంవత్సరంలో ' రాజా చెల్లయ్య కమిటీ ' దేశంలో యూనిఫైడ్ టాక్స్ స్ట్రక్చర్ ఉండాలని చెప్పి చేసిన సూచనను పన్నెండవ శాసన సభలో గత సంవత్సరం వేల్యూ యాడెడ్ టాక్సు బిల్లు ఆధారంగా ప్రవేశ పెట్టడం జరిగింది. దీనిని చట్ట సభలో ప్రవేశ పెట్టిన ఘనత మనది. చట్ట సభలో చిరస్మరణీయంగా మిగిలిపోయే సంఘటన ఇది. రాష్ట్రానికి ప్రధాన ఆదాయాన్ని సమకూర్చే ఆదాయంలో సేల్సుటాక్సు చట్టం ద్వారా రూ.11 వేల కోట్లకు పైగా ఆదాయం వస్తుంది. రాష్ట్ర ప్రభుత్వానికి ప్రధానాదాయాన్ని సమకూర్చే చట్టం ఇది. రూ.750 కోట్లు రాష్ట్రానికి నష్టం వచ్చినప్పటికీ కూడా దీనిని అమలు పరచడం, వ్యాట్ చట్టం పరిధిలోకి 1 లక్షా 10 వేల మంది ప్రధానంగా రావడం దీని వల్ల చిన్న వ్యాపారస్థులకు ఏ విధమైన ఇబ్బందులూ లేకపోవడం, అవినీతికి అడ్డాలుగా మారిన చెక్‌పోస్టు సి–ఫారాలను నిరోధించడంలో ఈ వ్యాట్ చట్టం చాలా ఉపయుక్తంగా ఉంది. రాష్ట్రంలో దీనిని తీసుకు వచ్చిన ఘనత గౌరవ ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారికి, మంత్రి గారికి చెందుతుంది.

ఈ రోజు వ్యాపార వర్గాలలో చిన్న చిన్న మార్పులు ఉన్నా, ఈ చట్టం ద్వారా ఐరన్ అండ్ హార్డ్‌వేర్ రాష్ట్రంలో 12.5 శాతం ఉంటే గ్రామాలలో దీనిని 4 శాతానికి మార్చి, అన్ని రాష్ట్రాలలో యూనిఫైడ్ టాక్సు కల్చర్ ఉండాలనే విధంగా సవరణ కూడా చేయడం జరిగింది. అలాగే పన్నుల లోని లోపాలను సవరించి, దానిని పూర్తిగా ఈ బిల్లు ద్వారా వ్యాపారు లందరికీ ఇతర రాష్ట్రాలతో కూడా సమానంగా ఇచ్చారు. గతంలో వివిధ రాష్ట్రాలలో వివిధ రకాల పన్నుల శాతం ఉండేది. అందువల్ల చాలా ఇబ్బందులు కలిగేవి. ఈ వ్యాట్ వల్ల యూనిఫైడ్ టాక్సు రావడం వల్ల వర్తకులు కూడా పన్ను చెల్లించడానికి ఏ విధమైన ఇబ్బందులు లేకుండా ఈ చట్టం ఉపయుక్తంగా ఉంది. ఐరన్‌లో కూడా మార్పు చేయడం వల్ల యూనిఫైడ్ టాక్సు వేయడం వల్ల వర్తకులకు చాలా ఉపయుక్తంగా ఉంది. అయితే, మేడప్ అనేది బట్టలకు వర్తకులకు మాత్రం ఇబ్బందిగా ఉంది. దానిని కన్సిడర్ చేసి, సవరణ చేస్తే, వారికి పూర్తిగా వెసులు బాటు కలుగుతుంది. కాబట్టి గౌ. మంత్రివర్యులు దీనిని కొద్దిగా సవరించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పి. సత్యనారాయణ (పెనుగొండ) : అధ్యక్షా, ఈ రోజు వాణిజ్య శాఖా మంత్రి గారు ప్రవేశ పెట్టిన 16, 17, 18 బిల్లును సమర్థిస్తూ మరి ఎపిజిఎస్‌టి 1957ను సవరణ చేస్తూ, వాల్యూ యాడెడ్ టాక్సు యాక్టు 2005 కు కొద్ది చట్ట సవరణ ద్వారా రాష్ట్రంలో ఇతర రాష్ట్రాలతో సమానంగా టాక్సు పెట్టాలన్న ఉద్దేశ్యంతో సేల్సుటాక్సు యాక్టును మార్చడం జరిగింది.
సా.6.20

ఆ సేల్సు ట్యాక్స్ యాక్టు మార్చుకుని వ్యాట్ యాక్ట్ మన రాష్ట్రంలో అమలు జరుపుకున్నాము. ఈ యాక్ట్ 2001 వచ్చినప్పుడు కూడా 2005 నాటి నుంచి మాత్రమే అమలు జరపడం జరిగింది. దాంట్లో అనేక మార్పులు అవసరం అనుకొనే రీతిలో ఇవాళ పరిపాలన అవసరాల నిమిత్తమై ఈ నాడు ఎమెండ్‌మెంటు చేయవలసిన పరిస్థితి ఏర్పడ్డది. దానికి అనుగుణంగా ఈ రోజు బిల్ నెంబర్సు 16,17,18 సవరించడం జరిగింది. ఈ విషయంలోపల మంత్రిగారికి కొన్ని సూచనలు మీ ద్వారా తెలియచేస్తున్నాను. హ్యాండ్‌లూమ్ యాక్ట్ ఎపిజిఎస్‌టి నూటికినూరు పాళ్లు వ్యాట్‌లో కూడా హ్యాండ్‌లూమ్ సెక్టారుకు ఎగ్జంప్షన్ ఇచ్చారు, చేతి వృత్తులలో వుండే హ్యాండ్‌మేడ్ లేసెస్‌కు వ్యాట్ వచ్చిన తరువాత 4 శాతం ట్యాక్స్‌ని ఈ రాష్ట్ర ప్రభుత్వం కొనసాగించవలసిన పరిస్థితి వున్నది. ఈ రాష్ట్రంలో హ్యాండ్‌లూమ్ సెక్టార్ కన్నా చేతి మగ్గాల మీద తయారు అయ్యే బట్టలు ఏరకంగా ఉన్నాయో నూటికి నూరు పాళ్లు చేతితో అల్లిన లేస్ అల్లికలు ఈ రాష్ట్రంలో ప్రధానంగా

పశ్చిమ గోదావరి జిల్లాలో ఉన్న పరిస్థితికి ట్యాక్స్ ఎగ్జంప్షన్ ఇవ్వాలని నేను మంత్రిగారిని కోరడం జరుగుతున్నది. దానివల్ల రాష్ట్రానికి వచ్చే నష్టం తక్కువగా వుంటుందని కాబట్టి ట్యాక్సీ పూర్తిగా ఎగ్జంప్షన్ ఇవ్వాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కొణతల రామకృష్ణ: అధ్యక్షా, మీ ద్వారా సభ్యులందరికి కూడా 3 బిల్లులు సమర్థిస్తునందుకు వారికి నా ధన్యవాదాలు తెలియపరుస్తున్నాను. గత సంవత్సరం వాల్యు యాడెడ్ ట్యాక్స్ వచ్చిన తరువాత దేశంలోనే వినూత్నమైన కొత్త ప్రక్రియ ప్రారంభమైనది. దీనివల్ల రాష్ట్ర ఆదాయం డైరక్టుగా రెవెన్యూ బేసిస్‌లు 750 కోట్ల రూపాయలు నష్టపోతున్నప్పటికి కూడా వ్యాపారస్థులకు ప్రజలకు వెసులుబాటు కల్గుతుందనే టటువంటి ఆలోచనతో నూతన ప్రక్రియకు రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రిగారు ఆహ్వానించడం జరిగింది. మొదటి సంవత్సరం భారీ నష్టాలు ఉంటాయని అనుకున్నప్పటికి కూడా 13 శాతం గ్రోత్‌రేటు వచ్చింది. కేంద్రం నుంచి 400 కోట్ల రూపాయలు కాంపెన్‌జేషన్ వచ్చింది. ఈ నెల వరకు గ్రోత్‌రేట్ 35 శాతం వున్నది. యావరేజ్‌గా 25 శాతం గ్రోత్ రేటు వుంటుందని అనుకుంటున్నాము. 2003-04లో రెవెన్యూ 5 వేల కోట్ల రూపాయలు అదనంగా ఈ రాష్ట్రానికి ఈ రెండు సంవత్సరాలలోనే వచ్చింది. ట్యాక్సెస్ పెంచకుండా బాగా తగ్గించాము. గతంలో 20 శాతం వుండేది ఇప్పుడు 12.5 శాతం మాగ్జిమమ్ ట్యాక్స్‌రేటు వున్నది. ట్యాక్సెస్ తగ్గించి చాలా వాటికి వెసులుబాటు కల్పిస్తున్నాము ఇప్పుడే కిషన్‌రెడ్డిగారు చెప్పాము. రు.5 లక్షల లోపల టర్నోవర్ వరకు ట్యాక్స్ లేని పరిస్థితి వున్నది. రు.5 లక్షల నుంచి 40 లక్షల ఆదాయం వున్న వారికి 1 శాతం ట్యాక్స్ మాత్రమే టర్నోవర్ ట్యాక్స్ విధిస్తున్నాము. ఇటువంటి ప్రక్రియ వల్ల మంచి గ్రోత్‌రేట్ రిజిష్టర్ అయినది. దేశంలోనే మన రాష్ట్రంలో మంచి గ్రోత్‌రేట్ వచ్చింది. మన కన్నా పెద్ద రాష్ట్రాలు అయిన మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాలలో కూడా గ్రోత్‌రేట్ 27 శాతం వున్నది. ఆంధ్రప్రదేశ్‌లో గ్రోత్‌రేట్‌తో ఇబ్బందులు లేకుండా అందరికి సాధ్యమైనంతవరకు ట్యాక్స్ రేట్సు తగ్గించే ప్రక్రియ మొదలైనది. ఇంకా కూడా సాధ్యమైనంతవరకు చాలా లిబరల్‌గా వుంటూ ట్యాక్స్ ఎన్‌ఫోర్సుమెంటులో ఎక్కడైతే గ్యాప్స్ ఉన్నాయో, అవి అన్ని ఫిలప్ చేయడానికి ట్యాక్స్‌రెవెన్యూ పెంచేటటువంటి కార్యక్రమం ఈ రాష్ట్రంలో జరుగుతుంది. ముఖ్యంగా సోదరుడు నరేంద్ర తెలియపర్చినట్టుగా ప్రాస్‌పెక్టువ్‌గా అమలు పర్చవలసిన అవసరం వున్నది. గతంలో పొరపాటుగా రెట్రాస్పెక్టువ్‌గా పెట్టడం జరిగింది. దీనివల్ల 70 కోట్ల రూపాయలవరకు రాష్ట్రానికి ఇబ్బందులు లేని పరిస్థితులలో మళ్లీ రిఫండ్ ఇవ్వవలసిన పరిస్థితి వచ్చింది. సుమారు 50,60 మంది డీలర్సుకు ఈ రిఫండ్సు ఉన్నాయి. ట్యాక్సీ రిఫండ్ క్లైమ్ చేసే వ్యాట్ సుమారు 200 కోట్ల రూపాయల ఇంతవరకు కూడా వున్నది. ఆడిట్‌చేసి వాటి రిఫండ్సు త్వరితగతిన ఇవ్వడానికి కావలసిన ఏర్పాటు చేయడానికి ఈ ఎమెండ్‌మెంటు తీసుకురావడం జరిగింది. వ్యాట్‌లో రిజిస్ట్రేషన్ అయిన డీలర్సు లక్షా 50 వేల మంది ఉన్నారు. గతంలో సుమారు 3.50 లక్షల మంది డీలర్సు వుంటే వ్యాట్ రావడంవల్ల రు.40 లక్షల లోపల టర్నోవర్ ఉన్నటువంటి వారు రిజిస్ట్రేషన్ అక్కరలేదని ప్రక్రియ పెట్టడంవల్ల సుమారు లక్షా 50 వేల మంది రిజిస్ట్రేషన్ అయి ఉన్నారు. ట్రిబ్యునల్‌లో కూడా డిస్ట్రిక్టు జడ్జి డిజిగ్‌నేటెడ్ చైర్మన్‌గా ఉంటారు. దానితోబాటు ఇద్దరిని రాష్ట్ర ప్రభుత్వం నియమిస్తుంది. ఈ ముగ్గురు సభ్యులతోను ఒకరు డిపార్టుమెంటు నుంచి వుంటారు. వీరి ముగ్గురిలో చైర్మన్‌గా డిస్ట్రిక్టు జడ్జి హోదా కల్గిన డిజిగ్‌నేటెడ్ ఆఫీసర్ అక్కడ చైర్‌పర్సన్‌గా వుంటారు. ట్రాన్సపరెంట్‌గా ఉండేటటువంటి ప్రక్రియ జరుగుతుంది. కొత్తగా విశాఖపట్టణంలో ట్రిబునల్ మొదలు పెట్టడం జరిగింది. విజయవాడలో కూడా ట్రిబునల్ పెట్టడానికి పరిశీలనలో వున్నది. పెట్రోల్, డీజల్ విషయంలో ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఒక్క రూపాయి ట్యాక్స్ కూడా పెంచలేదు. దేశంలో అత్యంత ఎక్కువ ట్యాక్స్ రేటుగా నమోదు గతంలో అయింది. గతంలో అధికారంలో ఉన్న ప్రభుత్వ హయాంలోనే 34 శాతం ట్యాక్స్ రేట్ పెట్రోల్ మీద వారు విధించిందే, మేము విధించిది కాదు. మేము ఇంకా

కూడా తగ్గించాము ఒక శాతం తప్పనిసరిగా తగ్గించే కార్యక్రమం ఏమాత్రం ఉన్న సరే పరిశీలన చేయడం జరుగుతుంది. ట్యాక్స్ రేట్సు అన్ని తగ్గిస్తూ రెవెన్యూ అన్ని కూడా తగ్గిస్తూపోతే ప్రాజెక్ట్సు అన్ని కూడా పూర్తి కావాలంటే అది జరిగేదికాదు. ఎల్పిజిలోనే సుమారు 200 కోట్ల రూపాయలవరకు ఆదాయం కోల్పోయో పరిస్థితిలో రాష్ట్రం వున్నది. అదే విధంగా డీజిల్, పెట్రోల్ మీద ట్యాక్సి తగ్గించడంవల్ల 130,140 కోట్ల రూపాయలు తగ్గింది. సుమారు వెయ్యి కోట్ల రూపాయలు వచ్చే ఆదాయం తగ్గుతూ 5 వేల కోట్ల రూపాయలు అదనంగా ట్యాక్సి వచ్చింది. నోముల నరసింహయ్యగారు మాట్లాడుతూ మేడప్ గురించి మాట్లాడారు, మేడప్ విషయంలో కేవలం కోటి రూపాయలు టర్నోవర్పై ఉన్న క్యాడర్సుకు మాత్రమే వర్తించే విధంగా నోటిఫికేషన్ ఇస్యూ చేయడం జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 240,250 మంది మాత్రమే ఉన్నారు. వారి పేర్లు కూడా నోటిఫై చేసి కన్సర్ట్ సర్కిల్స్‌కు ఇక్కడ కమీషనరేట్ నుంచి ఆదేశాలు పంపించి వారు పైన మాత్రమే ట్యాక్స్ వేయాలి. మిగతా వారిపైన వేయడానికి వీలులేదు అనే విధంగా . స్పెషల్‌గా ఆదేశాలు కూడా డిపార్టుమెంటు నుంచి ఇవ్వడం జరిగింది. మేడప్స్ అన్నది రాష్ట్రంలో కూర్చుని ఎంపవర్డు కమిటిలో తీసుకొన్న నిర్ణయం మేరకు మేము చేస్తున్నాము. రాష్ట్ర ప్రభుత్వం సొంతంగా తీసుకున్న నిర్ణయం కాదు. టెక్స్‌టైల్ విషయంలో స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగింది. వారికి ఇంకా ఏమైనా ఇబ్బందులు వుంటే తప్పనిసరిగా పరిశీలించి వారికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా తీసుకొనే చర్యలు తప్పనిసరిగా తీసుకుంటాము. లేసెస్ విషయంలో చాలామటుకు రాష్ట్రంలో తయారు అవుతున్నటువంటి లేసెస్ క్యాటేజి ఇండస్ట్రి, ఎక్స్‌పోర్టు అవుతున్నాయి, ఎక్స్‌పోర్టు లేసెస్ మీద ట్యాక్స్ అయితే లేదు. డొమిస్టిక్‌గా అమ్మే వాటి మీద ట్యాక్సెస్ ఉన్నాయి. వాటి నుంచి వచ్చేది చాలా తక్కువ వుంటుంది అది కూడా పరిశీలించి సరైన సమయంలో నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది. జీడిపప్పు విషయంలో గిరిజన కార్పొరేషన్ ద్వారా వెసులబాటు కల్పించి గిరిజనులకు సరైన గిట్టుబాటు ధర రావాలని జీరో ట్యాక్సి కూడా చేయడం జరిగింది. జీడిపప్పు కూడా గిరిజన కార్పొరేషన్ నుంచి ప్రొక్యురుమెంటు చేయడానికి అవకాశాలు పరిశీలించి తప్పనిసరిగా డిపార్టుమెంటుతో మాట్లాడడం ఎక్స్‌పోర్టు కాజూకి సంబంధించిన గౌరవ సభ్యురాలు అరుణగారు చెప్పినారు. ఎక్స్‌పోర్టు కాజూకి ట్యాక్స్ లేదు. ఈ రాష్ట్రంలో అమ్మే కాజూకు మాత్రమే ట్యాక్సి వుంటుంది. అది కూడా కాంపిటీటివ్‌గా ఉండాలి కాబట్టి ఇతర రాష్ట్రాలు కేరళ, ఢిల్లీ తదితర రాష్ట్రాలలో క్యాజ్ మీద 4 శాతం ట్యాక్స్ వున్నది అది కుడా పరిశీలించవలసిన అవసరం వున్నది. తప్పనిసరిగా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను దీని మీద పరిశీలించమని.

సా.6.30

టీ ట్రేడర్స్, కాఫీ ట్రేడర్స్, సాల్ట్ ట్రేడర్స్ పూర్తిగా టాక్స్ తీసివేయమని అడుగుతున్నారు. అవి ముఖ్యమంత్రిగారి పరిశీలనలో ఉన్నాయి.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, టీ, కాఫీల విషయంలో 12.5% నుండి 4%కు టాక్స్ తగ్గించమనే ప్రతిపాదనలు వస్తున్నాయి. We will take care of it. ఆ కార్యక్రమం చేస్తాము. దానితోపాటు సాల్ట్‌పైన కూడా ఇప్పుడు 4% టాక్స్ ఉన్నది. అది తీసివేసే కార్యక్రమం చేస్తాము. అదేవిధంగా కేష్యూపైన 12.5% టాక్స్ ఉన్నది. దానిని కూడా 4%కు తగ్గిస్తాము.

శ్రీ జి. దేముడు: అధ్యక్షా, తమరిద్వారా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. జీడి శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్టణం ప్రాంతాలలో ఎక్కువగా పండుతుంది. అదేవిధంగా ఖమ్మంవంటి ప్రాంతాలలో కూడా పండుతుంది. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్టణం ప్రాంతాలలో ఎక్కువ మొత్తం ఉన్న జీడి

తోటలు మూతపడుతున్నాయి. వీరు ఒరిస్సాకు తరలివెళ్లి అక్కడ పెట్టుకుంటున్నారు. మూతపడిన వాటిని ఏమైనా తెరిపిస్తారా? అక్కడ ఎక్కువ లేబర్ ఉన్నారు.

శ్రీ సున్నంరాజయ్య: అధ్యక్షా, జీడిగింజల విషయంలో ముఖ్యమంత్రిగారు స్పందించినందుకు చాలా సంతోషం, వారికి నా ధన్యవాదాలు. అటవీ ఉత్పత్తులను ' వెలుగు'ద్వారా కొంటున్నారు. వారిచ్చే రేటు తక్కువగా ఉంటోంది. దానిని కూడా చూడాలి. బయట వ్యాపారస్తులు దోపిడీ చేస్తున్నారు. అటవీ ఉత్పత్తులకు మినిమమ్ రేటు వచ్చేట్లు చూడాలి.

శ్రీ కళా వెంకట్రావు (ఉణుకూరు): అధ్యక్షా, ఈ ఏడాది గ్రోత్ రేటు 25%గా ఉంటుందని మంత్రిగారు అంటున్నారు. దానివలన రాష్ట్రానికి వచ్చే ఆదాయం ఎంత? పెట్రోలియం ప్రాడక్ట్స్ రేట్లు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా పెంచినందువల్ల మనకు వచ్చే ఆదాయం ఎంతో తెలియచేయాలని కోరుతున్నాను.

శ్రీ తోట నరసింహం (జగ్గంపేట): అధ్యక్షా, మన రాష్ట్రంలో బలహీనవర్గాలవారి కోసం నిర్మించే ఇళ్ల కోసం పెంకుల పరిశ్రమలు ఉన్నాయి. వాటిపై రాష్ట్రం మొత్తంలో 4% టాక్స్‌ను వసూలు చేయటం జరుగుతోంది. కాని మా తూర్పు గోదావరి జిల్లాలో దానిపై 8% టాక్స్ వసూలుచేస్తున్నారు. 2000 సంవత్సరంనుండి కూడా అదేవిధంగా జరుగుతోంది. ఈ పెంకుల పరిశ్రమలు ఎక్కువగా నా జగ్గంపేట నియోజకవర్గంలో ఉన్నాయి. మంత్రిగారు ఈ విషయం ఆలోచించి ఇక్కడ కూడా 4% టాక్స్ మాత్రమే కలెక్ట్ చేసేట్లు చూడాలి.

శ్రీ కొణతాల రామకృష్ణ: అధ్యక్షా, జులై నెలాఖరుకు రాష్ట్ర ప్రభుత్వ ఆదాయం రూ.4,436 కోట్లు. గత ఏడాదితో పోలిస్తే రూ.1200 కోట్లు అదనంగా జులై నెలవరకు కలెక్ట్ అయినది. 37.5% గ్రోత్ రేటు ఇప్పుడు ఉన్నది. అదే గ్రోత్ రేటు సంవత్సరం మొత్తం కంటిన్యూ కాకపోవచ్చు. గ్రోత్ రేటు 25% వరకు ఉంటుందని అనుకుంటున్నాము. రూ.15,500 కోట్లు ఈ ఏడాది రాష్ట్రానికి టాక్సెస్‌ద్వారా ఆదాయం వస్తుందని బడ్జెట్ ఎస్టిమేట్స్‌లో మనం అనుకున్నాము. తప్పనిసరిగా దానిని సాధిస్తాము. పెట్రోలియం ప్రాడక్ట్స్‌మీద రాష్ట్రంలో రూ.140 కోట్లు వస్తోంది. అదనపు ఆదాయం ఎంత వస్తుందనేది ఫిగర్స్ కాలిక్యులేట్ చేసి చెప్పాలి. తప్పనిసరిగా అదనపు ఆదాయం వస్తుంది. డెఫినెట్‌గా పెరుగుతుంది. ఇది లాభం కాదు. రేటుమీద టాక్స్ తప్పితే అదనంగా పెంచలేదు. కాని తగ్గించటం జరిగింది. ప్రపోర్షనేట్‌గా చూస్తే డెఫినెట్‌గా పెరుగుతుంది. ఇది ఈరోజు క్రొత్తగా వచ్చినది కాదు. గతంలో కమర్షియల్ టాక్సెస్ మినిస్టర్‌గా శ్రీ కళా వెంకట్రావుగారు పనిచేశారు. వారికి పెట్రోలియం ప్రాడక్ట్స్ మీద ఎంత పెరుగుతుందో తెలుసు. సభ్యులు కోరినట్లు టైల్స్ విషయంలో మాట్లాడారు. ఇప్పుడు 8% టాక్స్ అనేది వ్యాట్ వచ్చిన తరువాత లేదు. 4% మరియు 12.5% టాక్స్‌లు మాత్రమే ఉన్నాయి. అక్కడ ఎందువల్ల అట్లా జరుగుతుందో సభ్యులు సరైన ఇన్ఫర్మేషన్ ఇస్తే ఎంక్వైరీ చేస్తాము. డెఫినెట్‌గా 8% టాక్స్ అయితే లేదు.

శ్రీ జి. దేముడు: జీడి పిక్కల పరిశ్రమల మూసివేతగురించి చెప్పండి.

శ్రీ కొణతాల రామకృష్ణ: అధ్యక్షా, మాది టాక్స్ వసూలుచేసే డిపార్ట్‌మెంట్ మాత్రమే. మూసివేసిన పరిశ్రమలను తెరిపించే విషయం ఇండస్ట్రీస్ డిపార్ట్‌మెంట్‌ను అడగాలి. వాటికి నేను సమాధానం చెప్పలేను.

CHAIRMAN: The question is:

"  That the Andhra Pradesh Tax on Professions, Trades, Callings and Employments, the Andhra Pradesh Tax on Entry of Motor Vehicles into Local Areas, The Andhra Pradesh Rural Development and the Andhra Pradesh Tax on Entry of Goods into Local Areas, Acts (Amendment) Amending Bill, 2006 be taken into consideration. "

(PAUSE)

The motion was adopted and the Bill was considered.

**<u>Clause 2, Clause 1, Enacting Formula and Long Title:</u>**

CHAIRMAN: The question is:

"  That Clause 2, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill. "

(PAUSE)

The motion was adopted and Clause 2, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI KONATHALA RAMAKRISHNA: Sir, I beg to move:

"That the Andhra Pradesh Tax on Professions, Trades, Callings and Employments, the Andhra Pradesh Tax on Entry of Motor Vehicles into Local Areas, The Andhra Pradesh Rural Development and the Andhra Pradesh Tax on Entry of Goods into Local Areas, Acts (Amendment) Amending Bill, 2006 be passed. "

CHAIRMAN: Motion moved. The question is:

"That the Andhra Pradesh Tax on Professions, Trades, Callings and Employments, the Andhra Pradesh Tax on Entry of Motor Vehicles into Local Areas, The Andhra Pradesh Rural Development and the Andhra Pradesh Tax on Entry of Goods into Local Areas, Acts (Amendment) Amending Bill, 2006 be passed. "

(PAUSE)

The motion was adopted and the Bill was passed.

CHAIRMAN: The question is:

" That the Andhra Pradesh Rural Development (Amendment) Bill, 2006 be taken into consideration. "

(PAUSE)

The motion was adopted and the Bill was considered.

**<u>Clause 2, Clause 1, Enacting Formula and Long Title:</u>**

CHAIRMAN: The question is:

" That  Clause 2, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill. "

(PAUSE)

The motion was adopted  and  Clause 2, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI KONATHALA RAMAKRISHNA: Sir, I beg to move:

" That the Andhra Pradesh Rural Development (Amendment) Bill, 2006 be passed. "

CHAIRMAN: Motion moved. The question is:

" That the Andhra Pradesh Rural Development (Amendment) Bill, 2006 be passed. "

(PAUSE)

The motion was adopted and the Bill was passed.

CHAIRMAN: The question is:

" That the Andhra Pradesh Value Added Tax (Second Amendment) Bill, 2006 be taken into consideration. "

(PAUSE)

The motion was adopted and the Bill was considered.

**Clauses 2-5, Clause 1, Enacting Formula and Long Title:**

CHAIRMAN: The question is:

" That the Clauses 2-5, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill. "

(PAUSE)

The motion was adopted and Clauses 2-5, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI KONATHALA RAMAKRISHNA: Sir, I beg to move:

"That the Andhra Pradesh Value Added Tax (Second Amendment) Bill, 2006 be passed."

CHAIRMAN: Motion moved. The question is:

" That the Andhra Pradesh Value Added Tax (Second Amendment) Bill, 2006 be passed.

(PAUSE)

The motion was adopted and the Bill was passed.

(At this stage, Sri K. Ramakrishna, Hon'ble Minister for Commercial Taxes, Sri P. Kesav and Sri G. Demudu, Hon'ble Members requested the chair to club the L.A. Bill Nos.13/2006, 25/2006 and 26/2006 for taking into consideration and the Hon'ble Chairman agreed for the same.)

**6. 2006, ఆంధ్రప్రదేశ్ న్యాయవాదులు, గుమాస్తాల సంక్షేమనిధి (సవరణ) బిల్లు**
**(2006/ఎల్.ఎ.బిల్లు నెం.13 )**

**7. 2006, క్రిమినల్ ప్రక్రియాస్మృతి (ఆంధ్రప్రదేశ్ సవరణ) బిల్లు**
**(2006/ఎల్.ఎ.బిల్లు నెం.25 )**

**8. 2006, ఆంధ్రప్రదేశ్ న్యాయస్థానాల ఫీజు, దావాలమదింపు (సవరణ) బిల్లు**
**(2006/ఎల్.ఎ.బిల్లు నెం.26 )(ఆమోదించబడినవి)**

SRI KONATHALA RAMAKRISHNA: Sir, I beg to move:

" That the Andhra Pradesh Advocates' Clerks' Welfare Fund (Amendment) Bill, 2006 be taken into consideration. "

CHAIRMAN: Motion moved

SRI KONATHALA RAMAKRISHNA: Sir, I beg to move:

" That the Code of Criminal Procedure (Andhra Pradesh) (Amendment) Bill, 2006 be taken into consideration. "

CHAIRMAN: Motion moved.

SRI KONATHALA RAMAKRISHNA: Sir, I beg to move:

" That the Andhra Pradesh Court Fees and Suits Valuation (Amendment) Bill, 2006 be taken into consideration. "

CHAIRMAN: Motion moved.

సా.6.40

శ్రీ కొణతాల రామకృష్ణ : అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ అడ్వకేట్స్ క్లర్క్స్ వెల్ఫేర్ ఫండ్‌కు సంబంధించి వారి తాలూకు అసోసియేషన్ వారు సమావేశమై వారి వెల్ఫేర్‌కి సంబంధించి కొన్ని ముఖ్యమైన మౌలిక మార్పులు చేయాలన్న వారి సూచనల మేరకు ఈ రోజు ఆ బిల్లులో కొన్ని మార్పులుతీసుకురావటం కోసం ఈ అమెండ్‌మెంట్ బిల్లును ప్రతిపాదించడమయ్యింది. వెల్ఫేర్ ఫండ్ కమిటీ సభ్యులలో ఒకరిని ట్రెజరర్‌గా ఎన్నుకోవాలని, ఆ ట్రెజరర్ మరియు వెల్ఫేర్ ఫండ్ కమిటీచైర్మన్ వారి యొక్క వెల్ఫేర్ ఫండ్ ఆపరేట్ చేసే అధికారం వారికి ఇవ్వాలని కూడా ఒక సవరణ, రెండవ సవరణ ఏమంటే రెండు సంవత్సరాలున్న ఈ కమిటీ టర్మ్‌ను ఐదు సంవత్సరాలకు మారుస్తూ అమెండ్‌మెంట్ తీసుకురావటం జరిగింది. దానితో పాటు గతంలో వారికి ఫీ కట్టటానికిగాను రు. 30 రూపాయల స్టాంప్ పెట్టవలసి వుండేది. స్టాంపుకు బదులుగా ఆన్‌లైన్ ద్వారా బ్యాంకులో ఆ మొత్తాన్ని క్రెడిట్ చేసే విధంగా దానికి సంబంధించి కొన్ని మౌలిక మార్పులు చేయటం కోసం

ఇందులో సవరణలు ప్రతిపాదించటం జరిగింది. ఆ స్టాంప్స్ విషయంలో ఆన్‌లైన్ ద్వారా తీసుకురావటానికి, చలానా ద్వారా తీసుకురావటానికి కావలసిన మార్పులను ఇందులో సూచించటం జరిగింది. మీ ద్వారా గౌ. సభ్యులను వీటిని ఆమోదించాలని కోరుతున్నాను. ఇక రెండవ బిల్లుకు సంబంధించి కోడ్ ఆఫ్ క్రిమినల్ ప్రోసీజర్‌లో 126వ సెక్షన్‌ను సవరణ చేయాలని, గతంలో మెయింటెనెన్స్ క్లెయిమ్ చేయటానికి అవకాశమున్న వాటిలో మార్పులు తీసుకొచ్చి మెయింటెనెన్స్ క్లెయిం చేసే వారు ఎక్కడైతే వుంటున్నారో వారున్న చోటు నుంచి కాని లేదా వారు ఎవరి మీద క్లెయిం చేస్తున్నారో ఆ ప్లేస్ నుంచి కాని క్లెయిం చేయటానికి వెసులుబాటు కల్పించటానికి ఒక సవరణ ఇందులో తీసుకురావటం జరిగింది. దానితో పాటు ఎవరైతే ఎయిలింగ్ పేరెంట్స్ కాని, సిక్ పేరెంట్స్ కాని, ఓల్డ్ పేరెంట్స్ కాని వున్నారో వారు తమ పిల్లల నుండి మెయింటెనెన్స్ క్లెయిం చేయటానికి కావలసిన విధంగా సవరణ ప్రతిపాదించటం జరిగింది. దానితో పాటు ఈ మెయింటెనెన్స్ ఎన్‌ఫోర్స్ చేయటానికి కావలసిన విధంగా వారు కోరిన చోటి నుంచి కూడా ఎన్‌ఫోర్స్ చేయటానికి కూడా ఒక సవరణ ద్వారా తీసుకురావటం జరిగింది. ఇది కూడా ఆమోదించాలని గౌరవ సభ్యులను కోరుతున్నాను. మూడవది కోర్టు ఫీకి సంబంధించి సుమారు గత 50 సంవత్సరాలుగా కోర్ట్ ఫీ, సూట్ ఫీ వాల్యుయేషన్ యాక్ట్‌కి సంబంధించి రేట్స్ విషయంలో ఎటువంటి మార్పులు లేవు. కనుక 50 సంవత్సరాల తరువాత వీటిని పెంచటానికి ప్రతిపాదన తీసుకురావటమైనది. దీనికి కూడా గౌరవ సభ్యులు ఆమోదించాలని మీ ద్వారా కోరుతున్నాను.

డా. సిహెచ్. సత్యనారాయణ మూర్తిః అధ్యక్షా, మంత్రి గారు ప్రవేశపెట్టిన బిల్లు నెంబర్ 13/2006 ఆంధ్రప్రదేశ్ అడ్వకేట్స్ క్లర్క్స్ వెల్ఫేర్ ఫండ్ యాక్ట్ 1992కి కొన్ని సవరణలు చేస్తూ తీసుకొచ్చిన అమెండ్‌మెంట్ బిల్లును నేను ఆహ్వానిస్తున్నాను.మా పార్టీ తరపున దీనిని పూర్తిగా సమర్థిస్తున్నాను. అయితే దీనిలో రికగ్నైజ్డ్ క్లర్క్స్ ‌ త్రీ మెంబర్స్‌ను నామినేట్ చేయాలని చెప్పారు. అయితే ఎలా నామినేట్ చేయాలో వాటికి సంబంధించిన గైడ్‌లైన్స్ ఇస్తే బాగుండేది. అట్లాగే వారిలో ఒకరిని ట్రెజరర్‌గా నియమించాలని, ఛైర్మన్‌తో కలిపి ట్రెజరర్ అకౌంట్స్ ఆపరేట్ చేస్తారని చెప్పారు. దానిని కూడా సమర్థిస్తున్నాను. సెక్షన్ టు ఆఫ్ ది యాక్ట్ క్లాజ్- డి ప్రకారం సెక్రటరీని తీసివేసి ట్రెజరర్‌ని పెట్టామన్నారు. దానిని కూడా సమర్థిస్తున్నాను. వీళ్ల టర్మ్ టు ఇయర్స్ నుంచి ఫైవ్ ఇయర్స్ చేశామన్నారు. అది కూడా సమర్థిస్తున్నాను. వకాల్తా ఫైల్ చేసినప్పుడు రు. 30/-లు చలానా ద్వారా చెల్లించాలని, అందులో రు. 25 ఆంధ్రప్రదేశ్ అడ్వకేట్స్ వెల్ఫేర్ ఫండ్‌కి, రు. 5 అడ్వకేట్స్ క్లర్క్స్ వెల్ఫేర్ ఫండ్‌కి రెమిట్ చేయాలని చెప్పారు. అది కూడా చాలా బాగుంది. అయితే ఇవన్నీ సమర్థిస్తూ ఈ బిల్లుకు సంబంధం లేకపోయినా ఈ సభ ద్వారా అడ్వకేట్స్‌కి, అడ్వకేట్స్ క్లర్క్స్‌కి మనం ఒక సలహా ఇస్తే బాగుంటుందన్న ఉద్దేశంతో ఈ సభ ద్వారా వాళ్లకు ఒక సంకేతం పంపించదలచుకున్నాను. ఈ వెల్ఫేర్ ఫండ్ తరహాలోనే వారందరికీ కలిపి ఇన్సూరెన్స్ చేసినట్లయితే ఏ కారణం చేతనైనా సడెన్‌గా అడ్వకేట్స్ కాని, అడ్వకేట్స్ క్లర్క్స్ కాని చనిపోతే వారి కుటుంబాల వారికి ఇది ఆదుకుంటుంది.

అందువల్ల రు. 50 వేల నుండి రెండు లక్షల రూపాయల వరకు వచ్చే విధంగా ఒక గ్రూపుగా రు. 15 వందల నుండి రు. 2500 వరకు చెల్లించే విధంగా ఒక గ్రూప్ ఇన్సూరెన్స్ స్కీమ్ వర్తించేవిధంగా వున్నట్లయితే అది చాలా ఉపయోగపడుతుందని, అందువల్ల ఆ విషయాన్ని ఆలోచించమని ఈ సభ ద్వారా ద్వారా కోరుతూ ఈ బిల్లును సమర్థిస్తున్నాను.

శ్రీ కె.జోగులుః అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ కోర్టు ఫీస్, సూట్స్ వాల్యూయేషన్ యాక్ట్‌కు సవరణలచట్టం ద్వారా పెంపుదలను కోరుతున్నారు. కోర్టు ప్రతిపాదనల మేరకు ఈ సవరణలోపెంపుదలను కోరుతున్నట్లు బిల్లునందు కనపరచారు. గతంలో వున్న ఫీస్‌ల వివరాలు ఇవ్వలేదు. కనుక ఎంత పెరుగుదల అన్నది తెలియటం లేదు. సామాన్యులకు భారం పడకుండా వుండేలా ప్రభుత్వ చర్యలు వుండాలని కోరుతున్నాను. కోర్టులకు సౌకర్యాలు కల్పించటానికి, కేసుల సత్వర పరిష్కారానికి తగిన చర్యలు ప్రభుత్వం తీసుకోవాలని కోరుతున్నాను. ఈ బిల్లును ఆమోదిస్తున్నాము.

శ్రీ చిన్నం బాబు రమేష్ (ఎల్లవరం) : స్పీకర్ సర్, కోడాఫ్ క్రిమినల్ ప్రొసీజర్, 2006 126వ సెక్షన్‌కు సవరణలు ప్రతిపానిస్తూ తెచ్చిన బిల్లుకు సంబంధించి ఈ రోజు సమాజంలో వృద్ధాప్యంలో వున్న తల్లిదద్రులకు కాని, అనాథలైన తల్లిదండ్రులకు కాని లేకపోతే తల్లిదండ్రులు వేరే చోట వున్నా వారిని చూసి, ఆదరించే పిల్లలు లేక ఈ రోజున వృద్ధలు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. అలాంటి వృద్ధులను దృష్టిలో పెట్టుకొనిన్యాయస్థానం వారికి జీవనభృతి కొరకు వెసులుబాటు కల్పించే ఏర్పాటు చేయమని చెప్పడంతో ఆ మేరకు ఈ రోజు ఈ యాక్ట్, 2006ను ప్రవేశపెట్టారు. ఈ బిల్లును తెలుగుదేశం పార్టీ తరఫున నేను పూర్తిగా సమర్థిస్తున్నాను. ఇందులో ఎవరైతే సంపాదనాపరులైన పిల్లలు వుండికూడా వృద్ధులైన తల్లిదండ్రులు తగిన జీవనభృతి లేక అనాథలుగా తమ జీవనాన్ని గడుపుకోవటం చాలా కష్టంగా వున్న పరిస్థితుల్లో భార్యకు భర్త భరణం చెల్లించే చట్టం వున్నట్లుగానే వృద్ధులైన తల్లిదండ్రులను చూసుకోవటానికి కూడా చట్టం వున్నట్లయితే వృద్ధులైన తల్లిదండ్రులకు వారి పిల్లల నుంచి జీవనాధారం కోసం తగిన జీవనభృతి చెల్లించేందుకు వుద్దేశించిన ఈ బిల్లులో ఎంత భృతి చెల్లించాలనేది, దానిని ఏ విధంగా చెల్లించాలనేది పొందుపరచలేదు. మినిమం రు. 500 నుండి వెయ్యి రూపాయల వరకు వుండేవిధంగా పెట్టినట్లయితే వారి యొక్క జీవన విధానం కొంత వరకు మెరుగయ్యే అవకాశమున్నది.పిల్లలు సంపాదనాపరులైనప్పటికీ వృద్ధులైన తమ తల్లిదండ్రులను ఆదరించకుండాఅనాథలుగా చేసిన వాళ్లు నేడు మన సమాజంలో చాలా ఎక్కువ మంది వున్నారు.అలాంటి వృద్ధులైన, అనాథ తల్లిదండ్రులకు సంబంధించి వారి పిల్లలు ఎంత వున్నత స్థితిలో వున్నా వారిని పట్టించుకోకుండా వుండే ఒక దుష్ట సాంప్రదాయాన్ని విడనాడి వారికి మంచి చేయడం కోసం, జీవనభృతి కల్పించడం కోసం ఈ బిల్లు దోహదపడుతుంది కాబట్టి ఈ బిల్లును తెలుగుదేశం పార్టీ తరఫున నేను సమర్థిస్తున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్యః అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ అడ్వకేట్స్ క్లర్క్స్ వెల్ఫేర్ ఫండ్ బిల్లుకు ప్రతిపాదించిన సవరణల బిల్లును నేను సమర్థిస్తున్నాను. కాని ఒకటి, రెండు విషయాలు చెప్పదలచుకున్నాను. వాటికి మంత్రి గారు పునరాలోచన చెయ్యాలనికోరుతున్నాను. టర్మ్ రెండు సంవత్సరాల నుండి ఐదు సంవత్సరాలకు చేయవలసిన అవసరం ఏమి వచ్చింది? ఒకసారి ఆ విషయం గురించి పునరాలోచన చెయ్యాలని కోరుతున్నాను. ఇక ఇందులో జాయింట్ కమిటీ మెంబర్‌ను పెట్టడం మంచిదే. ఎందుకంటే సింగిల్ హ్యాండెడ్‌గా బ్యాంకు వ్యవహారాలను ఆపరేట్ చేయడంలో అనేక ఇబ్బందులున్నాయి.

ఇంకొకటి ఏమిటంటే ఇప్పుడున్న పరిస్థితుల్లో వాళ్లకు జీతభత్యాలు వుండవు. వాళ్ల ఆదాయం కూడా పెద్దగా వుండదు. కాబట్టి మన వైపు నుంచిఆ విధంగా ఒక సజెషన్ ఇస్తే బాగుంటుందని నా అభిప్రాయం.
సా. 6.50

ఇంకా కూడా ఏమైనా ఫెసిలిటీస్ ఇచ్చే విషయంలో మనం ఆలోచిస్తే చాలా బాగుండేది. ఇంతకు ముందు వెల్ఫేర్ ఫండ్ స్టాంప్స్‌కు సంబంధించి డబ్బుతో కట్టే విధంగా వుండేది. ఇప్పుడది లేకుండా నేరుగా వెల్ఫేర్ ఫండ్‌కే వెళుతుంది కాబట్టి ఇది చాలా మంచిది. బిల్లు- 25 ప్రకారం సెక్షన్ 126 ఐఆర్‌పిసి కి సంబంధించిన క్లాజును తీసుకొచ్చారు. ఇది కూడా స్వాగతించదగిందే . Wherever the particular Petitioner resides .............పిటిషనర్ ఎక్కడ వుంటే అక్కడికి వెళ్లాలంటే అనేక రకాలుగా ఇబ్బందులుండేవి. మీరు తీసుకొచ్చిన సవరణ చాలా మంచిది. అయితే మంత్రిగారు లా డిపార్టుమెంటు వాళ్లకు అధ్యయనం చేయమని చెప్పాల్సిన విషయం ఒకటుంది. వయోవృద్ధులైన తల్లిదండ్రులు, ఇబ్బందులకు గురైన భార్య, పిల్లలు , వీరికి సంబంధించిన ఎమౌంటు తదితర విషయాలకు wherever the petitioner resides అని లేకపోవడం వల్ల దాంట్లో పర్టిక్యులర్ పిటిషన్‌ను ఎంటర్‌టైన్ చేయడానికి locus standi లేకపోవడం వల్ల ఇబ్బంది వుండేది. దాన్నిపుడు పెట్టారు కాబట్టి మంచిదే . అవార్డు చేసిన ఎమౌంటును రూ. 500 ల కంటె ఎక్కువ చేసే పరిస్థితి లేదు. బేసిక్ పే కు సంబంధించి రూ. 500 నుంచి కొత్తగా ఈమధ్యన ఎన్‌హ్యాన్స్ చేసినట్లుంది . ఆ పెంచిన మొత్తంతో పర్టిక్యులర్ పిటిషనర్ బతికే పరిస్థితి లేదు. దీని మీద కొంత స్టడీ చేసి సవరణ తీసుకొచ్చి సదరు మొత్తాన్ని పెంచే ఆలోచన చేస్తే బాగుంటుంది. మెయిన్‌టెనెన్స్ కోసులో అవార్డయిన ఎమౌంటు, కోర్టు డిక్రీ చేసిన ఎమౌంటు ఏదైతే వుంటుందో దాన్ని ఇవ్వడానికి అవతలి వ్యక్తి ఎంప్లాయి అయితే ఫర్వాలేదు,కొద్దోగొప్పో రికవరీ అవుతుంది. కాకపోతే ఇబ్బంది అవుతుంది . ఎందుకంటె మా దగ్గర వడ్డె ఎక్కువ లేక రాజు ఎక్కువ అనే సామెత వుంది. రాజు కంటె వడ్డె ఎక్కువ అవుతాడు, తిరిగి తిరిగి ఆఖరికి ఒక నెల జైల్లో వుండి వాడు మళ్లీ బయటకు వస్తాడు. ఆ రకంగా వుంటే పిటిషనర్ ఇబ్బంది పడతాడు . కావున వయోవృద్ధులైన తల్లిదండ్రులు, ఇబ్బందులకు గురైన భార్యాపిల్లల విషయంలో వారికి ఇటువంటపుడు ఏదైనా ఫెసిలిటీ కల్పిస్తే బాగుంటుందని నాకున్న అభిప్రాయం .

అధ్యక్షా, సూట్స్ వ్యాల్యుయేషన్‌కు సంబంధించి మంత్రిగారు ఒక బిల్లు పెట్టారు . దీని ఉద్దేశ్యాలేమిటో నాకు అర్థం కావడం లేదు. Appeal against the Orde U/s.9 ...... రూ. 200 లుంటే, రూ. 250 చేశారు. వేరియస్ అప్పీల్స్ వేరియస్ ఎమౌంట్స్ పెట్టారు, ఎందుకని? what is the reason? మనం ఏమైనా పెంచుతున్నామా, తగ్గిస్తున్నామా? ఎంత వుంటే అంతే చేస్తున్నాం . పెంచుతుంటే ఎంతెంత పెంచుతున్నాం, తగ్గిస్తుంటే ఎందుకు తగ్గిస్తున్నాం? What is the reason behind this particular Bill ? అది చెప్పివుంటే బాగుండేది. Pauper Suit కు సంబంధించి, పేదవాడు ఎటువంటి కోర్టు ఫీజు చెల్లించకుండానే కోర్టులో సూటు వేసుకునే వీలుంది. ఆ తర్వాత కోర్టు డిక్రీ అతనికి అనుకూలంగా ఇస్తే, అప్పుడు సదరు పేద వాడికి కొద్దో గొప్పో ఆస్తులున్నాయని తెలిస్తే కోర్టు ఫీజు అడుగుతారు. ఒకవైపు Justice to their door steps అని చెప్పుకుంటున్నాం . అప్పీల్స్‌కు సంబంధించి మీగర్ ఎమౌంట్ రు. 200, 300 అయినా సరే ఫర్వాలేదు. అడ్వకేట్స్‌కు సంబంధించి ఆ మేరకు ఛార్జ్ చేసిన ఫర్వాలేదు గాని ఈబిల్లు ఉద్దేశ్యమేమిటో చెబితే బాగుండేది.

సూట్ వ్యాల్యుయేషన్‌కు సంబంధించి మేము ముందు నుంచీ చెబుతున్నాం . మేజిస్ట్రేట్ కోర్టులు, సబ్‌కోర్టులు, డిస్ట్రిక్ట్ కోర్టులకు సంబంధించి జురీష్‌డిక్షన్ ఇచ్చారు. M.A.C.T. కేసులు సబ్‌కోర్టుల్లో ట్రైయల్ జరగడం లేదు. సబ్‌కోర్ట్స్‌కు సంబంధించి నంతవరకు ఈ మోటార్ యాక్సిడెంట్స్ కేసులను, క్లెయిములను పరిష్కారం చేయడానికి ఒక pecuniary jurisdiction ఇచ్చి వుంటే కొంత facilitating గా వుండేది. ఈ వ్యాల్యుయేషన్‌కు సంబంధించి మేజిస్ట్రేట్ కోర్టులలో ఇంతకు ముందే పెంచారు, అధ్యయనం చేసి పెంచితే పేద

వాడికి తక్కువ ఖర్చుకు తక్కువ దూరంలో వాడి ఇంటి ముందు న్యాయం జరగడానికి వీలుంది. ఇది కోర్టులకు సంబంధించిన విషయం .

మనకు పి.పి. లు లేరు. పి.పి. లు లేకపోవడం వల్ల క్రిమినల్ కేసులన్నీ పెండింగులో వుండి పోతున్నాయి. జి.పి.లు, ఎజిపి లకు సంబంధించి .... ఎవరైతే అక్కడ సంధానకర్తలుంటారో, ఆయన సంతక మో, రికమెండేషనో వుంటే తప్ప అవి కావడం లేదు. దాంతో లిటిగెంట్స్ ఇబ్బంది పడుతున్నారు. పోలీసులకు సంబంధించినటువంటి అడ్వకేట్స్ విషయానికి వస్తే, మా నల్గొండ జిల్లాలో జి. గోపాల కృష్ణ కు సంబంధించి కోర్టు ఏమి చెప్పిందటే, అలా తీసేయడానికి వీలులేదు, టెర్మ్ వుంది, ఆ టెర్మ్ వరకు వుండాలని కోర్టు డైరెక్షన్ ఇచ్చింది. డిజిపి గారు కూడా డైరెక్షన్ ఇచ్చారు. మరి ఆ ఎస్‌పి కి ఏమైందో ఏమోగాని ఇప్పటి వరకు అతన్ని జాయిన్ చేసుకోవడం లేదు. నేను ఎంఎల్ఏ ను, నాకు ఇష్టం లేకపోతే ఎవ్వరూ కూడా నా నియోజకవర్గంలో ఉద్యోగం చేయకూడదా? నేను అనేదేమంటే, we have to act according to the Constitution. అది లేకపోవడం అత్యంత బాధాకరమని తెలియజేస్తూ, నేను మీద్వారా చెప్పిన విషయాలన్నింటినీ ప్రభుత్వం ఆలోచించి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ఆర్. రవీంద్రకుమార్ : అధ్యక్షా, అడ్వకేట్స్ అండ్ క్లర్క్స్ వెల్ఫేర్ ఫండ్‌కు సంబంధించిన ఈ బిల్లును మాపార్టీ సమర్థిస్తోంది. ఇందులో ముగ్గురున్న కమిటీ సభ్యులనుంచి ఒకరిని ట్రెజరర్‌గా ఎన్నుకోవడం, వీరి పీరియడ్‌ను రెండు సంవత్సరాల నుంచి ఐదు సంవత్సరాలకు పెంచడం మంచిదే . వెల్ఫేర్ ఫండ్‌కు సంబంధించి అడ్వకేట్స్‌కు రూ. 25, క్లర్క్స్ రూ. 5లు చేయడం, వారికి ఎలాంటి హానైనా జరిగినపుడు వారికి వెల్ఫేర్ ఫండ్ అందించడానికి అవకాశం వుంటుంది. మరీ ముఖ్యంగా ఒక ఛైర్మనే గాకుండా ఒక ట్రెజరర్‌ను పెట్టి, ఎకౌంటబిలిటీని పెట్టి ఈవిధంగా బిల్లును తీసుకరావడాన్ని మేము పూర్తిగా సమర్థిస్తున్నాం .

బిల్లు-25 సిఆర్‌పిసి కి సంబంధించినది. ఇది కూడా మంచి బిల్లే . వృద్ధులు, మహిళలకు వారి ఇంటి యజమాని సంపాదన విషయంలో లిటిగేషన్ వచ్చినపుడు వారి మెయిన్‌టెనెన్స్ చూసే విధంగా ఈ బిల్లు తీసుకరావడం చాలా సమర్థనీయం . కాని ఇలాంటి కేసులు కోర్టుల్లో చాలా రోజుల నుంచి పెండెన్సీలో వున్నాయి. ఇలాంటి కేసులు గ్రామీణ ప్రాంతాలలో నిరక్షరాస్యులైన వారికి సంబంధించే ఎక్కువగా ఉంటాయి. ఈకోర్టులు కూడా వారికి అందుబాటులో లేవు. పది, పదిహేను మండలాలకు కలిపి ఒక మున్సిఫ్ కోర్టు వుంది. వాస్తవంగా న్యాయస్థానాల సంఖ్య పెంచవలసిన అవసరం వుంది. సబ్‌కోర్టుల సంఖ్య పెంచవలసిన అవసరం వుంది. ఈవిధంగా చేయడం వల్ల కేసులు పెండెన్సీలో లేకుండా త్వరగా డిస్పోజ్ చేయడానికి అవకాశం వుంది. ఈ బిల్లు చాలా ఉపయోగకరమైనది. ఎవరైతే నష్టపోయి వుంటారో వారందరూ కూడా వారి వారి ప్రాంతాల్లోనే వుండి మెయిన్‌టెనెన్స్ కేసులు వేసుకోవడానికి అవకాశం వుంది కాబట్టి ఈ బిల్లు నిజంగా సమర్థనీయం .

బిల్లు -26 సూట్ వ్యాల్యుయేషన్ యాక్ట్‌కు సంబంధించింది. వాస్తవంగా దీంట్లో కోర్టు ఫీ పెంచుతున్నామన్నారు. ఎందుకు పెంచుతున్నారు, దేనికి ఎంతెంత పెంచుతున్నారు, ఏ పద్ధతుల్లో పెంచుతున్నారనే విషయం క్లియర్‌గా లేదు. కావున దయచేసి గౌరవ మంత్రిగారు ఈ పెంచిన ఫీజుల గురించి క్లారిఫై చేయవలసిన అవసరం వుందని మీద్వారా మనవి చేస్తున్నాను.
రా.7.00

శ్రీ మర్రి రాజశేఖర్ (చిలకలూరిపేట) : అధ్యక్షా, ఆర్బిట్రేషన్ యాక్ట్ ద్వారా అప్పీల్సుకు కాని అవార్డు సెట్ అసైడ్ చేయడానికి కోర్టులో ఫీజులు నిర్ణయిస్తూ కోర్టు ఫీజులు అమెండ్ చేయడాన్ని పూర్తిగా సమర్థిస్తున్నాను. నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్ యాక్ట్ క్రింద చెక్ డిజానర్ అయితే అది నేరము. చెక్ డిజానర్ అయితే కోర్టులో కేసు వేయాలంటే ఒక్క రూపాయి స్టాంప్‌తో ఎన్ని కోట్ల రూపాయల విలువ గల కేసు అయినా వేస్తున్నారు. ఈ విధంగా వ్యాపారస్తులు, ధనవంతుల లావాదేవీలు ఎలాంటి కోర్టు ఫీజు చెల్లించకుండా ఎన్ని కోట్ల రూపాయలు అయినా వసూలు చేసుకునే అవకాశం ఉంది. ఇటువంటి కేసులు ఎక్కువగా ఉన్నాయి. సామాన్య మానవులు గ్రామాలలో నివసించే వారు ఆర్థికపరమైన లావాదేవీలు ప్రాంసరీనోటు రూపంలో జరుగుతున్నాయి. ప్రామిసరీ నోటు కోర్టులో వేసి వసూలు చేసుకోవాలంటే కోర్టు ఫీజ ఎక్కువ మొత్తంలో చెల్లించవలసి ఉంటుంది. ప్రామిసరీ నోటు యొక్క ఫీజు తగ్గించి, డిజానర్ ఆఫ్ చెక్స్‌కు సంబంధించి ఫీజు ఎక్కువ మొత్తంలో నిర్ణయించాలని కోరుతూ, ఈ అమెండ్‌మెంట్‌ను సమర్థిస్తున్నాను.

క్రిమినల్ ప్రొసిజర్ కోడ్ క్రింద వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులు పిల్లల నిరాదరణకు గురైన వారు ఎక్కడ నివసిస్తుంటే వారు అక్కడే కోర్టులో పిటిషన్ వేసుకొని 126 అమెండ్ చేయడం సమర్థనీయం . ఇదెప్పుడో జరుగవలసిన పని. ఇప్పుడైనా వారిని ఆదుకోవడానికి ముందుకు రావడం చాలా సంతోషం . ఈ అమెండ్‌మెంట్‌ను సమర్థిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కొమిరెడ్డి రాములు (మెట్‌పల్లి ): అధ్యక్షా, the Hon`ble Minister is a very good person. He has introduced a very good piece of Legislation on the Floor of this august House. మెట్‌పల్లిలో సబ్ కోర్టు ఇస్తామని చెబుతున్నారు. ఇస్తారో, ఇవ్వరో తెలియదు . కోర్టు ఫీజు మరియు స్యూట్సు వాల్యుయేషన్ యాక్ట్ చాలా అవసరం . ధనవంతులు ఒక్క రూపాయితో నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్ యాక్టులో కేసులు వేస్తారు. చెక్ ఉంటే డబ్బులు వస్తాయని లాయర్స్ చెబుతారు. దానిలో చెక్ డిజానర్ అయితే జైలుకు పంపడం లేదా రెండంతలు ఫైన్ వేయడం . వసూలు చేయాలంటే దానిని తీసుకువెళ్లి స్యూట్ వేయవలసిందే . స్యూట్సు వాల్యుయేషన్ యాక్ట్ సరిగా ఉంది. దీనిని పూర్తిగా సమర్థిస్తున్నాను.

బిల్ నెం .25 కోడ్ ఆఫ్ క్రిమినల్ ప్రొసిజర్ అనేది నిజంగా మంచి లెజిస్లేషన్. మన అమ్మాయిని తీసుకువెళ్లి శ్రీనగర్‌లో అబ్బాయికి ఇస్తే అతను శ్రీనగర్‌లో ఉంటాడు, అమ్మాయి కరీంనగర్‌లో ఉంటుంది. ఆమె ఎక్కడ ఉంటే అక్కడే కేసు వేయడానికి అవకాశం తీసుకువచ్చి మంచి అమెండ్‌మెంట్ చేయడం సమర్థనీయం .

కంటెమ్ట్ ఆఫ్ మెయింటెనెన్స్ క్రింద చేశారు. కంటెమ్ట్ చాలా తక్కువ ఉంది. ఇంటీరియమ్ మెయింటెనెన్సు విచారణ చేస్తే బాగుంటుంది. ఆరు నెలల లోపల డిస్పోజ్ కావలసి ఉంది. ఆ పిటిషనర్ ఇంటీరియమ్ మెయింటెనెన్సు మీద విచారించాలని మనవి చేస్తున్నాను. అడ్వకేట్సు, క్లర్క్స్ విషయంలో ఇది వెల్ఫేర్ మెజర్ చాలా బాగా చేశారు. అడ్వకేట్ క్లర్క్స్‌లో ఎక్కువగా చాలా పేద వారు ఉంటారు. వారికి పర్మినెంట్ ఎంప్లాయ్‌మెంట్ లేదు. కనుక వారికి గ్రూప్ హౌసింగ్ చేసినట్లయితే బాగుంటుంది. బ్యాంకులు హౌసింగ్ రుణాలు ఇస్తున్నాయి. కాబట్టి వారికి లాభం జరుగుతుంది. మొదటి సెషన్‌లో లా మినిస్టరుగా సత్యనారాయణగారు ఉన్నారు. ఆసమయంలో హైదరాబాదులో సుప్రీంకోర్టు బెంచ్ పెడతామని , రెజల్యూషన్

మూవ్ చేస్తామని చెప్పారు.  ఇప్పటి వరకు అది రాలేదు.  దయచేసి దాని గురించి చెప్పాలని కోరుతున్నాను. . .. . . .

(అంతరాయం )

ఛైర్మన్ః  కిషన్ రెడ్డిగారు మీరు మాట్లాడండి.

శ్రీ జి. కిషన్ రెడ్డిః  అధ్యక్షా, ఇందులో  ఉన్న మూడు బిల్సు స్వాగతించవలసిన బిల్సు.  అడ్వకేట్సు క్లర్క్సుకు సంబంధించి సంక్షేమ నిధి  దానికి ప్రభుత్వపరంగా కొంత మనం కాంట్రిబ్యూట్ చేస్తే  రెగ్యులర్‌గా గ్రాంట్ ఇచ్చినట్లయితే బాగుంటుంది.  ఆ విధంగా ప్రభుత్వం ఆలోచన చేయాలి.  గవర్నమెంట్ కేసులకు సంబంధించి గవర్నమెంట్ ఇస్తున్నామని చెప్పడం జరిగింది.  ఆ యొక్క వెల్ఫేర్ అ సోసియేషన్ ఫండ్‌కు కొంత ఇస్తే బాగుంటుంది.  ఈ రోజు సీనియర్ సిటిజన్సుకు సంబంధించిన సమస్య చాలా మంచి సమస్య.  రానున్న రోజులలో సీనియర్ సిటిజన్సుకు సంబంధించి సమస్య  ప్రధాన సమస్యను  పెరుగుతున్న జనాభాలో కాని మారుతున్న జీవన విధానాలలో ప్రధాన సమస్య కాబోతుంది.  నేను మూడు సంవత్సరాల క్రితం అమెరికన్ కౌన్సిల్ ఆఫ్ యంగ్ పొలిటికల్ లీడర్సుకు సంబంధించి  అమెరికా గవర్నమెంట్ ఇన్విటేషన్‌తో అమెరికా వెళ్లాను. అమెరికాలో సీనియర్ సిటిజన్సుకోసమని  బడ్జెట్‌లో  వారికోసం ఎక్కువ మొత్తంలో ఖర్చు పెడుతున్నారు. అక్కడ  ఒక్కొక్క అపార్ట్‌మెంట్‌లో  రెండు, మూడు వేల రూమ్సులో చాలామందిని ఎకామిడేట్ చేశారు.  మన దేశంలో  కూడా అటువంటి చట్టాలు తెచ్చి, వారికి రక్షణ కల్పించే విషయంలో ప్రభుత్వాలు ముందుకు రావలసిన అవసరం ఉంది.  ఆ దిశలో ఆలోచన చేయాలని కోరుతున్నాను.

శ్రీ డి. మాణిక్య వరప్రసాదరావు (తాడికొండ) :  ఆంధ్ర ప్రదేశ్ అడ్వకేట్సు వెల్ఫేర్ ఫండ్ అమెండ్‌మెంట్‌కు  2006లో  ఒక మంచి అమెండ్‌మెంట్ తీసుకువచ్చింది.  దానిలో భాగంగా అడ్వకేటు క్లర్క్సుకు సంబంధించి చాలామంది  లోయర్ మిడిల్ క్లాస్  ఫ్యామిలీస్ ఉంటారు.  వారు అడ్వకేటు క్లర్క్సుగా జాయిన్ అవుతారు.  వారి జీవన విధానం చాలా దుర్భరంగా ఉంటుంది.  మారిన పరిస్థితుల వల్ల కాలమాన పరిస్థితులలకు అనుగుణంగా  వారి జీవితంలో  మార్పు రావలసిన అవసరం ఉంది.

రా. 7.10

వాళ్ల వేతనాలలో మార్పులు రావలసిన అవసరం ఉంది. రాష్ట్రప్రభుత్వం వారి పరిస్థితి అధ్యయనం చేసి, వాళ్ల అసోసియేషన్ కోరిక మేరకు  మూడు అమెండ్‌మెంట్స్ తీసుకొని రావడం జరిగింది. దాంట్లో వాళ్ల వెల్ఫేర్ అకౌంట్స్‌ను చూడడం కోసం ఒక ట్రెజరర్ పోస్టుని క్రియేట్  చెయ్యడం జరిగింది.  అదే విధంగా గతంలో వాళ్ల టర్మ్ అఫ్ ఆఫీసు రెండేళ్లు ఉండేది.  అలా కాకుండా  అయిదేళ్లు ఉన్నట్లయితే వాళ్ల వెల్ఫేర్‌కి సంబంధించి  చాలా బాగుంటుందని, మంచి దృష్టి కేంద్రీకరించవచ్చు అనే ఉద్దేశ్యంతో  ఎక్స్‌టెండ్ చెయ్యడం జరిగింది. అదే విధంగా స్టాంప్ వెల్ఫేర్ అని ప్రతి వాకలత్ మీద అంటించేవారు. దాని వల్ల స్టాంప్స్ మిస్‌యూస్ అవుతూ,  స్కామ్ జరిగిన విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చింది.  దానిని అవాయిడ్ చెయ్యడానికి ఆన్‌లైన్ అకౌంట్ సిస్టమ్ ఇంట్రొడ్యూస్ చేశారు.  ఇది మంచి పద్ధతి. దీని ద్వారా ట్రాన్స్‌పరెన్సీ ఉంటుంది, మిస్‌యూజ్ జరగదు. మొత్తం 30 రూపాయల  ఆన్‌లైన్ ఫీజులో  5 రూపాయలు వీళ్లకు కేటాయించడం అనేది మంచి చర్యగా సమర్థిస్తున్నాను.

శ్రీ పి. శశిధర్ రెడ్డి (మెదక్): అధ్యక్షా, ఈ అడ్వొకేట్స్ మరియు క్లర్క్స్ వెల్ఫేర్ బిల్లును స్వాగతిస్తున్నాను. ఇందులో గతంలో కూడా ప్రభుత్వానికి ఒక సూచన ఇచ్చాను. కనీసం ఇప్పుడైనా సానుకూలంగా స్పందించాలని కోరుతున్నాను. ఎల్.ఎల్.బి కి ప్రధానంగా 10+2+3 తరువాత ఎన్‌రోల్ అవుతాము. చాలా మంది గ్రామాలలో, కనీసం నెలకు మూడు వందల రూపాయలు కూడా సంపాదించుకునే స్థితిలో లేరు. దాని గురించి గతంలో కూడా సూచించాను. డైరెక్టుగా ఎన్‌రోల్‌మెంట్ అయిన రోజు నుండి ప్రభుత్వ పరంగా నెలకు కనీసం అయిదు వందల రూపాయల నుండి వెయ్యి రూపాయల వరకు స్టైఫండ్ ఇచ్చే ఆలోచన ఉందా అని మంత్రి గారిని అడుగుతున్నాను. దీని గురించి గతంలో చెప్పాను కనీసం ఇప్పుడైనా సానుకూలంగా స్పందించాలని కోరుతున్నాను.

శ్రీ కొణతాల రామకృష్ణ: అధ్యక్షా, గౌరవ సభ్యులు సత్యనారాయణ గారు, జోగులు గారు, బాబు రమేష్ గారు, నర్సింహయ్య గారు, నరేంద్ర కుమార్ గారు, రాజశేఖర్ గారు, రాములు గారు, కిష్టారెడ్డి గారు, మాణిక్య వర ప్రసాద రావు గారు, శశిధర్ రెడ్డి గారు, కిషన్ రెడ్డి గారు అందరూ మంచి సూచనలు, సలహాలిస్తూ ఈ బిల్లును స్వాగతించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ ప్రభుత్వం వచ్చాకా కోర్ట్స్ విషయంలో ఇంకా ఎక్కువ శ్రద్ధ తీసుకుని అభివృద్ధి పరచాలనే ఆలోచనతో సుమారు 144 పి.పి.ఎస్ పోస్టులను భర్తీ చేయడానికి ముఖ్యమంత్రి గారు నిర్ణయం తీసుకున్నారు. త్వరలో వాటికి కావలసిన ఆదేశాలను జారీ చేయడం జరుగుతోంది. అంతేకాకుండా ఈ ప్రభుత్వం వచ్చాకా, ప్రతి జిల్లాలో ఒకొక్క ఫ్యామిలీ కోర్టు పెట్టాలని, ఈ సంవత్సరం 9 కోట్ల రూపాయలను మంజూరు చెయ్యడం జరిగింది. అన్ని జిల్లాలలో ఫ్యామిలీ కోర్ట్స్ వచ్చే విధంగా చర్యలు తీసుకుంటాము. ఏజెన్సీ జిల్లాలలో ఏజెన్సీ కోర్టులుగా పది కోర్టులు కొత్తగా మంజూరు చెయ్యడం జరిగింది. అధ్యక్షా, కొమిరెడ్డి రాములు గారు సుప్రీంకోర్టు అడ్వొకేట్ కాబట్టి వారితో మాట్లాడుతాను, వారి సూచనలు తీసుకుంటాను. వారి మీద అపారమైన గౌరవం ఉంది, తప్పనిసరిగా వారి సెంటిమెంట్స్‌ని అంగీకరిస్తాను. పది ఏజెన్సీ కోర్టులే కాకుండా, 25 జూనియర్ సివిల్ జడ్జి కోర్టులు, పది సీనియర్ సివిల్ జడ్జి కోర్టుల ఏర్పాటుకు ఆదేశాలిచ్చేలా త్వరలో చర్యలు తీసుకుంటాము. ఒక నూతన భవనంలో హైకోర్టు నిర్మించాలని, వంద కోట్ల రూపాయల ప్రతిపాదనతో కేంద్రానికి వెళ్లాము. వారు సానుకూలంగా స్పందించారు. కేంద్రప్రభుత్వం కూడా కొంత అమౌంట్ ఇస్తుంది. ముఖ్యమంత్రి గారు చాలా శ్రద్ధ తీసుకొని చేస్తున్నారు. అదే విధంగా స్టాంప్ డ్యూటి వాల్యుయేషన్, కోర్టు ఆలోచన మేరకు ఈ ప్రతిపాదన చెయ్యడం జరిగింది. కోర్టు స్టాంప్ కలక్షన్ ఎంత ఉందని గౌరవ సభ్యులు అడిగారు. 2005-06 సంవత్సరానికి సుమారు 52 కోట్లు ఉంది. మన బడ్జెట్ కేటాయింపు 260 కోట్ల రూపాయలు, ఇంకా ఖర్చు పెట్టవలసిన అవసరం ఉంది. వీటికి సంబంధించి గ్రూప్ ఇన్సూరెన్స్ చేస్తే మంచిదని సత్యనారాయణ గారు సూచన ఇచ్చారు. అదే విధంగా క్లర్క్స్ అడ్వొకేట్స్ వెల్ఫేర్ కమిటీ ఏదైతే ఉందో వారికి మా సూచనగా ప్రభుత్వం నుండి అడ్వైజ్ చెయ్యడం జరుగుతుంది. గవర్నమెంట్ ఒక ఫెసిలిటేటింగ్ ఏజెన్సీ అంతే, ఫండ్ రెయిజింగ్ కూడా వారే ఆపరేట్ చేస్తారు. ట్రెజరర్, ఛైర్‌పర్సన్‌ని వారే అపాయింట్ చేసుకుంటారు. ఈ సూచనలన్నీ వారికి ఫార్వాడ్ చెయ్యడం జరుగుతుంది. ఓల్డేజ్ పేరెంట్స్ విషయంలో, చిల్డ్రన్ విషయంలో కాని వారిచ్చినటువంటి సూచన మేరకు ఈ కార్యక్రమం చెయ్యడం జరుగుతుంది. సీనియర్ సిటిజన్స్ విషయంలో వారికి వెసులు బాటు కల్పించాలని అడిగారు. తప్పనిసరిగా వారికి వెసులుబాటు కల్పించవలసిన అవసరం ఎంతైనా ఉంది. శశిధర్‌రెడ్డి గారు స్టైఫండ్ గురించి అడిగారు. అది బడ్జెట్‌తో కూడుకున్న విషయం కాబట్టి అది ఏ విధంగా చెయ్యాలో ఆలోచించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేస్తూ గౌరవసభ్యులని ఈ మూడు బిల్లులు ఆమోదించాలని కోరుతున్నాను.

CHAIRMAN: The question is :-

"That the Andhra Pradesh Advocates' Clerks' Welfare Fund (Amendment) Bill, 2006 be taken into consideration "

(Pause)

The motion was adopted and the Bill was considered.

**CLAUSES 2 TO 5, CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE**

CHAIRMAN:There are no amendments to the Clauses 2 to 5, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

"That Clauses 2 to 5, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The motion was addopted and Clauses 2 to 5, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI KONATHALA RAMAKRISHNA: Mr. Chairman, Sir, I beg to move:

"That the Andhra Pradesh Advocates' Clerks' Welfare Fund (Amendment) Bill be passed"

CHAIRMAN: Motion moved. The question is:

"That the Andhra Pradesh Advocates' Clerks' Welfare Fund (Amendment) Bill be passed"

(Pause)

The motion was adopted and the Bill was passed.

CHAIRMAN: The question is :-

"That the Code of Criminal Procedure (Andhra Pradesh) (Amendment) Bill, 2006 be taken into consideration"

(Pause)

The motion was adopted and the Bill was considered.

**CLAUSES 2 TO 3, CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE**

CHAIRMAN: There are no amendments to the Clauses 2 to 3, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

" That Clauses 2 to 3, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill.

(Pause)

The motion was adopted and Clauses 2 to 3, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI KONATHALA RAMAKRISHNA: Mr. Chairman, Sir, I beg to move:

"That the Code of Criminal Procedure (Andhra Pradesh) (Amendment) Bill, 2006 be passed"

CHAIRMAN: Motion moved. The question is:

"That the Code of Criminal Procedure (Andhra Pradesh) (Amendment) Bill, 2006 be passed"

(Pause)

The Mmtion was adopted and the Bill was passed.

ర్.7.20

CHAIRMAN: The question is:

"That the Andhra Pradesh Court fees and Suits Valuation (Amendment) Bill, 2006 be taken into consideration."

(PAUSE)

The Motion was adopted and the Bill was considered.

**CLAUSES 2 AND 1, ENACTING FORMULA AND LONG TITLE**

CHAIRMAN: There are no amendments to Clause 2, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

"That Clause 2, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause 2, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI KONATHALA RAMAKRISHNA: Sir, I beg to move:

"That the Andhra Pradesh Court fees and Suits Valuation (Amendment) Bill, 2006 be passed ".

CHAIRMAN: Motion moved. The question is:

"That the Andhra Pradesh Court fees and Suits Valuation (Amendment) Bill, 2006 be passed ".

(Pause)

The motion was adopted and the Bill was passed.

CHAIRMAN: The House is adjourned to meet again at 8.30 a.m. tomorrow.

(The House then adjourned at 7.22 p.m. to meet again at 8.30 a.m. on Thursday, the 31st August, 2006.)